

గంతిమర్రి సభలో ప్రసంగిస్తున్న మంత్రి సునీత

అంతటా అభివృద్ధి.. అందరికీ సంక్షేమం


'జన్మభూమి.. మా ఊరు' కార్యక్రమానికి మంగళవారం జిల్లావ్యాప్తంగా శ్రీకారం చుట్టారు. మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, జిల్లా ఉన్నతాధికారులు వేర్వేరు సభల్లో పాల్గొని సంక్షేమ ఫలాలు అందజేశారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. - 6లో

ఈనాడు అనంతపురం

బుధవారం 3 జనవరి 2018 16 పేజీలు

నీళ్లు దేవుడెరుగు..
నిధులు నేతలెరుగు!




చాగల్లు జలాశయం

- చాగల్లు వద్ద కొత్తగా వరద కాల్వ ఏర్పాటు
- తాడిపత్రి బ్రాంచి కెనాల్‌కు కలిపేలా నిర్మాణం
- ఏకంగా రూ.28 కోట్ల వ్యయానికి డీపీఆర్...
- ఎప్పుడో వచ్చే వరద కోసం ఇంత అవసరమా?

"ఏళ్ల తర్వాత తొలిసారిగా గత ఏడాది అక్టోబరులో కురిసిన వర్షాలకు పెన్నా నదిలో నీటి ప్రవాహం కనిపించింది. ఇలా వచ్చిన నీటిని కొంత చిత్రావతిలోనూ, మరికొంత పెండేకల్లు జలాశయంలో నిల్వ ఉంచారు. అయితే ముందు ఎప్పుడైనా వరదొస్తే చాగల్లు జలాశయం నుంచి వరద నీటిని తాడిపత్రి వరకు మళ్లించేందుకు కొత్తగా ఓ ప్రతిపాదన తెర మీదకు తీసుకొచ్చారు. దీనికి సమగ్ర పథక నివేదిక కూడా తయారు చేశారు. అయితే ఎప్పుడో గానీ రాని వరదకు రూ.కోట్లు వెచ్చించి కాల్వ నిర్మించడం అవసరమా? అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. దీని వెనక రాజకీయుల ఎత్తుగడ ఉందనే విమర్శలు ఉన్నాయి."

ఈనాడు - అనంతపురం

తాడిపత్రి పరిధిలోని పెద్దపప్పూరు మండలంలోని పెన్నా నదిపై చాగల్లు జలాశయం ఉంది. పెన్నా నదిలో వచ్చే వర్షపు నీటిని ఈ జలాశయంలో నిలపాలనేది ఉద్దేశం. 2005లో జలయజ్ఞం కింద అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.244 కోట్లు వెచ్చించి దీని నిర్మాణం చేపట్టారు. 1.5 శతకోటి ఘనపుటడుగుల (టీఎంసీల) నీటి నిల్వ సామర్థ్యంతో పనులు చేపట్టగా 2013 నాటికి నిర్మాణం పూర్తయింది. ఈ జలాశయానికి ఓ వైపు తూము ద్వారా 4,500 ఎకరాల ఆయకట్టుకి నీరు అందించేందుకు దాదాపు 10 కి.మీ. మేర కాల్వ నిర్మించారు. మరోవైపు మరో కాల్వ నిర్మించి దిగువన పెండేకల్లు జలాశయానికి నీటిని తరలించేలా ఏర్పాటు చేశారు. వాస్తవానికి మిగతా 7లో


అనంతలో కళాకారుల ప్రదర్శన

కళాంజలి


ఘల్లుమన్న జానపదం

నాటక రంగ శిఖరం.. కళామతల్లి ముద్దుబిడ్డ.. బళ్లారి రాఘవకు కళాకారులు నీరాజనం పలికారు. అనంతపురం జిల్లా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కళాప్రపూర్ణ బళ్లారి రాఘవ స్మారక రాష్ట్ర స్థాయి ప్రజా సాంస్కృతిక ఉత్సవాలు మంగళవారం మొదలయ్యాయి. నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నటులు మాదాల రవి, ఎల్బీ శ్రీరామ్ విచ్చేసి ఉత్సవాలు ప్రారంభించారు. - 3లో

● **16.12.17:** అక్రమ లే అవుట్లపై డీఎల్‌పీవో, రెవెన్యూ, పంచాయతీ అధికారులతో పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో రామ్మూర్తి సమావేశం నిర్వహించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు పెనుకొండలో అక్రమ లేఅవుట్లు వేసి ప్రజలను మోసగిస్తున్నా పట్టించుకోరా అని అధికారులను నిలదీశారు. అక్రమ లేఅవుట్లను గుర్తించి చర్యలు చేపట్టండి. లేదంటే పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

● **23.12.17:** డివిజనల్ పంచాయతీ కార్యాలయంలో డీఎల్‌పీవో శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం పెట్టారు. అహుడా నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. పంచాయతీ, అహుడా అనుమతి లేకుండా అక్రమ లేఅవుట్లు వేసిన వాటిని గుర్తించి తాఖీదులు ఇవ్వండి. అక్రమ లేఅవుట్లలో రాళ్లను తొలగించండి. లేదంటే కార్యదర్శులపై చర్యలు తప్పవని హెచ్చరికల జారీ.

తొలగిస్తే..
తెగిస్తాం!

- పెనుకొండలో అక్రమ లేఅవుట్ల దందా
- అధికారులు తీసేసినా మళ్లీ ఏర్పాటు
- నాయకులతో ఒత్తిడి తెస్తున్న రియల్టర్లు
- అన్నీ తానై చక్రం తిప్పుతున్న ఉన్నతాధికారి


న్యూస్‌టుడే, పెనుకొండ

..ఇదండీ వరస. ప్రతిసారీ సమావేశాలు పెట్టడం, మొక్కుబడిగా కాలక్షేపం చేయడం. రూ.లక్షల విలువైన భూములు కబ్జా కోరల్లోకి వెళుతున్నా చర్యలు తీసుకోకపోవడం పరిపాటిగా మారింది. రాజకీయుల ఒత్తిళ్ల అంటూ చర్యలకు ఉపక్రమించడం లేదు. ప్రగతికి నెలవైన ఈ ప్రాంతంలో భూ మాయలకు తావీయొద్దని కలెక్టర్ హెచ్చరించినా... రియల్ వ్యాపారుల కాసులకు దాసోహమన్న పలువురు అధికారులు, సిబ్బంది తీరు మారడం లేదు. ఇది ఇలాగే కొనసాగితే పెనుకొండ పరిధిలో భూమాయలకు అంతే ఉండదనేది సుస్పష్టం.

పెనుకొండ మండలంలోని మిగతా 7లో


పొక్లెయిన్ సాయంతో రాళ్ల తొలగింపు (పాతచిత్రం)

ఇక్కడ కనిపిస్తున్న భూమి పెనుకొండలోని మడకశిరకు వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి పక్కన ఉంది. 693-1 సర్వేనెంబరులోని 2.95 ఎకరాల ఈ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొని వ్యవసాయేతర భూమిగా మార్చారు. అహుడా, పంచాయతీ అనుమతులు లేకుండా అక్రమ లేఅవుట్ వేశారు. సెంటు భూమి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల చొప్పున ఇంటిప్లాట్ల రూపంలో విక్రయిస్తున్నారు. అక్రమ లేఅవుట్‌పై పంచాయతీ అధికారులు స్పందించి ఈనెల 16న జేసీబీతో రాళ్లను తొలగించారు. అంతే.. కొందరు నాయకులు తెర మీదకు వచ్చి చక్రం తిప్పడంతో రియల్ వ్యాపారులు మళ్లీ రాళ్లను పాతి ప్లాట్లు వేసి విక్రయాలు మొదలెట్టారు.



తాజాగా వెలసిన లే అవుట్...

ఘర్షణ కేసులో 8 మంది అరెస్టు



అరెస్టయిన నిందితులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి మండలం కె. బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధిలోని చెర్లోపల్లి జలాశయం వద్ద ఆదివారం రాత్రి హంద్రీనీవా కూలీలతో ఘర్షణ పడిన ఎగువపల్లి, దిగువపల్లి గ్రామాలకు చెందిన నిందితులను మంగళవారం అరెస్టుచేసినట్లు కదిరి గ్రామీణ ఎస్సై సహదేవరెడ్డి తెలిపారు. హంద్రీనీవా సుజలస్రవంతి పనులకోసం వివిధ రాష్ట్రాల నుంచి కూలీలు వచ్చారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి ఇతర ప్రాంతాల కూలీలతో పాటు స్థానికులు సంబరాలు చేసుకున్నారు. సంబరాల్లో భాగంగా వాగ్వాదం జరిగింది. ఎగువపల్లి, దిగువపల్లి గ్రామాల యువకులు కూలీలతో ఘర్షణకు దిగి ఇద్దరిని గాయపరిచినట్లు గుత్తేదారు వెంకటరావు ఫిర్యాదుచేశారు. దర్యాప్తులో భాగంగా కూలీలపై దాడిచేసిన 8మంది యువకులను అరెస్టుచేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

ట్రాక్టర్‌పై నుంచి జారిపడి మహిళ దుర్మరణం



మృతి చెందిన సావిత్రి

ధర్మవరం, న్యూస్‌టుడే: మండలంలోని వసంతపురం రైల్వేగేట్ రహదారిలో మంగళవారం ట్రాక్టర్ పైనుంచి జారిపడి చింతలపల్లి గ్రామానికి చెందిన సావిత్రి (36) అనే మహిళ దుర్మరణం చెందింది. ధర్మవరం గ్రామీణ పోలీసులు, స్థానికులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చింతలపల్లికి చెందిన సావిత్రి కూలీ పని నిమిత్తం వసంతపురంలోని వ్యవసాయపొలానికి వచ్చారు. తిరిగి ఊరికి వెళ్లేందుకు చింతలపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ వెళ్తుండటంతో ఇంజిన్ భాగంలో కూర్చొని ప్రయాణం చేస్తున్నారు. వసంతపురం రైల్వేగేట్ దాటిన తర్వాత వేగనిరోధకం వద్ద ట్రాక్టర్ కుదుపునకు గురికావడంతో సావిత్రి కిందపడ్డారు. ట్రాక్టర్ ట్రాలీచక్రం ఆమె తలపై నుంచి వెళ్లడంతో ఛిద్రమైంది. డ్రైవర్ సంఘటనాస్థలం నుంచి పరారయ్యాడు. సావిత్రి భర్త వెంకటప్ప ఇది వరకే మృతి చెందడంతో ఆమె కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ముగ్గురు కుమారులు ఉన్నారు. ధర్మవరం గ్రామీణ ఎస్ఐ యతీంద్ర సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.

శతాధిక వృద్ధురాలి మృతి

బిసలమానేపల్లి(లేపాక్షి), న్యూస్‌టుడే: మండలంలోని బిసలమానేపల్లికి చెందిన శతాధిక వృద్ధురాలు సిద్ధమ్మ(115) సోమవారం రాత్రి మృతి చెందింది. ఆమెకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలతో మనవళ్లు, మనవరాళ్లతో పాటు 120 మంది కుటుంబీకులు ఉన్నారు. ఎలాంటి అనారోగ్యం లేదని, తన పనులు తానే చేసుకునేదని కుమారుడు జయరామప్ప తెలిపారు. రాత్రి భోజనం చేసిన తర్వాత మరణించినట్లు పేర్కొన్నారు.

స్లాస్ వాయిదా

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఈనెల 5,6,8 తేదీల్లో 4, 6, 9 తరగతులకు నిర్వహించాల్సిన స్టూడెంట్ లర్నింగ్ అచీవ్‌మెంట్ సర్వే (స్లాస్)ను వాయిదా వేశారని ఎస్ఎస్ఏ పీఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. జన్మభూమి నిర్వహిస్తుండటంతో వాయిదా వేశామన్నారు. తదుపరి ఎప్పుడు నిర్వహించేది షెడ్యూల్ ఖరారు చేస్తామన్నారు.

చికెన్ ధరలు

బ్రాయిలర్ - కేజీ

కోడిమాంసం -	రూ. 160
కోడిమాంసం(స్కిన్‌లెస్) -	రూ. 190
బోన్‌లెస్ -	రూ. 320
హోల్‌సేల్ లైవ్ -	రూ 88
నాటుకోడి (లైవ్) -	రూ. 320
నాటుకోడి మాంసం -	రూ. 420

మటన్ ధరలు

పొట్టేలు మాంసం -	కేజీ రూ. 500
గొర్రె మాంసం -	కేజీ రూ. 400

చేపలు ధరలు

సాధారణ చేపలు	రూ. 120
కట్ల రూహు చేపలు	రూ. 130
బాంగ్డా చేపలు-	రూ. 200
బోన్‌లెస్ చేపలు-	రూ. 220
చిన్న టైగర్ రొయ్యలు-	రూ. 240
పీతలు -	రూ. 170

కోడిగుడ్లు

డజను గుడ్లు(12) -	రూ. 53
హోల్‌సేల్(100) -	రూ. 410

మార్కెట్‌లో పట్టుగూళ్ల ధరలు

హిందూపురం, (న్యూస్‌టుడే):

రకము:	బైవోల్టిన్	క్రాస్‌బీడింగ్ (సిబి)
కనిష్ఠధర:	410.00	311.00
గరిష్ఠ ధర:	615.00	371.00
సగటు ధర:	551.00	326.00

తెరపై ఈనాడు

అనంతపురం

- గంగ... ఒక్క క్షణం
- గౌరి.... జుమాంజీ
- గాయత్రి.. 2 కంట్రీస్
- గౌతమి... ప్రాజెక్ట్ జెడ్
- త్రివేణి... టైగర్ జిందాహై
- తరంగిణి... ఒక్క క్షణం
- తేజస్విని... జవాన్
- శాంతి... హలో
- సుధ.. 2 కంట్రీస్
- స్వప్న... సర్వానిక్ రాయ్
- ఎస్వీ సినిమ్యాక్స్.. ఎంసీఏ
- నీలిమ... రాజాది గ్రేట్

చౌక దుకాణాల సంఖ్య: 2,865	నెలకు బియ్యం పంపిణీ: 3665 మెట్రిక్ టన్నులు	టోల్‌ఫ్రీ నంబరుకు ఫిర్యాదులు: 150 (పదిరోజుల్లో)	కేసులు : 30 మంది డీలర్లపై

మోసగిస్తే.. కేసులే!

- టోల్‌ఫ్రీ నంబరుకు ఫిర్యాదులు
- తక్కువ తూకాలపై దృష్టి
- రేషన్ డీలర్లపై చర్యలు



బియ్యం తూకాలకు వాడుతున్న డబ్బా (దాచిన చిత్రం)

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: జిల్లాలో పలువురు డీలర్లు తక్కువ తూకంతో బియ్యం ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అధికారుల తనిఖీల్లోనూ ఈ విషయం వెలుగుచూసింది. చౌక ధాన్యం దుకాణాల డీలర్ల మోసానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పేదలకు న్యాయం చేయడానికి టోల్ ఫ్రీ 1100 నంబరును అందుబాటులోకి తెచ్చింది. ఈ నంబరుకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఫిర్యాదుల ఆధారంగా తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఆకస్మిక దాడులు చేస్తూ.. తక్కువ తూకం ఇస్తున్న డీలర్లపై కేసులు నమోదు చేస్తున్నారు.

పదిరోజుల్లోనే

టోల్‌ఫ్రీ నంబరుకు 150కి పైగా ఫిర్యాదులు అందినట్లు తెలిసింది. అందులో 40 దుకాణాల్లో తనిఖీలు చేసి కేసు నమోదు చేశారు. తూకాల్లో మోసాలకు పాల్పడుతున్న డీలర్లకు కనిష్ఠంగా రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకు జరిమానా విధిస్తున్నారు. ఎక్కువమంది డీలర్లు బియ్యం తూకానికి 2 కిలోల బరువున్న డబ్బాను వినియోగిస్తున్నారు. డబ్బా బరువును మినహాయించి తూకం వేయకుండా మోసం చేస్తున్నారు. ఫలితంగా పది కిలోలకు రెండు కిలోలు కోతపడుతోంది.

ఆకస్మిక తనిఖీలు చేస్తున్నాం



జిల్లా వ్యాప్తంగా టోల్‌ఫ్రీ నంబరు 1100కు ఫిర్యాదులు అందుతున్నాయి. వెంటనే స్పందించి దాడులు చేస్తున్నాం. మోసాలకు పాల్పడుతున్న డీలర్లపై కేసులు నమోదు చేశాం. తక్కువ తూకం ఇస్తున్న డీలర్లకు కనిష్ఠంగా రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకు అపరాధ రుసుం విధిస్తున్నాం. ఒకటో తేదీ నుంచి పదో తేదీలోపు బియ్యం పంపిణీ పూర్తి చేస్తున్నారు. దీంతో ఎక్కువ దుకాణాలను తనిఖీ చేయలేకపోతున్నాం.

- స్వామి, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలరు

కొన్ని అక్రమాలు ఇలా..

- గార్లదిన్నెలోని 11వ నంబరు దుకాణంలో డబ్బాతో తూకం వేస్తున్నట్లు గుర్తించిన అధికారులు డీలరుపై కేసు నమోదు చేశారు.
- హిందూపురం పట్టణంలోని 13వ నంబరు దుకాణంలో డబ్బాతో బియ్యం తూకం వేస్తూ.. పది కిలోలకు 2 కిలోలు తక్కువ ఇస్తున్నట్లు గుర్తించారు. డీలరుపై కేసు నమోదు చేశారు.
- మేళాపురంలోని 36, 37వ నంబరు దుకాణాల డీలర్లు తక్కువ తూకం ఇస్తున్నట్లు తేలింది. ఇద్దరిపై కేసు నమోదైంది.
- పెనుకొండ మండలం మావటూరులో 35వ నంబరు దుకాణం డీలరు పది కిలోలకు 800 గ్రాములు తక్కువ ఇస్తున్నట్లు తేలింది. డీలరుపై కేసు నమోదు చేశారు.

అప్పులు తీర్చలేక మహిళా రైతు ఆత్మహత్య



నాగమ్మ (పాత చిత్రం)

చిన్మయనగర్ (రాప్తాడు), న్యూస్‌టుడే: వ్యవసాయంలో పెట్టుబడులు పెట్టినా.. పంటలు చేతికి రాకపోవటంతో చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర వ్యథకు గురై మహిళా రైతు పండమేరులో పడి ఆత్మహత్య చేసుకుంది. కుటుంబీకులు గ్రామ పెద్దలు తెలిపిన వివరాల మేరకు ప్రసన్నాయపల్లి గ్రామానికి చెందిన వెన్నపూస నాగమ్మ (60)కు గ్రామంలో ఐదు ఎకరాల పొలం ఉంది. ఐదేళ్ల నుంచి పొలంలో వేరుసెనగ, ఇతర పంటలను సాగుచేస్తున్నా పంట సకాలంలో చేతికి రాకపోవడంతో తెచ్చిన అప్పులు తీర్చలేకపోయింది. ఇంటి నిర్వహణ, పంటలు సాగుకు వడ్డీ వ్యాపారులు, స్థానిక బ్యాంకుల్లో దాదాపు రూ. 8 లక్షలు అప్పులు చేయాల్సి వచ్చింది. పంటలు చేతిక రాకపోవడంతో చేసిన అప్పులు తీర్చాలని, పొలం అమ్మాలని కుమారులు ఇద్దరూ ఆమెపై ఒత్తిడి తెచ్చారు. ఇటు పొలం అమ్మలేక, అటు వడ్డీ వ్యాపారుల ఒత్తిడి భరించలేక తీవ్ర వ్యథకు లోనై నీటిలో పడి ఆత్మహత్య చేసుకుందన్నారు. వారం రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయిందని చెప్పారు. కుటుంబీకులు, బంధువులు వెతికినా ఆచూకీ తెలియలేదన్నారు. మంగళవారం పత్రికల్లో వచ్చిన గుర్తుతెలియని మహిళ మృతి అనే కథనాలను చూసి కుటుంబీకులు పరిశీలించగా మృతిచెందింది నాగమ్మేనని గుర్తించారు. సంఘటన వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు స్థానిక ఎస్సై ధరణిబాబు తెలిపారు.

జాతీయ వైద్య కమిషన్ ఏర్పాటు తగదు



నిరసన తెలియజేస్తున్న వైద్యులు

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: భారత వైద్య మండలి(ఎంసీఐ) స్థానంలో జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ భారత వైద్యుల సంఘం(ఐఎంఏ) ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కమిషన్ బిల్లు వైద్య రంగానికే గొడ్డలి పెట్టు వంటిదని ఐఎంఏ నాయకులు తప్పు పట్టారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల ఓపీ సేవలను పూర్తిగా బంద్ చేశారు. కేవలం అత్యవసర చికిత్సలు మాత్రమే అందించారు. ఈ సందర్భంగా ఐఎంఏ హాలులో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అనంతరం అక్కడి నుంచి నల్లబాడ్జీలను ధరించిన వైద్యులు తెలుగుతల్లి విగ్రహం దాకా నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎంఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ అచ్యుత్ ప్రసాద్, మనోరంజన్‌రెడ్డి, ఏపీజీడీఏ అధ్యక్ష, కార్యదర్శులు ఆచార్య రామస్వామినాయక్, ఆచార్య వీరభద్రయ్య, అప్నా అధ్యక్షుడు అక్బర్ సాహెబ్, రాష్ట్ర జనరల్ కౌన్సిలర్ సభ్యులు కేశన్న, మురళీకృష్ణ, కొండయ్య, శ్రీనాథ్, భానుకిరణ్, దివ్యశ్రీ రామ్మోహన్ మాట్లాడుతూ ఎంసీఐ వ్యవస్థను అవినీతి నెపంతో రద్దు చేయడం బాధాకరం అన్నారు. దేశంలో పలు శాఖలు, ప్రభుత్వ సంస్థలు అవినీతిలో కూరుకుపోయాయి. వాటన్నింటిని రద్దు చేయడానికి వీలవుతుందా అని ప్రశ్నించారు. వైద్య రంగాన్ని మాఫియా గుప్పెట్లో పెట్టుకోవడానికి బిల్లును తీసుకు రావాలని చూస్తే అడ్డుకుంటామన్నారు. కనీసం 300 మందితో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసేలా డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. యూజీసీ తరహాలోనే వైద్య గ్రాంటు కమిషన్(ఎంజీసీ)ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా కోశాధికారి డాక్టర్ భానుమూర్తి, ఉపాధ్యక్షులు డాక్టర్ బాబా యునస్, కేవెల్ సుబ్రహ్మణ్యం, మేడా ఆత్మారామ్, సహాయ కార్యదర్శులు అభిషేక్, వైద్యులు అంజనీకుమార్, చంద్రఓబుళరెడ్డి, బలరామిరెడ్డి, వినయ్, నాగేంద్ర, గుత్తా రవీంద్ర, మాధవరావు, శ్రీకాంత్‌రెడ్డి, నాగమోహన్, శ్రీనివాసులు, ప్రవీన్‌దీన్, నిరంజన్‌రెడ్డి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేకే ఎక్స్‌ప్రెస్ 12 గంటలు ఆలస్యం

గుంతకల్లురైల్వే (గుంతకల్లు), న్యూస్‌టుడే : న్యూదిల్లీ నుంచి గుంతకల్లు మీదుగా బెంగళూరుకు వెళ్లే కర్ణాటక సూపర్‌ఫాస్టు ఎక్స్‌ప్రెస్ రైలు మంగళవారం 12 గంటలు ఆలస్యంగా ప్రయాణించింది. ఉత్తర భారతదేశంలో విపరీతమైన మంచు కారణంతో పాటు రాయచూరు థర్మల్ పవర్ స్టేషన్ సమీపంలో వ్యాగన్లు పట్టాలు తప్పడంతో కె.కె. ఎక్స్‌ప్రెస్ ప్రయాణానికి అంతరాయం కలిగింది. ఉదయం ఏడు గంటలకు వెళ్లాల్సిన రైలు రాత్రి ఏడు గంటలకు బెంగళూరు వైపు వెళ్లింది. నాలుగు ఖాళీ గూడ్సు వ్యాగన్లు పట్టాలు తప్పడంతో గుంతకల్లు నుంచి సంఘటనా ప్రదేశానికి బ్రేక్‌డౌన్ స్పెషల్‌ను తరలించి మరమ్మతులు చేశారు.

బ్యాక్‌లాగ్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో 57 బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి కలెక్టర్ వీరపాండియన్ నోటిఫికేషన్ జారీ చేశారు. తద్వారా నాలుగో తరగతి ఉద్యోగులను నియమించనున్నారు. దరఖాస్తులు అందించేందుకు కలెక్టరేట్‌లోని మీకోసం కాల్‌సెంటర్ల ముందు ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరుగా బాక్సులను ఏర్పాటు చేశారు. ఈనెల 12 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. పత్రాల పరిశీలన అనంతరం మార్చి ఒకటో తేదీ నాటికి విధుల్లోకి తీసుకుంటామని డీఆర్వో రఘునాథ్ తెలియజేశారు.

నట శిఖరానికి కళా నీరాజనం

◆ నాటక రంగానికి బళ్లారి రాఘవ కృషి అమోఘం ◆ రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవాలు ప్రారంభం


డప్పు వాయిస్తున్న మాదాల రవి, ఎల్బీ శ్రీరామ్


హాజరైన కళాకారులు



ప్రసంగిస్తున్న రాచపాళెం, బళ్లారి రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న అతిథులు

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: నాటకరంగం ద్వారా ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందిన మహనీయుడు బళ్లారి రాఘవ అని కేంద్ర సాహితీ పురస్కార గ్రహీత రాచపాళెం చంద్రశేఖరరెడ్డి తెలిపారు. అనంతపురం ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో కళాప్రపూర్ణ బళ్లారి రాఘవ రాష్ట్ర స్థాయి ప్రజా సాంస్కృతిక ఉత్సవాలు, ప్రజానాట్యమండలి 9వ రాష్ట్ర మహాసభలు ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరగనున్న ఈ కార్యక్రమాల్లో మొదటిరోజైన మంగళవారం ఉదయం స్థానిక లలితకళా పరిషత్తులో సమావేశం నిర్వహించారు. మొదట నిర్వాహకులు, అతిథులు బళ్లారి రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రముఖ సాహితీవేత్తలు శాంతినారాయణ, ఏలూరి యంగన్న, రమేష్‌నారాయణ, శ్యామసుందరశాస్త్రి, గేయానంద్, సీపీఎం రాష్ట్రకార్యదర్శి మధు తదితరులు పాల్గొన్నారు. రాచపాళెం మాట్లాడుతూ నాటక, సాహిత్య, కళా రంగాల్లో అనంత పేరును చిరస్థాయిగా నిలిపిన మహనీయుల్లో బళ్లారి రాఘవ ప్రముఖులన్నారు. అనంత పేరును చిరస్థాయిగా నిలిపిన బళ్లారి రాఘవను స్మరించుకోవడం మన కర్తవ్యమన్నారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని పలుప్రాంతాల నుంచి విచ్చేసిన కళాకారులు ఆలపించిన విప్లవ, జానపద గీతాలు ఆకట్టుకున్నాయి. ఆహ్వాన సంఘం సభ్యులు ఈశ్వరయ్య, నారాయణస్వామి, కోటేశ్వరరావు, తరిమెల అమరనాథరెడ్డి, కదిరి నరసింహులు, రామాంజనేయులు, సాహితీవేత్తలు గుత్తా హరి, అశ్వర్థరెడ్డి, జూపల్లి ప్రేమ్‌చంద్, ప్రజానాట్యమండలి సభ్యులు బాషా, యాదగిరి, కోటి, జగ్గరాజు, దేవేంద్ర, రమేష్‌గౌడ్, బేరేగౌడ తదితరులు పాల్గొన్నారు.


జజ్జనక జనారే..

కళారంగంతో చైతన్యం...

ప్రజలను ఉత్తేజపరుస్తూ.. చైతన్యవంతులను చేసే ఆయుధం కళా రంగమని సినీనటుడు మాదాల రవి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఆర్ట్సుకళాశాల మైదానంలో బహిరంగసభ, కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు కళాకారుల ఆధ్వర్యంలో నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. కళావేదిక ఆధ్వర్యంలో బళ్లారి రాఘవ ఉత్సవాలు నిర్వహించడం గర్వకారణమన్నారు. నేడు వంద మందిని చంపిన వారిని హీరోలుగా చూపిస్తున్నారని, చంపేవాడు నాయకుడు కాదని.. కాపాడే వాడే నాయకుడన్నారు. సినీనటుడు ఎల్బీ శ్రీరామ్ మాట్లాడుతూ, నాటకాల ద్వారానే ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయవచ్చన్నారు. రంగస్థలంపై నటించిన నాటకానికి గాను ఉత్తమ హాస్యనటుడిగా 1980లో బళ్లారి రాఘవ అవార్డు పొందినట్లు గుర్తు చేశారు. ఈసందర్భంగా తప్పెటగూళ్లు, వేమన రూపకం, ధింసా, యూత్‌డ్యాన్స్, మన్యవిప్లవం, భార్య ఓభర్త, గోగ్రహణం, మద్యంపై యుద్ధం వంటి నాటికలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.


ఆకట్టుకున్న ప్రదర్శన


కళాకారుడి నృత్యం


డప్పు కళాకారుల ప్రదర్శన


అలరించిన కళాకారులు

యువతతో పోటీ పడుతున్నా!

- హాస్యనటుడు ఎల్బీ శ్రీరామ్



యువతతో పోటీ పడి మరీ షార్ట్ ఫిల్మ్‌లు తీస్తున్నా. సమాజంలో చాలా చోట్ల ఇంకా మంచి బతికే ఉందని చెప్పడం కోసమే షార్ట్ ఫిల్మ్స్ తీస్తున్నా. ఇప్పటికి 30 వరకు తీశా. అందులో 'గంగిరెద్దు', డోలు సన్నాయి.. ఎందరో మహానుభావులు వంటివి తెలుగు ప్రజలు ఎక్కువగా ఆదరించారు. లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ (ఎల్‌బీ) పేరిట నేను తీసే చిత్రాలను.. ఎల్బీ శ్రీరామ్ హార్ట్ ఫిల్మ్స్‌గా సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తున్నా.



ప్రతి నెల ఒకటో తేదీన కచ్చితంగా షార్ట్ ఫిల్మ్‌ను అప్‌లోడ్ చేస్తా. యువత... కేవలం ప్రేమ, తమ లక్ష్యాలకు సంబంధించినవే కాకుండా తమ చుట్టూ చోటుచేసుకుంటున్న అన్ని అంశాలను స్పృశిస్తూ షార్ట్‌ఫిల్మ్స్ తీస్తే రాణించగలరు. నాటకాల్లో నటించిన అనుభవంతోనే సినిమాల్లోకి వచ్చా. మొదటి నాటకం లంకా దహనం నుంచి నటప్రస్థానం ప్రారంభమైంది. ఎంతో మంది కళాకారులను తయారు చేసిన కళామతల్లి... ప్రజానాట్యమండలి. ఇలాంటి మహాసభలు రెండు మూడేళ్లకోసారి కాకుండా ఏటా నిర్వహించాలి. తొలిసారిగా వచ్చినా అనంత ప్రజలు చూపిన ఆదరాభిమానాలు మరువలేను.

సినీ ఉషస్సుకు నాటకాలే పునాది

- నటుడు మాదాల రవి



సమాజాన్ని మేలుకొల్పే దిశగా ప్రజా నాట్యమండలి చేస్తున్న కృషి గొప్పది... వందేళ్ల సినీ చరిత్రకు మండలే పునాది. ఇక్కడికి రావడం ఇది ఆరోసారి. సాయుధ పోరాట కాలం నుంచి నేటి వరకు ఎన్నో సామాజిక రుగ్మతలపై ప్రజా నాట్యమండలి కళాకారులు పాటలు, కళారూపాల ద్వారా సమాజంలో చైతన్యం తీసుకొస్తున్నారు. నాన్న మాదాల రంగారావు సైతం నాట్యమండలి ఇచ్చిన స్ఫూర్తితోనే సమాజాన్ని మేలుకొల్పే దిశగా సినిమాల్లో నటించారు. నాటి మేటి నటులు మిక్కిలినేని, జగ్గయ్య, గుమ్మడి, జమున.. వీరంతా ప్రజా నాట్యమండలి వారే. ప్రజా కళలు కునారిల్లుతున్న ఈ తరుణంలో వీటికి ఓ కొత్తరూపు తేవాలంటే.. సామాజిక మాధ్యమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి. కళారూపాలను వాట్సాప్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేయాలి. ఎంతో లోతైన భావాలను సైతం పాట రూపంలో పలికించి, దృశ్యరూపంలో ప్రదర్శించగల కళాశక్తి కేవలం ప్రజా నాట్యమండలి కళాకారులకే ఉంది. ఈ ఏడాది మే నుంచి సొంత బ్యానర్‌లో సమాజంలో చైతన్యం కలిగించే సినిమాలతో ప్రేక్షకుల ముందుకొస్తా.

- న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం

కొత్తచెరువమ్మ గుడి పరిసరాల్లో సీఎం సభాస్థలి


కొత్తచెరువులో ప్రధాన మరువ దగ్గర పరిశీలిస్తున్న కలెక్టరు, ప్రభుత్వ చీఫ్‌విప్

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువమ్మ ఆలయం ఎదురుగా ప్రధాన మరువ దగ్గర ముఖ్యమంత్రి చంద్రబాబు జలహారతి ఇవ్వడానికి వీలుగా ఏర్పాట్లు చేయడానికి జిల్లా కలెక్టరు వీరపాండియన్, ప్రభుత్వ ఛీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి పరిశీలించారు. 11న ధర్మవరం జన్మభూమి మాఊరు కార్యక్రమంలో పాల్గొనడానికి ముఖ్యమంత్రి పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. గత ఏడాది ఆయన బుక్కపట్నం జన్మభూమి సభలో ఇచ్చిన హామీ మేరకు చెరువును కృష్ణాజలాలతో నింపారు. రెండు, మూడు రోజుల్లో చెరువులో నీటిమట్టం పూర్తిగా పెరిగి మరువ ప్రవహించే అవకాశం ఉంది. ఈనేపథ్యంలో చెరువు ప్రధాన మరువ దగ్గర జలహారతి ఇవ్వడానికి అధికార యంత్రాంగం సన్నాహాలు ప్రారంభించింది. గ్రామదేవత ఆలయం, కమ్మపాళ్యంలోని చింతతోపు తదితర ప్రదేశాలను సభాస్థలికి పరిశీలించారు. తరువాత మరువపై పరిశీలించారు. వాహనాల పార్కింగ్‌కు వీలుగా ఆలయం పక్కన స్థలాన్ని తయారు చేయాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. తరువాత చెరువు మరువ ప్రవహించడానికి ఇంకా ఒకటిన్నర అడుగు ఉండడంతో ప్రధాన కాలువలో ఎగువ నుంచి నీటిని పూర్తిగా మళ్లించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మోహన్, తహసీల్దార్ వసంతకుమార్, నీటి పారుదల డీఈ రమేష్‌చంద్ర, స్థానిక తెదేపా నాయకులు లక్ష్మీనారాయణ, రఘుపతి, హరినాథ్‌చౌదరి, వేణు, దాల్‌మిల్ సూరి, కన్వీనర్ దామోదర్, పెదరాసు సుబ్రమణ్యం, కొండసాని సురేష్‌రెడ్డి, సీఐ రవికుమార్, ఎస్ఐ రాజేష్ పాల్గొన్నారు.

ధర్మవరం చెరువుకు జలహారతి....

ధర్మవరం, న్యూస్‌టుడే: ఈ నెల 11న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను మంగళవారం కలెక్టర్ వీరపాండియన్, ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, ప్రత్యేక అధికారి వెంకటేశం, ఆర్డీవో బాలానాయక్, అధికారుల బృందంతో కలసి పరిశీలించారు. లక్ష్మీచెన్నకేశవపురం సమీపంలోని చెరువు ప్రాంతం వద్ద సభావేదికను ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించారు. సమీప ప్రాంతంలో హెలీప్యాడ్ ఏర్పాటు చేసేందుకు ఆర్‌అండ్‌బీ, రెవెన్యూ అధికారులతో కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడారు. ధర్మవరం చెరువుకు కృష్ణాజలాలు చేరడంతో ముఖ్యమంత్రి జలహారతి ఇవ్వనున్నారు. జలహారతి నిర్వహణ, జన్మభూమి సభ ఒకే ప్రాంతంలో ఉండే విధంగా సభాస్థలిని ఏర్పాటు చేస్తున్నారు. ఎస్పీ అశోక్‌కుమార్, పోలీసు అధికారులతో కలసి సభావేదిక, హెలీప్యాడ్ ప్రాంతాన్ని, చెరువును పరిశీలించి భద్రత ఏర్పాట్లపై చర్చించారు. సభాస్థలి ఖరారు కావడంతో పనులు చేపట్టేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది.

హిందూపురం

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

హిందూపురంఅర్బన్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ చంద్రశేఖర్, ఏఈ మహబూబ్‌బాషా తెలిపారు. రహమత్‌పూర్, రైల్వేరోడ్, పాండురంగనగర్, అంబేడ్కర్‌నగర్, వీడీ రోడ్, డీఎల్ రోడ్ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రస్థాయి విజ్ఞాన ప్రదర్శనకు ఎంపిక

ధనాపురం(హిందూపురం): పరిగి మండలం ధనాపురం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినులు రాష్ట్రస్థాయి విజ్ఞానపోటీలకు ఎంపికైనట్లు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు తెలిపారు. 'సహజవనరులు.. నిర్వహణ' అనే అంశంపై సుకన్య, నీటితో నడిచే వాహనం అనే అంశంపై డి.శిరీష, గుల్జార్‌బాను ఎంపికైనట్లు తెలిపారు. ఎం.రాధమ్మ గైడ్ టీచర్‌గా వ్యవహరించారన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం



మాట్లాడుతున్న ఎంపీపీ నౌజియాభాను

చాగలేరు, మొరసనపల్లి(చిలమత్తూరు): ప్రజలు ఎలాంటి సమస్యలున్నా వినతుల రూపంలో అందించాలని ఎంపీపీ నౌజియాభాను పిలుపునిచ్చారు. మొరసనపల్లి సర్పంచి రామలక్ష్మమ్మ, చాగలేరులో సర్పంచి అనుశ్రీ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. చాగలేరు పంచాయతీలో తాగునీటి సమస్య ఎందుకు పరిష్కరించటంలేదని జడ్పీటీసీ లక్ష్మినారాయణరెడ్డి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ సుబ్రమణ్యాన్ని ప్రశ్నించారు. మొరసనపల్లి పంచాయతీలో అంగన్‌వాడీ కేంద్రాలకు ఉపాధ్యాయుడు రవికుమార్ కుర్చీలు, మురళి టేబుల్ అందజేస్తున్నట్లు ఏసీడీపీవో వరలక్ష్మి పేర్కొన్నారు. మండలవ్యాప్తంగా 791 మహిళ సంఘాలకు రూ.1.32 కోట్లు వడ్డీలేని రుణాలు మంజూరైనట్లు ఏపీఎం నారాయణ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా కార్యదర్శి అంజినప్ప, తహసీల్దార్ మారుతిప్రసాద్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో రమణ, నియోజకవర్గ ప్రత్యేకాధికారి విశ్వనాథ, మండల ప్రత్యేకాధికారి శుభదాస్, వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, ఎంపీటీసీ మౌనికారెడ్డి, మండల తెదేపా కన్వీనర్ బాబురెడ్డి, ఆర్ఐలు భాస్కర్‌రెడ్డి, బిలాల్, వీఆర్వోలు నరసింహళ్ల, రామాంజీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కొండూరు, నాయనిపల్లి(లేపాక్షి): మండలంలోని కొండూరు, నాయనిపల్లిలో మంగళవారం జన్మభూమి మాఊరు నిర్వహించారు. సర్పంచిలు శివప్ప, సదాశివరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశాల్లో ఎంపీపీ హనోక్ మాట్లాడుతూ రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ట్రాక్టర్లు, రాయితీతో విత్తనాలు, ఎరువులు అందిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించారు. ఉపాధి బిల్లులు సక్రమంగా అందడం లేదంటూ నాయనిపల్లిలో గ్రామస్థులు అధికారులకు విన్నవించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆదినారాయణరెడ్డి, మండల ప్రత్యేకాధికారి రాజేంద్రప్రసాద్, తహసీల్దార్ ఆనంద్‌కుమార్, ఎంపీడీవో సులోచన, ఎంఈవో నాగరాజునాయక్, వ్యవసాయాధికారి సురేంద్రనాయక్, వైద్యాధికారి శ్రీదేవి, పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు తిప్పేస్వామి, పశువైద్యాధికారి హేమలత, ఏఈలు అశ్వర్థనారాయణ, జ్యోత్స్న, హనుమేనాయక్, ఉపాధి ఏపీఓ లక్ష్మీభాయి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కొండూరులో చంద్రన్న సంక్రాంతి కానుకల అందజేత



యర్రగుంటలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

యర్రగుంట, ఊటుకూరు(పరిగి): యర్రగుంటలో మండల ప్రత్యేక అధికారి నాగరంగయ్య ఆధ్వర్యంలో సర్పంచి వెంకటరమణప్ప అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో జడ్పీటీసీ సూర్యనారాయణ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీడీఓ బాలమునయ్య, ఎంఈఓ లక్ష్మీదేవి, ఉపాధి హామీ ఏపీవో సోమశేఖర్, ఎస్ఐ రాంభూపాల్, స్థానిక నాయకులు గోపి, నరసింహమూర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఊటుకూరులో సర్పంచి ఈశ్వరప్ప అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో తహసీల్దార్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కోడిగుడ్లు సక్రమంగా పంపిణీ చేయడం లేదని కొందరు యువకులు ఫిర్యాదు చేశారు. తమ ఇళ్లకు ప్రభుత్వం ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పిస్తోందని, అధికారులు కనెక్షన్లు తొలగించారని ఎస్సీ లబ్ధిదారులు ఏఈ వేణుగోపాల్‌తో వాగ్వాదానికి దిగారు. గర్భిణులకు సీమంతం చేసేందుకు దాత కురిడీ ముద్దుకృష్ణ పసుపు, కుంకుమ, చీర, సారెలు సమకూర్చారు. పంపిణీ విషయంలో వివాదం రేగింది. గ్రామసభకు ఎంపీటీసీ రామలక్ష్మమ్మ, తెదేపా సీనియర్ నాయకుడు ఎస్ఎన్ గోవిందరెడ్డి గైర్హాజరయ్యారు. ఊటుకూరులో చంద్రన్న బీమా కింద లబ్ధిదారులకు రూ.3.30లక్షల చెక్కులను పంపిణీ చేశారు.



మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ లక్ష్మీ

హిందూపురం, న్యూస్‌టుడే: స్వచ్ఛ హిందూపురం సాధనకు ప్రజలు సహకరించాలని, మరుగుదొడ్లు ఉపయోగించుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మీ సూచించారు. జన్మభూమి కార్యక్రమం మంగళవారం పట్టణంలో 1, 8, 18, 20 వార్డుల్లో నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ ప్రజలు పురసేవా యాప్‌ను ఉపయోగించుకోవాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాము, నోడల్ అధికారి సుధాకర్, నాయకులు నాగరాజు, తిమ్మయ్య, కౌన్సిలర్లు మాలక్క, చంద్రకళ, సరోజ, సునీతాలతో పాటు రోషన్ అలీ, నంజప్ప తదితరులు పాల్గొన్నారు.

బాలంపల్లి(హిందూపురం గ్రామీణం): జన్మభూమి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సమస్యలు పరిష్కారమవుతాయని హిందూపురం ఎంపీపీ డి.సుభద్రమ్మ, జడ్పీటీసీ సభ్యుడు కె.ఎ.ఆదిరానారాయణ పేర్కొన్నారు. తహసీల్దార్ చల్లా విశ్వనాథ్ పర్యవేక్షణలో మంగళవారం బాలంపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణంలో సర్పంచి శ్రీదేవి అధ్యక్షతన జన్మభూమి మా ఊరు నిర్వహించారు. ఉపాధిహామీ జాబ్‌కార్డులు పొందిన 22మంది కూలీలకు సమాచార పుస్తకాలు, ఇద్దరికి చంద్రన్న బీమా పథకం ద్వారా రూ.30వేలు, గ్రామైఖ్య మహిళా సంఘాల్లోని సభ్యులకు పసుపు కుంకుమ పథకం ద్వారా రూ.6వేలు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు నాగభూషణం, చెన్నారెడ్డి, ఈఓఆర్‌డీ శివన్న, ఎంఈఓ గంగప్ప, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు రవికుమార్,ఉద్యానశాఖ అధికారి సుదర్శన్, ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి కాశీవిశ్వనాథ్, పీఆర్ ఏఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ఎస్ఐ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. చలివెందలలో సర్పంచి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ రంగనాయకులు మాట్లాడుతూ గత జన్మభూమిలో ఇచ్చిన వినతుల్లో 75 శాతానికిపైగా పరిష్కారమయ్యాయన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఉపతహసీల్దార్ మైనుద్దీన్, ఇతర అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



బాలంపల్లిలో సంక్రాంతి కానుకలు అందిస్తున్న ఎంపీపీ సుభద్రమ్మ తదితరులు

తప్పిన ప్రమాదం

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: సదాశివనగర్ ప్రధాన కూడలిలో మంగళవారం మధ్యాహ్నం టిప్పర్ తగిలి విద్యుత్తు స్తంభం విరిగింది. ఆ సమయంలో సరఫరా ఉండటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అధికారులకు సమాచారం అందించటంతో సరఫరా నిలిపివేశారు. టిప్పర్‌లో మట్టిని దింపేసిన అనంతరం ట్రక్కుతో అలాగే ముందుకు రావటంతో స్తంభానికి తగిలి విరిగింది. డీఈ చంద్రశేఖర్, ఏఈ రామప్రసాద్‌రెడ్డి ఆ ప్రాంతానికి చేరుకొని మరమ్మతులు చేపట్టి రాత్రికి సరఫరా పునరుద్ధరించారు.

ముగిసిన అన్నదానం

హిందూపురంఅర్బన్,న్యూస్‌టుడే: దాతల సహకారంతో అయ్యప్పస్వామి అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులకు చేపట్టిన అన్నదాన కార్యక్రమం మంగళవారం ముగిసింది. నవంబరు 20న ఈ కార్యక్రమం ప్రారంభమైంది. కమిటీ ఆధ్వర్యంలో దాదాపు ఎనిమిదేళ్లుగా కొనసాగిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. దాతలకు ధన్యవాదాలు తెలిపారు. కమిటీ ప్రతినిధులు డీఈ రమేష్‌కుమార్, శ్రీరాములు, మణి, గురుస్వామి రవి, నాగేంద్ర, సంజీవ, రామాంజి, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



ముగింపు సందర్భంగా సమావేశమైన కమిటీ ప్రతినిధులు, భక్తులు

ఉపాధ్యాయుడికి సన్మానం

చిలమత్తూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుడు రాయపాటి శివ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీశారని ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉర్దూ పాఠశాలలో శివను సన్మానించారు. గ్రామీణప్రాంత విద్యార్థుల్లో కళలను వెలికితీస్తూ, వారిలోని సృజనాత్మకతకు పదును పెడుతూ ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో హఫీజ్‌ఖాన్, మహమ్మద్ దౌల, సలిమాబీ, వ్యాయామ ఉపాధ్యాయుడు రామ్మూర్తినాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

12 యువ చైతన్య ప్రదర్శన



సమావేశంలో చర్చిస్తున్న యువమోర్చా ప్రతినిధులు

హిందూపురంఅర్బన్, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతిని 12న వేడుకగా నిర్వహించుకుందామని యువమోర్చా ప్రతినిధులు అన్నారు. వేడుకల నిర్వహణపై మంగళవారం యువమోర్చా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీడీ పార్థసారథి మాట్లాడుతూ చిన్నమార్కెట్ నుంచి ప్రధాన యువచైతన్య ర్యాలీ, 12 నుంచి 19 వరకు స్వచ్ఛభారత్, వివేకానంద జీవితచరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రతినిధులు రమేష్‌రెడ్డి, వరప్రసాద్, ఆదర్శకుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, తిరుమలేష్, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

పరిగి, న్యూస్‌టుడే: పరిగిలోని స్థానిక 90 ఇళ్ల కాలనీలోని ప్రభుత్వ చౌక డిపోలో మంగళవారం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కానుకలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సూర్యనారాయణ తెలిపారు. వైస్ ఎంపీపీ చౌడప్ప, స్థానిక నాయకులు నరసయ్య, కన్నప్ప, నాగభూషణ్ గౌడ్, వేణుగోపాల్, డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

హిందూపురం

గ్రంథాలయ భవనానికి స్థలం కేటాయింపు

హిందూపురంఅర్బన్: గ్రంథాలయ నూతన భవనం ఏర్పాటుకు తహసీల్దార్ కార్యాలయం సమీపంలో స్థలం కేటాయించినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గౌస్‌మొయిద్దీన్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆర్డీటీ సహకారంతో త్వరలో భవన నిర్మాణం చేపడతామన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ రోషన్‌వలీ, గ్రంథాలయ అధికారిణి విజయకుమారి తదితరులు ఉన్నారు.

కొత్త ఏడాది...ప్రగతి మంత్రం

హిందూపురం, న్యూస్‌టుడే

ప్రగతే లక్ష్యమని ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. కొత్త ఏడాది చేపట్టబోయే కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకొన్నారు. ప్రధాన లక్ష్యాలు, కార్యాచరణ నిర్దేశించుకొన్నారు. అధికారుల సహకారంతో అడుగులు వేసేందుకు శ్రీకారం చుట్టారు.

- **నియోజకవర్గం:** హిందూపురం
- **మండలాలు:** హిందూపురం గ్రామీణం, లేపాక్షి, చిలమత్తూరు
- **జనాభా:** 3.20లక్షలు

తాగు, సాగునీటిపైనే దృష్టి



– నందమూరి బాలకృష్ణ, ఎమ్మెల్యే

☛ సాగు, తాగునీటిపైనే ప్రధానంగా దృష్టి సారించాం. హంద్రీనీవా రెండోదశలో హిందూపురం, మడకశిర నియోజకవర్గాలకు సాగునీరు తెచ్చేందుకు పనులు జరుగుతున్నాయి. తరచూ సమీక్ష నిర్వహిస్తున్నాం.

☛ హిందూపురం ప్రజలు కొన్నేళ్లుగా తాగునీటి సమస్యతో కొట్టుమిట్టాడుతున్నారు. సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.194 కోట్లతో ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా గొల్లపల్లి జలాశయం నుంచి నీటిని తీసుకొచ్చే పనులు ఊపందుకొన్నాయి. మరో మూడు నెలల్లో పూర్తి చేసుకొని ఈ వేసవికి నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నదే ధ్యేయం.

☛ పారిశ్రామిక అభివృద్ధే లక్ష్యం. నియోజకవర్గంలో ఐటీ, బయోటెక్, దుస్తుల తయారీ పరిశ్రమలు తీసుకొస్తాం. వలసలు, నిరుద్యోగ సమస్య నివారణ దిశగా అడుగులు వేస్తాం.

విద్య, వైద్యానికి పెద్దపీట

– సుభద్రమ్మ, ఎంపీపీ, హిందూపురం



✻ విద్య, వైద్యానికి పెద్దపీట వేసే దిశగా నూతన సంవత్సరంలో అడుగులు వేస్తున్నాం. గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకొన్నాం.

✻ హిందూపురం గ్రామీణ మండలంలో మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. బసనపల్లి, బేవనహళ్లి, చౌళూరులలో. వైద్యసేవలపై ప్రత్యేకదృష్టి సారిస్తాం.

✻ గ్రామీణ మండలంలో మరిన్ని పరిశ్రమలు తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే బాలకృష్ణ పేర్కొన్నారు. ప్రధానంగా తూమకుంట, గోళ్లాపురంలలో దుస్తుల తయారీ పరిశ్రమలు నెలకొల్పి మహిళలకు ఉపాధి కల్పించాలన్నదే ధ్యేయం.

పర్యాటక ప్రగతి...

– హనోక్, ఎంపీపీ, లేపాక్షి



▼ ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో లేపాక్షిని పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నాం. 2016లో ఉత్సవాలు చేశాం. మళ్లీ వచ్చేనెలలో విజయనగర కీర్తిచాటేలా వేడుకలు జరగనున్నాయి. రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఉత్సవాల సమయానికి పూర్తి చేసేదిశగా ముందుకెళుతున్నాం.

▼ మండలంలో రహదారులు, కాలువల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇచ్చి ఆదిశగా పనులు చేపడుతున్నాం.

పట్టణ రూపురేఖలు మార్చుతాం



– రావిళ్ల లక్ష్మీ, మున్సిపల్ ఛైర్‌పర్సన్, హిందూపురం

❒ జిల్లాలోనే హిందూపురం అంటేనే ప్రత్యేక గుర్తింపు ఉంది. మరింత అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకెళుతున్నాం.

❒ పట్టణంలో రహదారుల అభివృద్ధికి ఎమ్మెల్యే బాలకృష్ణ రూ.66 కోట్లు మంజూరు చేయించారు. అంతర్గత రహదారులు, విద్యుత్తు దీపాలు, డ్రైనేజీల రూపురేఖలు మార్చుతాం.

❒ కూల్చివేసిన కూరగాయల మార్కెట్ స్థానంలో రూ.23 కోట్లతో నూతన మార్కెట్‌ను అధునాతన హంగులతో నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నాం అతిత్వరలో పనులకు శ్రీకారం చుడతాం.

❒ హిందూపురంలో పేదలు కొన్నేళ్లుగా ఇళ్లకోసం ఎదురు చూస్తున్నారు. జీ+3 పద్ధతిలో 11వేల గృహాలు నిర్మించేందుకు అధికారులు శ్రీకారం చుట్టారు.

రహదారుల అభివృద్ధి

–నౌజియాభాను, ఎంపీపీ, చిలమత్తూరు

▼ ఇంటింటికీ తెలుగుదేశంలో గ్రామాల్లో పర్యటించినప్పుడు ప్రజలు సిమెంటు రహదారులు కావాలని కోరారు. ఇందుకు రూ.10 కోట్లు అవసరం. ఎమ్మెల్యే సహకారంతో నిధులు తీసుకొచ్చి రహదారులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నాం.

▼ చిలమత్తూరు మండలానికి హంద్రీనీవా నీళ్లు తీసుకొచ్చేలా జడ్పీటీసీ లక్ష్మీనారాయణరెడ్డితో కలిసి ప్రయత్నాలు చేస్తున్నాం. రూ.27 కోట్లతో ప్రణాళికలు తయారుచేసి ప్రభుత్వానికి అందించాం.

▼ కొడికొండలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు వెళ్లాయి. మంజూరైతే చుట్టుపక్కల 30 గ్రామాల ప్రజలకు అనువుగా ఉంటుంది.



విద్యార్థినులకు కరాటే శిక్షణ

చోళసముద్రం(లేపాక్షి), న్యూస్‌టుడే: మహిళల ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని చోళసముద్రం ఉన్నత పాఠశాలలో 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థినులకు మంగళవారం ఆర్ఎంఎస్ఏ ఆధ్వర్యంలో మార్షల్‌ఆర్ట్స్‌లో శిక్షణ ఇచ్చారు. మహిళలు తమనుతాము రక్షించుకునేందుకు కరాటే ఉపయోగపడుతోందని తెలిపారు. వారంలో రెండురోజులు శిక్షణను ఇవ్వనున్నట్లు కరాటే మాస్టర్ ఫైరోజ్ తెలిపారు. కార్యక్రమంలో పీడీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మట్కా బీటర్ల అరెస్టు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రహమత్‌పూర్ సర్కిల్‌లో మట్కా బీటర్లను అదుపులోకి తీసుకున్నారు. మట్కా రాస్తున్నట్లు వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందడంతో సీఐ చినగోవిందు, సిబ్బంది దాడులు చేశారు. ముగ్గురిని అరెస్టు చేసి మట్కా పట్టీలు, రూ.7560 నగదు స్వాధీనం చేసుకొన్నట్లు సీఐ పేర్కొన్నారు.

బీసీ న్యాయవాదుల కాలమానిని ఆవిష్కరణ

హిందూపురం అర్బన్: బీసీ న్యాయవాదుల కాలమానిని మంగళవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు అంబికా లక్ష్మీనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజరెడ్డి, సీనియర్ న్యాయవాది రామచంద్రారెడ్డి, ఆంధ్రప్రదేశ్ బీసీ న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. న్యాయవాదులు ఐక్యంగా తమ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.



కాలమానిని ఆవిష్కరణ

నీటి కేటాయింపులేని పథకానికి శంకుస్థాపనా?

హిందూపురం అర్బన్: ఎమ్మెల్యే బాలకృష్ణ నీటి కేటాయింపు లేని పథకానికి శంకుస్థాపన చేసి ప్రజలను మోసగించటానికి ప్రయత్నిస్తున్నారని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త నవీన్‌నిశ్చల్ విమర్శించారు. మంగళవారం పాండురంగనగర్‌లోని తన నివాసగృహంలో విలేకరులతో మాట్లాడారు. శ్రీశైలం బ్యాక్‌వాటర్ వినియోగానికి చేపట్టిన జీడిపల్లి రిజర్వాయర్‌కు ఇప్పటివరకు నీటి కేటాయింపే లేదని, దీనిపై ఆధారపడిన గొల్లపల్లి రాజర్వాయర్ నుంచి హిందూపురం పట్టణానికి నీటిని తీసుకొస్తానని ఎమ్మెల్యే చెబుతున్నారన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్ నీటినిల్వ సామర్థ్యం తక్కువగా ఉందని చెరువులకు, కియా పరిశ్రమకు, పట్టణానికి తాగునీటిని ఎక్కడి నుంచి తరలిస్తారని ప్రశ్నించారు. సామర్థ్యం పెంచాలన్నా ప్రస్తుతం త్వరగా సాధ్యమవదన్నారు. అధికార పార్టీ నాయకులు ట్యాంకర్లు పెట్టి నిధులు స్వాహా చేశారని ఆరోపించారు. స్థానికంగా 365 రోజులు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానన్న హామీని ఎమ్మెల్యే విస్మరించారన్నారు. తమ పార్టీలో చేరితేనే ఇల్లు, ఇంటి పట్టా మంజూరు చేస్తామని తెదేపా నాయకులు బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో నాయకులు మల్లికార్జున, ప్రశాంత్‌గౌడ్, శివ, ఆసీఫ్, ఫజులురెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రాల ఆవిష్కరణ

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: నల్గొండ జిల్లా నాగార్జున సాగర్‌లో నిర్వహించే తెలుగురాష్ట్రాల రాజకీయశిక్షణ తరగతుల గోడపత్రాలను మంగళవారం అంబేడ్కర్ కూడలిలో ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు ఆవిష్కరించారు. ప్రతినిధులు ఓబులేశు, రంగనాథ్, వినోద్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో తమకు న్యాయం చేయలేకపోతున్నారని, రాజకీయ చైతన్యం తెచ్చేందుకు శిక్షణ తరగతులు చేపట్టినట్లు వివరించారు. గోడపత్రాల విడుదలలో సంఘం ప్రతినిధులు ప్రకాష్, పవన్, చిన్నారి, వెంకటేష్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ



జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలతో విద్యార్థులు, ప్రిన్సిపల్

టేకులోడుక్రాస్(చిలమత్తూరు), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి పోటీల్లో గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ మాలతి పేర్కొన్నారు. మండల పరిధిలోని టేకులోడుక్రాస్‌లో మంగళవారం ప్రిన్సిపల్, ఉపాధ్యాయబృందం సమావేశం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ డిసెంబర్ 27 నుంచి 29 వరకు జరిగిన రాష్ట్రస్థాయి క్రీడల్లో విద్యార్థినులు ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. సుచిత్ర(6వ తరగతి) 100, 200 మీటర్ల పరుగుపందెం, మానస(10వ తరగతి) 400 మీటర్ల పరుగుపందెం, ఇందు(8వ తరగతి) 800, 1500 మీటర్ల పరుగుపందెం, సంగీత(9వ తరగతి) లాంగ్‌జంప్‌లో, సుచిత్ర ట్రిపుల్‌జంప్‌లో, హైమావతి(10వ తరగతి) జావెలిన్‌త్రోలో విజేతలుగా నిలిచారన్నారు. స్వాతి(10వ తరగతి) చందరంగం పోటీలో ద్వితీయస్థానంలో నిలిచిందన్నారు. పీఈటీ గీతను అభినందించారు. విద్యార్థినులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జయసింహానాయుడు, ఉపాధ్యాయులు రవికుమార్, ప్రసాద్, సత్యనారాయణమూర్తి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

BIRTHDAY GREETINGS







BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Dealers & Distributors (For Mileage) Neo Platron India Pvt. Ltd. Contact Cell Number: 7337441146

BUSINESS OFFER

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేస్తూ రోజూ మంచి ఆదాయం. అచ్చు, మైనము మేమే ఇస్తాము. No Charges. 09791195576, 097908 52975.

EDUCATION

SPOKEN ENGLISH

మీ ఇంట్లో ఉంటూ ప్రతిరోజు 1 గం॥ ఫోన్ ద్వారా ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకుంటున్నారా? (5 am to 11 pm). మీ ఇంట్లోనే హోమ్ ట్యూషన్ లేదా ఇన్స్టిట్యూట్‌లో ట్రైనింగ్ కొరకు ✆ 9440741997. (sin: 2006)

HEALTH CARE

AYURVEDIC

స్వర్ణమేధ: స్వర్ణభస్మం మేధ్య రసాయనాలతో కూడిన స్వర్ణమేధను ఈ నెల 04-01-2018 గురువారం పుష్యమి నక్షత్రం రోజున వేయించండి. పిల్లల్లో జ్ఞాపకశక్తి, మేధాశక్తి, రోగనిరోధకశక్తిని పెంపొందించండి. తరచూ వచ్చే జలుబు, దగ్గు, శ్వాస సంబంధ ఇబ్బందులు, జ్వరం, ఇన్‌ఫెక్షన్‌లను నివారిస్తుంది. వివరాలకు సంప్ర॥ గోకుల్ ఆయుర్వేదిక్ హాస్పిటల్స్, కమలానగర్, అనంతపురం. సెల్: 9885412444.

సిగరెట్లు, మందు త్రాగడం మాన్పించడానికి ఆయుర్వేద మందులు లభించును. అమూల్య ఆయుర్వేద హాస్పిటల్, సెల్: 9440785957.

REAL ESTATE

HOUSE FOR SALE

అపార్ట్‌మెంట్ ధరలకే ఇండిపెండెంట్ ఇండ్లు. తారు రోడ్లు, ఇరువైపుల చెట్లు, వీధి దీపాలు, డ్రైనేజీ, నీటి వసతితో కూడిన సదుపాయాలతో పూర్తి వాస్తు మోడ్రన్ ఎలివేషన్స్‌తో 50 ఇండ్లు గృహసముదాయము, ATP. కళ్యాణదుర్గం రోడ్‌లో కలదు. 9063552577, 8978672705.

TO-LET

ఇండిపెండెంట్ హౌస్ 3 బెడ్‌రూము ఇల్లు బాడుగకు కావలెను. Rent: 15,000 నుండి 18,000 లోపు. తూర్పు, ఉత్తరం ఫేసు ప్రాధాన్యత. ఏరియాలు అరవింద్‌నగర్, రామ్‌నగర్, మారుతీనగర్, కోవూరునగర్, శ్రీనగర్ కాలనీ. సంప్ర॥ 9966641335.

JOBS

Pharmacist (Certificate) Wanted for a Medical Shop Opening Shortly at Anantapur City. Contact with details. 9441355500.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

సబ్ కాంట్రాక్టర్స్ కావలెను:- ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపనీకి రోడ్ అప్రోచెస్‌కు మొరం సప్లయి చేయుటకు స్వంత లారీలు కల్గిన సబ్ కాంట్రాక్టర్స్ కావలెను. ✆ 94401 41586/ 93922 77175.

శ్రీసత్యసాయిబాబా అకాడమి నందు వర్కుచేయుటకు బిజినెస్ ప్రమోటర్స్, రిసెప్షనిస్టు, ఫ్యాకల్టీలు కా॥ (సాప్ స్యాస్, ఆటోక్యాడ్, C++, జావా, ఒరాకిల్) Ph: 7675831587, 8790221889.

Bajaj Life Insurence నందు ఫుల్‌టైమ్ & పార్ట్‌టైమ్ ఉద్యోగాల కొరకు అన్ని మండలాల నుంచి అభ్యర్థులు కావలెను. వయస్సు 25 సం॥ నుండి 65 సం॥ వరకు Ph: 8019345996.

Wanted Cashier Sales Executive, Karigar. Walk in to Tanishq Jewellery, R.F.Road, Anantapur. Contact Cell Number: 9441719143.

MAX ఇన్సూరెన్స్ కంపెనీ నందు ఏజెంట్‌గా పనిచేయుటకు 25 సం॥ నుండి 60 సం॥ లోపు గృహిణులు మరియు రిటైర్డ్ అయినవారు కావలెను. జీతము: 5000+కమీషన్స్ ఇవ్వబడును. సంప్రదించండి. 7386356284.

బెంగుళూరు & మీ జిల్లాలో పనిచేయుటకు ప్యాకింగ్ బాయ్స్, రూరల్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, డ్రైవర్స్, లేడీ టెలికాలర్స్, హెల్పర్స్, ITI & డిప్లొమా ఆల్ ట్రేడ్స్ M/F కావలెను. రూమ్ + మీల్స్ ఫ్రీ. జీతం: 12-18,000. ✆ 91647 79321, 91646 58147.

అనంతపురం మండలాల వారిగా Part time/Full time జాబ్ చేయుటకు ఇంటర్/డిగ్రి వారు అర్జెంటుగా కావలెను. Sal: 6000/- 10,000. శ్రీనివాసజాబ్స్, Ph: 8179486412.

అనంతపురంలో బట్టలషాపు నందు పనిచేయుటకు హెల్పర్స్ మరియు ఆఫీసుబాయ్స్ కావలెను. జీతం: 6,000. 8019381267, 08554 232232.

మా కంపెనీలో పనిచేయడానికి నియోజకవర్గాల వారిగా మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. సంప్రదించండి: 7095484848/ 9618940094

ATP నందు జాబ్ చేయుటకు రిసెప్షనిస్టు, టెలికాలర్, కంప్యూటర్ ఆపరేటర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్ కావలెను. మంజునాథ జాబ్స్, 8885532257.

ప్రముఖ వాటర్ ప్లాంటు నందు పనిచేయుటకు ఆటోడ్రైవర్లు కావలెను. జీతం: 7000 అనంతపురం. Ph: 8074603204.

Mouse I టెక్నాలజీస్ ATP నందు పనిచేయుటకు MS-Office, C, C++, Java, Oracle కోర్సులు వచ్చిన లేడీ స్టాఫ్ కా॥ 7330833069.

ఇంటివద్ద ఉండి పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్ జాబ్ చేస్తూ అధిక సంపాదన కొరకు సంప్రదించండి. Contact Cell Number: 098916 14851.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యం


ఓబుళాపురంలో మాట్లాడుతున్న మంత్రి కాలవ, వేదికపై జడ్పీ అధ్యక్షుడు నాగరాజు

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జన్మభూమి - మాఊరు' కార్యక్రమం ప్రజలు పండగలా చేసుకోవాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గ్రామీణ గృహనిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. డి.హీరేహాళ్ మండలం ఓబుళాపురం గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ సర్పంచి వెంకటేశులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో మంత్రి, జడ్పీ ఛైర్మన్ పూల నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మంత్రి ప్రజలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశం చదివి వినిపించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి ప్రసంగించారు. సాధికార మిత్రలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. ఓబుళాపురం గ్రామంలో నీరు ఉన్నా తాగడానికి పనికిరావని తమకు నీటిశుద్ధి ప్లాంటును ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలోని ప్రభుత్వ కన్నడ ప్రాథమికోన్నత పాఠశాలలో తాగునీటి సౌకర్యం, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు నిర్మించాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. జడ్పీ ఛైర్మన్ పూల నాగరాజు మాట్లాడారు. గ్రామంలో తెదేపా నాయకులు మంత్రి, జడ్పీ ఛైర్మన్‌ను గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో డి.హీరేహాళ్ ఎంపీపీ పుష్పావతి, రాయదుర్గం నియోజకవర్గం ప్రత్యేకాధికారి సెల్వరాజు, నోడల్ అధికారి పరంధామ, ఎంపీడీవో శివయ్య, తహసీల్దారు ఖతిజున్‌కుబ్రా, కళ్యాణదుర్గం ఆర్డీవో రామకృష్ణారెడ్డి, డీఎస్పీ వెంకటరమణ, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

సామాజిక భద్రత, అభివృద్ధి..

రామగిరి: రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రన్న బీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. మంగళవారం రామగిరి మండలం గంతిమర్రి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా మండల పరిధిలోని పెనుబోలు గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.7 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఉచిత గ్యాస్, ఉపకార వేతనాలు, కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. అంతకు ముందు జన్మభూమి సందర్భంగా ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరం, పౌష్టికాహార ప్రదర్శన, నీరు- చెట్టు కార్యక్రమంలో భాగంగా సాధించిన ప్రగతిపై ఏర్పాటుచేసిన ప్రదర్శనను మంత్రి తిలకించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచి నాగరాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లబ్ధి క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా సాధికార మిత్రలు వ్యవహరించాలని మంత్రి అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామన్నారు. రాష్ట్రంలో రూ.24 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. అనంతరం చెన్నేకొత్తపల్లి మండలం బసినేపల్లిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ముందుగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలపై ప్రజలతో ముఖాముఖి నిర్వహించి, వారు ఏవిధంగా లబ్ధి పొందుతున్నారో అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రంలో రుణమాఫీ సమస్యల పరిష్కారం కోసం ఒక ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ చమన్, తెదేపా నాయకులు రామ్మూర్తినాయుడు, రంగయ్య, ఎంపీపీ పరంధామయాదవ్, సర్పంచి నాగరాజు, డ్వామా పీడీ జ్యోతిబసు, డీఆర్‌డీఏ పీడీ రామారావు, ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక శాఖ అదనపు సంచాలకుడు సన్యాసిరావు, గృహనిర్మాణశాఖ డీఈ మహబూబ్ పీరా, తహసీల్దార్ ఆదినారాయణ, ఎంపీడీవో పూల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కసాపురం ఆలయంలో కానుకల లెక్కింపు

కసాపురం (గుంతకల్లు), న్యూస్‌టుడే : కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలోని హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు సాగింది. ఆలయం ఇన్‌చార్జి ఉపకమిషనర్ దేముళ్లు, ట్రస్టు అధ్యక్షురాలు సుగుణమ్మ పర్యవేక్షణలో లెక్కింపు సాగింది. భక్తులు ప్రధాన హుండీల్లో రూ.39,52,796, అన్నదాన హుండీల్లో రూ.23,600, 14 గ్రాముల బంగారం, 23 కిలోల 110 గ్రాముల వెండిని సమర్పించారని అధికారులు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో ఆలయం ట్రస్టు బోర్డు సభ్యులు, సేవా కార్యకర్తలు, ఆలయం సహాయ కార్యనిర్వహణాధికారి మధు, పర్యవేక్షకుడు వెంకటేశులు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై విద్యార్థుల సర్వే

ఎస్.కె.విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విద్యార్థులతో సర్వే చేయిస్తామని ఉపకులపతి రాజగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం నుంచి ప్రారంభమైన జన్మభూమి-మాఊరు కార్యక్రమం అమల్లో భాగంగా విద్యార్థులను భాగస్వాములను చేశారు. వర్సిటీ ఆధ్వర్యంలో దత్తతకు తీసుకున్న గ్రామాల్లో జరిగే జన్మభూమిలో విద్యార్థులు పాల్గొనడంతోపాటు పథకాలు అమలుపై సర్వేకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన చంద్రన్న బీమా అమలుపై సర్వే చేయిస్తామన్నారు. వివరాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఆకుతోటపల్లి, మన్నీల గ్రామాల్లో ఔషధ కళాశాల, బీఈడీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రెక్టార్ లజపతిరాయ్, రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు, జాతీయ సేవాపథకం సమన్వయకర్త కృష్ణకుమారి, బీఈడీ కళాశాల ప్రధానాచార్యులు వెంకటసుబ్బయ్య, ప్రోగ్రామ్ ఆఫీసరు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాహన చోదకులకు మెరుగైన సేవలు

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: వాహన చోదకులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణులు ఇప్పటికీ వివిధ సేవలకు అవసరమైన దరఖాస్తు పత్రాల్లో వివరాలు నమోదు చేయడానికి దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి. దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు దోపిడీ చేస్తున్నారు. ఇకపై దళారులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా వాహనదారులకు పారదర్శకంగా సేవలు అందించడానికి నగరంలోని రవాణా శాఖ ప్రధాన కార్యాలయం ఆవరణలో సహాయ కేంద్రాన్ని (హెల్ప్‌డెస్క్) ఏర్పాటు చేశారు. దుర్గా మారుతి డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు ఉచితంగా దరఖాస్తు పత్రాలు ఇవ్వడమే కాకుండా పత్రాల్లో వివరాలు నమోదు చేసి ఇవ్వడానికి సిబ్బందిని సమకూర్చారు. దరఖాస్తు పత్రంపై ప్రభుత్వ రాజముద్ర, డ్రైవింగ్ స్కూల్ పేరును ముద్రించి ఉచితంగా అందిస్తున్నారు. సహాయ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ అధికారులు చోదకుల్లో అవగాహన కలిగిస్తున్నారు. రవాణాశాఖలో దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా సేవలందించడానికి వివిధ సేవలను ఆన్‌లైన్లో అందుబాటులో ఉంచామని డీటీసీ సుందర్ తెలిపారు. సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.


సహాయ కేంద్రంలో వివరాల నమోదు



ఈ భూమి మండలంలోని తిమ్మాపురం ఇందిరమ్మ కాలనీ ఎగువ భాగాన ఉంది. 181 సర్వేనెంబరులోని 2 ఎకరాలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసి రాళ్లను పాతి ఇంటి ప్లాట్లుగా మార్చారు. ప్రస్తుతం సెంటుభూమి రూ.1.5 లక్షల నుంచి రూ.2.5 లక్షల వరకు విక్రయిస్తున్నారు. ఈ భూమికి అహుడా, పంచాయతీ అనుమతులు ఏమాత్రం లేవు. విషయం తెలిసినా పంచాయతీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విశేషం.



ఈచిత్రంలో మీరు చూస్తున్న భూమి పెనుకొండ మండలంలోని ఇస్లాపురం గ్రామ సమీపంలో ఉంది. 471-1 సర్వేనెంబరులోని ఈ భూమిలో 2.45 ఎకరాలను రియల్ వ్యాపారులు కొన్నారు. పంచాయతీ, అహుడా అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా అక్రమ లేఅవుట్ వేశారు. దీంతో గతంలో పంచాయతీ కార్యదర్శి రాళ్లను తొలగించారు. ఆ తర్వాత దృష్టి పెట్టక పోవడంతో రియల్ వ్యాపారులు మళ్లీ రాళ్లను పాతి సెంటుభూమి రూ.2 లక్షల నుంచి రూ.2.5 లక్షలు చొప్పున విక్రయిస్తున్నారు.

తొలగిస్తే.. తెగిస్తాం!

(మొదటి పేజీ తరువాయి)

ఎర్రమంచి వద్ద కియా కార్ల పరిశ్రమ రాక, అనుబంధ పరిశ్రమల వెల్లువతో భూములకు, ఇంటి పట్టాలకు భారీగా ధరలు పెరిగాయి. అభివృద్ధి బాటలో నడుస్తున్న పెనుకొండ, సమీప గ్రామాల్లో ఇంటిపట్టాల కొనుగోలుకు ఉద్యోగులు, స్థానికులు, ఇతర ప్రాంతాల వ్యాపారులు చొరవ చూపుతున్నారు. అయితే నిబంధనలు ఏమాత్రం పాటించకుండా వేసిన అక్రమ లేఅవుట్లను కొనుగోలు చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి వాటితో ఇబ్బందులు తప్పవని కొనుగోలుదారులు గ్రహించ లేకపోతున్నారు. సాగు భూమిని.. వ్యవసాయేతర భూమిగా మార్చుకొని పంచాయతీ, అహుడా అనుమతుల మేరకు లే అవుట్లు వేసి ప్లాట్లను విక్రయించాలనే నిబంధనలు ఉన్నా.. వీరు ఏమాత్రం పాటించడం లేదు. ఇదే మంచి తరుణమని రియల్ వ్యాపారులు అడ్డగోలుగా ప్లాట్లు వేసేసి అంటగడుతున్నారు. ఆపై నాయకులతో కుమ్మక్కై అధికారులను నయానో.. భయానో దారికి తెచ్చుకొని రూ.కోట్లు ఆర్జిస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సైతం ఎంచక్కా రిజిస్ట్రేషన్లు జరుగుతుండడంతో రియల్ వ్యాపారులు ఆడిందే ఆటగా మారింది. కలెక్టర్, ఉన్నత స్థాయి అధికారులు కొరడా ఝుళిపించి.. అహుడా, పంచాయతీ నిబంధనలు అమలయ్యేలా చూస్తేనే అక్రమ లేఅవుట్లకు అడ్డుకట్ట పడేది.

అడిగేదెవరు... మా ఇష్టం..

రియల్ వ్యాపారులు మాకెవరు అడ్డుతగిలేది అనే రీతిలో ఇష్టారాజ్యంగా అక్రమ లేఅవుట్లను వేస్తున్నారు. పలువురు అధికార పార్టీ నాయకులు వీరికి మద్దతుగా నిలుస్తూ స్థానిక అధికారులపై ఒత్తిళ్లను తెస్తున్నారు. అక్రమలే అవుట్లకు తాఖీదులు ఇచ్చి రాళ్ల తొలగింపునకు వెళితే అధికార పార్టీ నాయకుల నుంచి అధికారులపై మరింత ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో చేసేదేమీ లేక పలువురు అధికారులు ఊరుకుంటుండగా.. మరికొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇచ్చే ఆమ్యామ్యాలను తీసుకొని చోద్యం చూస్తున్నారు.

చక్రం తిప్పుతున్న ఉన్నతాధికారి

పెనుకొండ మండలంలో అక్రమ లేఅవుట్లపై స్థానికంగా ఉన్న పంచాయతీ కార్యదర్శులు కొంతమేర చర్యలు చేపట్టడానికి ముందడుగు వేస్తున్నా.. ఓ ఉన్నతస్థాయి అధికారి, రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతున్నారు. కార్యదర్శులపై చిర్రుబుర్రులాడుతూ చక్రం తిప్పుతున్నారు. నాయకులు నిర్దేశించిన కొన్ని అక్రమ లేఅవుట్ల జోలికి వెళ్లకండని హెచ్చరిస్తున్నారు. వెళ్లిన వారిపై చర్యలు తప్పవని బహిరంగంగానే స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. దీంతో పంచాయతీ, అహుడా అనుమతులను అమలు చేయలేక... మరోవైపు ఉన్నతస్థాయి అధికారి ఒత్తిళ్లను భరించలేక కొందరు కార్యదర్శులు మిన్నుకుండిపోతున్నారు. అవసరమైతే సెలవుపై వెళ్లడానికి సైతం సిద్ధపడుతున్నారు. మరికొందరు ఇదే మంచి అవకాశమని కలిసి వచ్చిన అవకాశాన్ని సొంతం చేసుకుంటున్నారు. అహుడా, పంచాయతీ నిబంధనలను కార్యదర్శులు అమలు చేయలేని దరిమిలా మండలంలో దాదాపు 40 నుంచి 50 ఎకరాల్లో అక్రమ లేఅవుట్లు వెలిశాయి. తద్వారా పంచాయతీల ఆదాయానికి భారీగా గండిపడుతోంది.

రెండు రోజుల్లో తొలగిస్తాం: శ్రీనివాసులు, డీఎల్‌పీవో

పెనుకొండ, సమీప గ్రామాల్లో అక్రమ లేఅవుట్లను గుర్తించి చర్యలు చేపట్టాలని అహుడా నుంచి ఆదేశాలు వచ్చాయి. పంచాయతీ, అహుడా అనుమతులు లేకుండా వేసిన ప్లాట్లను గుర్తించాలని కార్యదర్శులను ఆదేశించాం. నిబంధనలు ఉల్లంఘించిన వారికి రెండు రోజుల్లోపు తాఖీదులు అందజేసి రాళ్లను తొలగింపజేస్తాం.

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి I విజేతలు

1. డి.శ్రీలత, కావలి; 2. పి.శ్రీవాణి, షాద్‌నగర్; 3. ఎస్.శ్రావణి, నెల్లూరు; 4. డి.లక్ష్మి సరస్వతి, నంద్యాల; 5. బి.పద్మావతి, తిరుపతి; 6. వై.జ్యోతిర్మయి, జగ్గయ్యపేట; 7. పి.సుధారాణి, గూడూరు; 8. ఎ.పద్మ, కావలి; 9. డి.అభినయ, ఒంగోలు; 10. కె.రజని కుమారి, ఒంగోలు. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చును.

క్లిక్...క్లిక్...




వరిమడుగు సమీపంలో చెక్‌డ్యామ్ వద్ద దాటుతున్న దివ్యాంగుడు

నిండా గుంతలు.. ప్రమాదాలకు నెలవులు!

గ్రామాల్లోని చెరువులకు, వంకలకు, వాగులకు, చెక్‌డ్యామ్‌లకు ప్రభుత్వం హంద్రీనీవా కాల్వ ద్వారా నీరు సరఫరా చేస్తోంది. పండమేరు వంకలో నీరు నిల్వ ఉండేందుకు, ప్రజలు ప్రయాణించేందుకు చెక్‌డ్యాంతో కూడిన దారులు నిర్మించారు. ఆ పనుల్లో నాణ్యత లేకపోవటంతో నిర్మించిన కొద్ది రోజులకే సిమెంటు దారులు పగిలిపోయాయి. ప్రస్తుతం నీరు వస్తుండటంతో గుంతల్లో నీరు చేరింది. నీరు నిండి గుంతలు కనిపించకపోవటంతో ప్రయాణికులు వాహనదారులు గుంతల్లోపడి గాయాలపాలవుతున్నారు. రాత్రిళ్లు రాకపోకలు సాగించలేకపోతున్నారు. రాప్తాడు మండలంలోని గాండ్లపర్తి, వరిమడుగు, పాలచెర్ల గ్రామాల సమీపంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవటం లేదని పలువురు వాపోతున్నారు. రోజూ అధికారులు ఈ దారుల్లో ప్రయాణిస్తున్నా.. చూసిచూడనట్లే వెళ్లిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ దారులు మరమ్మతు చేయించి ప్రజల ఇబ్బందులు తీర్చాలని పలువురు కోరుతున్నారు.

- బండమీదపల్లి (రాప్తాడు), న్యూస్‌టుడే



ద్విచక్రవాహనదారుల అవస్థలు



పెద్ద గుంతపడిన చెక్‌డ్యామ్‌పై దారి

నీళ్లు దేవుడెరుగు.. నిధులు నేతలెరుగు!

(మొదటి పేజీ తరువాయి)

పెండేకల్లు జలాశయానికి నీరుయాడికి కెనాల్ ద్వారా చేరాల్సి ఉంటుంది. అయితే ఆ కాల్వ యాడికి, రాయలచెరువు తదితర ప్రాంతాల మీదగా చుట్టూ తిరిగి రావాల్సి ఉంటుందనే ఉద్దేశంతో... కొత్తగా చాగల్లు నుంచి పెండేకల్లుకు కాల్వ తవ్వించారు. ఇందుకు కూడా పెద్దఎత్తునే నిధులు వెచ్చించారు.

మరో కాల్వ తవ్వేద్దాం..

చాగల్లుకు ఇప్పుడున్న కాల్వలు కాకుండా.. కొత్తగా మరో కాల్వ తవ్వేందుకు రంగం సిద్ధం చేశారు. గత అక్టోబరులో గార్లదిన్నె, పామిడి తదితర మండలాల పరిధిలో కురిసిన భారీ వర్షాలతో పెన్నా నదిలో వాన నీరు ప్రవహించింది. వాస్తవానికి దాదాపు రెండు దశాబ్దాల తర్వాత పెన్నాలో ప్రవాహం కనిపించింది. మన జిల్లాలో పెన్నా నదిపై రామగిరి మండలంలోని ఎగువ పెన్నార్ జలాశయం (పేరూరు), కూడేరు మండలంలోని పెన్నాఅహోబిలం సమతుల జలాశయం (పీఏబీఆర్), గార్లదిన్నె మండలంలోని మధ్యపెన్నార్ జలాశయం (ఎంపీఆర్) జలాశయాలు నిర్మించిన తర్వాత ఎగువ నుంచి వాన నీరు దిగువకు రావడం లేదు. అసలు పేరూరుకే వరద నీరొచ్చి కొన్నేళ్లయింది. వీటన్నింటికీ దిగువన పెద్దపప్పూరులో నిర్మించిన చాగల్లుకు వరద రావడం గగనమే. అయితే సెప్టెంబరులో ఎంపీఆర్ ఉత్తర కాల్వ నుంచి చాగల్లుకు విడుదల చేసిన అర టీఎంసీతోపాటు, ఎగువన కురిసిన భారీ వర్షాలతో చాగల్లు జలాశయంలోకి దాదాపు ఒక టీఎంసీ మేర నీరు చేరింది. అయితే జలాశయంలో ఆ నీరు కూడా నిలిపే పరిస్థితి కనిపించలేదు. జలాశయ కట్టలో ఓవైపు నీరు లీకవుతుండటంతో కొంత నీటిని దిగువకు వదిలేశారు. ప్రస్తుతం జలాశయంలో 0.759 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఈ నేపథ్యంలోనే కొందరు కొత్త ఆలోచనను తెరపైకి తీసుకొచ్చారు. చాగల్లుకు ఎప్పుడైనా ఎగువ నుంచి ఎక్కువ వాన నీరు వస్తే దానిని తాడిపత్రి బ్రాంచి కాల్వకు మళ్లించేందుకు మరో కాల్వ తవ్వాలని భావిస్తున్నారు.

ప్రయోజనం ఎంత?

చాగల్లు జలాశయం పరిధిలో ఆయకట్టుకు నీరిచ్చేందుకు వీలుగా ఓ వైపు తూము ఉండగా, దానికి ఎగువ నుంచి మరొక తూము ఏర్పాటు చేసి, అక్కడి నుంచి ఇంకో వరద కాల్వ (ఫ్లడ్‌ఫ్లో కెనాల్) తవ్వాలని ప్రతిపాదిస్తున్నారు. ఈ కాల్వ చాగల్లు నుంచి కొండాపురం వద్ద ఎంపీఆర్ దక్షిణ కాల్వలో కలుస్తుంది. అక్కడి నుంచి నీరు తాడిపత్రి బ్రాంచి కాల్వకు వెళ్లేందుకు వీలుంటుందనేది ఇంజినీర్ల వాదన. చాగల్లు నుంచి ఎంపీఆర్ దక్షిణ కాల్వ వరకు దాదాపు 14 కి.మీ. మేర వరద కాల్వ తవ్వాలని భావిస్తుండగా, దీనికి రూ.28 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. కొత్తగా తవ్వే ఈ కాల్వకు 100 ఎకరాల మేర భూసేకరణ చేయాలి. అంటే వీటికి దాదాపు రూ.5 కోట్ల మేర వెచ్చించాలి. అసలు పెన్నాలో వరద నీరు రావడమే ఎంతో అరుదుగా ఉంటుందనీ.. దాదాపు 15-20 ఏళ్ల తర్వాత గత అక్టోబరులో కొంత నీరు వచ్చింది. ఈతరుణంలో వరద కాల్వ తవ్వాల్సిన అవసరం ఏముందనీ.. తద్వారా కొందరు పనులు దక్కించుకొని ప్రయోజనం పొందటం మినహా, ఇతర ఉపయోగాలు ఉండవనే వాదన వినిపిస్తోంది. ఇంజినీర్లు మాత్రం ఎప్పుడైనా భారీ వర్షాలతో చాగల్లుకి నీరొస్తే వాటిని ఈ వరద కాల్వ ద్వారా మళ్లించేందుకు వీలుంటుందనే తమ ప్రతిపాదనను సమర్థించుకుంటున్నారు. ఇప్పటికే ఈ వరద కాల్వకు చెందిన సమగ్ర పథక నివేదికను (డీపీఆర్) సిద్ధం చేసి, ముఖ్య ఇంజినీర్ (సీఈ)కి పంపారు.

సామర్థ్యం తెలుస్తుంది.. చిక్కు వీడుతుంది..!

పేద బిడ్డల భవిత అంచనా

బోధనలో మార్పునకు అవకాశం



ప్రభుత్వ పాఠశాల

'గత ఏడాది రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఏపీ స్టూడెంట్స్ లర్నింగ్ అచీవ్‌మెంట్ సర్వే-2016-17 (స్లాస్)లో తెలుగుకు సంబంధించి అనంతపురం జిల్లా చిట్టచివరి స్థానంలో నిలిచింది. విద్యార్థులు ప్రశ్నను అర్థం చేసుకొని రాయడంలో వెనుకబడినట్లు గుర్తించారు. అందుకే నేరుగా ప్రశ్నను అడిగితే 60 శాతం మంది ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో సక్రమంగా రాస్తే, ప్రశ్నను అటు ఇటుగా ఇస్తే ప్రభుత్వ పాఠశాలల పరిధిలో 30శాతం మంది, ప్రవేటు పాఠశాలల్లో 40 శాతం మంది మాత్రమే కచ్చితమైన సమాధానం చెప్పారు'

'4, 5వ తరగతులకు సంబంధించి కనీసం కూడికలు కూడా సక్రమంగా చేయలేని పరిస్థితి ఏర్పడింది. రోజుకు సినిమా నాలుగు ఆటలు ఆడితే వారానికి ఎన్ని ఆటలు ఆడినట్లు ప్రశ్నిస్తే 70 శాతం మంది సరైన సమాధానం చెప్పగలిగారు. రోజుకు నాలుగు ఆటలు చొప్పున సినిమా ప్రదర్శిస్తే వారంలో శనివారంలో ఒక ఆట ఆడకుంటే వారానికి ఎన్ని ఆటలు ఆడినట్లు అనే ప్రశ్నను అడిగితే సరైన సమాధానం రాయలేక పోయారు. అందుకే గణితంలో ఆయా అంశాల్లో 6, 7వ స్థానాల్లో నిలిచింది.

న్యూస్‌టుడే-అనంతపురం విద్య

ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారే గాని విద్యార్థులకు అర్థం అవుతోందా లేదా అన్నది అంచనా వేయడం లేదు. పాఠ్యాంశం పూర్తి అయ్యిందనిపిస్తే పెద్దగా ప్రయోజనం ఒనగూరదు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది పేదింటి బిడ్డలే విద్యను అభ్యసిస్తారు. ఈ క్రమంలో వారి స్థాయి తగ్గ బోధన అందివ్వడంతో పాటు వారిలో అర్థం చేసుకొనే స్థాయిని పెంచాల్సిన అవసరం ఉంది. గత ఏడాది నిర్వహించిన విద్యార్థుల అభ్యసన స్థాయి ఫలితాల అంచనాలో (స్లాస్) ఇదే తేటతెల్లం అయింది. ఈ క్రమంలో రాష్ట్రవిద్య పరిశోధనా అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసి వారికి ఏ తరహా బోధన అందివ్వాలో కొన్ని నమూనా పాఠశాలలను ఎంపిక చేసి స్లాస్ పరీక్ష నిర్వహిస్తుంది. స్లాస్ ఆధారంగానే విద్యార్థుల అభ్యసనస్థాయిని అంచనా వేయడానికి అవకాశం ఉంటుంది. విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా బోధన చేయడానికి స్లాస్ చుక్కానిలా ఉపయుక్తం అవుతుంది.

ఏయే తరగతులు

రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1250 పాఠశాలల్లో నిర్వహిస్తుండగా మన జిల్లాలోని 50 మండలాల్లో 150 పాఠశాలల్లో నమూనా పరీక్ష నిర్వహిస్తారు. 4, 6, 9వ తరగతుల్లోని విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితంలో విద్యార్థుల అభ్యసనాస్థాయిని అంచనా వేస్తారు. ఉదయం ఆయా సబ్జెక్టులకు సంబంధించి పరీక్ష నిర్వహించి మధ్యాహ్నం విద్యార్థులకు ప్రశ్నవళి ఇస్తే వాటికి సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది. ఈ పరీక్షలు జన్మభూమి మాఊరు కార్యక్రమం అనంతరం నిర్వహించే అవకాశం ఉంది.

సృజనతో పాటు ప్రతిభ అంచనా

పరీక్షల్లో రాయడం, సమష్టి మౌఖిక విధానం ఉంటుంది. ప్రశ్నలను చదువుకొని తమంత తాముగా సమాధానాలు రాయాల్సి ఉంటుంది. మరో విభాగంలో ప్రశ్నలకు విద్యార్థులు అందరికీ రెండు సార్లు చదివి విన్పిస్తే సమాధానం రాయాలి. మూడు తరగతులకు సంబంధించి సృజనాత్మక రచనకు సంబంధించి ప్రశ్నపత్రంలోనే సమాధానాలు రాయాల్సి ఉంటుంది. ఓఎంఆర్ విధానంలో పరీక్ష నిర్వహిస్తారు. ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు తెలుగు, ఆంగ్లమాధ్యమంలో పరీక్ష నిర్వహిస్తారు.

- ❒ మొత్తం పాఠశాలలు: 150
- ❒ మండలాలు: 50
- ❒ తరగతులు: 4, 6, 9
- ❒ సబ్జెక్టులు: తెలుగు, ఆంగ్లం, గణితం
- ❒ విద్యార్థుల సంఖ్య : 5,599

కట్టుదిట్టంగా నిర్వహిస్తేనే అంచనా



పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహిస్తేనే విద్యార్థులకు న్యాయం చేకూరుతుంది. అనంతపురం జిల్లాలోని విద్యార్థుల సామర్థ్యం ఏ మేరకు ఉందో అంచనా వేయవచ్చు. స్లాస్‌లో వచ్చిన ఫలితాల ఆధారంగా వారికి ఏతరహా విద్య, బోధనను అందివ్వాలో అర్థం అవుతుంది. ఆయా డివిజన్లలో ఉపవిద్యాశాఖాధికారులు, మండలాల్లో ఎంఈఓలు, పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయులు పరిశీలించాల్సి ఉంటుంది.

- జనార్దనాచార్యులు, జిల్లా విద్యాశాఖాధికారి

ప్రజాసేవతో స్వచ్ఛ సమాజం

- శుద్ధజలం... మరుగుదొడ్లు.. ఆరోగ్య సమాజం
- ఆర్వోప్లాంట్ల నిర్వహణ యువకుల బాధ్యత
- ఛైల్డ్‌ఫండ్ ఇండియాతో సాకారం

న్యూస్‌టుడే, కదిరి

స్వచ్ఛమైన గాలి.. శుద్ధజలం..పరిశుభ్రమైన ప్రదేశాలు కలిగిన ప్రాంతాలతో ప్రశాంతత, ఆహ్లాదకర వాతావరణ ఏర్పడుతుంది. కలుషిత గాలి, నీరుతో పాటు శుచి, శుభ్రతలో కూడిన ఆహారం పొందే ప్రజలు ఆరోగ్యంగా మనుగడ సాధించగలరు. ధనం, భవంతులు వంటి అష్ట ఐశ్వర్యాలు ఉన్నా ఆరోగ్యం లేకుంటే అనర్థమే. సంపూర్ణ ఆరోగ్యవంతులు నివసించే గ్రామీణులు సిరిసంపదలతో తులతూగినట్లే అన్నది అక్షర సత్యం. మనిషి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి దిశగా పయనిస్తుంది. ప్రభుత్వం స్వచ్ఛత కోసం మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. పదేపదే సమావేశాలు నిర్వహించి నిర్మాణాలు మందకొడిగా ఉన్న ప్రాంతాల అధికారులపై చర్యలు చేపడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛభారత్‌కు చేయూతినిస్తూ ముందుకెళ్తున్నారు. ఇందులో భాగంగా కదిరి ప్రజాసేవా సమాజ్ సంస్థ, గ్రామీణులు చిరునవ్వుతో కూడిన జీవనం సాగించేలా స్వచ్ఛతను చేకూర్చే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఛైల్డ్‌ఫండ్ ఇండియా సహకారంతో గ్రామాల్లో శుద్ధజలం.. పరిశుభ్రతకు మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు దోమతెరలు, బ్రెష్‌లు, పేస్టులు వంటి మౌలిక వసతుల కల్పనతో పేదప్రజలకు దన్నుగా నిలుస్తోంది. కదిరి మండలంలోని ఎగువపల్లి, కె.కుమ్మరవాండ్లపల్లి గ్రామాల్లో అధునాతన సదుపాయాలతో మరుగుదొడ్లు, నీటిశుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేసి వాటి నిర్వహణ బాధ్యతను యువతకు అప్పగించింది.




అవగాహన కల్పిస్తున్న ప్రజాప్రతినిధులు

విరివిగా చైతన్య కార్యక్రమాలు

పరిసరాల శుభ్రత, శుద్ధజలంతో స్వచ్ఛతను చేకూర్చి ఆరోగ్యంగా ఉండేలా గ్రామీణులను ఛైల్డ్ ఫండ్ ఇండియా సహకారంతో ప్రజాసేవాసమాజ్ విరివిగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. పాఠశాలల్లో విద్యార్థులకు చేతుల శుభ్రతపై చైతన్య పరుస్తోంది. అంతేకాకుండా గోడరాతలు, ప్రత్యేక ప్రచార ముద్రాలు ముద్రించి పాఠశాలలకు సరఫరా చేస్తోంది. అనారోగ్యానికి కారణమయ్యే క్రిముల బారినుంచి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు భోజనానికి ముందు, మలవిసర్జనకు ముందు చేతుల శుభ్రతను వివరిస్తున్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు సబ్బులు, పేస్టులు, బ్రష్‌లను ఉచితంగా అందజేస్తున్నారు. గ్రామీణ ప్రజలకు దోమతెరలు పంపిణీ చేస్తున్నారు. వీటిని వినియోగిస్తూనే వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించేలా తరచూ కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. విద్యార్థినులకు న్యాప్‌కిన్లను అందజేస్తున్నారు.

జనానికి శుద్ధజలం... విద్యార్థులకు మరుగుదొడ్లు

భూగర్భ జలాలు అడుగంటిన నేపథ్యంలో గ్రామాల్లో సైతం తాగునీటిలో ఆరోగ్యాన్ని సమకూర్చే ఖనిజ, లవణాలు కొరవడ్డాయి. ఫ్లోరైడ్ శాతం పెరిగి ఆరోగ్యాన్ని కుంగదీస్తోంది. తాగటానికి ఇబ్బందికరంగా మారటంతో పాటు యువకులే వృద్ధులుగా తయారయ్యే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ దుస్థితి నుంచి గ్రామీణులను కాపాడేందుకు ఛైల్డ్‌ఫండ్ ఇండియా సహకారం అందిస్తోంది. తాగునీటి ఇబ్బందితో పాటు కలుషిత నీటితో ఇబ్బంది పడే గ్రామాల్లో శుద్ధజల ప్లాంట్ల ఏర్పాటుకు నిధులను కేటాయిస్తోంది. ఇందులో భాగంగానే గ్రామాల్లో రూ.లక్షలు వెచ్చించి ఆర్వో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. కనీసం 250 కుటుంబాలు ఉన్న గ్రామాలలో ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రాధాన్యమిచ్చారు. తొలుత ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఎగువపల్లి, కె.కుమ్మరవాండ్లపలి గ్రామాల్లో ఇప్పటికే ప్రజలు శుద్ధజలాన్ని ఉచితంగా పొందుతున్నారు. నీటితో పాటు పాఠశాల విద్యార్థులకు ఆ గ్రామాల్లో పాఠశాల విద్యార్థులకు అధునాతన మరుగుడొడ్ల నిర్మాణం చేపట్టింది. ఆరుబయట మలవిసర్జతో కలిగే అనారోగ్య సమస్యలను, అఘాయిత్యాలు వంటి ప్రమాదాలను గురించిన సంస్థ పాఠశాల విద్యార్థులకు పాయిఖానాలను ఏర్పాటు చేసింది. వీటికి ప్రత్యేక బోర్లు ఏర్పాటు చేశారు. మరుగుదొడ్లలోకే నీటి సరఫరా అయ్యే సదుపాయం కల్పించారు. పిల్లలు అక్కడ చేతులను శుభ్రపరచుకునేలా అవసరమైన డెటాల్ వంటివి సమకూర్చారు. వీటితో పాటు తరచూ మరుగుదొడ్లను శుభ్రపరచేలా బాధ్యత తీసుకున్నారు. ఛైల్డ్‌ఫండ్ ద్వారా పాఠశాలల్లో మరుగుదొడ్లను నిర్మించిన గ్రామాల్లో స్థోమతలేని 15 పేదకుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్లపై అదనపు భారాన్ని సంస్థే భరించి స్వయంగా నిర్మించింది.



విద్యార్థులకు నిర్మించిన మరుగుదొడ్లు

కలుషిత నీటి సమస్య పరిష్కారం



గ్రామంలో తాగునీటికి చాలా ఇబ్బంది పడేవాళ్లం. కలుషిత, ఫ్లోరైడ్‌తో కూడిన ఉప్పునీటిని తాగేందుకు ఇబ్బందిగా ఉండేది. ఆర్వోవాటర్ ప్లాంట్ ఏర్పాటుతో శుద్ధజలం అందుబాటులోకి రావటంతో పాటు అనారోగ్య సమస్యలను అధిగమించే సదుపాయం కలిగింది. గతంలో తాగునీరు డబ్బుపెట్టి కొనుగోలు చేయాల్సి ఉండేది. ప్రస్తుతం ఆ సమస్య తీరింది. నీటి కోసం కి.మీల దూరం వెళ్లే అవసరం లేకుండా స్థానికంగా అందుబాటులో రక్షిత మంచినీరు ఏర్పాటు చేయటం ఆనందంగా ఉంది.

- ప్రసాద్, యూత్‌గ్రూప్ సభ్యుడు

ఆర్వోప్లాంటు ఊరంతటికీ సొంతం



తాగునీరు కొనుగోలు చేయటానికి ఇబ్బంది పడేవాళ్లం. ఛైల్డ్‌ఫండ్ సహకారంతో పీఎస్ఎస్ ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్‌ప్లాంటు ఊరందరికీ సొంతం అయింది. గతంలో పాతాళం నుంచి వచ్చే నీటిలో అధిక ఫ్లోరైడ్‌శాతంతో తాగటానికి ఉప్పగా ఉండేవి. ప్రస్తుతం శుద్ధిచేసి నీరు ఉచితంగా అందుబాటులోకి రావటంతో ఇబ్బంది తీరింది. ప్రజలకు ఆరోగ్యం కూడా సమకూరింది. గ్రామంలో ఏర్పడిన యూత్‌గ్రూప్ ఆధ్వర్యంలో ఆర్వోవాటర్ ప్లాంటును సక్రమ నిర్వహణతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటాం.

- చంద్రబాబునాయుడు, ఎగువపల్లి



ఆర్వోప్లాంటు నిర్వహణపై యువకులకు శిక్షణ

యువకులకు నిర్వహణలో తర్ఫీదు

శుద్ధజల ప్లాంట్లు ఏర్పాటు చేసిన గ్రామాల్లో యువబృందాలను ఏర్పాటు చేశారు. వాటర్‌ప్లాంట్ల నిర్వహణ బాధ్యతను వీరికే అప్పగించారు. వాటర్ ప్లాంట్‌లో యంత్రాలను ఎలా నిర్వహించాలి. వాటి మరమ్మతులు సరిచేసుకునేందుకు ఏం చేయాలన్న అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వాటర్‌ప్లాంట్ నుంచి నీరు పొందేందుకు భవిష్యత్తులో మిషన్లను ఏర్పాటు చేసేలా నిర్ణయించారు. ఒక్కో క్యాన్‌కు రూపాయి వసూలు చేయాలని యోచిస్తున్నారు. యంత్రాలు, బోర్ల నిర్వహణను ఆ నిధి నుంచి వాడుకునేలా నిర్ణయించారు. ఆ నిధికి యువబృందాలే బాధ్యత వహించాల్సి ఉంటుంది. యువబృందంలోని సభ్యులు ఇతర సామాజిక సేవాకార్యక్రమాల్లో పాలుపంచుకునేలా సంస్థ ప్రత్యేక కార్యక్యమాలతో చైతన్యవంతులను చేసింది.

తాగునీటి ఇక్కట్లు తీరాయి



తాగునీటికి మొన్నటి దాకా చాలా ఇబ్బంది పడేవాళ్లం. ఇంట్లో నీళ్లు అయిపోతే వాటర్ ట్యాంకరు కోసం వేచి చూడాల్సి వచ్చేది. ట్యాంకరు వస్తే పరుగు తీయాల్సి వచ్చేది. సమయానికి ఇంట్లో పెద్దలు లేకుంటే పిల్లలు, వృద్ధులు నీటిబిందెలను మోయలేక అవస్థ పడేవాళ్లం. గ్రామంలోనే శుద్ధ జల ప్లాంటు ఏర్పాటుతో ఈ ఇబ్బందులన్నీ తీరాయి. నీళ్లు ఎప్పుడు కావాలన్న వెళ్లి ప్రశాంతంగా తెచ్చుకోవచ్చు. అంతేకాకుండా ప్లాంటును స్థానికులే నిర్వహిస్తుండటంతో సంపూర్ణ శుద్ధజలం తయారవుతోంది.

- వసుంధర, విద్యార్థిని

చిన్నారులు.. కిక్ వీరులు!

❒ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ

ఓ వైపు ఆత్మరక్షణ.. మరో వైపు అదనపు విద్యగా రిజర్వేషన్ లభిస్తుండటంతో కరాటేలో చిన్నారులు ఆసక్తి కనబరుస్తున్నారు. మారుమూల ప్రాంతాల్లో సైతం విస్తరించడంతో గ్రామీణ విద్యార్థులు రాణిస్తున్నారు. గోరంట్ల మండలానికి చెందిన పలువురు విద్యార్థులు అయిదారేళ్ల వయస్సు నుంచి కరాటేలో సాధన చేస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. బంగారు, వెండి పతకాలు సాధించి శెభాష్ అనిపించుకుంటున్నారు. హిందూపురానికి చెందిన కరాటే మాస్టర్ రామచంద్ర ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం గోరంట్లలో శిక్షణ పొందుతున్నారు. శిక్షణ ప్రారంభించిన ఆరు నెలల కాలంలోనే పది మందికి పైగా విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించారు. వారానికి ఒకరోజు మాత్రమే శిక్షణ తీసుకుని చిచ్చర పిడుగుల్లా దూసుకెళ్తున్నారు.

– న్యూస్‌టుడే, గోరంట్ల

జ్ఞాన గౌతం..

గోరంట్లలోని కమ్మవారిపల్లి వీధిలో దుస్తుల వ్యాపారం నిర్వహిస్తున్న బండారి నాగరాజు కుమారుడు జ్ఞాన గౌతం స్థానిక వివేకానంద పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. ఇప్పటి వరకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో నాలుగు ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని బంగారు, వెండి పతకాలు సాధించాడు. అండర్- 8, 10 విభాగంలో ప్రతిభ కనబరిచాడు. వ్యక్తిగత కటాస్, బృందకటాస్, కుమితే పోటీల్లో రాణిస్తున్నాడు. ప్రస్తుతం బ్రౌన్‌బెల్టు స్థాయిలో ఉన్నాడు. ఇప్పటి వరకు నాలుగు బంగారు, రెండు వెండి పతకాలను తన ఖాతాలో జమ చేసుకున్నాడు.



కౌశిక్.. కిక్



ట్రాక్టర్ నిర్వహణతో జీవనం సాగిస్తున్న రాజు కుమారుడు కౌశిక్ అయిదో తరగతి చదువుతున్నాడు. ఆరోగ్యపరంగా ఇబ్బంది ఉన్నప్పటికీ కరాటేలో జాతీయ స్థాయిలో రాణిస్తున్నాడు. అండర్-10, 12 విభాగంలో ఇప్పటి వరకు నాలుగు ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని ఆరు పతకాలు సాధించాడు. అందులో రెండు బంగారు, నాలుగు వెండి ఉన్నాయి. కటాస్, బృంద కటాస్‌లో రాణిస్తున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడమే తన ధ్యేయమని కౌశిక్ పేర్కొంటున్నాడు.

సోనిక.. ధీర బాలిక



స్వర్ణకారుడిగా కులవృత్తి కొనసాగిస్తున్న ధర్మేంద్ర కుమార్తె సోనిక. స్థానికంగా ఎనిమిదో తరగతి చదువుతోంది. ఈ అమ్మయి కటాస్, బృందకటాస్, కుమితే, కర్రసాము, తదితర విభాగాల్లో ప్రతిభ చూపుతోంది. ఇప్పటి వరకు నాలుగు ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని నాలుగు బంగారు, రెండు వెండి పతకాలు సాధించింది. ధర్మవరం, హైదరాబాద్, గౌరిబిదనూరు, యలహంకలో జరిగిన ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంది. ఆరెంజ్ బెల్టుస్థాయిలో సాధన చేస్తోంది. బ్లాక్‌బెల్టుతో జాతీయ స్థాయిలో రాణించి ఉన్నతోద్యోగం సాధించాలన్నదే తన లక్ష్యమని చిన్నారి చెబుతోంది.



పతకాలు సాధించిన గోరంట్ల విద్యార్థులు

సాధించిన పతకాలు

- ❒ కర్ణాటకలోని బెంగళూరు యలహంకలో 2017 డిసెంబరులో జరిగిన 23వ కర్ణాటక నేషనల్ ఓపెన్ కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు, వెండి, కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. ఆ రాష్ట్ర విశ్రాంత డీజీపీ నుంచి జ్ఞాపికలు అందుకున్నారు.
- ❒ 2017 ఆగస్టులో ధర్మవరంలో జరిగిన సౌత్‌జోన్ ఛాంపియన్‌షిప్ ఓపెన్ కరాటే పోటీల్లో పాల్గొని బంగారు, వెండి పతకాలు కైవసం చేసుకున్నారు.
- ❒ అక్టోబర్‌లో హైదరాబాద్‌లో జరిగిన ఆల్‌ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో రాణించి బంగారు, వెండి పతకాలు సాధించి, సినీ నటుడు చలపతిరావు నుంచి జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందుకున్నారు.
- ❒ కర్ణాటకలోని చిక్కబళ్లాపురం జిల్లా గౌరిబిదనూరు పట్టణంలో నవంబరులో జరిగిన నాలుగో జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు పొందారు.
- ❒ 2018 మేలో మలేషియాలో జరిగే సౌత్ ఏషియన్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడానికి సన్నద్ధమవుతున్నారు.

గోపాలకులు

- ఒకే కుటుంబంలో వెయ్యి ఆవులు
- గోవుల పెంపకంతోనే జీవనం
- దశాబ్దాలుగా వీడని మమకారం

ఉదయం లేవగానే ఆవులకు సపర చర్యలు చేయడం.. ఆ గోవులు వేసిన పేడను కుప్పగా వేసుకోవడం.. సద్దిమూట చంకనేసుకొని గోవుల కడుపు నింపేందుకు పొలాల వెంట వెళ్తుంది ఆ కుటుంబం. ఒక్క రోజు ఒక్క ఆవుకు కాదండోయ్ ఈ సేవలు వెయ్యి ఆవులకు.. దశాబ్దకాలంగా జరుగుతోంది. గోసేవే పరమావధిగా భావించి. .. వంశపార్యంపరంగా ఇక్కడ గోవులకు సేవ చేస్తున్నారు. వాటి పెంపకమే భాగ్యంగా భావించి వెయ్యి ఆవులను పెంచుతున్నారు.. గోవులకు సేవ చేయడం..పేడ అమ్ముకోవడం.. మాత్రమే చేస్తారు. గోవు పాలు, గోవులను.. అమ్మరండోయ్ మీరు నమ్మలేకున్నా. . కేవలం ఆవు పేడతోనే ఈ కుటుంబం జీవిస్తోంది.

న్యూస్‌టుడే, తరిమెల (శింగనమల)

గోవుల సంతను తలపించే ఈ గోసంపద శింగనమల మండలం తరిమెల గ్రామ శివార్లలో ఉంటుంది. గ్రామానికి చివరన నాలుగు గుడిసెలు వేసుకొని దశాబ్దాలుగా వీటితోనే బతుకుతున్నారు. ఎరికల సుంకన్న 50 ఏళ్ల క్రితం నాలుగు ఆవులతో గో సేవను ప్రారంభించారు. ఆ సంతతి పెరిగి పోయింది. ఆయన కుమారులు ఆవుల పెంపకంలోనే స్థిర పడిపోయారు. ప్రస్తుతం నాగన్న మనవళ్లు వెయ్యి ఆవులకు జీవం పోస్తున్నారు. అలా పూర్తిగా ఆవుల సేవలోనే మునిగి పోయింది. ఆవుల సంఖ్య పెరిగినా వాటి పోషణ మాత్ర విడువకుండా చేస్తున్నారు. వేసవి వస్తే ఇతర గ్రామాలకు వలస వెళ్లి ఆవులను సంరక్షించుకొంటారు. తొలకరి జల్లులు కురవగానే తిరిగి తరిమెలకు చేరుకొంటారు.

అన్ని తెల్లావులే..

ఆవుల మందలో ఉన్న ప్రతి ఆవు తెల్లగానే ఉంటుంది. వెయ్యి ఆవుల్లో ఒక్కటి కూడా వేరే రంగుది లేదు. తెల్లటి ఆవులు, లేగ దూడలు, ఎద్దులు ఉంటాయి. వీటిలో ఆరోగ్యం బాగాలేని వాటిని గుడిసెల వద్ద ఉంచి వెళతారు. ఒకే సంతతికి చెందిన ఆవులు కావడంతో ఇతర రంగులు లేకుండా అన్ని ఒకే రంగులోనే ఉంటాయని గోపాలకులు తెలిపారు.

ఒక్క ఆవును విక్రయించరు

వెయ్యి ఆవులున్నా ఒక్కటీ విక్రయించరు. సంతతిని పెంచుతూనేఉన్నారు. ఆవులు ఈనితే వెంటనే లేగ దూడలకు పాలు పట్టి వాటిని ఇంటి వద్ద ఉంచుతారు. నెల రోజుల తర్వాత వాటిని మందతో తీసుకెళతారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొలాలు, అడవుల్లో మేపుకొని సాయంసంధ్యకు చేరుకొంటారు. ఇంటి వద్ద ఉన్న మహిళలు ఆవులు వేసిన పేడను దిబ్బగా వేసుకొంటారు.

పాలు పితకరు : ఈ ఆవులకు పాలు పితకరు. పాలన్నీ లేగదూడలకే పడతారు. గోశాలలా ఉంది చూసి ఎవరైనా పాల కోసం వెళితే ఇక్కడ పాలు దొరకవని వెనక్కు పంపుతారు. పాలను పితికి సొమ్ము చేసుకోవచ్చని ఎవరైనా సలహా ఇస్తే వారిని కసురుకొంటారు. పాలు పితకడం వల్ల లేగ దూడలకు పాలు లేకుండా పోయి అవి అనారోగ్యం పాలవుతాయని సూటిగా సమాధానం చెబుతారు.

ఆవు పేడే బతుకు : ఆ కుటుంబంలో దాదాపు 15 మంది ఉంటారు. వీరందరు ఆవు పేడ అమ్మంతోనే జీవిస్తున్నారు. ఆవుల పేడను దిబ్బగా వేసుకొని నెలకోసారి విక్రయిస్తారు. ఆ సొమ్ముతో జీవనం గడుపుతారు. కుటుంబ పోషణ ఎంత భారమైనా ఆవుల పేడను తప్ప ఒక్క లేగ దూడను విక్రయించరు.



గోశాలను తలపిస్తున్న ఆవులు

మేత సమకూర్చాలి



ఆవులను పెంచడం దశాబ్దాల కాలంగా వస్తోంది. మా తాత నుంచి పెంచుతున్నాం. వెయ్యి వరకు ఉన్న ఈ ఆవులకు మేత సరిగా లేని రోజుల్లో కొంత కష్టం అనిపిస్తుంది. ఆ తర్వాత ఇన్ని ప్రాణులకు జీవం పోస్తున్నామనే సంతోషం కలుగుతుంది. ఇవన్నీ మా కుటుంబాన్ని చూడగానే మెల్లగా దగ్గరకు వస్తాయి. ఆవులను విక్రయించడం, పాలను పితకడం ఏ రోజు చేయం. ఆవు పేడ అమ్ముకుని జీవిస్తున్నాం. ప్రభుత్వం ఆవులకు ఆవసరమైన మేతను సమకూరిస్తే బాగుంటుంది.

- సుంకన్న

గోవులే జీవనం



గోవులకు సేవ చేయడం ఎంతో పుణ్యంతో కూడుకొన్నది. గత కొన్నేళ్లుగా మా కుటుంబం ఆవుల పెంపకంలోనే ఉంది. ఆవులను పెంచడంతో పాటు వాటి నుంచి జీవనం సాగిస్తున్నాం. ఏడాదికి దాదాపు 30 నుంచి 40 ఆవులు ఈనుతాయి. దీంతో సంతతి పెరుగుతోంది. వీటిని విక్రయించడం వల్ల తల్లి నుంచి పిల్లలను వేరు చేసిన వారిమవుతాము. ఎంత కష్టమొచ్చినా ఆవులను విక్రయించం..

- నాగరాజు

హాయ్! బుజ్జీ!!



అనగనగా ఓ ఊరుంది... అక్కడంతా బోలెడు వజ్రాలు.... ఎన్నంటే టన్నులకు టన్నులు... ఏ గోడ చూసినా వజ్రాలే... ఏ గుంజ చూసినా అవే... అయితే వాటిని ఎవ్వరూ తియ్యరు... అస్సలు పట్టించుకోరు... ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!

ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌననీ దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ముల్లో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.

■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!



■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్

Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది

- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.

కథ



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.


'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్ఐఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

జవాబులు: స్కూల్ సవాల్: 1. జాన్ లోగీ బెయిర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే **నీడేది:** 2 **సబ్జెక్ట్ ల్యాబ్- గణితం:** 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

ఉందిగా ఎలుగు.. ఇంకెందుకు దిగులు!



హిందూపురానికి చెందిన ఓ వ్యక్తి కొబ్బరి చెట్లకు రక్షణ రేకులు అమర్చారు. అయినా కోతులు చెట్లెక్కి పిందెలను తెంచి వేస్తుండడంతో ఎలుగుబంటి బొమ్మ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రావటంలేదని, బెడద తప్పిందని తెలిపారు.

- చిత్రం: ఈనాడు, హిందూపురం

క్లిక్... క్లిక్

మురుగులోనే అడుగు..
తీరు మారేలా కడుగు!

మీరు చూస్తోంది... తాడిపత్రి పట్టణంలోని నందలపాడు హరిజనవాడ కాలనీలోని రహదారి. ఇక్కడ మ్యాన్‌హోల్ నుంచి మురుగు పొర్లి ఇళ్ల ముందుకు చేరుతోంది. వారాలుగా మురుగు ఉండటంతో దుర్వాసన వస్తోంది. దోమలు, వరాహాలు కూడా ఇక్కడ ఎక్కువగా హల్‌చల్ చేస్తున్నాయి. గత నాలుగు నెలలుగా సమస్య ఉందని అధికారులకు చెప్పినా స్పందన లేకపోయింది. చేసేదేమీ లేక సమస్య తీవ్రత అధికారుల దృష్టికి తెచ్చేందుకు మంగళవారం కాలనీవాసులు పెద్దపప్పూరు రహదారిపై బైఠాయించారు. ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు స్పందించి రెండు రోజుల్లోగా మురుగు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

- న్యూస్‌టుడే, తాడిపత్రి పట్టణం



మ్యాన్‌హోల్ నుంచి పారుతున్న మురుగు

దయ చేసి చూడండి!



ముఖద్వారంలో చీకటి

అనంతపురం (రైల్వే), న్యూస్‌టుడే: అనంతపురం రైల్వే స్టేషన్ ముఖద్వారం.. పరిసరాలను చీకటి ఆవరించింది. ముఖద్వారంలో పైకప్పు మరమ్మతులు జరుగుతుండటంతో లైట్లకు విద్యుత్తు తీగలను తొలగించారు. దీంతో ఒక్క లైటు కూడా వెలగడం లేదు. సాయంత్రం ఆరు గంటల నుంచి ఉదయం తెల్లవారే దాకా చీకటిలోనే ప్రయాణికులు ప్లాట్‌ఫామ్ నుంచి బయటకు రావలసి వస్తోంది. రాత్రుళ్లు ఒకరికరు తగిలి కిందపడతున్నారు మరమ్మతులను దృష్టిలో ఉంచుకొని ముఖద్వారం వద్ద, రిజర్వేషన్ కౌంటర్ ఎదుట ఒక్కో ఫోకస్ లైటు ఏర్పాటు చేస్తే బాగుండేది. రాత్రుళ్లు ప్రయాణికులు టికెట్ తీసుకోవాలన్నా కౌంటర్ ఎదుట చిమ్మచీకటిగా ఉంటోంది. కౌంటర్ లోపల వెలుతురు తప్ప బయట వైపు వెలుగే లేదు. అధికారులు స్పందించి పరిస్థితి చక్కదిద్దాలని ప్రయాణికులు కోరుతున్నారు.



టికెట్ కౌంటర్ వద్ద ఇలా..



సాగువోయి భారతీయుడా!

హైదరాబాద్-బెంగుళూరు జాతీయ రహదారి పక్కన కొడికొండ చెక్‌పోస్టుకు సమీపంలోని భూములకు రెక్కలొచ్చాయి. రూ.కోట్లలో పలుకుతూ వ్యవసాయ భూములన్నీ వెంచర్లుగా మారుతున్నాయి. వ్యవసాయమే ప్రాణంగా భావించిన ఒకరిద్దరు రైతులు వెంచర్ల పక్కన ఇలా పంటలు సాగు చేస్తూ.. పుడమిపై మమకారాన్ని చాటుతున్నారు. **-చిత్రం: ఈనాడు, హిందూపురం**

4లోగా ఆర్ఎంఎస్‌ఏ వివరాలివ్వాలి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఆర్ఎంఎస్‌ఏ వార్షిక ప్రణాళిక వివరాలను ఈనెల 4లోగా అందివ్వాలని డీఈఓ జనార్దనాచార్యులు తెలిపారు. ఇప్పటికే వివరాలు ఇవ్వాలని ఆదేశించినా.. ఇంకా 142 పాఠశాలలు సమాచారం ఇవ్వలేదు. వెంటనే వార్షిక ప్రణాళికా వివరాలు, ఆర్ఎంఎస్‌ఏ పోస్టుల వివరాలను అందజేయాలని డీఈఓ ఆదేశించారు.

కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడిగా ఆదెన్న



అనంతపురం (రాణినగర్),న్యూస్‌టుడే: రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడిగా న్యాయవాది జి.ఆదెన్నను నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గత 30ఏళ్లుగా తెదేపాలో పని చేస్తున్నారు. పార్టీకి సంబంధించి న్యాయపరమైన సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ప్రస్తుతం తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడిగా పని చేస్తున్నారు. లీగల్‌సెల్ కన్వీనరుగా, అధ్యక్షుడిగా పని చేశారు. రాయదుర్గం మైనింగ్ కేసులకు సంబంధించి అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు తరపున కేసులు వాదించారు. ఇటీవల అహుడా ఛైర్మన్ పదవికి ఈయన పేరు బలంగా విన్పించింది. రాష్ట్రస్థాయిలో ఇతర విభాగాల నుంచి కాలుష్య నియంత్రణ మండలిలో ముగ్గురికి అవకాశం కల్పించగా అందులో ఆయనకు అవకాశం దక్కింది. మూడేళ్లపాటు ఈ పదవిలో ఉంటారు

ఫ్యాక్షన్ పునరావృతం కావద్దు



మాట్లాడుతున్న ఎస్పీ అశోక్‌కుమార్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో ఎలాంటి చిన్న సమస్య తలెత్తినా అలసత్వం లేకుండా పరిష్కరించాలని ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫ్యాక్షన్ గ్రామాల్లో సమస్యలు తలెత్తితే అధికారులు సమన్వయంతో మొగ్గలోనే తుంచి వేయాలన్నారు. ఫ్యాక్షన్ గ్రామాలపై సంబంధిత పోలీసు అధికారులు సమగ్రంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల సందర్శన, పల్లె నిద్రలు నిర్వహిస్తూ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో ఓఎస్డీ ఐశ్వర్య రస్తోగి, సీఐ, ఎస్సై స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కబడ్డీ అభివృద్ధికి విశేష కృషి

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: అంతర్జాతీయస్థాయి కబడ్డీ ఆటగాడిగా గుర్తింపు పొందిన విశ్వనాథ్ చౌదరి సేవలు మరపురానివని పలువురు వక్తలు అన్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎక్కడ పనిచేసినా అక్కడ కబడ్డీ ఆటను ఎంతో ప్రోత్సహించారని వారు గుర్తుచేశారు. జిల్లాలో ఉన్నత ప్రమాణాలతో కూడిన రెండు కబడ్డీ కోర్టులు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎస్ఐగా పనిచేసి సీఐగా పదోన్నతిపై చిత్తూరుకు బదిలీ అయిన విశ్వనాథ్ చౌదరిని మంగళవారం రాత్రి జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఇండోర్ స్టేడియంలో సత్కరించారు. ఈ కార్యక్రమానికి డీఎస్‌డీఓ బాషా మొహిద్దీన్, సీఐ సుబ్బరాయుడు, బాస్కెట్‌బాల్ సంఘ కార్యదర్శి నరేంద్రచౌదరి, సాఫ్ట్‌బాల్ సంఘ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశులు, కబడ్డీ శిక్షకులు అనిల్‌కుమార్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కబడ్డీ ఆటను ప్రగతి బాటలో పయనించడానికి విశ్వనాథ్‌చౌదరి ఎంతో కృషి చేశారు. కర్నూలు జిల్లా వాసి అయినా జిల్లాలో కబడ్డీ కోసం అనేక సౌకర్యాలు కల్పించారని గుర్తుచేశారు. ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో ఆధునిక కబడ్డీ కోర్టులు ఆయన వల్లే ఏర్పాటయ్యాయని ప్రశంసించారు. జిల్లా నుంచి బదిలీ అయినా ఇక్కడి క్రీడాకారులను ఎలాగోలా ప్రోత్సహించాలని కోరారు. అనంతరం విశ్వనాథ్ చౌదరిని పలువురు సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.



విశ్వనాథ్‌చౌదరి దంపతులకు సత్కారం

కళలకు కొదవలేదు

జిల్లా సచివాలయం: జిల్లాలో సంస్కృతి, సంప్రదాయాలు, కళలకు కొదవలేదని రెండో సంయుక్త కలెక్టర్ సయ్యద్‌ఖాజా పేర్కొన్నారు. ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా కృష్ణకళా మందిరంలో సాంస్కృతిక మండలి, విద్యాశాఖ, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మభూమి సాంస్కృతిక కేంద్రాన్ని రెండో జేసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలు, సంప్రదాయ ప్రదర్శనలు మనిషిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయన్నారు. అంతరించి పోతున్న ప్రాచీన కళలకు జీవం పోసేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు కృష్ణకళా మందిరంలో నగర ప్రజలు విద్యార్థులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం శ్రీనృత్య కళానిలయం, కూడేరు కేజీబీవీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులతో నృత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. డీఈఓ జనార్దనాచార్యులు, సర్వశిక్షా అభియాన్ పీవో సుబ్రహ్మణ్యం, సాంస్కృతికశాఖ సమన్వయకర్త మురళి తదితరులు పాల్గొన్నారు.



చిన్నారి నృత్య ప్రదర్శన

నేడు కళాప్రదర్శనలు

జన్మభూమి సాంస్కృతిక కేంద్రంలో బుధవారం సాయంత్రం కళాసంస్థలు, పాఠశాలల విద్యార్థుల ఆధ్వర్యంలో కళారూపాల ప్రదర్శనలు ఉంటాయి. గురుకృప సంగీతనృత్య కళానికేతన్, జానపద గేయాలు, తోలుబొమ్మలాట, సాయితేజ డ్యాన్స్ అకాడమీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల-2 విద్యార్థులు కళా ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు జిల్లా సాంస్కృతికశాఖ సమన్వయకర్త మురళి తెలియజేశారు.



జానపద నృత్యం



హాజరైన నగరవాసులు, కళాకారులు

సంక్షేమ పథకాలపై చైతన్యం



ప్రదర్శన నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ డీఎస్‌డబ్ల్యూఓ లక్ష్మానాయక్ తెలిపారు. మంగళవారం అనంతపురంలోని సాంఘిక సంక్షేమశాఖ అధికారులు, వార్డెన్లు, నంబరు 2,3,4 బాలుర వసతి గృహ విద్యార్థులతో కలిసి సంక్షేమ పథకాలపై ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు ప్రదర్శన నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ అంటరానితనం అమానుషమన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చేరడం ద్వారా అభివృద్ధి చెందుతారన్నారు. విదేశాల్లో చదువుకునేందుకు ఆసక్తిగల విద్యార్థులకు అంబేడ్కర్ ఓవర్‌సీస్ పథకాన్ని అమలు చేస్తున్నారని వివరించారు. ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ, అలాగే గిరిజనులకు 75 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తును ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూఓ రెడ్డిబాలాజి, వార్డెన్లు శ్రీరాములు, రామూనాయక్, సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్‌ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
- ★ సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవి: మధుమేహం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవి: ENT (ఉ. 11:15)
- ★ డా. ఈటీవి: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా) రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ చాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల చాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చటపట (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకొ చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ. **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

SVBC — ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారాస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు — ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

మా — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

జెమిని — ఉదయం: 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

HBO — ఉదయం: 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, **మధ్యాహ్నం:** 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.

రాగి పంటలో సస్యరక్షణ



అగ్గి తెగులు

ఈ సీజన్‌లో రైతులు సాగు చేసిన రాగి పంటను పురుగులు, తెగుళ్లు ఆశించి నష్టపరుస్తున్నాయి. నివారణకు ఊటుకూరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎ.వీరయ్య, వి.శిల్పకళ సూచనలు.

గులాబి రంగు పురుగు: ఇది సజ్జ, కొర్ర పంటలను కూడా ఆశిస్తుంది. బాగా ఎదిగిన లార్వాలు లేత గులాబిరంగులో ఉంటాయి. లార్వాలు కాండాన్ని తొలిచి సొరంగాలు చేసి లోపలి భాగాలను తినడంతో మొవ్వు ఎండిపోతుంది. పంటను కంకి దశలో ఆశిస్తే అవి తెల్ల కంకులుగా మారుతాయి. లార్వా పురుగులు ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు పాకి నష్టపరుస్తాయి. దీని నివారణకు, పురుగు ఆశించిన మొక్కలను గుర్తించి ఏరివేయాలి. అవసరాన్ని బట్టి ఒకటి, రెండు శాతం మొక్కల్లో పురుగు ఆశించినప్పుడు క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ, లీటరు నీటికి చొప్పునకలిపి పిచికారి చేయాలి.

అగ్గి తెగులు: ఈ తెగులు నారు మడిలోను, తరువాత నాటిన పంటను ఆశిస్తుంది. ఎదిగిన మొక్కల ఆకులు కణుపులు, వెన్నులపైన దారపు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చల చుట్టూ ఎరుపు గోధుమరంగు అంచులు ఉంటాయి. కణుపులపై తెగులు ఆశిస్తే కణుపులు విరగుతాయి. వెన్నుపై ఆశిస్తే గింజలు తాలుగా మారుతాయి. దీని నివారణకు పంట పొలాల్లో కలుపు మొక్కలు లేకుండా చూడాలి. ముందు జాగ్రత్త చర్యగా విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. ఈ తెగులును తట్టుకునే రత్నగిరి, శ్రీచైతన్య, భారతి రకాలను ఎంపిక చేసుకోవాలి. మొక్కలపై అక్కడక్కడా మచ్చలు కనిపించినప్పుడు లీటరు నీటికి 1 గ్రాము కార్బెండిజిమ్ చొప్పున కలిపి పిచికారి చేయాలి. నత్రజని ఎరువులను సిఫారసుకు మించి వాడరాదు. నారు నాటే ముందు బ్లైటాక్స్ లేదా మాంకోజెబ్ 3 గ్రా., లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణంలో నారును ముంచి శుద్ధి చేసి నాటడం ద్వారా పంటను మొదటి దశల్లో ఆశించే తెగుళ్ల నుంచి కాపాడుకోవచ్చు. వెదజల్లి విత్తే పద్ధతిలో .3 గ్రా. థైరమ్ లేదా కాప్టాన్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

వ్యాధి సోకిన జీవాలకు చికిత్స



జీవాలకు వ్యాధి సోకినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. సన్న జీవాలకు వ్యాధిని తట్టుకునే శక్తి తక్కువ. అందుకే వ్యాధి సోకినట్లు అనుమానం వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించటం మంచిది. ఎంత త్వరగా చికిత్స ప్రారంభిస్తే అంత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.

- ★ వ్యాధి సోకిన జీవాలను మంద నుండి వేరుచేసి ప్రత్యేకంగా చికిత్స చేయాలి. మందతో పంపించటం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. వ్యాధి ముదిరితే చికిత్స కష్టంగా మారుతుంది.
- ★ వ్యాధి సోకినప్పుడు యాంటి బయాటిక్ ఇంజక్షన్లు వైద్యుల సలహా ప్రకారం వాడాలి.
- ★ జ్వరం తగ్గటానికి పారాసిటమాల్ ఇంజక్షన్లు, నొప్పులు, వాపులు తగ్గటానికి తగిన మందులు వాడాలి.
- ★ నీరసం, ఆకలిలేమి తగ్గటానికి, మేత మేయటానికి బీ-కాంప్లెక్స్, లివర్‌కు సంబంధించిన ఇంజక్షన్లు వాడితే ప్రయోజనం ఉంటుంది.
- ★ డీహైడ్రేషన్ తగ్గటానికి డెక్ట్రోజ్ సెలైన్ రక్తనాళాల్లోకి ఎక్కించాలి.
- ★ నోటిపుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేటు ద్రావణంతో శుభ్రం చేసి, జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి. ముఖంపైన, కాళ్లపైన పుండ్లకు ఈగ, దోమలు వాలకుండా వేపనూనె వంటివి వాడాలి.
- ★ జీవాలు వ్యాధులకు గురయినప్పుడు మేత మేయక నీరసంతో చనిపోతుంటాయి. ఈ జీవాల సంరక్షణపై ప్రత్యేకదృష్టి సారించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. రాగి, జొన్న జావ లేదా అరటిపళ్లు తినిపించాలి. అందులో చిటికెడు ఉప్పు, కొద్దిగా బెల్లం కలిపి ఇవ్వాలి. నమిలేందుకు వేపాకు లేత కొమ్మలు అందుబాటులో ఉంచాలి. విరేచనాలతో బాధపడుతూ, మరీ నీరసంగా ఉన్న జీవాలకు కొబ్బరి నీళ్లు తాగించాలి.
- ★ యాంటిబయాటిక్ మందుల్ని విచక్షణారహితంగా వాడకూడదు. ఈ మందుల వాడకం ప్రారంభిస్తే 3-5 రోజులపాటు వరుసగా వాడాలి. అలాకాకుండా మధ్యలో మందులు మార్చకూడదు.
- ★ పొటాషియం పర్మాంగనేటు ద్రావణాన్ని చిక్కగా తయారుచేసి వాడితేనే ప్రయోజనం ఉంటుందన్నది అపోహ మాత్రమే. ఎక్కువ మోతాదులో వాడితే దుష్ఫలితాలు ఉంటాయి.

విజయవంతం.. ఎర్రచందనం పెంపకం..

● ఏడాదిన్నర కాలంలో పెరిగిన మొక్కలు ● పచ్చగా కళకళలాడుతున్న ప్లాట్



గొల్లపల్లి నర్సరీలో ఏపుగా పెరిగిన ఎర్రచందనం చెట్లు

అడవిగొల్లపల్లి (శెట్టూరు), న్యూస్‌టుడే : జిల్లాలో తొలిసారిగా ప్రయోగాత్మకంగా శెట్టూరు మండలంలోని అడవిగొల్లపల్లి అటవీ ప్రాంతంలో ఎర్రచందనం మొక్కల పెంపకాన్ని అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. ఇక్కడి నేలలు బాగా అనుకూలంగా ఉండటంతో వాటి పెంపకానికి ఆ శాఖాధికారులు మొగ్గుచూపారు. కళ్యాణదుర్గం - శెట్టూరు ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారి పక్కనే రెండు వేల ఎర్రచందనం మొక్కలను ఏడాదిన్నర క్రితం నాటారు. ఈ ఏడాది వర్షాలు విస్తృతంగా కురవడంతో మొక్కలు బాగా పెరిగాయి. ప్రస్తుతం 10 నుంచి 15 అడుగుల దాకా పెరిగాయి. అటవీ అధికారులు ఒక్క మొక్క కూడా ఎండిపోకుండా సమృద్ధిగా నీరందించి సంరక్షించారు. ప్రస్తుతం ఈ ఎర్రచందనం ప్లాట్ చూపరులను ఆకట్టుకుంటోంది. రోడ్డు పక్కనే ఉండటంతో దూరప్రాంతాలకు వెళ్లేవారు, వాహనదారులు ఈ చెట్ల కింద వంటావార్పు, భోజనం చేసి సేదతీరుతున్నారు. అటవీ అధికారులు ఈ ప్లాట్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇప్పుడు ఏడాదిన్నర చెట్లు కావడంతో వీటిపై దొంగల దృష్టి లేదు. అటవీ శాఖ ఆదాయం పెంచడం కోసమే ఇక్కడి నేలలు ఈ చెట్ల పెంపకానికి అనుకూలమా? కాదా? అని ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు ఇక్కడ ఎర్రచందనం ప్లాట్ ఏర్పాటు చేశారు. అయితే చెట్లు వేగవంతంగా పెరుగుతుండటంతో ఆలోచన విజయవంతమైందని అటవీ శాఖ బీట్ అధికారులు నాయక్, జగన్నాథ్ తెలిపారు. జిల్లా, రాష్ట్ర అటవీ శాఖ అధికార్లు ఈ ఎర్రచందనం ప్లాట్‌ను పలుమార్లు సందర్శించి సిబ్బందిని అభినందించారు.

కాపాడుకోవడమే సమస్య

ఇక్కడ ఎర్రచందనం ప్లాట్‌ను కాపాడుకోవడమే కష్టంగా మారింది. దొంగల కళ్లు పడితే ఇక్కడ విధులు నిర్వహించడం కష్టంగా ఉంటుందని అటవీ అధికారులు అంటున్నారు. గతంలో గొల్లపల్లి నర్సరీలో ముప్పై ఎర్రచందనం చెట్లు పెంచారు. వాటిని ఏడాది క్రితం ఇక్కడ ఎవరూ లేని సమయంలో మిషన్లతో నాలుగైదు చెట్లు కోసుకుని ఎత్తుకెళ్లారు. ఎర్రచందనం ప్లాట్ పెద్దగయ్యేకొద్దీ కాపలా కాయడం కష్టంగా మారనుందని, అందుకే కళ్యాణదుర్గం రేంజ్‌లోని అడవిగొల్లపల్లి, శెట్టూరు, ఐదుకల్లు, కైరేవు అటవీ ప్రాంతంలో విధులు నిర్వహించేందుకు సంబంధిత అధికారులు మొగ్గుచూపడం లేదని వాపోతున్నారు. అయితే భద్రత విషయంలో రాజీపడటంలేదని, నిత్యం కాపలా పెంచుతున్నామని, రక్షణలో స్థానికులను భాగస్వామ్యం చేస్తున్నామని అటవీ శాఖ బీట్ అధికారులు జగన్నాథ్, నాయక్‌లు తెలిపారు. మరో పదేళ్లకు కోతకు వచ్చే అవకాశం ఉందన్నారు.

ఉద్దేశం అయితే మంచిదే

- మారుతి, యాటకల్లు

అటవీ శాఖ ఆదాయం నానాటికీ తగ్గిపోతోంది. కొంచెం కష్టమైనా అటవిశాఖ ఆదాయం పెరగాలంటే మంచి ఆదాయాన్నిచ్చే వనరులను పెంచుకోవాలి. ఎర్రచందనం చెట్లు మాత్రం చాలా బాగా పెరుగుతున్నాయి. భవిష్యత్తులో భద్రత, కాపలా, పర్యవేక్షణ పెంచాలి.

ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి



పత్రాలను పరిశీలిస్తున్న ఏడీ మశ్చీంద్రనాథ్ తదితరులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : సర్వే భూరికార్డుల శాఖలో ఖాళీగా ఉన్న 22 ఉప సర్వేయర్ల పోస్టులు ప్రభుత్వం మంజూరు చేసిన విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం సర్వేశాఖ కార్యాలయంలో ఏడీ మశ్చీంద్రనాథ్, ఇన్‌స్పెక్టర్ చాంద్‌బాష అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. పదో తరగతి, డిప్లొమో, ఐటీఐ, బీటెక్ సివిల్, ఎంటెక్ సివిల్ మార్కుల జాబితాలు, స్థానికత పత్రాలను పరిశీలించారు. జాబితాను సర్వేశాఖ డైరెక్టర్‌కు, జేసీకి పంపుతామని, వారి అనుమతి ఉత్తర్వుల మేరకు స్థానాలు కేటాయించి, విధుల్లోకి తీసుకుంటామని ఏడీ తెలియజేశారు.

వేరుసెనగ మూలవిత్తనంపై

యాభై శాతం రాయితీ

కదిరి, న్యూస్‌టుడే: రైతుల భాగస్వామ్యంతో విత్తన ఉత్పత్తిని పెంచేలా మూలవిత్తనంపై యాభైశాతం రాయితీని కల్పిస్తున్నట్లు వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డి.సంపత్‌కుమార్ తెలిపారు. సాగుకు అనువుగా ఉన్న వేరుసెనగ విత్తనం సరిపడా అందుబాటులో లేనందున మూలవిత్తనాన్ని అభివృద్ధి చేసేందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ వి.దామోదర్‌నాయుడు, పరిశోధన స్థానం సంచాలకులు డాక్టర్ ఎన్.వి.నాయుడులు కదిరి శాస్త్రవేత్తలకు దిశానిర్దేశం చేశారన్నారు. సాధారణంగా వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటల్లో కొత్తరకాల సృష్టి జరిగితే ఎకరాలో సాగయ్యే దిగుబడితో 100 నుంచి 150 ఎకరాలకు విత్తనం అందించొచ్చన్నారు. అయితే వేరుసెనగ అంతతొందరగా రైతుల్లోకి తీసుకెళ్లటానికి వీలుకాదన్నారు. కదిరి వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఇప్పటి దాకా 13 రకాల వేరుసెనగ వంగడాల సృష్టి జరిగిందన్నారు. సాగుకు అనువుగా ఉండి రైతుల ఆదరణ పొందిన రకాల్లో మూలవిత్తనం కదిరి-6 4500క్వింటాళ్లు ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా కదిరి-9 850 క్వింటాళ్లు, హరితాంధ్ర రకాన్ని 400 క్వింటాళ్లలో ఉత్పత్తి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయా రకాల్లో మూలవిత్తనం రైతు పొలాల్లో ఉత్పత్తి చేస్తున్నారు. ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించటానికి రైతుల భాగస్వామ్యం చేయటంలో భాగంగా మూలవిత్తనం ధరపై 50 శాతం రాయితీ కల్పిస్తున్నామన్నారు. విత్తన ప్రక్రియ పూర్తయిన తర్వాత అర్హత కలిగిన రైతులకు కిలో రూ.135కి ఇస్తామన్నారు. అందులో సగం తిరిగి రైతుకు చెల్లిస్తారని వివరించారు. కేంద్రప్రభుత్వ ఆధీనంలో ఉండే రాయితీ ప్రక్రియ రద్దు కాలేదన్నారు. రాయితీ యథావిధిగా కొనసాగుతుందని ప్రధాన శాస్త్రవేత్త తెలిపారు. వ్యవసాయ పరిశోధనా స్థానానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్పీకుంటలో 400 ఎకరాల భూమిని కేటాయించారన్నారు. కొత్తరకం విత్తనాలను తక్కువ కాలంలో ఎక్కువ మోతాదులో ఉత్పత్తికి ఈ భూమి కేటాయించారని పేర్కొన్నారు. ప్రభుత్వ, విశ్వవిద్యాలయ అధికారుల సహకారంతో కొత్తవంగడాలతో కదిరి శాస్త్రవేత్తలు రైతులకు మరింత దగ్గరవుతారని ఆయన తెలిపారు.

రైల్వే డివిజన్‌లో భారీగా పదోన్నతులు

గుంతకల్లు రైల్వే (గుంతకల్లు), న్యూస్‌టుడే : గుంతకల్లు రైల్వే డివిజన్‌లో వివిధ విభాగాల్లో విధులను నిర్వహిస్తున్న 1086 మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తున్నారు. భర్తీ కాని పైస్థాయి పోస్టుల్లో ప్రస్తుతం వివిధ హోదాల్లో పనిచేస్తున్న వారికి పదోన్నతులు ఇస్తున్నారు. పదోన్నతులు రావడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆపరేటింగ్, సీ అండ్ డబ్ల్యూ, ఎస్ అండ్ టీ, కమర్షియల్, ఎలక్ట్రికల్ తదితర శాఖల్లో పనిచేసే ఉద్యోగులు పదోన్నతులు పొందుతున్నారు.

నాయీబ్రాహ్మణ సమస్యలపై పోరాటం

కమలానగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా నాయీబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈనెల 30న విజయవాడలో మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో మహాసభ గోడ పత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణులు కుల వివక్షతకు గురి అవుతూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బార్బర్ షాపుల్లో 250 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా ఇవ్వాలని, కమర్షియల్ నుంచి డొమెస్టిక్‌గా మార్చాలని కోరారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏటా రూ.500 కోట్లు బ్యాంకులతో సంబంధం లేకుండా కేటాయించాలన్నారు. చట్టసభల్లో అవకాశం కల్పించి, నామినేటెడ్ పదవులు కేటాయించాలన్నారు. ఏబీసీడీలుగా వర్గీకరించి అందరికీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. దేవాలయాల్లో శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని, తలనీలాల



గోడ పత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

ఆదాయంలో 20 శాతం కేటాయించాలని కోరారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఒక ఎకరం స్థలం కేటాయించి కమ్యూనిటీ భవనం నిర్మించాలన్నారు. నాయీబ్రాహ్మణ మహిళలకు బ్యూటీపార్లర్‌పై శిక్షణ ఇచ్చి, 50 శాతం రాయితీలో రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందించాలన్నారు. మహాసభకు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరంగయ్య, శ్రీనివాసులు, శివరాం, నరసింహులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి చూపాల్సిందే

● ఫార్మా-డీ విద్యార్థుల ఆందోళన
● కలెక్టరేట్ వద్ద దీక్షలు



శిబిరంలో నినదిస్తున్న ఫార్మా-డీ విద్యార్థులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : ఉపాధి కోసం డాక్టర్ ఆఫ్ ఫార్మసి(ఫార్మా-డీ) విద్యార్థులు రోడ్డెక్కారు. మంగళవారం నుంచి కలెక్టరేట్ ముందు డిమాండ్ల సాధనకు నిరవధిక దీక్షలు చేపట్టారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మీకాంత్ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 2008లో కోర్సు మొదలయిందన్నారు. రాష్ట్రంలో 60 వేల మంది విద్యార్థుల్లో నాలుగు బ్యాచ్‌ల్లో 26 వేల మంది కోర్సు పూర్తి చేశారు. ఉపాధి లేక వేల సంఖ్యలో విద్యార్థులు రోడ్డునపడ్డారన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవధిక దీక్షలు చేస్తున్నామన్నారు. రెండేళ్ల కిందటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు పూనం మాలకొండయ్య ఉద్యోగుల భర్తీకి ఒక మెమోను జారీ చేశారన్నారు. ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫార్మాసి అసోసియేషన్ జిల్లా కార్యదర్శులు పవన్, మమత, వంశీ, కోశాధికారి రాజవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం తప్ప.. అభివృద్ధి శూన్యం

పుట్టపర్తి, కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: తెదేపా నాలుగేళ్ల పాలనలో ప్రచారం తప్ప, చేసిన అభివృద్ధి శూన్యమని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి విమర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న డీసీసీ అధ్యక్షుడు కోటాసత్యంను మంగళవారం ఆయన పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పరిపాలన సాగడం లేదని, చంద్రబాబు అండ్ కంపెనీ పాలన సాగుతోందన్నారు. హంద్రీనీవా ద్వారా కృష్ణాజలాలను 2012లో జీడిపల్లికి తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. 2017లో పూర్తి కావాల్సిన హంద్రీనీవా ప్రభుత్వం నిధులు విడుదల జాప్యంతో నత్తనడకన పనులు జరుగుతున్నాయని, 2018 నాటికి కూడా పూర్తయ్యే అవకాశం లేదన్నారు. రైతు, డ్వాక్రా రుణమాఫీ సక్రమంగా చేయకపోవడంతో రైతులు, మహిళలు బ్యాంకుల మెట్లు ఎక్కలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. 2007లో రుణమాఫీ ప్రకటిస్తే, 24 గంటల్లోనే పూర్తిగా చెల్లించామన్నారు. హంద్రీనీవా నీటిని ఇష్టారాజ్యంగా తీసుకెళ్తున్నారే తప్ప, ఎక్కడ అవసరమో అక్కడికి అందించడం లేదన్నారు.

7న పాదయాత్ర

పోలవరం ప్రాజెక్టు నిర్మించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఈ నెల 7వ తేదీన తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని గోదావరి ఆనటకట్ట ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఏపీ పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరా రెడ్డి తెలిపారు. మంగళవారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. 7న ప్రారంభించిన పాదయాత్ర 8, 9 తేదీల్లో కొనసాగుతుందని, 10వ తేదీన పోలవరం ప్రాజెక్ట్ వద్ద సామూహిక సత్యాగ్రహం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ గడిచిన మూడున్నరేళ్లలో కేంద్రంపై అనేక విధాలుగా ఒత్తిడి తీసుకొచ్చిందని, పదే పదే బాధ్యతలను గుర్తు చేసిందని, అయినా కేంద్రం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు.



కోటాసత్యంతో మాట్లాడుతున్న రఘువీరా

BANK EXAMS
GENERAL AWARENESS

ప్రతిభ

Present CEO of NCDEX is ...?



Writer:
Veeraswamy. A
Subject Expert

1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
1) Prompt Corrective Action
2) Punitive Corrective Action
3) Punish Corrective Action
4) Punctual Corrective Action
5) Preference Coercive Action

2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets

3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
1) Rajanish Kumar
2) Usha Ananthasubramanian
3) Aditya Puri 4) M.K.Sharma
5) Dinabandhu Mohapatra

4. The Non-Executive Chairman of Bank of India is ....
1) Ravi Venkatesan 2) Ashwani Kumar
3) T.C. Venkat Subramanian
4) T C A Ranganathan 5) G. Padmanabhan

5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
1) IDBI 2) UCO bank
3) State Bank of India 4) Dena Bank
5) Central Bank of India

6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
1) Chairman , SEBI
2) Chairman,Economic Advisory Council to the Prime Minister
3) Finance Secretary
4) Deputy Governor, RBI
5) Union Minister of State for Finance

7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
5) Rs 10.50 lakh crore

8. HDFC Bank's Artificial Intelligence (AI) - based chatbot is ....
1) Inka 2) Laxmi100 3) Eva
4) Trail 5) GoogBot

9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
1) India Post Payment Bank
2) Vodafone M-Pesa 3) FINO PayTech
4) Airtel Payments Bank
5) Paytm Payment Bank

10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....
1) Leather Sector
2) Information Technology
3) Textile Sector 4) Jute Industry
5) Coal Sector

11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
1) Finance Minister 2) Governor, RBI
3) Prime minister of India
4) Minister of State for Finance
5) Minister of Corporate Affairs

12. SEBI raised the investment limit for FPIs in Central Government securities. The term FPI stands for ....
1) First Portfolio Investors
2) Front Portfolio Investors
3) Foreign Position Investors
4) Foreign Portfolio Investors
5) Folio Portfolio Investors

13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
1) Skills Suggestion for Industrial Value Enhancement
2) Skills Strengthening for Industrial Vote Enhancement
3) Skills Strengthening for Industrial Value Enhancement
4) Skills Strengthening for Initiation Value Enhancement
5) Skills Store for Industrial Value Enhancement

14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
1) Karnataka Bank
2) Kotak Mahindra Bank
3) AU Small Finance Bank
4) Bank of Baroda
5) Equitas Small Finance Bank

15. RBI imposed a penalty of Rs. 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
1) SBI 2) Union Bank of India
3) Syndicate Bank 4) Bank of India
5) Kotak Mahindra Bank

16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
1) UBER 2) Paytm 3) Quikr
4) OLA 5) Amazon

17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
1) Financial Resolution and Deposit Insurance Bill
2) Financial Revolution and Deposit Insurance Bill
3) Financial Resolution and Deposit Investigation Bill
4) Fund Resolution and Deposit Insurance Bill
5) Financial Reduction and Deposit Insurance Bill

18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Bihar 4) Arunachal Pradesh 5) Goa

19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh Government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
1) Minimum Slow Price
2) Model Support Price
3) Minimum Standard Price
4) Minimum Support Price
5) Maximum Support Price

20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
4) $1 billion 5) $1 million

21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
1) Rajiv Dhar 2) Srinivas Jain
3) Subramanayam Amara 4) Sujoy Bose
5) Saurabh Jain

22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
1) Janet Yellen 2) Jim-Yong-Kim
3) Christine Lagarde 4) Suma Chakrabarti
5) Werner Hoyer

23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
1) March 1, 2018 2) January 31, 2018
3) December 31, 2018 4) April 30, 2018
5) March 31, 2018

24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
1) HDFC Securities
2) Kotak Mahindra Securities
3) Axis Securities 4) ICICI Securities
5) SBI Securities

25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012

26. Where is the headquarters of NCDEX?
1) Delhi 2) Pune 3) Mumbai
4) Kolkata 5) Hyderabad

27. Present CEO of NCDEX is ....
1) Samir Shah 2) Sujay Bose
3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
5) Arun Jaitley

28. Punch line of NCDEX is ....
1) Pragati Ka Solid Exchange
2) Experience The New
3) The edge is Efficiency
4) Stock of the Nation
5) Reap The Opportunity

29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
1) HDFC bank 2) ICICI bank
3) United bank of India 4) Yes bank
5) Bank of Baroda

30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
1) AIIB 2) ADB 3) IMF
4) NDB 5) US Federal Bank

31. Union government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
1) Arun Jaitley 2) Urjith Patel
3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
5) Rajiv Shukla

32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
1) Y.V.Reddy 2) Raja Challiah
3) M. Narasimham 4) Bimal Jalan
5) Manmohan Singh

33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
1) Chidambaram 2) Rangarajan
3) Usha Thorat 4) P.J.Nayak
5) Syamala Gopinath

34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
1) ICICI Bank 2) Axis Bank
3) ING Vysya 4) Indus Ind Bank
5) Karnataka Bank Limited

35. In 2010, which Associate of SBI merged with SBI?
1) State Bank of Hyderabad
2) State Bank of Mysore
3) State Bank of Patiala
4) State Bank of Indore
5) State Bank of Bikaner and Jaipur

36. State Bank of Saurashtra merged with which bank in 2008?
1) Bank of Baroda 2) Bank of Saurashtra
3) ICICI Bank 4) SBI
5) Union Bank of India

37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
1) Section 32A 2) Section 14A
3) Section 44A 4) Section 34A
5) Section 4A

★ Bank of Madhura Limited merged with .... **A: 2**
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which Bank merged with Oriental Bank of Commerce in 2004? **A: 3**
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

ఏపీ టెట్
ENGLISH METHODOLOOGY

ప్రతిభ

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

Oral fluency is the hall mark of...?

METHODS OF TEACHING ENGLISH APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'

- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.



Writer:
Sk. Rahamatulla
Subject Expert

DIRECT METHOD

'A language could best be taught By using it actively in the class room' -Franke

METHOD

1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.
   Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH

1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.
   Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE

1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.
   Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger
★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:

★ Also known as Classical method/ Prussian method (USA).
★ Foreign phraseology can be learnt through translation.
★ Word-for word translation is the focus.
★ Vocabulary is taught through bilingual list.
★ Grammar is taught deductively (Rules first-Examples next).
★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.
★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:

★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.
★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.
★ Rapid expansion of vocabulary is possible.

Limitations:

✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.
✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.
✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.
✪ Oral practice is neglected.

Characteristic features:

★ Establishes a direct bond between word, idea and experience.
★ Translation in every form is banished from the class room.
★ Attaing oral fluency (speech training) is the prime focus.
★ Vocabulary is taught by means of objects/ natural context.
★ Grammar is taught inductively (Examples first Rules-next)
★ Unit of teaching is a sentence.
★ Extensive use of AV aids.

Advantages:

★ Makes the pupils think in English.
★ Cramming of words is discouraged (memorisation).
★ An English atmosphere is created in the class room.

Limitations:

✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.
✪ Laborious method as it needs lot of preparation by the teacher.
✪ Complete banishment of use of M.T is not possible.
✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.
✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.
★ Mother tongue is used to activate the target language by the teacher.
★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:

★ Mother tongue equivalents of English words are told to the class.
★ Rules of grammar are not taught separately.
★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.
★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.
★ Sentence is the unit of teaching.

Advantages:

★ Less expensive than direct method.
★ Not necessary to use costly aids.
★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:

✪ Careless handling of this method would end up as GT method.
✪ May be suitable for adult learners.
✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far The shortest road to speak and write it.'

- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.
★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.
★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:

★ A revolt against Direct method.
★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.
★ It gives due importance to Text Books and Readers.
★ Permits the use of mother tongue wherever necessary.
★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:

★ Reading helps to make the writing easy.
★ It helps to increase the vocabulary of the students.
★ This method is economical in terms of time and money.

Limitations:

✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.
✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.
★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:

★ Learners learn by doing things.
★ Imperative drills (command) make the learners to acquire the language.
★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.
★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.
★ Grammar is taught inductively.

Advantages:

★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.
★ Learning is made permanent as it is experienced.
★ It is more enjoyable and less stressful.

Limitations:

✪ The whole of language cannot be taught through commands.
✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

5. A reaction to GT method is ....
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

7. The restricted use of M.T by the teacher is the principle of ....
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2

పదింతల సంకల్పం

◆ విద్యార్థుల దత్తత ◆ 48 రోజుల ప్రణాళికకు శ్రీకారం

'ఢీ..కొట్టేదెలా.. శీర్షికన 'ఈనాడు'లో వచ్చిన కథనం చూశారా! ఎలా ఢీకొడదామో మీరే చెప్పండి. జిల్లాలో పదిలో వందశాతం ఉత్తీర్ణత రావాల్సిందే. డీగ్రేడ్‌లో ఉన్న విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా కష్టించాలి. ప్రతి విద్యార్థి ఉన్నత స్థానానికి వెళ్లడానికి పదోతరగతి కనీస అర్హత. పరీక్షా విధానం అర్థమయ్యేలా చెప్పాలి. రాయడానికి ఎక్కువ సమయం ఇవ్వండి. పలు మార్లు సమాధానం రాయడం వల్లే ఎక్కువ కాలం గుర్తుంటుంది.'

– గత నెల 23న ప్రధానోపాధ్యాయుల వీక్షణ సమీక్షలో కలెక్టరు వీరపాండియన్ వ్యాఖ్యలివి..

'పదో తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల్లోనే ఎక్కువ శాతం డిగ్రేడ్‌లో ఉన్నారు. వారందరూ ఉత్తీర్ణతతో పాటు ఏబీసీ గ్రేడుల్లోని పిల్లలు మరిన్ని గ్రేడ్ పాయింట్లు సాధించే దిశగా విద్యాశాఖ కార్యాచరణ చేపట్టింది. జిల్లాలో సి గ్రేడ్‌లో 6143 మంది, డి గ్రేడ్‌లో 4207 మంది ఉన్నట్లు గుర్తించారు.'

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఎక్కడా ప్రయత్న లోపం ఉండకూడదు.. గట్టిగా తలిస్తే చాలు పదిలో వందశాతం ఉత్తీర్ణత పెద్ద కష్టమేమీ కాదు. ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తే లక్ష్యం సులువే. విద్యార్థి జీవితంలో తొలిసారిగా పదోతరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షను ఎదుర్కొంటున్నారు. వారిలో ఉత్తీర్ణత సాధిస్తామన్న సంకల్పం గట్టిగా ఉండేలా చేయాల్సిన గురుతర బాధ్యత ఉంది. ఈక్రమంలో కలెక్టరు ఆదేశాల మేరకు 'అనంత సంకల్పం' పేరుతో పదోతరగతి విద్యార్థుల ఉత్తీర్ణతే లక్ష్యంగా 48 రోజుల కార్యాచరణ అమలు చేస్తున్నారు. కార్యాచరణ ఎలా ఉంది.. ఎలా అమలు చేయనున్నారు.. వెనుకబడిన విద్యార్థుల ఉత్తీర్ణతకు తీసుకోనున్న చర్యలేమిటి తదితర అంశాలతో 'న్యూస్‌టుడే' కథనం.



సి,డి గ్రేడ్ విద్యార్థుల దత్తత

అనంతలో సి,డి గ్రేడుల్లోని విద్యార్థులు 10,350 మంది ఉన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత అయ్యేలా ప్రధానోపాధ్యాయుడు పాఠశాలలో కార్యాచరణ సిద్ధం చేసి 48 రోజుల ప్రణాళిక అమలు చేయాల్సి ఉంటుంది. తల్లిదండ్రులు, గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులు చదువుకునే వాతావరణం కల్పించాల్సి ఉంటుంది. ఎస్‌ఎ-1 ఫలితాల ఆధారంగా విద్యార్థులను ఎ,బి,సి,డి గ్రేడులుగా గుర్తించాలి. ఉపాధ్యాయులందరూ విద్యార్థులను దత్తతకు తీసుకోవాలి. దత్తత విద్యార్థుల ప్రగతిని నిత్యం గమనిస్తూ సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులను సంప్రదించాల్సి ఉంటుంది.

మొత్తం పాఠశాలలు: 610
పది విద్యార్థులు: 39,951
సరికొత్త విధానం:
అనంత సంకల్పం

☛ పాఠశాల స్థాయిలో 20 మార్కులకు ప్రశ్నాపత్రం తయారు చేసి, ఉదయం 8.45 నుంచి 9.45 వరకు పరీక్షను నిర్వహించాలి. అదే రోజు మూల్యాకనం చేపట్టి విద్యార్థి గ్రేడ్‌ను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలి.

☛ తల్లిదండ్రుల చరవాణి సేకరించి నిత్యం తల్లిదండ్రులతో విద్యార్థుల ప్రగతిపై చర్చించాలి. సాయంత్రం విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి పరిశీలించాలి.

పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

☛ విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలి.

☛ ఉదయం 9.45 నుంచి 3.30 వరకు యధావిధిగా తరగతులు నిర్వహించాలి.

☛ విద్యార్థులకు పఠనసామగ్రి అనంతపురం డీఈఓ బ్లాగ్‌స్పాట్‌లో పొందుపరుస్తారు.

ప్రణాళిక ఇలా..

48 రోజుల సంకల్పంలో ఏతేదీల్లో ఏయే సబ్జెక్టులు చదివించాలో విపులంగా వివరించారు. మొదటి రోజు సాయంత్రం చదివించిన సబ్జెక్టుకు సంబంధించి మరుసటి రోజు ఉదయాన్నే పరీక్ష నిర్వహించాలి. ఇలా ప్రతి రోజు ప్రక్రియ నిర్వహించాల్సి ఉంటుంది. జనవరి 2న ప్రారంభమైన కార్యాచరణ ఫిబ్రవరి 16 వరకు కొనసాగుతుంది. ప్రతి రోజు ఉదయం 9.45 లోపు పరీక్ష పూర్తి చేయాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5.30 వరకు చదివించడం, రాయించడం చేయాలి.

ప్రత్యేక వేళలు

జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో అనంత సంకల్పం అమలు చేస్తున్నారు. సాధారణంగా ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.40 వరకు పనిచేస్తాయి. తాజాగా తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి రోజు ఉదయం 8.45కు పదోతరగతి విద్యార్థులకు తరగతులు ప్రారంభమై సాయంత్రం 5.30 గంటల వరకు కొనసాగిస్తారు. 48రోజుల పాటు ఆయా సమయాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మొత్తంగా 76 గంటలు అదనంగా పది పరీక్షలకు తర్ఫీదు ఇస్తారు. దీంతో అదనపు ప్రయోజనం ఒనకూరుతుంది.

గట్టిగా అనుకుంటే అగ్రస్థానమే



పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయుడే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఆయా పాఠశాలకు అనుగుణంగా, విద్యార్థుల స్థాయికి తగ్గట్టు 48 రోజుల ప్రణాళిక సిద్ధం చేయాలి. క్షేత్రస్థాయిలో విద్యార్థులకు ఫలాలు అందివ్వాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే. ఎప్పటికప్పుడు ఆకస్మికంగా తనిఖీలు చేస్తాం. **- జనార్దనాచార్యులు, డీఈఓ**

శ్రీఖాద్రినారసింహుడి ఆలయ సమాచారం



కదిరి పట్టణం, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా శ్రీఖాద్రీలక్ష్మీనారసింహస్వామి ఆలయంలో బుధవారం ఉదయం 4 గంటలకు ఆలయశుద్ధి నివేదన ఉంటుంది. ఉదయం 4.30 నుంచి 7 వరకు ధనుర్మాస ప్రత్యేక అభిషేకం, స్వామివారి దర్శనం కొనసాగుతుంది. ఉదయం 7.30 నుంచి 9 గంటల వరకు స్వామివారి దర్శనం నిలిపివేస్తారు. ఉదయం 9 నుంచి 10.30 వరకు 11 ఆర్జిత అభిషేకాలు, రెండు స్వర్ణకవచ సేవలు జరుగుతాయి. 10.30 నుంచి ఒంటిగంట వరకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది. తిరిగి సాయంత్రం 4 నుంచి రాత్రి 8 వరకు స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారు. స్వామివారి నిత్యాన్నదానంలో మంగళవారం 461 మంది భోజనం చేశారు. ఆలయంలో బసచేసేందుకు 12 గదులను రిజర్వు చేసుకున్నట్లు ఆలయవర్గాల సమాచారం. అన్నదానం కోసం భక్తుల నుంచి రూ. 9000విరాళం అందినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

డయల్-100, వాట్సాప్‌లకు స్పందన

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్నవారికి సహాయం కోసం ఏర్పాటు చేసిన డయల్-100, 9989819191 వాట్సాప్ నంబర్లకు వచ్చిన ఫిర్యాదులు, సలహాలపై పోలీసులు తక్షణం స్పందిస్తున్నారని ఎస్పీ అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబరులో డయల్-100కు 1,567 కాల్స్ వచ్చాయన్నారు. వీటిపై తక్షణమే స్పందించి పరిష్కారాలు చూపారన్నారు. 142 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో 56 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. వీరి నుంచి రూ. 1,11,260 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 9989819191కు వచ్చిన వాట్సాప్ సమాచారంతో గత 25న అరవింద్‌నగర్‌లో నిస్సహాయస్థితిలో ఉన్న కిష్టప్పను అనాథాశ్రమంలో చేర్పించారు. 27న గాండ్లవారిపల్లెలో ఇద్దరు చిన్నారులు సంజన్, సుమంత్ తప్పిపోగా.. సమాచారం అందుకొన్న బ్లూకోల్ట్స్ సిబ్బంది బాలురును అప్పగించారు.



మత్తు వదిలించారు..!

పై చిత్రం చూశారా.. ఇదేదో కార్యాలయం వద్ద నిలిపేసిన వాహనాలని భావిస్తున్నారా.. అయితే మీరు తప్పులో కాలేసినట్లే. డిసెంబరు 31న రాత్రి నగరంలో యువత అధిక సంఖ్యలో మద్యం తాగి వాహనాలు నడిపారు. ఆ రోజు రాత్రి ట్రాఫిక్ పోలీసులు పలు ప్రాంతాల్లో వాహన చోదకులకు శ్వాస పరీక్షలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు. వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు ఇవే. 37 వాహనాలను రవాణా శాఖకు అప్పగించారు. మిగతా వాటికి జరిమానాలు విధించి పంపారు.

- న్యూస్‌టుడే, అనంత నేరవార్తలు

అనంతపురం

కాలమానిని ఆవిష్కరణ

సిండికేట్‌నగర్: సినీ హీరో రామ్‌చరణ్ చిత్రాలతో కూడిన కాలమానికి మెగా ఫ్యామీలి అభిమానులు ఆవిష్కరించారు. మంగళవారం నగరంలోని శాంతి కాంప్లెక్స్‌లో యజమాని సుధాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అభిమానులు షామీర్, చలపతి, హుసేన్, చౌడయ్య, రఘు, అక్కిరాజు, సాగర్, తిమ్మప్ప, పవన్, నరేష్, వరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతం

అనంత గ్రామీణం (సోమలదొడ్డి), న్యూస్‌టుడే: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ మండలం సోమలదొడ్డి గ్రామంలో నిర్వహించిన జన్మభూమిలో పలువురు గర్భిణులకు సంప్రదాయబద్ధంగా సీమంతం చేశారు. ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ సభ్యుడు వేణుగోపాల్, సర్పంచి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పాఠక చిత్రం.. పరిష్కార మంత్రం!



గుంతలు పూడ్చిన రహదారి

సమస్య: కోవూర్‌నగర్ నుంచి పీటీసీ రోడ్డుకు వెళ్లే రహదారి గుంతలమయంగా అధ్వానంగా ఉంది. దీంతో స్థానికుడు వెంకటేష్ సమస్య చిత్రాన్ని వాట్సాప్ ద్వారా పంపగా.. సమస్యపై 13.10.2017న 'ఈనాడు'లో ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పందించారు. ప్రమాదకరంగా ఉన్న గుంతలను కంకరతో పూడ్చించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.





కాలువలు శుభ్రం చేస్తున్న కార్మికులు

సమస్య: నగరంలోని గపూర్‌కాలనీలో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. మురుగు నీరు అస్తవ్యస్తంగా పారుతోంది. దీంతో స్థానికుడు డాక్టర్ గపూర్ సమస్యను ఈనాడు వాట్సాప్‌కు పంపారు. సమస్యపై 14.12.2017న 'ఈనాడు'లో ప్రచురించడంతో అధికారులు స్పందించారు. కాలువలు శుభ్రం చేయించారు. త్వరలో కాలువల మరమ్మతుకు చర్యలు తీసుకోనున్నారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



వరహాల సంచారం

సమస్య: సంగమేష్‌నగర్‌లో సాయిబాబా ఆలయం సమీపాన పందులు గుంపులుగా సంచరిస్తున్నాయి. రహదారులపైకి దూసుకొచ్చి, వాహనదారులను ప్రమాదాలకు గురి చేస్తున్నారు. సంబంధిత కార్పొరేటర్‌కు విన్నవించినా పట్టించుకోవడం లేదు. పందులను తరలించండి. **- బాబు, స్థానికుడు**

సమాధానం: త్వరలో పందుల తరలింపునకు చర్యలు తీసుకుంటాం. **- గంగిరెడ్డి, శానిటరీసూపర్ వైజర్, నగరపాలిక**

వాట్సాప్ ఉందా.. స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తోంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

- న్యూస్‌టుడే, కమలానగర్

దిగువ నంబరుకు పంపొచ్చు
9618247662

సమస్య: రాంనగర్‌లోని పెట్రోల్ బంకు వెనుక భాగంలో రహదారిపై గుంత ప్రమాదకరంగా ఉంది. దీంతో స్థానికుడు సుదర్శన్ సమస్య ఫొటోను వాట్సాప్‌కు పంపారు. 28.12.2017న 'ఈనాడు' ప్రచురించడంతో అధికారులు స్పందించారు. గుంతను పూడ్చారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



గుంతను పూడ్చారు

సమస్య: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వెనుక అరవిందనగర్‌లో రెండు వారాల క్రితం కాలువల్లో మురుగును తొలగించారు. మురుగు కుప్పలను తొలగించలేదు. తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు వ్యాప్తి చెంది కాలనీ ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. సంబంధిత కార్పొరేటర్‌కు విన్నవించినా పట్టించుకోవడం లేదు. మురుగు కుప్పలను తొలగించండి. **- గంగాధర్, స్థానికుడు**

సమాధానం: వెంటనే తొలగిస్తాం. **- స్వరూప, నగర మేయర్**



వదిలేసిన చెత్త కుప్పలు

సమస్య: భాగ్యనగర్‌లో సీసీ రోడ్డు నిర్మించి, మురుగు కాలువలను విస్మరించారు. అలాగే రోడ్డుపై మట్టి కుప్పలను అలాగే వదిలేశారు. సంబంధిత గుత్తేదారుకు తెలిపినా పట్టించుకోవడం లేదు. వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మట్టి కుప్పలు తొలగించండి. **- రమణ, స్థానికుడు**

సమాధానం: వెంటనే సంబంధిత గుత్తేదారునితో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. **- కిష్టప్ప, డీఈ నగరపాలిక**



దారిపై మట్టి కుప్పలు

హంతకులను శిక్షించాలి

బళ్లారిరోడ్డు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని నూరానీ మసీదులో మౌజన్‌ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ముస్లిం ఐకాస నాయకులు డిమాండ్ చేశారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఐకాస ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మౌజన్ హత్య కేసులో నిందితుడు గుంతకల్లుకు చెందిన మణిరత్నంను అరెస్టు చేశారన్నారు. ఈ కేసును సీబీఐకి అప్పగించి, సమగ్ర విచారణ జరిపి నిర్ణయాలు తెలపాలన్నారు. మౌజన్ కుటుంబానికి వెంటనే రూ.25 లక్షలు అందించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 4న ఈద్గా మసీదు నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కలికుల్లా, వైకాపా సమన్వయకర్త నదీమ్, కాంగ్రెస్ నాయకులు దాదాగాంధీ, ఇంతియాజ్, ఆవాజ్ నాయకుడు ఇమామ్, ఐఎంఎం నాయకుడు మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

బర్దన్ ఆశయ సాధనకు కృషి

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: సీపీఐ అగ్రనేత ఏబీ బర్దన్ ఆశయ సాధనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి జగదీష్ తెలిపారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో ఏబీ బర్దన్ ద్వితీయ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో బర్దన్ కీలక పాత్ర పోషించారన్నారు. మతోన్మాద శక్తులను నివారించేందుకు లౌకిక, ప్రజాతంత్ర శక్తులను కలుపుకొని ఉద్యమాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, జాఫర్, జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు రాజారెడ్డి, కార్యవర్గసభ్యులు అమీనమ్మ, లింగమయ్య, గోపాల్, నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శులు అల్లీపీరా, రమణ తదితరులు పాల్గొన్నారు.

అతిగా మద్యం తాగిన వ్యక్తి మృతి

ఆర్టీసీ (గుంతకల్లు), న్యూస్‌టుడే : కొత్త సంవత్సరం సందర్భంగా ఓ వ్యక్తి అతిగా మద్యం తాగి మృతిచెందాడు. అనంతపురానికి చెందిన దివాకర్‌రెడ్డి (26) గుంతకల్లు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద మంగళవారం ఉదయం మృతిచెందాడు. అనంతపురానికి చెందిన ఇతడు బళ్లారిలో తాపీపని చేస్తున్నాడు. గుంతకల్లులోని స్నేహితులను కలుసుకొని కొత్త సంవత్సరం వేడుకల్లో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా మద్యం ఎక్కువగా తాగటం వల్లే చనిపోయినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు.



దైనందిని ఆవిష్కరిస్తున్న ఎస్ఈ సురేందర్‌రెడ్డి

దైనందిని ఆవిష్కరణ

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఏపీ జలవనరులు-రహదారులు-ప్రజారోగ్యం-పంచాయతీరాజ్-మున్సిపల్ ఉద్యోగుల సంఘం సారథ్యంలో మంగళవారం హెచ్చెల్సీ ఎస్ఈ సురేందర్‌రెడ్డి 2018 డైరీని ఆవిష్కరించారు. ఆ సంఘం రూపొందించిన దైనందినిలో ఉద్యోగులకు సంబంధించిన అనేక విషయాలను పొందుపరిచారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ ఉద్యోగులు దినచర్య, విధుల నిర్వహణ తదితర వివరాలను నమోదు చేయడంతో ఎంతగానో దోహదం పడుతుందన్నారు. ఆ సంఘం నాయకులు ఖలందర్, మల్లికార్జునరెడ్డి, ఎస్ఎం బాషా, రజనీకాంత్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సేవాభావం అలవరచుకోవాలి

గుల్జార్‌పేట, న్యూస్‌టుడే: సమాజంలో నేటి యువత సేవాభావం అలవరచుకోవాలని అనంత స్టూడెంట్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు జితిన పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని నిస్సహాయులకు సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత ఎక్కువభాగం వృథా ఖర్చులు చేస్తున్నారని, సమాజ సేవలో భాగం అయినప్పుడే జీవితానికి విలువ తెలుస్తుందన్నారు.

దివ్యాంగులకు చేయూతనిద్దాం

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: బుద్ధిమాంద్యం, మానసిక పిల్లల భవితకు చేయూతను ఇవ్వాల్సిన అవసరం ఉందని పీటీసీ డీఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం 'అమ్మ' సేవా సంస్థ సారథ్యంలో హౌసింగ్‌బోర్డులోని మానసిక వికలాంగుల ఆశ్రమంలో కొత్త సంవత్సర వేడుకలను నిర్వహించారు. తొలుత పిల్లలతోనే కేకు కోయించారు. ఆ తర్వాత వారితో పాటలు పాడించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎందరో పిల్లలు మానసిక రుగ్మతలతో పుడుతున్నారు. అలాంటి వారిని అమ్మ సేవా సంస్థ చేరదీయడం అభినందనీయం అన్నారు. ఈ సమావేశంలో సేవా సంస్థ వ్యవస్థాపకుడు తరిమెల రమణారెడ్డి, శిరీష తదితరులు పాల్గొన్నారు.



కేకు తినిపిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

అనంతపురం

నేటినుంచి సాయి సచ్చరిత ప్రవచనాలు

సాయినగర్: స్థానిక కొత్తూరు అమ్మవారిశాలలో బుధవారం నుంచి శిరిడి సాయి గీతా జ్ఞాన యజ్ఞప్రవచనాలు నిర్వహించనున్నారు. శిరిడిసాయి సమాధి శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఐదురోజులపాటు నిర్వహించనున్న కార్యక్రమాల్లో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త సాయి విశ్వచైతన్య స్వామి ఆధ్యాత్మిక ప్రసంగాలు ఉంటాయని కొత్తూరు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పేర్కొన్నారు.

రుద్రంపేటలో గొడవ

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: రుద్రంపేటకు చెందిన దాదాపీర్‌పై కొందరు వ్యక్తులు దాడి చేశారు. గాయపడిన దాదాపీర్ చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. దాడికి కారణాలు తెలియాల్సి ఉంది. నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మరింత ప్రగతి సాధిస్తాం

జన్మభూమి- మాఊరులో ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి



ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అనంత నగరపాలిక, న్యూస్‌టుడే: గడిచిన మూడున్నరేళ్లలో నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశాం. మరింత ప్రగతికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమం మంగళవారం నగరంలో ప్రారంభమైంది. 1, 12, 25, 33, 45 డివిజన్లలో తొలి రోజు కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, మేయర్ స్వరూప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పారదర్శకంగా పనిచేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓట్లేసి గెలిపించినందుకు ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. పాలనలో ప్రజల భాగస్వామ్యం కోసమే ప్రభుత్వం జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. హామీ ప్రకారం పింఛన్ రూ. వెయ్యికి పెంచారన్నారు. పేదలకు ఆసరాగా చంద్రన్న బీమా పథకం అమలు చేస్తున్నారన్నారు. మసీదుల నిర్మాణానికి ఏటా నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేదలకు మెరుగైన వైద్యం కోసం సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తున్నామన్నారు. పారిశుద్ధ్యం, పందుల సమస్య శాశ్వతంగా పరిష్కరించడానికి త్వరలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి మహిళకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఉచిత కుట్టుశిక్షణ ఇప్పించి, యంత్రాలను పంపిణీ చేశామన్నారు. 13వేల రేషన్‌కార్డులు పంపిణీ చేశామని, మరో 2వేల దరఖాస్తులు ఉన్నట్లు తెలిపారు. వాటికి కూడా రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ప్రభుత్వం ఏర్పడిందని, ఆర్థికంగా ఇబ్బందులున్నా అన్ని సమస్యలు దశలవారీగా ప్రభుత్వం పరిష్కరిస్తోందన్నారు. మహిళలు, రైతులకు రుణమాఫీ అమలు చేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు. నగరంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అనంతరం చంటిబిడ్డ తల్లులకు బాలామృతం అందజేశారు. 33వ డివిజన్‌లో మహిళా సంఘాలకు రుణాలు అందజేశారు. ఆయా డివిజన్లలో ఉప మేయర్ గంపన్న, కార్పొరేటర్లు లాలు, లక్ష్మిరెడ్డి, రంగాచారి, లక్ష్మిరంగమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మూర్తి, వడ్డెర ఫెడరేషన్ దేవళ్ల మురళి, గ్రంథాలయసంస్థ అధ్యక్షుడు గౌస్‌మొయిద్దీన్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్‌మురళి, టౌన్‌బ్యాంకు అధ్యక్షుడు జేఎల్ మురళి, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మేయర్

జన్మభూమిలో ప్రొటోకాల్ వివాదం

అనంత నగరపాలిక, న్యూస్‌టుడే: నగరంలో మంగళవారం జరిగిన జన్మభూమిలో ప్రొటోకాల్ వివాదం నెలకొంది. రోజుకు 5 డివిజన్లలో జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సభా ఏర్పాట్ల నిర్వహణకు టెండర్లు నిర్వహించారు. రెండు వర్కులుగా టెండర్లు చేపట్టారు. ఇద్దరు గుత్తేదార్లు ఏర్పాట్లు చేస్తున్నారు. కుర్చీలు, షామియానాలు, తాగునీరు, మైకులు తదితర సదుపాయాలు కల్పించాల్సి ఉంది. కొన్ని డివిజన్లలో వేదికపై ముఖ్య అతిథులకు వీఐపీ కుర్చీలు ఏర్పాటు చేయగా, మరికొన్ని డివిజన్లలో సాధారణ కుర్చీలు వేశారు. 45, 33 డివిజన్‌లో సాధారణ కుర్చీలు ఉండటంతో మేయర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 33వ డివిజన్‌లో మేయర్ కుర్చీలో కూర్చుంటుండగా కింద పడే పరిస్థితి తలెత్తింది. అంతకు ముందే 33వ డివిజన్‌లో ప్రొటోకాల్ విషయంలో మేయర్, కార్పొరేటరు మధ్య అంతర్గత వివాదం చోటు చేసుకుంది. ముఖ్య అతిథులైతే వారి పేర్లు కుర్చీలకు రాసుకోండని ఓ కార్పొరేటర్ విమర్శించినట్లు సమాచారం

కార్పొరేటర్ తీరుపై మేయర్ ఆగ్రహం

45వ డివిజన్‌లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఓ కార్పొరేటర్ వ్యవహరించిన తీరుపై మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 37వ డివిజన్‌కు చెందిన కార్పొరేటర్ నటేష్ 45వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమం వేదికపై కూర్చొని కనీసం ప్రొటోకాల్ పాటించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 33వ డివిజన్‌లో జన్మభూమి కార్యక్రమం ముగిసిన అనంతరం మేయర్ స్వరూప ఎమ్మెల్యేతో చర్చించారు. కనీస మర్యాద ఇవ్వకుండా కార్పొరేటర్ నటేష్ వ్యవహరించారని ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. మహిళ అని చూడకుండా కాళ్లూపుతూ అడ్డంగా కూర్చున్నారని బాధపడ్డారు. ఇలాగే వ్యవహరిస్తే వేదికపై కుర్చీలన్నీ విసిరేస్తానన్నారు. ఏ డివిజన్ కార్పొరేటర్ ఆ డివిజన్‌లో అధ్యక్షత వహించాలి. ఇతర డివిజన్ల కార్పొరేటర్లు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

కందుకూరు: సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పలువురు అధికారులు పేర్కొన్నారు. మంగళవారం కందుకూరు జిల్లా పరిషత్తు పాఠశాలలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఈఓ జనార్దనాచార్యులు, పీఓ సుబ్రహ్మణ్యం, తహసీల్దారు అన్వర్‌హుస్సేన్, ఎంఈఓ వెంకటస్వామి తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. ఐసీడీఎస్, వైద్య, ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్, హౌసింగ్, రెవెన్యూ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బిల్‌కిష్‌బేగం తదితరులు పాల్గొన్నారు.



బాలామృతం అందజేస్తూ..

ప్రశ్నించిన జనం

గత జన్మభూమిలో ఇచ్చిన అర్జీలు ఏమయ్యాయని ఒకటో డివిజన్‌లో జనం పాలకులు, అధికారులను నిలదీశారు. శుద్ధ నీటి కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. ఇంతవరకు నెలకొల్పలేదని, రాజహంస కొట్టాలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నీటిశుద్ధి కేంద్రం నిర్వహించుకునే వారుంటే రేపే మంజూరు చేస్తానన్నారు. వంకకు ఆనుకుని ఉన్న రాజహంసకొట్టాల ప్రజలకు మరోచోట పట్టాలిప్పించి, ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.



ప్రశ్నిస్తున్న జనం

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక కేంద్ర అధికారి లింగమయ్య తెలిపారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో మంగళవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లింగమయ్య మాట్లాడుతూ ప్రమాదం జరిగినప్పుడు ఆసుపత్రిలో రోగులు లేచి పరుగెత్తి ప్రాణాలను కాపాడుకోలేని స్థితిలో ఉంటారన్నారు. వైద్యులు, నర్సులు, సిబ్బందికి అగ్నిప్రమాదాలపై సంపూర్ణ అవగాహన ఉండాలన్నారు. మంటలను తొందరగా అదుపులోకి తీసుకొచ్చినప్పుడే ప్రాణ నష్టాన్ని తగ్గించడానికి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది శ్రీనివాసులు, నరేష్, మధుసూదన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో అందరూ భాగస్వాములు కండి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి ప్రజలు, ప్రజప్రతినిధులు, అధికారులు హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ వీరపాండియన్ పిలుపునిచ్చారు. జన్మభూమిలో భాగంగా సమాచారశాఖ ద్వారా ముద్రించిన గోడపత్రాలు, ముఖ్యమంత్రి సందేశం పత్రాలను మంగళవారం ఉదయం కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలోని వార్డు సభ్యులు, సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు జన్మభూమిలో భాగస్వాములు కావాలన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు వేణుగోపాల్

అనంత గ్రామీణం (సోమలదొడ్డి): పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి అనేక పథకాలు అమలు చేస్తున్నారని గ్రామీణ జడ్పీటీసీ సభ్యుడు వేణుగోపాల్ తెలిపారు. పేదల ఇంట్లో పెద్ద కుమారుడిలా ఉంటానని సీఎం గతంలో అన్న మాటలు ఆచరిస్తున్నారని ఆయన కొనియాడారు. మంగళవారం సోమలదొడ్డి గ్రామంలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్న బీమా పథకం వల్ల ఎంతోమందికి లబ్ధి చేకూరుతోందన్నారు. ఎంపీపీ మాధవి మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం వల్ల అనేక సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అవుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి అరుణకుమారి, ఎంపీడీఓ ఓబుళమ్మ, సర్పంచి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పింఛన్లు, రేషన్‌కార్డు, వ్యక్తిగత రుణాల కోసం 200 వరకు వినతులు వచ్చాయి. కొత్త రేషన్‌కార్డులు, పింఛను మంజూరు పత్రాలు అందజేశారు.

ఉద్యోగుల ఔదార్యం వెలకట్టలేం



చెక్కును అందజేస్తున్న ఉపకులపతి తదితరులు

ఎస్.కె.విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: తోటి ఉద్యోగి కుటుంబం ఆపదలో ఉందని గుర్తించిన చూపిన ఔదార్యాన్ని వెలకట్టలేమని ఉపకులపతి రాజగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం ఎస్కేయూలో ఉద్యోగి కుటుంబానికి బోధనేతర సంఘం ఆధ్వర్యంలో రూ.లక్ష అందజేశారు. ఇటీవల వర్సిటీ ఉద్యోగి బాబు మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో వర్సిటీలోని బోధనేతర ఉద్యోగులు ఒకరోజు వేతనం వితరణ ప్రకటించారు. మంగళవారం బాబు భార్య రాధమ్మకు వీసీ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ సుధాకర్ బాబు, బోధనేతర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బేల్దారీ ఆత్మహత్య

అనంత నేరవార్తలు: రుద్రంపేట పంచాయతీ వికాస్‌నగర్‌లో నివాసం ఉంటున్న బేల్దారి గంగాధర్(19) ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. గంగాధర్ కొంత కాలంగా కడుపునొప్పితో బాధ పడుతున్నాడు. వైద్య చికిత్సలు చేయించుకున్నాడు. నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెందాడు. మంగళవారం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

నకిలీలు సృష్టించారు

అనంత గ్రామీణం (తపోవనం), న్యూస్‌టుడే: నకిలీ ఎన్‌ఓసీ సృష్టించి ప్రభుత్వ భూమిని పేదలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. అనంత గ్రామీణ మండలం కురుగుంట పొలం సర్వే నెం.95-3లో ఉన్న భూమిని 155 మందికి ఓబులేసు అనే వ్యక్తి అక్రమంగా విక్రయించాడు. ఈ భూమిని కొనుగోలు చేసిన వారిని కాదని మరొకరు అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదు చేశారు. నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు గోవిందు, రవికుమార్ తదితరులు వినతిపత్రం సమర్పించారు.



డీటీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ధర్మవరం

విద్యార్థులకు భగవద్గీత పోటీలు

ధర్మవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని వివేకానంద యోగా కేంద్రం పలు రకాల పోటీలు నిర్వహిస్తోందని ధర్మవరం శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహులు, యోగా శిక్షకుడు రాఘవేంద్ర తెలిపారు. రెండో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు భగవద్గీత, వివేకానందుని జీవిత చరిత్ర గురించి వ్యాసరచన, యోగాసన పోటీలు ఉంటాయన్నారు. పాల్గొన ప్రతి చిన్నారికి ప్రశంస పత్రం, జ్ఞాపికలు ఇస్తామన్నారు. అనంతపురం అశోక్‌నగర్‌లోని స్వామి వివేకానంద పార్కులో ఈనెల 12న ఉదయం ఎనిమిది గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. వివరాలకు ఫోన్‌నెం: 93965 70362, 86863 66111కు సంప్రదించాలన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇద్దరికి గాయాలు

గోరంట్ల, న్యూస్‌టుడే: మండలంలోని రెడ్డిచెరువుకట్ట సమీపంలో మంగళవారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు పరస్పరం ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులు మల్లెలకు చెందిన రామచంద్ర, తాటిమాకులపల్లికి చెందిన శ్రీనివాసులుగా గుర్తించారు. వీరిని 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చి ప్రథమ చికిత్స అందించారు.



కరపత్రాలు చూపుతున్న వైద్యులు

వైద్య రంగం నిర్వీర్యానికే ఎన్‌ఎంసీ పాలకవర్గం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: వైద్య రంగాన్ని నిర్వీర్యం చేయడానికే జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) పాలకవర్గ బిల్లును ప్రవేశ పెడుతోందని కేంద్ర వైద్య కౌన్సిల్ సభ్యులు ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర వైద్య కౌన్సిల్ సభ్యులు నరసింహులు, సుబ్బరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎస్‌బీఐ కాలనీలోని మధు, వృద్ధుల కంటి వైద్యశాలలో నల్లబ్యాడ్జీలు ధరించి బ్లాక్ డే కరపత్రాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన జాతీయ వైద్య కమిషన్ బిల్లులో పార్టీలకు చెందిన 25 మంది సభ్యులను ఐదు రాష్ట్రాలకు చెందిన వారినే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. వీటి ప్రభావంతో వైద్య రంగం దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ప్రవేశ పెడతున్న ఎన్‌ఎంసీ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన మెడికల్ కౌన్సిల్ రద్దు చేయకుండా యథాతథంగా కొనసాగించాలని కోరారు. అనంతరం ఎంపీ నిమ్మల కిష్టప్పకు వైద్య కమిషన్ బిల్లుపై పార్లమెంట్‌లో చర్చించాలని వినతి పత్రం అందించారు.

పేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూతనందించాలి

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూతనందించాలని కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ ఎల్.ఎస్.ఎన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బ్యాంకు సిబ్బంది పేద విద్యార్థులకు విరాళాన్ని అందించేందుకు ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ మల్లికార్జునకు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆర్డీటీ ఆర్డీ మల్లికార్జున మాట్లాడుతూ స్పందించు సాయం అందించు అనే కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలు హుండీల్లో పొదుపు చేసి అందించినట్లు తెలిపారు. గోల్డ్‌స్మిత్ నాగరాజు రూ.2,400 అందించారని కార్యక్రమంలో ఏటీఎల్ కృష్ణయ్య, నాగసముద్రం కెనరా బ్యాంకు మేనేజర్ శ్రీనాథ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రాయితీ పక్కదారికి ఆధారం!

● వ్యవసాయాధికారుల వైఫల్యం ● అధిక ధరకు ఎరువుల విక్రయాలు

రాయితీ ఎరువులు పక్కదారి పట్టకుండా ఆధార్ కార్డు అనుసంధానంతో అన్నదాతలకు అందించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అయితే, క్షేత్రస్థాయిలో ఎరువుల విక్రయాలపై వ్యవసాయాధికారులు చర్యలు చేపట్టక పోవడంతో దుకాణాదారులు అధిక ధరకు విక్రయిస్తున్నారు. తమ వద్ద పనులు చేసే కార్మికుల ఆధార్ నంబర్లు నమోదు చేసి రాయితీని పక్కదారి పట్టిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నట్లు కర్షకులు ఆరోపిస్తున్నారు.

- న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

ధర్మవరం వ్యవసాయ డివిజన్ పరిధిలో ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో ఏటా వర్షాధారం కింద లక్ష హెక్టార్లకు పైగా, బోరుబావుల కింద దాదాపు 15 వేలు హెక్టార్లలో రబీలో పంటలు సాగవుతాయి. డివిజన్ పరిధిలో 58 ఎరువుల దుకాణాలు ఉన్నాయి. పాడి సంపద తగ్గిపోవడంతో సేంద్రియ ఎరువులకు బదులుగా వరి, వేరుసెనగ, కూరగాయల, వాణిజ్య పంటలకు ఏటా ఫర్టిలైజర్ ఎరువులు వేలాది టన్నుల్లో విక్రయాలు జరుగుతుంటాయి. వీటిని అదునుగా చేసుకున్న ఫర్టిలైజర్ దుకాణాదారులు అధిక ధరకు అమ్ముతున్నారు. వ్యవసాయాధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండటంతో అన్నదాతలు ఎక్కువ మొత్తం చెల్లించి ఎరువులు కొనుగోలు చేస్తున్నారు.

రైతు ఖాతాకే రాయితీలు..

ప్రభుత్వ రాయితీ పక్కదారి పట్టకుండా అమలు చేయడానికే 2018-19 ఏడాదిలో ఆధార్ అనుసంధానంతో ఎరువులు కొనుగోలు చేసిన రైతుల ఖాతాకే జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ప్రతి దుకాణంలో తప్పకుండా ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలనే నిబంధనలు జారీ చేయనుంది. అన్నదాతలు నకిలీ ఎరువులు, విత్తనాలతో మోసపోకుండా కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టనుంది.



బయోమెట్రిక్ ద్వారా ఎరువులు కొనుగోలు చేస్తున్న అన్నదాతలు

ప్రభుత్వ నిబంధనల మేరకే విక్రయించాలి

- విశ్వనాథ్, వ్యవసాయ సంచాలకుడు, ధర్మవరం

ప్రభుత్వ నిబంధనల మేరకే ఎరువులు విక్రయించాలి. అధిక ధరలతో విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం. తప్పకుండా ప్రతి రైతు ఆధార్‌కార్డు అనుసంధానంతో ఎరువులు అందించాలి. బోగస్‌గా ఆధార్ కార్డు నంబర్లు నమోదు చేసి విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుటాం.

ఒక్కో చోట ఒక్కో ధర

- ఓబిరెడ్డి, రైతు పోలేపల్లి, రామగిరి మండలం



రామగిరి మండలం ఎన్‌ఎస్‌గేట్ ఎరువుల దుకాణానికి వెళ్లాను. 50 కిలోల బస్తా ధర రూ.350 చెప్పారు. వెంటనే ధర్మవరం వచ్చి అక్కడ కొనుగోలుకు వెళ్లాను. అక్కడ రూ.330 చెప్పారు. గ్రోమోర్ కోరమండల్ వద్దకు వెళ్లగా రూ.295కే ఎమ్మార్పీ ధరకే బిల్లుతో సహా యూరియాను కొనుగోలు చేశాను.

ఇష్టారాజ్యంగా విక్రయాలు

- హరిప్రసాద్, రైతు, సి.బత్తలపల్లి



దుకాణాల్లో ఇష్టారాజ్యంగా ఎరువులు విక్రయించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. 25 కిలోల బస్తా రూ.380 చెప్పారు. గ్రోమోర్ కంపెనీలో 25 కిలో బస్తా రూ.350 విక్రయించారు. ఆధార్ కార్డు ఆధారంగా కాంప్లెక్స్ ఎరువులు అందిస్తున్నారు.

ఎమ్మార్పీ ధరలకే విక్రయిస్తున్నాం

- రాజేష్, గ్రోమోర్ కోరమండల్ మేనేజర్, ధర్మవరం



ప్రభుత్వ నిబంధనల మేరకే ఫర్టిలైజర్ ఎరువులు విక్రయిస్తున్నాం. ప్రతి రైతు ఆధార్‌కార్డు అనుసంధానం చేసి రాయితీ సొమ్ము పోగా మిగిలిన సొమ్ము చెల్లించిన వారికి అమ్ముతున్నాం. ప్రతి బస్తాకు తప్పకుండా అన్నదాతకు బిల్లు చెల్లిస్తాం.

సమాజ శ్రేయస్సే లక్ష్యం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతూ పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు యువర్స్ ఫౌండేషన్ కార్యవర్గ సంస్థాపన అధికారి బీవీ సుబ్బారావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తేరు బజారులోని శ్రీ వాసవీ ఆర్యవైశ్య కొత్త సత్రంలో తృతీయ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నూతన కార్యవర్గ అధ్యక్షుడు బీఆర్ రంగనాథం, కార్యదర్శి శీలా నాగేంద్ర, కోశాధికారి వాసుదేవుడు, పీఆర్వో కోటేశ్వరావుచే ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్యులు జాగర్లపూడి శ్యామసుందరశాస్త్రి హాజరయ్యారు. నూతన అధ్యక్షుడు బీఆర్ రంగనాథం మాట్లాడుతూ పాలక వర్గం, సభ్యులతో కలిసి సమాజ అభివృద్ధి కోసం యువర్స్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యస్ చాంద్‌బాషా, వ్యవస్థాపక అధ్యక్షుడు పోలా ప్రభాకర్, రంగం ఆదినారాయణ, శ్రీనివాసులు, అన్నమయ్య సేవా సంఘం, విభిన్న ప్రతిభావంతుల సంఘం, ఆదర్శ సేవా సంఘం, విశ్వదీప సేవా సంఘ సభ్యులు, పలు కళాశాల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని సుబ్బరావుపేట, తుమ్మల గ్రామ పంచాయతీల్లో ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి విశ్వనాథ్, తహసీల్దార్ మహబుబ్‌బాషా, ఎంపీడీవో వెంకటరాముడు, నీటిపారుదలశాఖ జేఈ శ్రీనివాసులు, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సుజాత, పలుశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో దోపిడీ

ఎస్‌బీఐ కాలనీ(ధర్మవరం పట్టణం),న్యూస్‌టుడే: ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల మదిలో చిరస్థాయిగా ముద్రవేసుకోవాలే తప్ప.. సామాన్యులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను తెదేపా అవినీతికి పాల్పడుతూ దోచుకుంటోందని వైకాపా ధర్మవరం నియోజకవర్గ బాధ్యుడు, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక ఎస్‌బీఐ కాలనీలోని ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ.. నాలుగో విడత జన్మభూమిలో ప్రజలు విన్నవించిన సమస్యలు పరిష్కరించడం లేదని ఆరోపించారు. సమస్యలు పరిష్కరించని అధికారులను, పాలకులను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా 74 చెరువులు ఉన్నాయని, కేవలం ధర్మవరం చెరువును నీటితో నింపడంతో సమస్య తీరినట్లు చెప్పుకోవడం హాస్యాస్పందంగా ఉందన్నారు. జన్మభూమి మా ఊరులో ప్రజలకు ప్రయోజనం కలిగే పథకాలు ఏమీ ప్రవేశ పెట్ట లేదని విమర్శించారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం

కూరగాయల ధరలు (నిన్నటివి కిలోల్లో)

ధర్మవరం: పచ్చిమిరప-రూ.15, టమోటా రూ.5, క్యారెట్ - రూ.50, కాకర -రూ.30, వంకాయలు - రూ.15, బీట్‌రూట్ - రూ.40, బంగాళా దుంపలు - రూ.15, చౌడేకాయలు - రూ.30, బీరకాయలు-రూ.20, ముల్లంగి - రూ.30, క్యాబేజి - రూ.30, బీన్స్-రూ.50, బెండ - రూ.20, ఉల్లిపాయలు - రూ.40

నిత్యావసర వస్తువుల ధరలు

ధర్మవరం: కందిపప్పు-రూ.65, పెసరపప్పు-రూ.75, ఉద్దిబేడలు -రూ.70, శనగబేడలు - రూ.75, బియ్యం (మేలురకం) -రూ.50, రెండోరకం - రూ.40, బెల్లం -రూ.55, చక్కెర - రూ.40, ఎండుమిరప - రూ.80, గోధుమ పిండి - రూ.24, వేరుశనగ-రూ.70, చింతపండు - రూ.220.

ప్రజాసంక్షేమానికే ప్రభుత్వం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ధర్మవరం, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమం కోసం తెదేపా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అన్నారు. మంగళవారం ధర్మవరం పట్టణంలోని ఐదు వార్డుల్లో జన్మభూమి సభలను నిర్వహించారు. 1వ వార్డు గూడ్స్‌షెడ్‌కొట్టాల కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ధర్మవరంలో రూ.600 కోట్లతో 8,832 ఇళ్లు మొదటి విడతలో నిర్మించి లబ్ధిదారులకు ఇస్తామన్నారు. ఈ నెల 11న ధర్మవరంలో నిర్వహించే జన్మభూమి ముగింపు సభకు ముఖ్యమంత్రి హాజరవుతారని ఆయన చేతులమీదుగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తామన్నారు. ధర్మవరం పట్టణానికి 24,792 గృహాలు మంజూరయ్యాయని పట్టణంలో భూసేకరణ త్వరలో పూర్తి చేసి అందరికీ గృహాలను నిర్మించి ఇస్తామన్నారు. పట్టణవాసులకు సొంతింటి కలను నిజం చేస్తామన్నారు. జన్మభూమి సభలో మున్సిపల్ ఛైర్మన్ బీరే గోపాలకృష్ణ, వైస్‌ఛైర్మన్ గవ్వలబాబు, ప్రత్యేకాధికారి వెంకటేశం, ఆర్డీవో బాలానాయక్, మున్సిపల్ కమిషనర్ రవి, తహసీల్దార్ మహబూబ్‌బాషా, మార్కెట్‌యార్డు ఛైర్మన్ కమతం కాటమయ్య, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్యామ్‌రావు, స్థానిక కౌన్సిలర్ బావమ్మ, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ యుగంధర్, సీడీపీవో పద్మావతి, తెదేపా పట్టణాధ్యక్షుడు చిప్పల మల్లికార్జున, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసగుప్తా, తహసీల్దార్ పీఎల్ సురేష్‌బాబు తెలిపారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని మంగళవారం గరిశనపల్లి, దంపెట్ల గ్రామాల్లో నిర్వహించారు. ఎంపీడీవో ప్రభాకర్‌గౌడ్ బృందం దంపెట్ల, తహసీల్దార్ పీఎల్ సురేష్‌బాబు బృందం గరిశనపల్లిలో గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ వీరనారప్ప, ప్రధానకార్యదర్శి సుబ్బరాయుడు, నాగార్జున, ప్రభాకర్‌నాయుడు, చల్లా బొజ్జి, యుగేంధర్‌రెడ్డి, పోతలయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు జన్మభూమి జరిగే వార్డులివే..

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలో బుధవారం ఐదు వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్నారు. 6, 7 వార్డులకు సంబంధించి శివానగర్ మున్సిపల్ పాఠశాల ఆవరణలో, 8వ వార్డులో వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో, 9వ వార్డులో లింగశెట్టిపాళ్యం ఆంజనేయస్వామి గుడి వద్ద, 10వ వార్డులో సంజయ్‌నగర్ బ్రహ్మంగారి గుడి ప్రాంతంలో జన్మభూమి సభలు జరుగుతాయి.

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మండలంలోని కొండగట్టుపల్లి, తప్పెటవారిపల్లి, మల్లేపల్లి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మాఊరు కార్యక్రమం జరిగింది. కొండగట్టుపల్లిలో మండల అభివృద్ధి అధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో, తప్పెటవారిపల్లిలో ప్రత్యేక అధికారి బి.వి.రమణ, పంచాయతీ విస్తరణాధికారి బోయేసుబాబు, మల్లేపల్లిలో మండల రెవెన్యూ అధికారి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అధికారుల దృష్టికి వచ్చిన పలు సమస్యలను వారు పరిష్కరించారు. కార్యక్రమంలో తెదేపా గ్రామీణ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మల్లేష్‌కుమార్, మండల విద్యాధికారి సుధాకర్‌నాయక్, పంచాయతీరాజ్ ఏఈ పండరీనాథ్, స్త్రీశిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కునుకుంట్లలో విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తున్న అధికారులు

తాడిమర్రి(కునుకుంట్ల, రామాపురం), న్యూస్‌టుడే: ప్రభుత్వం చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసేదే జన్మభూమి-మాఊరు కార్యక్రమం అని జన్మభూమి ప్రత్యేక అధికారి, ఉద్యానశాఖ ఏడీ-2 శివ సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం రామాపురం, కునుకుంట్ల గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. కునుకుంట్లలో ఎమ్పీడీవో దివాకర్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. రామాపురంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఉప తహసీల్దార్ కరుణాకర్ హాజరయ్యారు. ఈసందర్భంగా అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



బత్తలపల్లి: సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న అధికారులు



కొండగట్టుపల్లిలో గ్రామసభ



రోగులతో మాట్లాడుతున్న స్పెయిన్ బృందం

ఆసుపత్రిని సందర్శించిన స్పెయిన్ బృందం

బత్తలపల్లి, న్యూస్‌టుడే: బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆసుపత్రిని స్పెయిన్ బృందం సందర్శించింది. మంగళవారం స్పెయిన్‌కు చెందిన 20మంది వార్డులను పరిశీలించారు. అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓపీ విభాగం, ఐసీయూ, ఇతర విభాగాలను, చిన్నపిల్లల ఆసుపత్రిని పరిశీలించారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఘాట్ వద్దకు చేరుకొని నివాళి అర్పించారు. రోగులకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి సేవలు అందుతున్నాయని సేవలు చాలా బాగున్నాయని వారు పేర్కొన్నారు.

పాఠశాల పక్కనే పొంచి ఉన్న ప్రమాదం

పట్టణంలోని ఒకటో వార్డు గూడ్స్‌షెడ్‌కొట్టాల కాలనీలో పురపాలక పాఠశాల పక్కనే కంచె లేని విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. కాలనీవాసులు, పాఠశాలకు వచ్చే విద్యార్థులు నిత్యం ఈ రహదారిలో రాకపోకలు సాగిస్తుంటారు. ఏ మాత్రం ఏమరుపాటుగా వెళ్లినా విద్యుత్తు నియంత్రిక వద్ద ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఉంది. నియంత్రిక చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని స్థానికులు విద్యుత్తు శాఖ అధికారులను కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ధర్మవరం



గూడ్స్‌షెడ్‌కొట్టాల మున్సిపల్ పాఠశాల పక్కన నియంత్రిక

అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు

మొలకవేములక్రాస్,(ముదిగుబ్బ), న్యూస్‌టుడే: ముదిగుబ్బ మండలంలోని పెద్దన్నగారి పల్లెలో కోడిపందెం నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారంతో పట్నం ఎస్సై గోపి సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. 11 మంది పందెం రాయుళ్లను అరెస్టు చేశారు. వారి నుంచి రెండు కోళ్లు, ఏడు చరవాణులు, రూ.4,220 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా కడప జిల్లా నుంచి పందెం రాయుళ్లు వస్తున్నారన్న ముందస్తు సమాచారంతోనే దాడులు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. దాడుల్లో ఏఎస్సై వెంకటస్వామి, హెడ్‌కానిస్టేబుల్ శ్రీరాములు, సిబ్బంది పాల్గొన్నారు.



పందెం రాయుళ్లను అరెస్టు చూపుతున్న పట్నం ఎస్సై గోపి

కాలనీ కబుర్లు

శివానగర్: దిమ్మెల కూడలి నుంచి శివానగర్ మున్సిపల్ ఉద్యానవనం వరకు ఉన్న సీసీరోడ్డు గుంతలమయంగా మారింది. రహదారిని మరమ్మతు చేయించాలని స్థానికులు ప్రజాప్రతినిధులను, మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

కేశవనగర్: కాలనీలో పందులబెడద అధికంగా ఉంది. వాటి నివారణకు సరైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను స్థానికులు విన్నవిస్తున్నారు.

సాయినగర్: ప్రధాన రహదారి పక్కన చెత్తకుండీ వద్ద చెత్త పేరుకుపోతోంది. రహదారిపై చెత్త పడుతుండంతో అపరిశుభ్రత నెలకొంటోంది. కూడలి వద్ద కుండీని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆర్టీసీ బస్టాండ్: కూడలి వద్ద ఉన్న హైమాస్ట్ దీపాలు కొన్ని నెలలుగా వెలగడం లేదు. వీటిని మరమ్మతు చేయించాలని ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

దుర్గానగర్: కాలనీలో మట్టి రహదారులు ఎగుడుదిగుడుగా ఉన్నాయి. సీసీ రహదారులు నిర్మించాలని ప్రజాప్రతినిధులను, మున్సిపల్ అధికారులను కాలనీవాసులు కోరుతున్నారు.

పీఆర్‌టీ వీధి: కాలనీ పక్కన ఉన్న పెద్ద మురుగుకాలువలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. కాలువను శుభ్రం చేయించాలని మున్సిపల్ అధికారులను స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ధర్మవరం

ధ్యానంతో ప్రశాంతత

బత్తలపల్లి, న్యూస్‌టుడే: వనంలో జీవించడం ద్వారానే జీవితానికి అర్థం ఉందని పిరమిడ్ ధ్యానకేంద్రాల వ్యవస్థాపకుడు బ్రహ్మర్షి పత్రీజీ పేర్కొన్నారు. మంగళవారం ఆయన బత్తలపల్లిల్లోని ధ్యాన కేంద్రానికి వచ్చారు. స్థానిక సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనుషులు ప్రతి రోజూ పని ఒత్తిడిలో ఉంటారని, కొద్ది సేపు ధ్యానం చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారన్నారు. ఆత్మజ్ఞానం కూడా కలుగుతుందన్నారు. ఉదయం, సాయంత్రం కొద్ది సేపు ధాన్యం చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ధ్యాన కేంద్రం గురువు నాగేంద్ర, లక్ష్మి, కొండన్న, తదితరులు ఉన్నారు.



విద్యార్థులతో కరచాలనం చేస్తున్న బ్రహ్మర్షి పత్రీజీ

నిష్పక్షపాతంగా విధులు నిర్వహించండి

బత్తలపల్లి, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ఎస్సై హారూన్‌బాషా తెలిపారు. మండలంలో ఇటీవల పోలీస్ వలంటీర్లుగా ఎంపికైన వారితో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జరుగుతున్న ప్రతి సమస్యను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. చిన్నచిన్న మనస్పర్థలు ఉంటే గ్రామ పెద్దల సమక్షంలోనే పరిష్కరించే విధంగా చూడాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలని సూచించారు.



సూచనలు ఇస్తున్న ఎస్సై హారూన్‌బాషా

గుంతకల్లు

పక్కా గృహాల మంజూరుకు వినతి

గుత్తి: గుత్తి, గుత్తిఆర్.ఎస్.లతోపాటు పలు గ్రామాలకు చెందిన నిరాశ్రయులకు గృహనిర్మాణశాఖ ఉన్నతాధికారులు పక్కా గృహాలను మంజూరు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. నాలుగు నెలల కిందట కురిసిన భారీవర్షాలకు కూలిన నివాసగృహాల స్థానంలో గృహాలను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పక్కాగృహాల మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు చెప్పారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిఆర్.ఎస్.లోని మెయిన్‌బజార్‌లో మంగళవారం రాత్రి విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మెయిన్ బజారులోని విద్యుత్తు నియంత్రిక వద్ద తీగలకు నిప్పు అంటుకుంది. తీగలు కాలిపోవడంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. సుమారు అర్ధ గంటసేపు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు అవస్థలు పడ్డారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



రజాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్

దోసలుడికి (గుంతకల్లు), న్యూస్‌టుడే : సంక్షేమ పథకాలు దుర్వినియోగం కాకుండా అర్హులైన వారు మాత్రమే పొందేలా తెదేపా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొంటోందని ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ అన్నారు. దోసలుడికి, కసాపురం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి సభలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గ్రామీణులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రప్రదేశ్ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. ప్రజలు ఇబ్బందులు పడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నిత్యం తపన పడుతూ ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని చెప్పారు. గ్రామాల్లో రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడేవారని, తాము గ్రామాల్లో సిమెంటు రోడ్లను నిర్మిస్తున్నామని అన్నారు. మండలంలోని మూడు చెరువులు, ఒక బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు హంద్రీనీవా నీటిని పూర్తిస్థాయిలో సరఫరా చేయించటం వల్ల ఈ రోజు రైతులు పంటలను సాగు చేసుకుంటున్నారని వివరించారు. తాగునీటి ఎద్దడి నివారణకు ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రామయ్య, మార్కెట్ యార్డు అధ్యక్షుడు వెంకటేశులు, తహసీల్దారు హరిప్రసాద్, మండలాభివృద్ధి అధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకినగర్ (గుంతకల్లు) : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ అధ్యక్షురాలు అపర్ణ, ఉపాధ్యక్షుడు శ్రీనాథ్‌గౌడ్ అన్నారు. జన్మభూమి ఐదో విడత కార్యక్రమంలో మంగళవారం వాల్మీకినగర్‌లో ప్రారంభమైంది. అనీబిసెంట్ పాఠశాలలో వార్డు కౌన్సిలర్ గుణశేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో ఇరువురు ప్రసంగించారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమ పథకాలను కొనసాగిస్తోందని చెప్పారు. పట్టణంలో తాగునీటి సమస్యను దాదాపు పరిష్కరించామని, ఇప్పుడు మరో రూ.40 కోట్లతో తాగునీటి పథకం విస్తరణ కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. కాలనీల్లో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం పనులు జరుగుతున్నాయని వివరించారు. ఎస్.ఎస్.జి.ఎస్. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ నాయుడు, ఎన్.ఎస్.ఎస్. అధికారి కృష్ణయ్య ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ సత్యనారాయణ, మున్సిపల్ ఇంజినీరు ఈశ్వరయ్య, సహాయ సిటీప్లానర్ శివనారాయణ, కౌన్సిలర్లు లక్ష్మినారాయణ, యాస్మిన్, దేవి, తెదేపా నాయకులు ధనుంజయ, గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.



సభలో ప్రసంగిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ అపర్ణ

రజాపురం (గుత్తి గ్రామీణం): పేద ప్రజల సంక్షేమం కోసం తెదేపా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పేర్కొన్నారు. మండలంలోని రజాపురం, లాచ్చానిపల్లి గ్రామాల్లో జన్మభూమి.. మాఊరు ఐదో విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ మూడున్నర ఏళ్లలో తెదేపా రూ.1300 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిందని అన్నారు. పేద ప్రజలకు పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేసిందన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. లచ్చానిపల్లి గ్రామంలో ప్రజలు తాగునీరు సరిగ్గా అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని ఎంపీపీ హామీ ఇచ్చారు. అనంతరం రెండు గ్రామాల్లో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వీరభద్రయ్య, ఎంపీడీవో జలజాక్షి, తహసీల్దార్ విజయకుమారి, అన్ని శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

గుత్తి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని గుత్తిపురపాలిక సంఘం ఛైర్‌పర్సన్ తులశమ్మ అన్నారు. ప్రజల సంక్షేమం, అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఆయా పథకాలతో ప్రయోజనం పొందాలని కోరారు. మంగళవారం గుత్తిపట్టణంలోని గాంధీనగర్, చెట్నేపల్లి, కమాటంగేరిలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. బిల్లుకలెక్టర్లు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ ఇబ్రహీంసాహెబ్, ఉపతహసీల్దారు మునివేలు, డీఈఈ శేఖర్, ఏఈ శ్రీకాంత్, కౌన్సిలర్లు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

● గుత్తి పురపాలికలో బుధవారం పలు వార్డుల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఇబ్రహీం తెలిపారు. గుత్తిఆర్.ఎస్.లోని సాయిబాబాకొండ, గుత్తిలోని ఉర్దూపాఠశాల, చెర్లోపల్లి కాలనీల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

పామిడి: సమస్యల పరిష్కారానికే తమ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జన్మభూమి.. మాఊరు కార్యక్రమాన్ని ఏటా నిర్వహిస్తోందని ఛైర్మన్ గౌస్‌పీరా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నగర పంచాయతీ పరిధిలోని 20 వార్డులలో కమిషనరు నాసిర్‌హుసేన్ ఆధ్వర్యంలో అధికారులు 11 బృందాలుగా ఏర్పాటై జన్మభూమి.. మాఊరు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ఏర్పాటుచేసిన వేదికల వద్ద అధికారులు మాట్లాడుతూ సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యులు లింగేశ్వరరావు, రాధారాణిలు సిబ్బందితో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. అనంతరం రేషన్‌కార్డులకు, పింఛన్లకు, ఎన్టీఆర్ ఇళ్లు మంజూరు చేయాలని ప్రజల నుంచి అర్జీలు వచ్చాయి. వైస్‌ఛైర్మన్ బొల్లు శ్యామలాదేవి, కౌన్సిలర్లు తేల్‌బాష, రమణరావు, వెంకటేష్, శ్యాంరావు, రామాంజనేయులు, షమీమ్ బాను, సువర్ణ, పిక్కిలిపార్వతీ, పత్రా లక్ష్మీదేవి, కోఆప్షన్ సభ్యులు రంగస్వామి, షేర్‌ఖాన్, షకీలాబేగం, గుత్తి మార్కెట్ యార్డు ఛైర్మన్ ప్రభాకర్‌చౌదరి, పట్టణ కన్వీనర్ మోహనకృష్ణ, నాయకులు, అన్ని శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుత్తి ఛైర్‌పర్సన్ తులశమ్మ

జి.కొట్టాల (పామిడి): ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో రమేష్‌నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పాళ్యంలో సర్పంచి ఓబులేసు, జి.కొట్టాలలో సర్పంచి వెంకటరాముడుల అధ్యక్షతన జన్మభూమి.. మాఊరు ఐదో విడత కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. ఎంపీపీ సుమిత్రమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అధికారులు స్వీకరించారు. అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, తెదేపా శ్రేణులు, వెలుగు మహిళలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాకే నిర్వహించండి

పి.కొండాపురం (పామిడి), న్యూస్‌టుడే: గత ఏడాది జనవరిలో నిర్వహించిన జన్మభూమి..మాఊరు కార్యక్రమంలో తమ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరామని, అయితే అధికారులు తాగునీటి సమస్యను పరిష్కారిస్తామని సర్దిచెప్పి కార్యక్రమాన్ని నిర్వహించారని పి.కొండాపురం గ్రామస్థులు పేర్కొన్నారు. మంగళవారం నగర పంచాయతీ పరిధిలోని పి.కొండాపురం 1, 2 వార్డుల్లో జన్మభూమి..మాఊరు కార్యక్రమానికి అధికారులు వెళ్లగా.. ఈ కార్యక్రమం తమకు వద్దని, తాగునీటి సమస్యను పరిష్కరించిన తర్వాతే దీన్ని కొనసాగించాలని వేదికను ఏర్పాటు కు ఆటోలో తెచ్చిన సామాగ్రిని దించకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్థులు కొందరు అధికారులతో మాట్లాడుతూ ఏళ్లు గడుస్తున్నా తమ గ్రామంలో తాగునీటి సమస్యను తీర్చలేదన్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై రవిశంకర్‌రెడ్డి అక్కడికి చేరుకొని కార్యక్రమానికి ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమస్యలు ఉంటే సభకు హాజరయ్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. మధ్యాహ్నం నుంచి కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కౌన్సిలర్లు ప్రసాద్, మారుతీ, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పి.కొండాపురంలో జన్మభూమి.. మాఊరు వద్దని అధికారులతో అంటున్న గ్రామస్థులు

వీధి దీపాలు ఏర్పాటు చేయరూ..

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి పురపాలికలోని చెట్నేపల్లి ఎస్సీకాలనీకి వీధిదీపాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కాలనీ విస్తరించినా అధికారులు వీధి దీపాలను ఏర్పాటు చేయకపోవటం అన్యాయమని అన్నారు. కాలనీకి విద్యుత్తుశాఖ అధికారులు వీధి దీపాల ఏర్పాటుకు స్తంభాలను నాలుగునెలల కిందట పాతారు. తీగలను కూడా ఏర్పాటు చేశారు. పురపాలిక అధికారులు మాత్రం దీపాలను ఏర్పాటు చేయలేదు. వీధిదీపాలను ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

నిజాయితీకి నిలువుటద్దం బర్ధన్



నివాళులు అర్పిస్తున్న సీపీఐ నాయకులు

బిటిపక్కీరప్ప కాలనీ (గుంతకల్లు), న్యూస్‌టుడే: సీపీఐ జాతీయ ప్రధానకార్యదర్శిగా పనిచేసిన దివంగత ఎ.బి. బర్ధన్ నీతి, నిజాయితీలకు నిలువుటద్దమని పార్టీ గుంతకల్లు నియోజకవర్గం కన్వీనర్ గోవిందు, పట్టణ కార్యదర్శి వీరభద్రస్వామి అన్నారు. ఆయన వర్ధంతి కార్యక్రమం మంగళవారం బి.టి.పక్కీరప్ప కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ బర్ధన్ నిరాడంబర జీవితాన్ని గడిపారని, ఏ విషయాన్నైనా ముక్కుసూటిగా మాట్లాడేవారని పేర్కొన్నారు. దేశంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చేవారని గుర్తుచేశారు. కార్మికులు, నిరుద్యోగులు, రైతుల సమస్యలను తీర్చాలని పెద్దఎత్తున ఆందోళనలు చేస్తూ పార్టీ కార్యకర్తలను కూడా నడిపించారని వివరించారు. బర్ధన్ చూపిన దారిలో నాయకులు, కార్యకర్తలు నడవాలని కోరారు. కాలనీలో పలువురు సీపీఐలో చేరినట్లు చెప్పారు. బర్ధన్ చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మహేష్, మహమ్మద్ గౌస్, కుళ్లాయప్ప, పుల్లయ్య, దేవేంద్ర, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల చేయూతకు సంస్థ ఏర్పాటు

భాగ్యనగర్ (గుంతకల్లు), న్యూస్‌టుడే: ప్రవాస భారతీయులు అందించే నిధులను అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు ఇవ్వడానికి గుంతకల్లులో మంగళవారం రాజ్ ఫౌండేషన్ సంస్థను ఏర్పాటు చేసినట్లు సంస్థ అధ్యక్షుడు గోపాల్ నాయుడు (విశ్రాంత ఎస్‌బీఐ చీఫ్ మేనేజరు), ఉపాధ్యక్షుడు కె.రామకృష్ణనాయుడు (ఎస్.ఎస్.జి.ఎస్. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్), కె.శ్రీనివాసులు (ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్) అన్నారు. అమెరికాకు చెందిన టెక్సాస్‌లోని డల్లాస్‌లో ఉంటున్న డాక్టర్ కేశవరెడ్డి, ఆయన సతీమణి భారతి సంస్థకు నిధులను ఇవ్వనున్నారని, వారి సూచన మేరకే సంస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వారు అందించే డబ్బును ఫౌండేషన్‌లో ఉంచి ఆర్థిక సహాయం అవసరమైన విద్యార్థులకు అందిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని వివరించారు. వారు ఇచ్చే నిధులను పేద విద్యార్థులకు అందేలా చూస్తామని చెప్పారు. సంస్థకు ఉప కార్యదర్శిగా నాగార్జున ప్రసాద్ (ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టరు), కోశాధికారి రామపుల్లయ్య (విశ్రాంత ఎస్.బి.ఐ. మేనేజర్), కార్యవర్గ సభ్యులుగా చెన్నకేవులు, రాకేష్ ఎంపికైనట్టు చెప్పారు.



వివరాలు చెబుతున్న ఫౌండేషన్ ప్రతినిధులు

గుంతకల్లు

భక్తిశ్రద్ధలతో జెండా ఊరేగింపు

ఉరవకొండ పట్టణం: పట్టణంలోని శాంతినగర్‌లో మహబూబ్ సుబహాని కట్ట వద్ద మంగళవారం రాత్రి గ్యార్‌మీని పురస్కరించుకుని ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జెండా భక్తి శ్రద్ధలతో ఊరేగింపును పురవీధుల్లో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతినిధులు రషీద్, నయిమ్, షాకీర్, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో ఇరువురికి గాయాలు

బెళుగుప్ప, న్యూస్‌టుడే: మండలంలోని తగ్గుపర్తి గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై నాగస్వామి తెలిపారు. ఎస్సై వివరాల మేరకు.. తగ్గుపర్తి గ్రామానికి చెందిన గోపాల్, నరసింహులు వ్యక్తిగత పనుల మీద బెళుగుప్పకు వెళ్తున్నారు. బెళుగుప్ప నుంచి రామసాగరం గ్రామానికి వెళ్తున్న ఆటో ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో గోపాల్‌కు నరసింహులుకు తీవ్రగాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం అనంతపురానికి తరలించారు. ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.


కుటుంబానికి బాలుడిని అప్పగిస్తున్న ఎస్‌ఐ

తప్పిపోయిన బాలుడి అప్పగింత

గుంతకల్లు, న్యూస్‌టుడే: తప్పిపోయిన బాలుడి కోసం తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆందోళనతో పట్టణమంతా గాలించారు. పోలీసులు బాలుడి ఆచూకీ కనుగొని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సంఘటన మంగళవారం జరిగింది. కసాపురం గ్రామానికి చెందిన హమీద్ కుమారుడు అబ్దుల్ రోషన్ (3) ఆర్టీసీ బస్టాండులో తప్పిపోయాడు. కుటుంబ సభ్యులు ఉరవకొండకు వెళ్లి తిరిగి కసాపురం వెళ్లడానికి ఆర్టీసీ బస్టాండులో దిగారు. ఆ సమయంలో బాలుడు తప్పిపోయాడు. విషయం బ్లూకోల్ట్స్ పోలీసు సిబ్బందికి తెలియడంతో వారు, రెండవ పట్టణ ఎస్.ఐ. చాంద్‌బాషా ఆధ్వర్యంలో గాలించారు. సాయంత్రానికి బాలుడు హనుమేష్‌నగర్‌లో ఏడుస్తూ తిరుగుతుంటే గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అతిగా మద్యం తాగిన వ్యక్తి మృతి

ఆర్టీసీ (గుంతకల్లు), న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం సందర్భంగా ఓ వ్యక్తి అతిగా మద్యం తాగి మృతిచెందాడు. అనంతపురానికి చెందిన దివాకర్‌రెడ్డి (26) గుంతకల్లు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద మంగళవారం ఉదయం మృతిచెందాడు. అనంతపురానికి చెందిన ఇతడు బళ్లారిలో తాపీపని చేస్తున్నాడు. గుంతకల్లులోని స్నేహితులను కలుసుకొని కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా మద్యం ఎక్కువగా తాగటం వల్లే చనిపోయినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు.

పంది దాడిలో చిన్నారికి గాయాలు

గుత్తి: గుత్తి పురపాలికలోని చెర్లోపల్లిలో మంగళవారం పంది దాడిలో ఓ చిన్నారి తీవ్రంగా గాయపడ్డాడు. అంబేద్కర్ నగర్‌లోని రైల్వే ఉద్యోగి దానమయ్య మనువడు బహిర్భూమికి వెళ్లగా.. ఇంటి ముందే పంది దాడి చేసింది. ఈ దాడిలో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు.

ట్రాక్టర్ ట్రాలీ బోల్తా

పి.కొండాపురంరైల్వేగేట్ (పామిడి), న్యూస్‌టుడే: సొప్ప లోడుతో వెళ్తున్న ట్రాక్టరు ట్రాలీ బోల్తా పడింది. ఈ సంఘటన స్థానిక పి.కొండాపురం రైల్వే గేట్ సమీపాన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు ఇచ్చిన వివరాలు.. దేవరపల్లి వైపు నుంచి గుత్తి వైపుకు పశువుల మేత కోసం సొప్పును కొనుగోలు చేసుకొని తరలిస్తున్న ట్రాక్టర్ ట్రాలీ గేటు దాటిన తరువాత బోల్తా పడింది. గేట్ వద్ద బీటీ రోడ్డు వేస్తున్నందున వాహనాల రద్దీ అధికంగా ఉండడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రమాదంలో ఎవరూ గాయపడలేదని చెప్పారు.


బోల్తా పడిన సొప్ప ట్రాక్టర్ ట్రాలీ

పేద కుటుంబాల్లో వెలుగులే లక్ష్యం

పామిడి, న్యూస్‌టుడే: పేద కుటుంబాల్లో సంక్రాంతి వెలుగులు నింపాలనే ఉద్దేశంతోనే తమ ప్రభుత్వం ఏటా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెల్లరేషన్ కార్డుదారులకు సంక్రాంతి కానుకలను అందిస్తోందని ఛైర్మన్ గౌస్‌పీరా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వడ్డేవీధిలోని లబ్ధిదారులకు డీటీ బాలాజీరాజు ఆధ్వర్యంలో చేపట్టిన చంద్రన్న సంక్రాంతి కానుకల అందజేత కార్యక్రమానికి ఆయనతో పాటు కమిషనరు నాసిర్‌హుసేన్, గుత్తి మార్కెట్ యార్డు ఛైర్మన్ గౌస్‌పీరా, కౌన్సిలర్ రమణ్‌రావు, మెప్మా సీవో చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వాలు చేయని విధంగా తమ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏటా చంద్రన్న సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ కానుకలను అందజేస్తోందన్నారు. ఆర్థికలోటుతో సతమతమవుతున్నా కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా పేదలకు కానుకలను అందజేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు హుసేన్‌పీరా, పట్టణ కన్వీనర్ మోహనకృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, నాయకులు వడ్డేశివ, రఫీ, లబ్ధిదారులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.


సంక్రాంతి కానుకను అందజేస్తున్న ఛైర్మన్ గౌస్‌పీరా తదితరులు


నీలూరు, తంబళ్లపల్లి రహదారిలో దెబ్బతిన్న కల్వర్టు

ప్రమాదం పొంచి ఉంది..
పర్యవేక్షణ పడకేసింది!

నీలూరు (పామిడి), న్యూస్‌టుడే: పామిడి నుంచి వయా నీలూరు మీదుగా తంబళ్లపల్లి గ్రామానికి, పాఠశాలకు వెళ్తున్న రహదారిలో కొద్ది రోజుల కిందట కల్వర్టు దెబ్బతిని రంధ్రం పడింది. నిత్యం రద్దీగా ఉంటున్న రహదారిలో ఇలా కల్వర్టు దెబ్బతినటంతో ప్రమాదం పొంచి ఉందని, అటుగా రాకపోకలు సాగిస్తున్న ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మతు పనులను చేయించి పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించాలని నీలూరు, తంబళ్లపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.


కాలమానిని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్, ఎంఈవో తదితరులు


కాలమానిని ఆవిష్కరణ

పామిడి, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం మండల ఏపీటీఎఫ్-1938 శాఖ జిల్లా అధ్యక్షుడు కులశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అల్లాబకాష్‌ల ఆధ్వర్యంలో ఆ శాఖ కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా తహసీల్దార్ రమణారెడ్డి, ఎంఈవో జయానాయక్ పాల్గొని ఆ శాఖ కాలమాన పట్టికను ఆవిష్కరించారు. దీనికి సభ్యులు భాస్కర్‌రెడ్డి, రామాంజనేయులు, మురళీ, సరిత, అశ్వర్థరెడ్డి, రామ్మోహన్, కొండారెడ్డి, ఆదినారాయణ, నాగిరెడ్డి, పద్మనాభరెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా పెద్దమ్మ దేవర

కొత్తపేట (గుత్తి గ్రామీణం), న్యూస్‌టుడే: పెద్దమ్మ తల్లి ఊరు దేవరను గ్రామస్థులు కనుల పండువగా నిర్వహించారు. మండలంలోని కొత్తపేట గ్రామంలో రెండు రోజులుగా పండగ వాతావరణం నెలకొంది. పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని భక్తులు అందంగా అలంకరించి దేవరను నిర్వహించారు. దేవాలయాన్ని విద్యుత్తు దీపాలతో అందంగా అలంకరించారు. రెండు రోజులు భక్తుల రాకతో దేవాలయం కళకళలాడింది. అనంతరం మంగళవారం ఉదయం మూడు గంటలకు గ్రామంలో మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి పసుపు, కుంకుమ్మ, చీరెలను సమర్పించారు. కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అలంకరణలో పెద్దమ్మ తల్లి



హాజీ మహమ్మద్‌ఖాన్ మృతికి సంతాపం



పామిడి, న్యూస్‌టుడే: స్థానిక ఒకటో వార్డు పాఠశాల సమీపంలో నివాసం ఉంటున్న విశ్రాంత రైల్వే గార్డు హాజీ మహమ్మద్‌ఖాన్ (88) మృతికి పలువురు ప్రముఖులు మంగళవారం రాత్రి సంతాపం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తా, ఖిల్లా జామీయా మసీదు ముత్తవల్లి బీకే రహీమ్ తదితరులు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కౌన్సిలర్ రుక్మాన్, మైనార్టీ నాయకులు వలిసాహెబ్, షఫీ, హుసేన్‌పీరా, ఫక్రుద్దీన్, బాబా ఫక్రుద్దీన్, రఫీ, జాఫర్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా మెరుగుకు పైపులైన్ విస్తరణ

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి పురపాలికలోని పలు వార్డుల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు, పాలకులు తాగునీటి పైపులైను విస్తరణ పనులు చేపట్టారు. తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు తాగునీటి పైపులైన్‌ను విస్తరిస్తున్నారు. గాంధీచౌక్ నుంచి శాంతిప్రియ ఆసుపత్రి వరకు పైపులైన్‌ను విస్తరిస్తున్నారు. గాంధీనగర్‌లో పైపులైన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలో పైపులైన్ పనులు జోరుగా సాగుతున్నాయి. గుత్తి, చెర్లోపల్లి, సూరశింగనపల్లిలలో సుమారు ఆరు వేలు ప్రైవేటు కొళాయిలు ఉన్నాయి. రెండు వేల ప్రజా కొళాయిలు ఉన్నాయి. కోట, బండగేరి, చెర్లోపల్లి, గాంధీనగర్, ఆశానగర్ తదితర ప్రాంతాలకు తాగునీటి సరఫరా సక్రమంగా జరగడంలేదు. కొళాయిలకు తాగునీరు సక్రమంగా రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు కొళాయిలకు సక్రమంగా సరఫరా కాని కాలనీల్లో పైపులైన్లను విస్తరిస్తున్నారు. పైపులైన్ విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి.


గాంధీనగర్‌లో తాగునీటి పైపులైన్ పనులు

సమాఖ్యను ఆదరించండి

గుంతకల్లు, న్యూస్‌టుడే: విధులను సక్రమంగా నిర్వహిస్తూ హక్కుల సాధన కోసం పోరాడటం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య విధానమని సమాఖ్య గుంతకల్లు మండల శాఖ అధ్యక్షుడు హనుమంతు, రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణమూర్తి అన్నారు. నూతన సంవత్సర కాలమానికలను నాయకులు మంగళవారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో వారు మాట్లాడారు. క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్న సమాఖ్యను ఉపాధ్యాయులు ఆదరించాలని కోరారు. ప్రభుత్వం కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని, వేతన సవరణ, పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం చేపట్టాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను తీర్చడానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దడానికి నిరంతరం కృషిచేయాలని, సకాలంలో పాఠశాలలకు హాజరు కావాలని మండల విద్యాశాఖ అధికారి కుళ్లాయప్ప, ప్రధానోపాధ్యాయురాలు రామాంజినమ్మ, సమాఖ్య నాయకుడు వీరన్న తదితరులు పాల్గొన్నారు.


కాలమానిని ఆవిష్కరిస్తున్న సమాఖ్య నాయకులు

బాధిత కుటుంబానికి తక్షణ సాయం

నల్లచెరువు, న్యూస్‌టుడే: గుండెపోటుతో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి చంద్రన్న బీమా కింద తక్షణ సాయంగా రూ.5 వేలు అందజేశారు. హనుమంతప్ప కుమారుడు లక్ష్మీపతి(35) గుండెపోటుతో మంగళవారం మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. ఆ కుటుంబానికి చంద్రన్నబీమా కింద మిగిలిన రూ.1.95000వేలు నామినీగా ఉన్న భార్య బ్యాంకుఖాతాలో జమచేస్తారని ఏరియాకోర్డినేటర్ రవీంద్రబాబు తెలిపారు.

బర్దన్ బాటే అనుసరణీయం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కార్మికులకు నష్టం కలిగించే విధానాలను వ్యతిరేకిస్తూ కార్మికుల పక్షపాతిగా నిలిచిన ఏబీ బర్దన్ బాటను అనుసరిద్దామని సీపీఐ నాయకులు అన్నారు. బర్దన్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం కదిరిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు కదిరిప్ప, ఇలియాజ్, ముబారక్, ఇస్మాయిల్, లియాఖత్, హసన్, కళావతి బర్దన్ సేవలను గుర్తుచేసుకున్నారు.

పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యం


కదిరి : కార్డు అందజేస్తున్న ఎంపీపీ లలితమ్మ

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: సంక్షేమపథకాల అమలులో ప్రభుత్వం పారదర్శకతతో వ్యవహరిస్తోందని ఎంపీపీ లలితమ్మ, ప్రత్యేక అధికారి ఆనంద్ అన్నారు. ఐదోవిడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో మంగళవారం కదిరి మండలంలోని చలమకుంట్లపల్లి, బూరుగుపల్లి పంచాయతీల్లో నిర్వహించారు. అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు. ఆ పంచాయతీలో మంజూరైన రేషన్‌కార్డు, పింఛన్ల జాబితాను చదివి వినిపించారు. పింఛను, రేషన్‌కార్డులు రాని వారిని దరఖాస్తులు తీసుకున్నారు. నాలుగు విడతల్లో సంక్షేమపథకాలు వర్తించకపోవడానికి కారణాలను లబ్ధిదారులకే వివరించారు. చలమకుంట్లపల్లి కార్యక్రమంలో తహసీల్దార్ పి.వి.రమణ, వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్, గృహనిర్మాణశాఖ ఏఈ గౌస్‌మోదీన్, మండల ఉపాధ్యక్షుడు రామ్మూర్తినాయక్, బూరుగుపల్లిలో ఎంపీడీవో ఆదినారాయణ, ఎంఈవో చెన్నకృష్ణ వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


జీనులకుంటలో లబ్ధిదారుతో మాట్లాడుతున్న ఈఓఆర్డీ

అర్హులకు పింఛన్ మంజూరు

గాండ్లపెంట,న్యూస్‌టుడే: అర్హులైన వారందరికీ పింఛన్, రేషన్‌కార్డు, పక్కా ఇళ్లు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మంజూరవుతాయని ఎంపీడీవో శ్రీరాములు, తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం గొడ్డువెలుగల, జీనులకుంటలో సర్పంచులు వెంకట ప్రసాద్, గోకుల దేవి అధ్యక్షతన సభలు నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులుంటే మంజూరు చేస్తామని తెలిపారు. జీనులకుంటలో పలువురు లబ్ధిదారులు రంగారెడ్డి, అచ్చమ్మ, సుబ్బమ్మ, ఫాతిమా పింఛన్‌కు అర్హత ఉన్నా పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా పేర్లు వెల్లడించి తర్వాత తొలగించారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈఓఆర్డీ ఆనందయ్య అర్హత ఉన్న వారికి మంజూరవుతాయని దరఖాస్తులు స్వీకరించారు. గొడ్డువెలుగల పంచాయతీ గుండేవారిపల్లిలో బోరు మోటారు మరమ్మతుకు రావడంతో నెల రోజులుగా తాగునీటి సమస్య నెలకొన్నట్లు గ్రామస్థులు గంగులమ్మ, మంజుల తీసుకొచ్చారు. జీనులకుంటలో 16, గొడ్డువెలుగల్లో 100 వినతులు వచ్చాయన్నారు. వాటిలో పింఛన్, రేషన్‌కార్డులు, ఇళ్ల కోసం అధికంగా వచ్చినట్లు అధికారులు తెలిపారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను అధికారులు అందజేశారు. మండల ప్రతేకాధికారి వన్నూరుస్వామి, ఎంఈవో కృష్ణానాయక్, ఏఓ షాదాబ్, ఏపీవో హరూన్‌రషీద్, వైద్యాధికారి మాలతి, పశువైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, జేఈలు శ్రీనివాసులు, రామాంజనేయులు, ఏఈలు షామీర్, గౌరిశంకర్, బీసీ హాస్టల్ వార్డెన్ ఆదాంవలి పాల్గొన్నారు.


కొక్కంటిలో రేషన్‌కార్డుల పంపిణీ

తనకల్లు: కొక్కంటి, దిగువచెక్కవారిపల్లి గ్రామాల్లో మంగళవారం సభలు జరిగాయి. కొక్కంటిలో తహసీల్దారు లక్ష్మీనాయక్ 11 రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఏపీఎం సూరి 49 మంది విద్యార్థులకు ఉపకారవేతనం రూ.58,800 అందజేశారు. గ్రామపరిధిలో ఆరుగురు సహజ మరణాలు, ఒక ప్రమాద సంఘటనకు సంబంధించి ఆయా కుటుంబాలకు చంద్రన్నన బీమాకింద రూ. 6.40లక్షలు అందించినట్లు తెలిపారు. గ్రామస్థులు ఇళ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులకు అర్జీలు ఇచ్చారు. ఆర్ఐ దేవేంద్రనాయక్ సీహెచ్‌డీటీ భారతి, వైద్యసిబ్బంది, పశువైద్యాధికారులు, సర్పంచి గ్రామస్థులు పాల్గొన్నారు.

డి.చెక్కవారిపల్లిలో అడ్డగింత: డి.చెక్కవారిపల్లిలో జన్మభూమి సభకు రైతు సంఘ నాయకులు మండలానికి 108 వాహనం లేక మండలప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్య పరిష్కరించేవరకు సభ నిర్వహించడానికి వీలులేదని అడ్డుకున్నారు. ప్రత్యేకాధికారి కొండలరావు జిల్లా అధికారులతో మాట్లాడి వారంరోజుల్లో 108 వాహనం మండలంలోనే ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామనడంతో రైతు సంఘ నాయకులు అంగీకరించారు. అనంతరం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులు తమ సమస్యలపై 54 అర్జీలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్‌బాబు, ఏపీఓ ఓబిరెడ్డి, తెదేపా నాయకుడు నాగభూషణ పాల్గొన్నారు.


సంక్రాంతి కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే

త్వరలో నూతన పింఛన్లు

కదిరి, న్యూస్‌టుడే: స్థానిక సమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా అన్నారు. పట్టణంలోని 1, 2, 35, 36వ వార్డుల్లో మంగళవారం వార్డు సభలు నిర్వహించారు. గతంలో ప్రజలు ఇచ్చిన వినతులు పరిష్కరించి బియ్యం కార్డులు, పింఛన్లు నూతనంగా మంజూరు చేస్తామన్నారు. 20బియ్యం కార్డులను, 50మందికి చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. గర్భిణులకు పసుపు, కుంకుమలను అందజేసి సీమంతం ముచ్చట చేశారు. కుటాగుళ్ల పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ప్రజలకు వైద్యసేవలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దేవానంద్, మహిళా కమిషన్ డైరెక్టర్ పర్వీన్‌బాను, కమిషనర్ ప్రమీల, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి, డాక్టర్ మోహన్‌నాయక్, ప్రధానోపాధ్యాయుడు వరప్రసాదరాజు, కౌన్సిలర్లు చంద్రశేఖర్, గుత్తా కల్యాణ్, మహిధర్‌రెడ్డి, గంగాధర్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నేటి జన్మభూమి సభలు

నంబులపూలకుంట: జన్మభూమి మాఊరు గ్రామసభ బధవారం పడమరనడింపల్లి, తూర్పునడింపల్లి పంచాయతీల్లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఆయా గ్రామాల్లో ముందస్తుగా దండోర వేస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఆ పథకాలను ప్రజలకు వివరించేలా సమగ్ర సమాచారంతో రావాలని సూచించారు.

తెదేపాతోనే అభివృద్ధి


తలుపుల : పింఛన్ పంపిణీ చేస్తున్న కందికుంట

ఉడమలకుర్తి(తలుపుల), న్యూస్‌టుడే: తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఉడమలకుర్తి జన్మభూమి సభలో ఆయన ప్రసంగించారు. తక్కువ వయస్సు ఉందన్న నెపంతో గత మూడునెలలుగా ఆపేసిన పింఛన్‌ను కందికుంట పీడీతో మాట్లాడి తిరిగి తెప్పించారు. అలా వచ్చిన మూడు నెలల మొత్తాలను ఆయన పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఆధ్వర్యంలో సామూహిక సీమంతంలో పాల్గొని కానుకలతోపాటు, నగదును కూడా గర్భిణులకు ఆయన పంపిణీ చేశారు. గ్రామస్థులు, తెదేపా నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. బాణాసంచా కాలుస్తూ హారతులు పట్టారు. సర్పంచి బాలమ్మ, కదిరి మార్కెట్‌యార్డు ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వీరభార్గవ్‌రెడ్డి, నాయకులు కులశేఖర్‌రెడ్డి, జయరామ్, జయచంద్ర, ముబారక్, మహేశ్వర; రామాంజులు, సూరి, జయశంకర్‌బాబు, రాముడు, మండల ప్రత్యేక అధికారి మల్లేశ్వరరావు, ఎంపీడీవో పోలప్ప, తహసీల్దార్ శివయ్య, వైద్యులు సల్మా, సూపర్‌వైజర్ పుష్పావతి, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందిపై డీఐవో ఆగ్రహం : వైద్యఆరోగ్యశాఖ సిబ్బందిపై జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డీఐవో) పురుషోత్తం ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడి కార్యకర్తల్లా కూడా వ్యవహరించలేదని మండిపడ్డారు. జన్మభూమి గ్రామసభలకు వచ్చేముందు పక్కాగా అన్ని నివేదికలు తీసుకురావాలని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా గ్రామాల్లో నిర్వహించే గ్రామసభలకు పక్కాగా వ్యవహరించాలని ఆదేశించారు. సక్రమంగా విధులు నిర్వహించని సిబ్బందిపై చర్యలు తీసుకొంటామన్నారు.


తలుపుల : సిబ్బందిపై ఆరోగ్యఅధికారి ఆగ్రహం

ఉత్తమ పంచాయతీకి పురస్కారం

నల్లచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని జోగన్నపేట, అల్లుగుండు, పంచాయతీల్లో జన్మభూమి సభలు జరిగాయి. అల్లుగుండు గ్రామసభకు ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా హాజరై ఉత్తమ పంచాయతీగా ఎంపిక అయినందుకు రూ.70వేల చెక్కును సర్పంచి చిన్నకృష్ణమ్మకు అందజేశారు. మూడు రేషన్‌కార్డులు, 14 ఎన్టీఆర్ ఇళ్లు మంజురయ్యాయని చెప్పారు. జోగన్నపేటలో11 పింఛన్లు మంజురయ్యాయని ఎంపీపీ మాబుసాబ్ తెలిపారు. బొమ్మిరెడ్డిపల్లి మాజీ సర్పంచి రాజశేఖర్ పంచాయతీలో నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల ప్రీస్కూల్ పిల్లలకు దుస్తులు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కళావతి, ప్రత్యేకాధికారి షాజీదాబేగం, ఎంపీడీవో మాగ్బుల్‌బాషా, ఎంపీపీ మాబుసాబ్, తెదేపా నాయకులు దేవానంద్, అబ్దుల్‌ఖాదర్, నాగభూషణంనాయుడు, ఫయాజ్, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే చాంద్‌బాషా

కదిరి

బాధిత రైతుకు ఆర్థిక సాయం

కొత్తచెరువు: ఇరగంపల్లిలో గడ్డివాములకు నిప్పంటుకుని పశుగ్రాసం కాలిపోయిన బాధిత రైతుకు జడ్పీటీసీ దంపతులు మహాలక్ష్మి, దాల్‌మిల్ సూరి ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. రెండు రోజులక్రితం ప్రమాద సంఘటనలో ఇద్దరు పాడిరైతులు నష్టపోయిన విషయం తెలిసిందే. జడ్పీటీసీ దంపతులు బాధిత రైతు శ్రీనివాసులుకు రూ.10వేలను అందించారు. ప్రభుత్వ సాయం అందేలా తగుచర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు.

చంద్రన్న బీమా తక్షణ సాయం పంపిణీ

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: సహజమరణం చెందే అసంఘటితరంగ కార్మికుల కుటుంబ సభ్యులకు ఇచ్చే చంద్రన్నబీమా తణక్షసాయాన్ని పట్టణ ప్రాజెక్టు అధికారి విజయ్‌భాస్కర్ అందజేశారు. పట్టణంలో జౌకుపాలెంవీధికి చెందిన ఉమ్మరాజ్ ఇటీవల మరణించాడు. వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వపరంగా అందించే తక్షణ సాయం రూ.5వేలను నామినీ ఐనోద్దీన్‌కు అందజేశారు.



ప్రమాదాలకు కారణమైన కంకర

నిలువెత్తు నిర్లక్ష్యం.. ప్రమాదానికి కారణం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: వేమారెడ్డికూడలి సమీపంలో కాలేజీ రోడ్డులో పెద్దగుంతపడింది. పలు చోట్ల రహదారి దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా మారింది. శుక్రవారం మున్సిపల్ అధికారులు గుంతలమయంగా మారిన రహదారికి తాత్కాలిక మరమ్మతులు చేశారు. వేమారెడ్డి కూడలి నుంచి కోనేరు వరకు ఈపనులు చేపట్టారు. కంకర వేసిన తరువాత తారువేసి తాత్కాలిక మరమ్మతు చేశారు. పెద్దగుంతను కంకరతో పూడ్చేశారు. దీనిపై మట్టి లేదా తారు వేయలేదు. స్వామివారి దర్శనానికి ద్విచక్రవాహనంపై వెళ్లిన భక్తులు రోడ్డుపై గుంతను గుర్తించక పలువురు ప్రమాదం బారిన పడ్డారు. ద్విచక్రవాహనాలు కంకరలోకి వెళ్తూనే పట్టు కోల్పోయి పడిపోయాయి. ఇలా ఒకటి రెండు కాదు నాలుగు వాహనాలు పడిపోయాయి. మిగతా చోట ఇదే తంతు సాగింది. కంకరపై తారు పోతపూశారు. భారీవాహనాలు రాకతో రాళ్లు ఎగిసిపడుతూ పలువురికి గాయాలయ్యాయి.

చెత్తడబ్బాలు ఇచ్చట.. మూణ్నాళ్ల ముచ్చట



అంబేడ్కర్ కూడలిలో ఇళ్ల మధ్య వ్యర్థాలు

అంబేడ్కర్ కూడలి, కదిరి పట్టణం, న్యూస్‌టుడే: వ్యర్థాలు, చెత్తకుప్పలతో నెలకొంటున్న అపరిశుభ్రతను తొలగించేందుకు మున్సిపల్ అధికారులు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఇటీవల చెత్తడబ్బాలను ఏర్పాటుచేశారు. డబ్బాలు ఉన్న కొద్దిరోజులు ఎక్కువ ప్రాంతాల్లో వీధి మధ్యలో చెత్తలేకుండా స్థానికులు డబ్బాల్లోనే వేసేవారు. దీనిని స్ఫూర్తిగా తీసుకున్న కౌన్సిలర్ తాతాశ్రీనివాసులు దుకాణాలు, హాస్టల్‌తో వివిద ప్రాంతాల్లో చెత్తడబ్బాలను ఉచితంగా సరఫరా చేశారు. ఇప్పుడిప్పుడే ప్రజలు వీధిలో పడేసేచెత్తను డబ్బాలో వేసేలా అలవాటు పడుతున్నారు. అయితే వారంరోజుల వ్యవధిలో మున్సిపల్ అధికారులు ఏర్పాటుచేసిన చెత్తడబ్బాలు ఒకదాని తరువాత ఒకటి మాయమయ్యాయి. దీంతో పరిశుభ్రత పరిస్థితి మూన్నాళ్ల ముచ్చటగా మారింది. కాలేజీ రోడ్డులోని ప్రధాన వీధులన్నీ చెత్తకుప్పలుగా మారుతున్నాయి. చెత్తడబ్బాలను ఎందుకు తొలగించారో అర్థంకావడంలేదని స్థానికులు అంటున్నారు. వీధంతాచెత్త పరుచుకోవడంతో నడవడానికి సైతం వీలుకాలేదని స్థానికులు వాపోతున్నారు. అంబేడ్కర్ కూడలి సమీపంలో జాతీయరహదారి నుంచి వికలాంగుల భవనం వైపు వెళ్లే వీధి మొత్తం దుర్గంధంగా మారింది. హోటళ్ల యజమానులు, దుకాణదారులు, పండ్లవ్యాపారులు వ్యర్థాలను చిన్నవీధిలో పడేస్తున్నారు. నాలుగైదు రోజులుగా చెత్త తొలగించకపోవడంతో వీధి మొత్తం అపరిశుభ్రంగా మారింది. ఈగల బెడదను తప్పించుకునేందుకు స్థానికులు చెత్తకు నిప్పుపెట్టడంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని స్థానికులు వాపోయారు. మద్యం సీసాలు, విస్తర్లు, ఇతర వ్యర్థాలు రోడ్డుమీదే పడేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వేల రూపాయలు ఖర్చుచేసి, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటుతోనే స్వచ్ఛభారత్ నినాదాన్ని సరిపెట్టేస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. వీధుల మధ్య వ్యర్థాలను పడేసే హోటళ్లు, దుకాణాల యజమానులపై చర్యలు తీసుకుంటే పరిస్థితి కొంతమెరుగ్గా ఉంటుందనేది స్థానికుల అభిప్రాయం.



వేమారెడ్డికూడలి రోడ్డుపై చెత్త

రుణ సద్వినియోగంతో ఉన్నతి

కదిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వం రాయితీపై అందజేసే రైతురథం ట్రాక్టర్లను మంగళవారం స్టేట్‌బ్యాంకు రీజనల్ మేనేజరు శివకుమార్ అందజేశారు. ఈ సందర్భంగా నల్లచెరువు మండలం యరగుంటపల్లి వెంకటరమణ, నల్లచెరువు వెంకటరెడ్డి, తనకల్లు మండలం గోవిందువారిపల్లి నరసింహులుకు ట్రాక్టర్లను పంపిణీ చేశారు. రూ.5 లక్షల విలువైన ఒక్కో ట్రాక్టరును రాయితీ రుణంపై అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడారు. వ్యవసాయ యంత్రీకరణలో భాగంగా ప్రభుత్వం రాయితీ రైతురథం పేరుతో ట్రాక్టర్లను ఇస్తోందన్నారు. రైతులు వ్యవసాయ అవసరాలకు ఉపయోగించుకుని లాభసాటి సాగుకు శ్రీకారం చుట్టాలన్నారు. దేశానికి వెన్నెముకయిన వ్యవసాయం పండించి తిండిపెట్టే రైతులు యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణ వాయిదాలను సకాలంలో చెల్లించినప్పుడే రైతుకు భారం కాకుండా రాయితీ పథకం ఉపయుక్తమవుతుందని వివరించారు. బ్యాంకు రుణాలను నిర్ణీత సమయంలో చెల్లిస్తే బ్యాంకుకు నమ్మకం కుదిరి మళ్లీ రుణ సదుపాయం పొందొచ్చన్నారు. మరింత మందికి రుణాలను మంజూరు చేసే వెసులుబాటు దొరుకుందని వివరించారు. కార్యక్రమంలో గ్రామీణ చీఫ్ మేనేజర్ రామ్మూర్తి, ఏడీబీ చీఫ్ మేనేజర్ పక్కీరయ్య, ఫీల్డ్‌ఆఫీసర్లు దామోదర్, హనుమంతునాయక్, బ్యాంకు ఇంజనీరు కొమ్ము భాస్కర్ పాల్గొన్నారు.



ట్రాక్టర్లను ఇస్తున్న ఎస్బీఐ రీజనల్ మేనేజరు

కూరగాయల ధరలు కేజీ నిన్నటివి రూ.ల్లో

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి మార్కెట్‌లో నిన్నటి ధరలు టమోటా.10, పచ్చిమిర్చి 30, వంకాయ 20, బెండ 40, క్యారెట్ 40, ఆలుగడ్డ 20, బీట్‌రూట్ 50, బీన్స్ 20, ముల్లంగి 30, బీరకాయ 40, సీమవంకాయ 40, క్యాప్సికమ్ 80, క్యాబేజి 30, కాకర 40, కాలిఫ్లవర్ ఒక్కొటి 30, మునగకాయలు 120, గోరుచిక్కుడు 40, చిక్కుడు 50, యర్రగడ్డలు 40, తెల్లగడ్డలు 80

తెరపై ఈనాడు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే సంగం: హలో రాధిక: ఏంసీఏ, మౌనిక: ఒక్కక్షణం, వేమల: టు కంట్రీస్



కాలమానిని, దైనందిని విడుదల చేస్తున్న ఎంఈవో కృష్ణానాయక్

యూటీఎఫ్ దైనందిని విడుదల

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో మంగళవారం మండల విద్యాధికారి కృష్ణానాయక్ యూటీఎఫ్ దైనందిని (డైరీ), 2018 కాలమానిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, కార్యదర్శి ఖాదర్‌బాషా, సభ్యులు సాంబశివారెడ్డి, రమణానాయక్, రమేష్, శివారెడ్డి, ఇమాంఖాసీమ్ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు

మొలకవేములక్రాస్,(ముదిగుబ్బ), న్యూస్‌టుడే: ముదిగుబ్బ మండలంలోని పెద్దన్నగారి పల్లెలో కోడిపందెం నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారంతో పట్నం ఎస్సై గోపి సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. 11 మంది పందెం రాయుళ్లను అరెస్టు చేశారు. వారి నుంచి రెండు కోళ్లు, ఏడు చరవాణులు, రూ.4,220 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా కడప జిల్లా నుంచి పందెం రాయుళ్లు వస్తున్నారన్న ముందస్తు సమాచారంతోనే దాడులు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. దాడుల్లో ఏఎస్సై వెంకటస్వామి, హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములు పాల్గొన్నారు.



కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ మాధవ్

శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే జైలుకే

కదిరి, న్యూస్‌టుడే: శాంతి భద్రతలకు విఘాతం కల్పించే ప్రవర్తించే అసాంఘిక శక్తులు జైలుకు వెళ్లక తప్పదని అర్బన్ సీఐ గోరంట్ల మాధవ్ హెచ్చరించారు. యువతుల వెంట పడి వేధించే అల్లరిమూకలను మంగళవారం మహిళా ప్రత్యేక నిఘాబృందం అదుపులోకి తీసుకున్నారు. స్టేషన్‌కు తీసుకొచ్చిన ఆకతాయిలకు సీఐ మాధవ్ తన దైన శైలిలో కౌన్సెలింగ్ ఇచ్చారు. బస్టాండు, బాలికల కళాశాల, బస్టాపుల్లో విద్యార్థినులను ఏడిపిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో వీరిపై నిఘా పెట్టారు. మంగళవారం సాయంత్రం ప్రత్యక్షంగా ఆరుగురిని పట్టుకున్నారు. వీరిలో అమీన్‌నగర్‌కు చెందిన కల్యాణ్‌కుమార్, మారుతినగర్ అజయ్, దర్గావీధిలోని లుక్మాన్‌లతో పాటు పోలీస్‌లైన్ వీధికి చెందిన అజరుద్దీన్, ఆరీఫుల్లా, ఇలియాజ్ ఉన్నారు. కళాశాలలు వదిలే సమయంలో వీరు బస్టాండు, కూడళ్లలో, కళాశాలల వద్ద ఉండి వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. అరెస్టు చేసిన వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు సీఐ తెలిపారు.



వెలిచలమల వద్ద మొక్క నాటుతున్న ఎమ్మెల్యే

మొక్కల పెంపకంపై దృష్టి సారించాలి

వెలిచలమల,(నంబులపూలకుంట), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువచేయటం, ప్రజాసమస్యలను తెలుసుకుని పరిష్కరించటమే జన్మభూమి లక్ష్యమని ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా తెలిపారు. మంగళవారం గౌకనపల్లి, వెలిచలమ గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు పెంచడంపై దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం ఆయన మొక్కను నాటారు. గౌకనపల్లిలో గ్రామసభలో సర్పంచి రామాంజులరెడ్డి, గ్రామస్థులు అధికారులపై మండిపడ్డారు. గత జన్మభూమిలో వినతులు ఇచ్చిన సమస్యలను పరిష్కరించలేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్రఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దేవానంద్, జడ్పీటీసీ మహేశ్వరమ్మ, ప్రత్యేక అధికారి లక్ష్మినరసయ్య, ఎంపీడీవో వెంకట్రామిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణప్రసాద్, వైద్యురాలు ప్రియాంక, పంచాయతీ విస్తరణ అధికారి కమలాబాయి, ఏపీఎం రమణమ్మ, పీఆర్ ఏఈ ఓబులేసు, ఎస్సై రమేష్ బాబు, తెదేపా నాయకులు అంజినప్పనాయుడు, అంజినరెడ్డి పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం

విద్యార్థుల ప్రదర్శన

కంబదూరు, న్యూస్‌టుడే : కంబదూరులో మంగళవారం సంక్షేమం.. సంతృప్తి దినోత్సవం సందర్భంగా పుర వీధుల్లో వార్డెన్లు రాజు, విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్లేకార్డులు చేత పట్టుకొని ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో విద్యార్థులు నినాదాలు చేశారు. రెండు వసతి గృహాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గణితశాస్త్ర దినోత్సవం

నూతిమడుగు (కంబదూరు) : మండలంలోని నూతిమడుగు గురుకుల పాఠశాలలో మంగళవారం గణిత శాస్త్రం దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ కరుణ జ్యోతి ఆధ్వర్యంలో విద్యార్థులు గణిత సాధనలు ప్రదర్శించారు. తమ ప్రతిభ కనపరిచారు. వారిని ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయులు మురళీమనోహర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

ఐదో విడత జన్మభూమి - మాఊరు ప్రారంభం



చంద్రన్న కానుకల పంపిణీ

గోళ్ల (కళ్యాణదుర్గం గ్రామీణం), న్యూస్‌టుడే : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గోళ్ల గ్రామంలో ఐదో విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి సర్పంచి లక్ష్మీదేవి అధ్యక్షత ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ రామాంజనేయులు, జడ్పీటీసీ సభ్యుడు కొల్లాపురప్ప, మండల ఉపాధ్యక్షుడు వెంకటేశులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి మాట్లాడుతూ గోళ్ల, పాతచెరువు గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మించామని, పంచాయతీ పరిధిలో మరుగుదొడ్లు పూర్తయ్యాయన్నారు.

మండలంలో అన్ని పంచాయతీల కంటే గోళ్లకు అధికంగా పక్కా ఇళ్లు అందించామన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో షెహన్షా, ఎంఈవో విజయకుమారి, సీడీపీవో గీతాంజలి, వెలుగు ఏపీ రాజ్యలక్ష్మి, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున, నాయకులు రమేష్, కొల్లప్ప, రామ్మోహన్, శర్మాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : మున్సిపాలిటీ పరిధిలో 14, 13, 12 వార్డుల్లో జన్మభూమి - మా ఊరు వార్డు సభలు మంగళవారం నిర్వహించారు. కమిషనర్ వెంకటేష్ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ బిక్కి రామలక్ష్మి మాట్లాడుతూ సమస్యలు తీర్చి అర్హులకు న్యాయం చేయడానికి పాలకులు, అధికారులు ప్రజల వద్దకు వచ్చారన్నారు. విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయలేదని మహిళలు ప్రశ్నించడంతో రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని విద్యుత్తు శాఖ ఏఈ గంగాధర్ తెలిపారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు అనసూయ, తిమ్మరాజు, ప్రియాంక, జయం విశ్వనాథ్, జీపీ నారాయణ, శామీర్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వై.పి. రమేష్, తెలుగు యువత నాయకులు మారుతిచౌదరి, తెదేపా పట్టణ అధ్యక్షులు మురళి, నారాయణ, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

రాయలప్పదొడ్డి (బ్రహ్మసముద్రం) : మండలంలోని రాయలప్పదొడ్డి, తీటకల్లు పంచాయతీల్లో మంగళవారం జన్మభూమి - మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. సీఎం ప్రసంగాన్ని తహసీల్దారు వెంకటశేషు చదివి వినిపించారు. ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. సర్పంచి తిమ్మప్ప, ఎంపీటీసీ సభ్యురాలు శకుంతలమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు గంగమ్మ, సర్పంచులు హనుమంతప్ప, నాగమ్మ, తెదేపా నాయకులు మారుతి, శ్రీరాములు, మంజునాథ చౌదరి, దొణతిమ్మప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ రామలక్ష్మి

ఐద్లుకల్లు, యాటకల్లు (శెట్టూరు) : శెట్టూరు మండలంలోని ఐదుకల్లు, యాటకల్లు గ్రామాల్లో సర్పంచులు రామాంజనేయులు, ఆంజనేయులు అధ్యక్షతన జన్మభూమి - మా ఊరు గ్రామసభ నిర్వహించారు. తొలుత ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి విపించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందేశాన్ని టీవీల ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు కవిత, ఎంపీపీ తిమ్మక్క, ఎంపీటీసీ సభ్యురాలు జయమ్మ, ప్రత్యేక అధికారి తిరుపతయ్య, తహసీల్దారు సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో రామచంద్ర, ఎంఈవో శ్రీధర్, హెచ్‌డీసీ ఛైర్మన్ గురుప్రసాద్, నాయకులు రామరాజు, రంగప్ప, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నూతిమడుగు (కంబదూరు) : మండలంలోని నూతిమడుగులో సర్పంచి నరసింహులు అధ్యక్షతన ఐదో విడత 'జన్మభూమి- మా ఊరు' గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి మాట్లాడారు. గత జన్మభూమితో పోల్చితే ఈ జన్మభూమికి సీసీ రహదారులు, మౌలిక వసతులు చాలా వరకు పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు రామ్మోహన్ చౌదరి, కొల్లాపురప్ప, ఎంపీపీ గోవింద చౌదరి, తెదేపా మండల కన్వీనర్ శివన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశులు, కంబదూరు సర్పంచి శ్రీరాములు, తహసీల్దారు రఫిక్ అహమ్మద్, ఎంపీడీవో శివారెడ్డి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



స్మార్ట్ మోటర్‌ను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు



సమస్యలపై అర్జీలు ఇస్తున్న ప్రజలు

8న మల్లిపల్లి చౌడేశ్వరి జాతర

మల్లిపల్లి (కళ్యాణదుర్గం గ్రామీణం), న్యూస్‌టుడే : ఈ నెల 8వ తేదీన చౌడేశ్వరి అమ్మవారి జాతర జరుగుతుందని సర్పంచి చిక్కన్న, దేవాదాయశాఖ అధికారి నరసింహారెడ్డి తెలియజేశారు. మంగళవారం మండలంలోని మల్లిపల్లి పంచాయతీ కార్యాలయంలో జాతర నిర్వహణపై గ్రామస్థులతో అధికారులు, సర్పంచి సమావేశం నిర్వహించారు. 7న ఉదయం 9 నుంచి 10.10 గంటల వరకు గంగ తీర్థ అభిషేకం, పంచామృతాభిషేకం, విశేష అలంకారం ఉంటుందని, 8న అమ్మవారికి పూజ, గండదీపములు గ్రామం నుంచి ఆలయానికి తీసుకొస్తారని, జ్యోతి వెలిగించే కార్యక్రమం ఉంటుందన్నారు.

సినిమాలు

వెంకటేశ్వర : సిద్ధార్థ, **నూర్‌ముబారక్ :** ఎంసీఏ, **సౌభాగ్య :** హలో

ఎస్టీయూ కాలమానిని ఆవిష్కరణ

కళ్యాణదుర్గం గ్రామీణం: ఎస్టీయూ కాలమానిని, దైనందినిలను ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి సూర్యుడు మంగళవారం పట్టణంలోని మానవ వనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున గౌడ్, ఆనంద్ రెడ్డి, గంగప్ప, రవికుమార్, రాజశేఖర్, మృత్యుంజయ, అరుణ, కృష్ణమోహన్, గౌరమ్మ, హసీనాబాను తదితరులు పాల్గొన్నారు.

కొలిక్కి వస్తున్న మార్కెట్ వ్యవహారం



వ్యాపారులతో మాట్లాడుతున్న ఆర్డీవో

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే : గత వారం రోజుల నుంచి కళ్యాణదుర్గం మార్కెట్ వ్యాపారులు చేస్తున్న ఆందోళన - వివాదం పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. మంగళవారం 'ఈనాడు'లో 'సమస్యకు పరిష్కారం ఏమిటీ..?' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆర్డీవో రామకృష్ణారెడ్డి స్పందించారు. రాత్రి 9 గంటల సమయంలో తహసీల్దారు కార్యాలయంలో మార్కెట్ వ్యాపారులతో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్చలు జరిపారు. మార్కెట్ రామన్న కుటుంబాన్ని ఆదుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. అదే విధంగా వ్యాపారులు చేస్తున్న డిమాండ్లలో చాలా వాటికి సానుకూలంగా అధికారులు స్పందించడంతో మార్కెట్ వ్యాపారులు కమిటీ ప్రతినిధులు ఆందోళన విరమణకు అంగీకారం తెలిపారు. కొన్ని డిమాండ్లలో అధికారుల ప్రతిపాదనను వారు ఏకీభవించలేదు. ప్రస్తుతానికి కొంత సమయం ఇస్తే ఆలోచించుకుని నిర్ణయం తీసుకుంటామని వారు తెలిపారు. కోర్టు ఇచ్చిన స్టే ప్రకారం నడుచుకుంటామని అధికారులు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే రెండు, మూడు రోజుల్లో మార్కెట్‌కు సంబంధించిన వ్యవహారం పూర్తి స్థాయిలో కొలిక్కి వచ్చే అవకాశం కనిపిస్తోంది.

మరుగుదొడ్లు త్వరగా నిర్మించుకోవాలి

బ్రహ్మసముద్రం: స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను త్వరగా నిర్మించుకోవాలని ఈవోపీఆర్డీ ఆదినారాయణ లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం మండలంలోని రాయలప్పదొడ్డి గ్రామంలో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఈవోపీఆర్డీ పరిశీలించి, లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో చెల్లిస్తామని తెలిపారు. మరుగుదొడ్లు నిర్మించుకోకపోతే అటువంటి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిలిపివేస్తామన్నారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ విజయకృష్ణ, ఉపాధి సిబ్బంది నాగభూషణ పాల్గొన్నారు.

పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం

ఎనుములదొడ్డి, బోదపల్లి (కుందుర్పి), న్యూస్‌టుడే : పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని, కార్యకర్తలు ఆ దిశగా అడుగులు వేయాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. కుందుర్పి మండలం ఎనుములదొడ్డి, బోదపల్లి గ్రామాల్లో మంగళవారం శాఖ మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో విడివిడిగా నాయకులు పాపన్న, నాగరాజు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటైన సమావేశంలో పార్టీ ఆవిర్భావం, పార్టీ సాధించిన విజయాలను కార్యకర్తలకు నాయకులు వివరించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. బోదపల్లి కార్యదర్శిగా చిరంజీవి, సహాయ కార్యదర్శిగా రామాంజనేయులు, కోశాధికారిగా పాపన్న, ఎనుములదొడ్డికి కార్యదర్శిగా మంజునాథ, సహాయ కార్యదర్శిగా మంజునాథ, కోశాధికారిగా నాగరాజులను ఎన్నుకొన్నారు.

వ్యాపారులకు అండగా ఉంటాం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : కూరగాయల మార్కెట్ తొలగించే విషయం వ్యాపారులు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా వ్యాపారాలు పునఃప్రారంభించాలని తమ పార్టీ ఎల్లప్పుడు వ్యాపారులకు అండగా ఉంటుందని ఏపీ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రిలే దీక్షల్లో పాల్గొన్న కూరగాయల వ్యాపారులకు రఘువీరారెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వ్యాపారులతో మాట్లాడారు. వ్యాపారులను అర్థంతరంగా ఇక్కడి నుంచి వేరేచోటకు వెళ్లమనడం సమంజసం కాదన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగా మార్కెట్ రామన్న మృతి చెందాడన్నారు.

కళ్యాణదుర్గం

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

కళ్యాణదుర్గం: ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉపకారవేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలని కమ్మ సేవా సమితి అధ్యక్షుడు రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు చరవాణి నం:89853 36989కు సంప్రదించాలని కోరారు.

4న సీపీఐ మహాసభలు

శెట్టూరు, న్యూస్‌టుడే : శెట్టూరులో ఈ నెల 4వ తేదీన నిర్వహించే సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు రుద్రప్ప, నరసింహులు పిలుపునిచ్చారు. మంగళవారం శెట్టూరులో వారు విలేకరులతో మాట్లాడారు. చాలా ఏళ్ల తర్వాత శెట్టూరులో మహాసభ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సభలను జయప్రదం చేయడానికి జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఆరోజు ప్రదర్శన అనంతరం సభ నిర్వహిస్తామన్నారు.



కండువా వేస్తున్న అరుణ్

'దుర్గం'లో హస్తానికి సానుకూల పవనాలు

● తెదేపా పోటీలో ఉండాలంటే నీళ్లు తేవాలి ● పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే : 'నియోజకవర్గంలో దాదాపు 73 గ్రామాల్లో పర్యటించాను. ప్రజల అభీష్టాన్ని గుర్తించాను. ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీకి సానుకూలంగానే కనిపిస్తోంది' అని ఏపీ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి అన్నారు. మంగళవారం కళ్యాణదుర్గం భవన్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం స్థాయి సమావేశం జరిగింది. తొలుత కేక్ కోసి నూతన సంవత్సరం వేడుక చేసుకున్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి అశోక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో తాను ఇక్కడ పోటీ చేయకుండా నాయకులు, కార్యకర్తలు, ప్రజలను తీవ్ర అసంతృప్తికి గురిచేశానన్నారు. ఇందిరమ్మ రాజ్యాం - ఇంటింటా సౌభాగ్యం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పర్యటించినప్పుడు అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు కొన్ని గ్రామాల్లో కొందరు నాయకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవతలి పార్టీలోకి వెళ్లిన కొందరు ప్రజలకు చాలా నష్టం చేశారన్నారు. వారికి తప్పక న్యాయం చేస్తానని.. రెట్టింపు లబ్ధి చేకూర్చే బాధ్యత తనదని ఆయన భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ బలపడితే వైకాపాకు నష్టమని, తెదేపాకు అనుకూలం అని చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. ఇలాంటి చర్చకు ఏమాత్రం తావులేదని, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచితీరుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. నియోజకవర్గంలో సానుకూలమైన వాతావరణం ఉందని ఇప్పుడే పార్టీని బలోపేతం చేసుకోవాలన్నారు. రానున్న రెండు, మూడు నెలల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తానని చెప్పారు. పార్టీ నుంచి బయటికి వెళ్లిన వారిని మళ్లీ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాలకు కాంగ్రెస్ నాయకులు తప్పకుండా వెళ్లాలని, ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. నియోజకవర్గంలోని 130చెరువులకు తెదేపా వారు నీళ్లు తీసుకొస్తేనే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులని, లేకపోతే అనర్హులని చెప్పారు. గతంలో మృతి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మృతికి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బాలా నరేంద్రబాబు, సుధీర్, రాంభూపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, ఈరన్న, ఫకృద్దీన్, దాదాఖలందర్, బాలాశీనా, రామాంజనేయులుయాదవ్, కిషోర్, వీరేష్, కృష్ణమూర్తి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

వాల్మీకి మండల ఉపాధ్యక్షుడి నియామకం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే : వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి (వీఆర్‌పీఎస్) బ్రహ్మసముద్రం మండలం ఉపాధ్యక్షుడిగా సోమరాజును నియమించారు. మంగళవారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో వీఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. బ్రహ్మసముద్రం మండలం ఉపాధ్యక్షుడిగా సోమరాజును, ప్రచార కార్యదర్శిగా రాజులను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన కృషి అభినందనీయమన్నారు. పార్లమెంట్‌లో కూడా ఆమోదించే దిశగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, మంజునాథ్, ప్రకాష్, జయరాం, హరీష్‌కుమార్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

రెండు తలల గొర్రెపిల్ల జననం

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే : మండలంలోని సంతేకొండాపురం గ్రామానికి చెందిన బోయ వన్నూరుస్వామికి చెందిన ఒక గొర్రె మంగళవారం రెండు తలల గొర్రెపిల్ల జన్మించింది. గొర్రె పిల్లకు రెండుతలలు, నాలుగు కళ్లు, నాలుగు కాళ్లు, రెండు చెవులు ఉన్నట్లు వన్నూరుస్వామి తెలిపారు. ప్రస్తుతం గొర్రె పిల్ల ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. జన్యుపరమైన లోపలతో ఇలాంటివీ చాలా అరుదుగా పుడుతుంటాయని పశు వైద్యాధికారి ప్రసాద్ తెలిపారు.



రెండు తలల గొర్రె పిల్ల

టైరు పగిలి ట్రాక్టర్ ట్రాలీ బోల్తా

శెట్టూరు, న్యూస్‌టుడే : శెట్టూరు మండలంలోని అడవిగొల్లపల్లి అడవిలో కర్ణాటకకు చెందిన ట్రాక్టర్ ప్రమాదవశాత్తు మంగళవారం ట్రాలీ బోల్తా పడింది. అదృష్టవశాత్తు ఎదరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. వంటచెరకుతో యాటకల్లు నుంచి కర్ణాటకలోని శిరవాళం వెళుతున్న ట్రాక్టర్ ట్రాలీ వెనుకచక్రం టైరు పగిలిపోవడంతో ట్రాక్టర్ బోల్తా పడినట్లు గొర్రెల కాపరులు తెలిపారు. ఆ సమయంలో ఎదురుగాని, వెనుక భాగంలోగాని ఎలాంటి వాహనాలు రాలేదని, వచ్చి ఉంటే ప్రమాదమే జరిగేదని వారు తెలిపారు. ఎస్సై శ్రీకాంత్‌యాదవ్ ట్రాక్టర్‌ను రోడ్డుపై నుంచి తొలగించి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు



ప్రమాదవశాత్తు బోల్తాపడ్డ ట్రాక్టర్ ట్రాలీ

ఎనుములదొడ్డి గ్రామసభ అడ్డగింత

ఎనుములదొడ్డి (కుందుర్పి), న్యూస్‌టుడే : గ్రామానికి మంజూరైన ఎన్టీఆర్ పక్కా గృహాలు తెదేపా కార్యకర్తలకే కేటాయించారని, అందులోనూ అధిక శాతం ఆర్థికంగా ఉన్న వారికి, అనర్హులకు కేటాయించారని, 350 మంది రైతులకు పెట్టుబడి రాయితీ అందలేదని, పీర్లచావిడికి సమీపంలోనే మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైకాపా నాయకులు కుందుర్పి మండలం ఎనుములదొడ్డిలో మంగళవారం జరిగిన జన్మభూమి - మాఊరు గ్రామసభలో ఆందోళన చేశారు. రెండు గంటలు పాటు సభను అడ్డుకొన్నారు. పాఠశాల ఆవరణలో గ్రామసభ ప్రారంభించే సమయానికి వైకాపా నాయకులు అక్కడికి చేరుకొని లోపలికి ఎవరినీ వెళ్లనీయకుండా గేటు తలుపులు వేసి బైఠాయించారు. అనంతరం జడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జునతో వైకాపా నాయకులు వాగ్వాదానికి దిగారు. సంక్షేమ పథకాలన్నీ తెదేపా కార్యకర్తలు, నాయకులకే కట్టబెట్టారని ఆరోపించారు. త్వరలో మంజూరయ్యే పక్కా గృహాలను అర్హులకు కేటాయిస్తామని, మద్యం దుకాణం తరలించేందుకు ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకెళతానని జడ్పీటీసీ సభ్యుడు హామీ ఇవ్వడంతో వైకాపా నాయకులు శాంతించి వెనుదిరిగారు. అనంతరం సీపీఐ నాయకులు సంజీవప్ప, లక్ష్మన్న, హరిదాసులు, రామకృష్ణులు చెరువులకు నీరు ఇవ్వాలని కోరుతూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి మాట్లాడుతూ తెదేపా హయాంలో సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నామని, అవినీతికి ఆస్కారం లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. నోడల్ అధికారి బెనర్జీ, ప్రత్యేకాధికారి శ్రీనివాసులు, తహసీల్దారు రమేషన్, ఎంపీడీవో ఆరాధ్య, ఎంపీపీ దీనమ్మ, మండల ఉపాధ్యక్షుడు రవి, సర్పంచి లక్ష్మీదేవమ్మ, ఎంపీటీసీ సభ్యుడు బసవరాజు తదితరులు పాల్గొన్నారు.



జడ్పీటీసీ సభ్యుడితో వాదిస్తున్న వైకాపా నాయకులు



ప్రదర్శనగా వస్తున్న వసతి గృహ విద్యార్థినులు

సంక్షేమ పథకాలపై అవగాహన

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే : ప్రభుత్వం వెనుకబడిన తరగతుల విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మంగళవారం సాయంత్రం ఏబీసీడబ్ల్యూవో నరసయ్య ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ, సమీకృత వసతి గృహాల విద్యార్థినులతో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థినులు ప్లేకార్డులను చేతపట్టుకుని టీ కూడలి వరకు ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో వార్డెన్లు నాగరాజు, సూరాంజనేయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పరస్పర సహకారంతోనే వృద్ధి

ఒంటిమిద్ది (కళ్యాణదుర్గం), న్యూస్‌టుడే : పరస్పర సహకారంతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఏఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ వై.వి.మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది గ్రామంలో మెట్ట వ్యవసాయ రైతులకు పాల ఉత్పత్తులపై అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమానికి ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి, ఏపీజీబీ బ్యాంకు మేనేజర్ విజయ్‌భాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. తొలుత సస్యమిత్ర సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన పాల డెయిరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పాడి వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని డెయిరీలు ఏర్పాటు చేసుకుని పాల ఉత్పత్తులతో ఉన్నతికి ఎదిగిన వారు ఉన్నారని తెలిపారు. దేవాదులకొండలోనే పాడి రైతులు ఎంతో చక్కగా డెయిరీని నిర్వహిస్తున్నారని తెలియజేశారు. అవకాశాన్ని ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఎంటీఎల్ రమేష్, వెంకటేష్, సత్యనారాయణ, పాపమ్మ, ఎస్‌టీవో లక్ష్మీనారాయణ, గ్రామ సస్యమిత్ర సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి

మడకశిర

కార్యాలయం ముట్టడి

తుమకూరు, న్యూస్‌టుడే: జాతీయ వైద్యకీయ ఆయోగాన్ని జారీ చేయరాదని డిమాండు చేస్తూ వైద్యకీయ సంఘం ప్రతినిధులు మంగళవారం కలెక్టరేట్ ముట్టడించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తుమకూరు విభాగం అధ్యక్షుడు డా.సురేష్‌బాబు, డా.శ్రీనాథ్, నేతృత్వంలో జిల్లాధికారికి వినతిపత్రం అందజేశారు. జాతీయ కమీషన్‌ను ఖండిస్తున్నామన్నారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

పరిగి, న్యూస్‌టుడే: పరిగిలోని స్థానిక 90 ఇళ్ల కాలనీలోని ప్రభుత్వ చౌకడిపోలో మంగళవారం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కానుకలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సూర్యనారాయణ తెలిపారు. వైస్ ఎంపీపీ చౌడప్ప, స్థానిక నాయకులు నరసయ్య, కన్నప్ప, నాగభూషణ్ గౌడ్, వేణుగోపాల్, డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వేదిక



సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణయాదవ్

పీ.బ్యాడిగెర(అగళి): ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సోనిబాయి, నాయకుడు రామకృష్ణయాదవ్ పేర్కొన్నారు. పీ.బ్యాడిగెర, హెడీ.హళ్ళి పంచాయతీల్లో సర్పంచులు సావిత్రమ్మ, చలపతి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. తహసీల్దార్ శివశంకర్ మాట్లాడుతూ మండలానికి కొత్తగా 318 మందికి రేషన్‌కార్డులు మంజూరయ్యాయని, ఇంకా కావాల్సిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపీడీవో సోనిబాయి మాట్లాడుతూ నియోజకవర్గంలో 2 వేల పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఎంఈవో గోపాల్ మాట్లాడుతూ విదేశీ విద్యకు ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తుందన్నారు. నాయకుడు రామకృష్ణయాదవ్, బసవరాజు మాట్లాడుతూ పెట్టుబడి రాయితీ, పంట బీమా ద్వారా రైతులకు రూ.17 కోట్లు అందించామన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, వైద్యాధికారి శివానంద, పశువైద్యాధికారి జగదీష్‌బాబు, హౌసింగ్ ఏఈ రమేష్, ఏఈవో అంబ్రీష్‌రెడ్డి, ఏపీఎం ఫిలిప్స్, ఏఎస్‌వో గురుదత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సంతోష్, ఆర్‌ఐ మహబూబ్‌బాషా, సూపరింటెండెంట్ నరసింహమూర్తి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనురాధ, ఏపీవో ఓబుళప్ప, మాజీ ఎంపీపీ అమ్మజక్క, నాయకులు శ్రీనివాస్, హనుమప్ప, రామకృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

చందకచర్ల(మడకశిర గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికే జన్మభూమి మాఊరు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఈరన్న పేర్కొన్నారు. మండల పరిధిలోని చందకచర్ల, గౌడనహళ్లి గ్రామాల్లో మంగళవారం రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ చందకచర్ల, గౌడనహళ్లి తదితర గ్రామాల పరిధిలో సెజ్, పరిశ్రమల స్థాపన కోసం రైతుల నుంచి భూములు సేకరించారన్నారు. ఆర్.అనంతపురంలో పరిశ్రమల స్థాపనలకు ఔత్సాహికులు ముందుకొచ్చారన్నారు. నియోజకవర్గంలోని యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మడకశిర మండలంలో నూతనంగా 812 రేషన్‌కార్డులు మంజూరయ్యాయన్నారు. 24997 మంది లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు అందిస్తామన్నారు. ఉచిత వైద్య శిబిరాలు, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. పలువురు రైతులు రుణమాఫీ కాలేదని విన్నవించగా సమస్యను పరిష్కరించేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ రమామణి, ఎంపీపీ బొజ్జప్ప, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి తహసీల్దార్ ప్రసాద్, విద్యుత్తు ఏఈ చెన్నకేష్ణ, సర్పంచి రాధమ్మ, ఏపీడీ విశ్వనాథ్, ప్రత్యేక అధికారి పెంచులయ్య, తెదేపా జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామాంజినేయులు, నాయకులు ఆంజనేయులు, నరసింహారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెదేపా పట్టణ అధ్యక్షుడు మనోహర్ పేర్కొన్నారు. మంగళవారం నగర పంచాయతీ పరిధిలోని 1, 2 వార్డుల్లో జన్మభూమి మాఊరు నిర్వహించారు. లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లు లబ్ధిదారులకు అందించారు. 1వ వార్డులో ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఈరన్న హాజరై లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు అందించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు పుల్లయ్యచౌదరి, సీనియర్ నాయకులు సుబ్బరాయుడు, కమిషనర్ సంఘం శ్రీనివాసులు, చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షులు హనుమంతేగౌడ్, విశ్రాంత ఎస్సై గణపతి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



హౌట్టెబెట్టలో సామూహిక సీమంతాల్లో పాల్గొన్న జేసీ రమామణి

హౌట్టెబెట్ట(రొళ్ల): గ్రామాల్లో సమస్యలను పరిష్కరిచడంతోపాటు అర్హులకు సంక్షేమ పథకాలు అందే తీరును ఆరా తీయడానికే జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని జాయింట్ కలెక్టర్ రమామణి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని హౌట్టెబెట్ట పంచాయతీలో సర్పంచి లక్ష్మీనరసప్ప ఆధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్వహించుకుంటేనే మహిళల గౌరవం పెరుగుతుందని జేసీ పిలుపునిచ్చారు. ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను నాణ్యతో నిర్మించుకోవాలన్నారు. ఇళ్లు లేని నిరుపేదలు వినతులు అందిస్తే మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. చంద్రన్న బీమా పథకంలో బాగంగా పంచాయతీలోని 63మంది విద్యార్థులకు రూ.75వేల ఉపకార వేతనం మంజూరుపత్రాలను అందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీమంతాల కార్యక్రమానికి హాజరయ్యారు. వైద్య, పశువైద్య శిబిరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాజు, హెచ్‌డీఎస్ ఛైర్మన్ గురుమూర్తి, కో-ఆప్షన్ మంజునాథ్, స్థానిక నాయకులు, అధికారులు ఎంపీడీఓ సరస్వతి, తహసీల్దార్ ఇబ్రహీం, ఎంఈఓ శ్రీధర్, ఎస్సై నాగన్న, ప్రత్యేక అధికారి మల్లికార్జున, గ్రామస్థులు పాల్గొన్నారు.

శంకరగల్లు(గుడిబండ): శంకరగల్లులో జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌మూర్తి, ఎంపీపీ సన్నీరప్ప, ఎంపీడీవో శివయ్య పాల్గొన్నారు. సామాజిక, వ్యక్తిగత సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు. రైతులకు రుణమాఫీ పత్రాలు పంపిణీ చేశారు. వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోహన్‌దాస్, సీడీపీవో ఇందిరాదేవి, ఏఈలు రామకృష్ణ, బాలకృష్ణ, శ్రీనివాస్‌మూర్తి, ఎంఈవో శ్రీధర్, వైద్యాధికారిణి ఉష, పశువైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డిఏపీఎం లక్ష్మినారాయణ, సెరికల్చర్ ఇన్‌స్పెక్టర్ శివాజీరావు, వ్యవసాయాధికారి బాలనాయక్, సర్పంచి భూతక్క, మండల తెదేపా కన్వీనర్ మద్దన కుంటప్ప, నాయకులు పాల్గొన్నారు.



రుణమాఫీ పత్రం అందజేత

అమరాపురం: ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర తెదేపా బీసీ సెల్ కార్యదర్శి నరసింహమూర్తి తెలిపారు. తమ్మడేపల్లి పంచాయితీ గౌడనకుంట ఉన్నత పాఠశాల వద్ద జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అన్నివర్గాల ప్రజలకు అందిస్తామన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్లు, బియ్యం కార్డులు మంజూరయ్యాయని అర్హులకు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, ఎంపీడీఓ రామారావు, తహసీల్దార్ ఓబన్న, మండల తెదేపా అధ్యక్షులు శివరుద్రప్ప, స్థానిక నాయకులు ఉగ్రనరసింహ, కృష్ణమూర్తి, సర్పంచి కరియమ్మ, ఎంపీటీసీలు శారదమ్మ, హేమలత, అన్నిశాఖల ప్రధాన అధికారులు పాల్గొన్నారు.




అమరాపురంలో అధికారులు, ప్రజాప్రతినిధులు

'పార్టీ బలోపేతానికి కృషి చేస్తా'

తుమకూరు, న్యూస్‌టుడే: తుమకూరు జిల్లా జేడీఎస్ మహిళా ఉపాధ్యక్షురాలిగా సత్యావతిసురేశ్ ఎన్నికయ్యారు. ఆ పార్టీ జిల్లాధ్యక్షుడు సి.చెన్నిగప్ప ఆదేశం మేరకు ఎంపిక జరిగింది. పార్టీ బలోపేతానికి అందరిని కలుపుకొని కృషి చేస్తానని ఆమె తెలిపారు.

గ్రామాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకం

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలకు సంక్షేమ పథకాలు అందే బాధ్యతను విద్యార్థులు తీసుకుంటే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రిన్సిపల్ సుబ్బయ్య పేర్కొన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని బేగార్లపల్లిక్రాస్‌లో ఎస్‌వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ గ్రామాల్లో మరుగుదొడ్లు లేని లబ్ధిదారులను గుర్తించి అర్హులైన వారిని ఎంపిక చేయడానికి కళాశాల నుంచి విద్యార్థులను నియమించి సర్వే చేయిస్తామన్నారు. విద్యార్థులు రోజువారీ సర్వే నివేదికను ఎప్పటికప్పుడు జన్మభూమి కార్యక్రమంలో అధికారులకు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరళి, ప్రతాప్, జగన్నాథ్, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ గంగాధర్, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సుబ్బయ్య

ఏపీటీఎఫ్ దైనందిని ఆవిష్కరణ

మడకశిర, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ నూతన సంవత్సర కాలమాని, దైనందినిని మంగళవారం ఎమ్మెల్యే ఈరన్న, ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆవిష్కరించారు. పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, అధ్యక్షులు జయరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గవ్వల రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి.వి.చలపతి, పి.నరసింహులు, ఫణిభూషణ్, ఉపాధ్యాయులు గోవిందప్ప, తిమ్మారెడ్డి, జయరాం, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు. సీపీఎస్ రద్దుకు కృషిచేయాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను కోరారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నాయకులు

మెరుగైన సేవలు అందించండి

అమరాపురం, న్యూస్‌టుడే: మీసేవా కేంద్రాల్లో ప్రజలకు, రైతులకు మెరుగైన సేవలు అందించాలని తహసీల్దార్ ఓబన్న కోరారు. మంగళవారం సాయంత్రం అమరాపురం మీసేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. వివిధ గ్రామాల వచ్చే రైతులకు సకాలంలో పనులు జరిగేలా చూడాలని, రుసుముల జాబితాను అందుబాటులో ఉంచాలని తహసీల్దార్ కోరారు. ఆయన వెంట వీఆర్ఓ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని సాధించాలి

మద్దనకుంట(గుడిబండ): ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని సాధించాలని హర్ష్ స్వచ్ఛందసంస్థ అధ్యక్షుడు డాక్టర్ రాజు సూచించారు. ఆయన మండలంలోని మద్దనకుంట, కేకేపాళ్యం ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టుదల, శ్రమ, కృషితో ఉన్నత స్థానాలు చేరుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజారమేష్‌రెడ్డి, మహేష్‌కుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బిందుసేద్యంతో సాగు.. బాగు



వక్క తోటలో అమర్చిన బిందుసేద్యం పరికరాలు

అమరాపురం, న్యూస్‌టుడే: మండలంలో ఆర్డీటీ సంస్థ రైతులకు రాయితీతో బిందుసేద్యం పరికరాలు అందించడంతో వాణిజ్య పంటలైన వక్క, తమలపాకు తోటలు కళకళలాడుతున్నాయి. మూడేళ్ల క్రితం మండల పరిధిలోని తమ్మడేపల్లి పంచాయతీలో 248 ఎకరాల్లో కొత్తగా వక్క, తమలపాకు తోటలు సాగుచేసే 180 మంది రైతులకు బిందు సేద్యం పరికరాలు అందించారు. ప్రస్తుతం హలుకూరు ఉదుగూరు గ్రామాల్లో 20 మంది రైతులకు 40ఎకరాల్లో వక్క, తమలపాకు తోటలు, కూరగాయల సాగుకు అందిస్తున్నారు. ఈ పరికరాలు లేకపోతే గత వేసవిలో సాగుచేసిన పంటలు ఎండిపోయేవని ఆర్డీటీ సహకారంతో తక్కువ నీటితో తోటల్ని కాపాడుకున్నట్లు రైతులు తెలిపారు. ఆర్డీటీ విద్య, ఆరోగ్యంతో పాటు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని సంస్థ ఏటీఎల్ రామాంజనేయులు తెలిపారు. రాయితీతో అందిస్తున్న పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్టీఓ వీరావారి తెలిపారు. ఎకరాకు బిందుసేద్యం పరికరాలు అమర్చడానికి రూ.28వేలు అవుతుందని రైతులు రూ.7వేలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. బిందుసేద్యం అమర్చుకున్న రైతులు మంచి దిగుబడి సాధిస్తున్నారు.



సాగవుతున్న తమలపాకు తోట

తక్కువనీటితో...



ఆర్డీటీ సంస్థ పేద రైతులకు రాయితీతో అందజేసిన బిందుసేద్యం పరికరాలు బాగా పనిచేస్తున్నాయి. తక్కువ నీటితో వక్క, తమలపాకు తోటల్ని కాపాడుకున్నాను. నెలనెలా తమలపాకు ద్వారా రూ.15 వేల నుంచి రూ.20వేల వరకు ఆదాయం వస్తోంది. మరింత మందికి రాయితీ పరికరాలు అందించాలి.

- సిద్దేశ్వర, రైతు, నాగోనపల్లి

తోట కాపాడుకున్నా



గత ఏడాది వేసవిలో బోర్లలో నీటిమట్టం తగ్గింది. ఉన్న నీటితోనే ఆర్డీటీ ఇచ్చిన బిందుసేద్యం పరికరాల ద్వారా రెండు ఎకరాల్లో వక్కపంట ఎండకుండా కాపాడుకున్నాను. ప్రస్తుతం వక్కతోటతో మంచి ఆదాయం వస్తోంది.

- చంద్రప్ప, రైతు, తమ్మడేపల్లి

హలో ఈనాడు

అమరాపురం 8008573024

ఉదయం 11 నుంచి 12 గంటల వరకు



బసవనపల్లి సుజల కేంద్రం సమీపంలో నిలిచిన వృథానీరు

● **సమస్య:** బసవనపల్లి సుజలకేంద్రం నుంచి వృథాగా వచ్చే నీరు గుంతలో నిలిచి దోమలు ఎక్కువవుతున్నాయి. స్థానిక పంచాయతీ అధికారులు స్పందించి నీరు నిల్వ కుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

- తిప్పేస్వామి, బసవనపల్లి

సమాధానం: సుజలకేంద్రం పక్కన నిలిచిన వృథా నీరు నిల్వ ఉండకుండా ఏర్పాట్లు చేస్తాం.

- శివలింగమ్మ, సర్పంచి, బసవనపల్లి

● **సమస్య:** ఆలదపల్లి నుంచి కర్ణాటకలోని మద్దెవు గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారింది. కర్ణాటకకు వెళ్లేవారు, రైతులు ఇబ్బంది పడుతున్నారు. తారు రోడ్డుగా మార్చాలి.

- ఈరన్న, ఆలదపల్లి

సమాధానం: మద్దెవు రోడ్డును కంకర రహదారిగా మార్చడానికి పంచాయతీ అధికారులకు ప్రతిపాదనలు పంపాం. నీరు-చెట్టు పథకంలో నిధులు మంజూరు చేయించి రోడ్డులో గుంతలు పూడ్చివేయిస్తాం.

- రత్నమ్మ, జడ్పీటీసీ, అమరాపురం

● **సమస్య:** హేమావతి నుంచి తంబాలహట్టికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగాయి. ఎద్దులబండ్లు, ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది. కంపచెట్లు తొలగించాలి.

- చిత్తప్ప, తంబాలహట్టి

సమాధానం: తంబాలహట్టికి రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను ఉపాధి కూలీలతో తొలగిస్తాం.

- రామారావు, ఎంపీడీఓ, అమరాపురం

● **సమస్య:** విరుపసముద్రం గ్రామం నుంచి నడలుడు వరకు ఉన్న మార్గం గుంతలమయమైంది. ఇరువైపులా రైతులు కంచెను వేసుకోవడంతో ఎద్దులబళ్లు వెళ్లడానికి వీలవటంలేదు. మరమ్మతులు చేయించాలి.

- తిమ్మేగౌడ్, విరుపసముద్రం

సమాధానం: విరుపసముద్రం నడలుడు గ్రామాల మధ్య ఉన్న రోడ్డు కొత్తగా నిర్మించేందుకు మండల పరిషత్‌కు ప్రతిపాదనలు పంపించాము. నిధులు మంజూరవగా రోడ్డు బాగుచేయిస్తాం.

- రాధమ్మ, సర్పంచి, వలస



కేకు కోస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

మెగాఫ్యాన్స్ అసోసియేషన్ ప్రారంభం

మందలపల్లి(గుడిబండ), న్యూస్‌టుడే: మండలంలోని మందలపల్లిలో మెగాఫ్యాన్స్ అసోసియేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలోని తరగతి గదుల గోడలపై అక్షర మాలలు, అంకెలు, ఒత్తులు, వారాలు, ఖండాలు, సముద్రాలు, తెలుగు నెలలు, ఆంగ్ల నెలలు, వివిధ చిహ్నాలు రాయించారు. కేక్ కోసి పంచిపెట్టారు. అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ప్రతి నెలా సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వెంకటేశు, శివానంద్, రాయుడు, వసంత్, తిప్పేస్వామి, చంద్ర, సిద్ధు, చారి తదితరులు పాల్గొన్నారు.



రాజీనామాపత్రాన్ని అందిస్తున్న రత్నమ్మ తదితరులు

వైస్ ఎంపీపీ రాజీనామా

రొళ్ల, న్యూస్‌టుడే: రొళ్ల మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు రత్నమ్మ తన పదవికి రాజీనామా చేశారు. మంగళవారం ఆమె పార్టీ జిల్లా కార్యదర్శి రవిభూషణ్‌తో కలిసి అనంతపురంలోని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సూర్యనారాయణకు రాజీనామా పత్రాన్ని అందించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు రాజీనామా చేసినట్లు తెలిపారు. ఆమె వెంట తెదేపా నాయకుడు నరసింహప్ప ఉన్నారు.

వైభవంగా బ్రహ్మరథోత్సవం

గౌరిబిదనూరు, న్యూస్‌టుడే: తాలూకాలోని అలకాపురలో వెలిసిన చెన్నసోమేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఏటా పుష్యమాస పౌర్ణమి రోజున బ్రహ్మరథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి ఉత్సవమూర్తిని రథంలో ప్రతిష్ఠించారు. రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి ఎన్.హెచ్.శివశంకరరెడ్డి రథానికి పూజలు చేసి రథాన్ని లాగారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి రథానికి పండ్లు విసిరి మొక్కులు తీర్చుకున్నారు. తాలూకా విశ్వకర్మ, ఆర్యవైశ్య తదితర సంఘాలు భక్తులకు అన్నదానం చేశాయి.

రాగి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

తుమకూరు, న్యూస్‌టుడే: రాగి పంటను రైతుల నుంచి కొనుగోలు చేయడానికి జిల్లాలో 7 కేంద్రాలను ప్రారంభించనున్నట్లు జిల్లాధికారి కె.పి.మోహన్‌రాజ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లాస్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈసారి రాగి పంట అధికంగా దిగుబడి రావడంతో రైతుకు గిట్టుబాటుధరను కల్పించేదుకు ప్రభుత్వం రూ.2300 క్వింటాల్ రాగి కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. ఈనెల 10 నుంచి రైతులు కొనుగోళ్ల కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలో దీని కోసం టాస్క్‌ఫోర్స్ సమితిని రూపొందించినట్లు తెలిపారు. ప్రతి రైతు నుంచి 75 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. తుమకూరు, కుణిగల్, గుబ్బి, తిపటూరు, తుర్వేకెరె తాలూకా కేంద్రాల్లోని ఎ.పి.ఎం.సి మార్కెటింగ్ యార్డుల్లో కొనుగోళ్ల కేంద్రం ప్రారంభిస్తున్నట్లు వివరించారు. జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి మాంటేస్వామి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులు ఆధార్‌కార్డు నెంబరు తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు.



విడుదల చేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

ఏపీటీఎఫ్ కాలమానిని విడుదల

అమరాపురం, న్యూస్‌టుడే: అమరాపురం ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు కాలమానిని విడుదల చేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రమేష్, కృష్ణారెడ్డి, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గంగపూజ

అమరాపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని హలుకూరు బనశంకరిదేవి ఆలయంలో అమ్మవారి జయంతి మంగళవారం ఘనంగా జరిగింది. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని మేళ, తాళాలతో గ్రామ సమీపంలోని వంకవద్దకు తీసుకెళ్లి గంగపూజ చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేకపూజలు జరిగాయి. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు కాంతరాజు, నీలకంఠ తదితరులు అన్నదానం చేశారు.



బనశంకరి దేవిని గంగపూజకు తీసుకెళ్తున్న భక్తులు

ఘనంగా సత్యమ్మ ఉత్సవం

జమ్మానిపల్లి(మడకశిర గ్రామీణం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని జమ్మానిపల్లి గ్రామంలో మంగళవారం సత్యమ్మ దేవి ఉత్సవం వైభవంగా జరిగింది. 48 రోజుల కిందట విగ్రహాన్ని ప్రతిష్ఠించడంతో మండలపూజ నిర్వహించారు. అమ్మవారిని రంగురంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో హోమాలు జరిగాయి. అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహించి మహిళలు హారతులు సమర్పించారు. ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఈరన్న హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.



జమ్మానిపల్లిలో సత్యమ్మ దేవిని ఊరేగిస్తున్న గ్రామస్థులు

పెనుకొండ

ఉపాధ్యాయుడికి సన్మానం

చిలమత్తూరు: ఉపాధ్యాయుడు రాయపాటి శివ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీశారని ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉర్దూ పాఠశాలలో శివను సన్మానించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో సృజనాత్మకతకు పదును పెడుతూ ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో హఫీజ్‌ఖాన్, మహమ్మద్ దౌల, సలిమాబీ, వ్యాయామ ఉపాధ్యాయుడు రామ్మూర్తినాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

పరిగి, న్యూస్‌టుడే: పరిగిలోని స్థానిక 90 ఇళ్ల కాలనీలోని ప్రభుత్వ చౌక డిపోలో మంగళవారం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కానుకలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సూర్యనారాయణ తెలిపారు. వైస్ ఎంపీపీ చౌడప్ప, స్థానిక నాయకులు నరసయ్య, కన్నప్ప, నాగభూషణ్ గౌడ్, వేణుగోపాల్, డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కియా ఉద్యోగాల్లో స్థానికులకే ప్రాధాన్యం



గుట్టూరులో మాట్లాడుతున్న కలెక్టర్

గుట్టూరు(పెనుకొండ పట్టణం), న్యూస్‌టుడే: పెనుకొండ పరిధిలో కియా పరిశ్రమ రాకతో పారిశ్రామిక అభివృద్ధి ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ వీరపాండియన్ పేర్కొన్నారు. ఉద్యోగాల్లో స్థానిక యువతకు తొలి ప్రాధాన్యత ఉంటుందన్నారు. కియా పరిశ్రమలో మహిళలకు అవకాశం కల్పిస్తామన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమం మంగళవారం గుట్టూరు, మునిమడుగు గ్రామాల్లో నిర్వహించారు. ఎంపీడీవో, తహసీల్దార్‌లు రెండు జట్లుగా కార్యక్రమాన్ని చేపట్టారు. గుట్టూరులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వీరపాండియన్, పెనుకొండ ఎమ్మెల్యే బి.కె.పార్థసారధి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐదో విడత జన్మభూమిలో మొత్తం 9,861రేషన్‌కార్డులు, 34,300 పింఛన్లు, 1.14లక్షల ఉపకారవేతనాలు, 402 చంద్రన్నబీమా క్లెయిములు అందిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతిని ప్రారంభించారు. అయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తాగునీరందించాలనే లక్ష్యంతో రూ.260కోట్లు నిధులు మంజూరయ్యాయని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ప్రతిగ్రామంలో ఎన్టీఆర్ శుద్ధజల కేంద్రం ఏర్పాటుచేసి తాగునీరందిస్తామన్నారు. గుట్టూరు ఇందిరమ్మ కాలనీలో తాగునీటి సమస్యపై కాలనీవాసి అంజినమ్మ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన సర్పంచితో మాట్లాడి 15 రోజుల్లో నీటి సరఫరా చేయిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రామమూర్తి, తహసీల్దార్ హసీనా సుల్తానా, డిప్యూటీ డీఎంహెచ్ఓ వెంకటేశ్వరరావు, అన్ని శాఖల మండలాధికారులు, జడ్పీటీసీ సభ్యుడు నారాయణస్వామి, తెదేపా నాయకులు కేశవయ్య, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమానికి కృషి

గుడిపల్లి, నాగినాయనిచెరువు (సోమందేపల్లి): పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని జడ్పీటీసీ సభ్యుడు వెంకటరమణ, తహసీల్దార్ రామాంజనేయరెడ్డి, ఎంపీడీవో నాగన్న పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గుడిపల్లి, నాగినాయనిచెరువు గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను గ్రామ సర్పంచులు వెంకటరత్నం, అశ్వర్థప్ప అధ్యక్షతన ప్రత్యేకాధికారి కృష్ణానాయక్‌తో కలసి తహసీల్దార్, ఎంపీడీవోలు రెండు అధికారుల బృందాలు నిర్వహించారు. ప్రధానమంత్రి చంద్రన్నబీమా కింద 9 నుంచి ఇంటర్ వరకు చదువుతున్న 100 మంది విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు పత్రాలను, పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఉపకార వేతనాల పత్రాలను అందజేస్తున్న అధికారులు

క్వారీ పనులపై ప్రజల నిరసన

పాపిరెడ్డిపల్లి వద్ద జరుగుతున్న క్వారీ పనులపై నాగినాయని చెరువుతండా ప్రజలు, కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బీలానాయక్, అంజినాయక్ నిరసన వ్యక్తం చేశారు. తహసీల్దార్ రామాంజనేయరెడ్డికి వినతి పత్రం అందజేసి, జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు చెప్పి వెళ్లిపోయారు. విషయం తెలుసుకొన్న జడ్పీటీసీ సభ్యుడు వెంకటరమణ, జన్మభూమి కమిటీ మండల సభ్యులు నాగినాయనిచెరువు గ్రామసభ వద్దకు చేరుకొని వారితో చర్చించి కార్యక్రమంలో పాల్గొనేలా చేశారు. గుట్టూరులో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బీకే పార్థసారథి ద్వారా సమస్య తీవ్రతను కలెక్టర్ వీరపాండియన్ దృష్టికి జన్మభూమి కమిటీ సభ్యులు తీసుకెళ్లారు.



వానవోలు గ్రామసభలో మాట్లాడుతున్న గోరంట్ల ఎంపీపీ

జన్మభూమిలో అధికారుల నిలదీత

గోరంట్ల, న్యూస్‌టుడే: అర్హులకు సంక్షేమ ఫలాలు అందించని పథకాలు ఎందుకని గంగంపల్లి జన్మభూమి గ్రామసభలో కొండ్రెడ్డిపల్లి గ్రామస్థులు అధికారులను నిలదీశారు. మండలంలోని గంగంపల్లి, వానవోలు పంచాయతీల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీపీ విద్యాధరణి, ఎంపీటీసీ సభ్యురాలు ఇందిరమ్మ హాజరయ్యారు. పంచాయతీల సర్పంచులు గంగులమ్మ, శ్రీరంగమ్మల అధ్యక్షతన గ్రామ సభలు ఏర్పాటు చేశారు. గంగంపల్లిలో జరిగిన గ్రామసభలో కొండ్రెడ్డిపల్లి గ్రామస్థులు అధికారులకు సమస్యలను వివరించి నిలదీశారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, ఎన్టీఆర్ ఇళ్లు అర్హులకు దక్కడం లేదని ఆరోపించారు. స్థానిక ఎస్‌వీబీఎస్ కళాశాలలో జన్మభూమి కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రిన్సిపల్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు.

ఆరోగ్యమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలి

రొద్దం, న్యూస్‌టుడే: పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలనే ప్రధాన లక్ష్యంతో వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రభుత్వం విరివిగా మంజూరు చేసిందని జాయింట్ కలెక్టర్ రమామణి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నల్లూరు, చోళేమర్రి గ్రామపంచాయతీల్లో ఐదో విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమం జరిగింది. నల్లూరులో జరిగిన కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్, పెనుకొండ ఎమ్మెల్యే బీకే పార్థసారథి హాజరయ్యారు. సర్పంచి భారతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీలకు మంజూరు చేసిన మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల కంటే రొద్దం మండలానికి సంక్షేమ పథకాలు ఎక్కువగా అమలు చేసి అభివృద్ధి పరిచామన్నారు. ఎమ్మెల్యే, జేసీ మహిళలకు గృహాల మంజూరు పత్రాలను, విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేశారు. చోళేమర్రి గ్రామంలో జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, జడ్పీటీసీ సభ్యుడు చిన్నప్పయ్య, మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెంకటరామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు నారాయణ, రొద్దం సర్పంచి అశ్వర్థనారాయణ, తెదేపా మండల కన్వీనర్ చంద్రమౌళి, నాయకులు పాల్గొన్నారు.



మరుగుదొడ్డి నిర్మాణానికి సిమెంట్ దిమ్మెను వేస్తున్న ఎమ్మెల్యే

కార్యక్రమంలో మార్పులు

వైజంక్షన్(సోమందేపల్లి),న్యూస్‌టుడే: మండలంలో నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఏడో తేదీ నుంచి స్వల్ప మార్పులు చేపట్టినట్లు ప్రత్యేకాధికారి కృష్ణానాయక్, ఎంపీడీవో నాగన్న, తహసీల్దార్ రామాంజనేయరెడ్డి తెలిపారు. ఏడో తేదీన ఉదయం ఏడు గంటలకు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, సోమందేపల్లిలోని అన్ని పాఠశాలలకు చెందిన 9,10 తరగతుల విద్యార్థులతో '5కే రన్'ను స్థానిక జడ్పీ పాఠశాల నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేరోజు ఉదయం 10గంటల తర్వాత బ్రహ్మసముద్రం, మండ్లి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 8, 9, 10, 11వ తేదీల్లో చల్లాపల్లి, మాగేచెరువు, పందిపర్తి, చివరగా సోమందేపల్లిలో అధికారులు గ్రామసభలను నిర్వహిస్తారన్నారు.

పారిశుద్ధ్యం అధ్వానం

రొద్దం: రొద్దం పంచాయతీలోని చిన్నకోపడిపల్లి గ్రామంలో కాలువులు సక్రమంగా లేక రహదారిపై మురుగు నిల్వ ఉంటోంది. పారిశుద్ధ్యం అధ్వానంగా మారి దుర్గంధం వెదజల్లుతోంది. సమీప ఇళ్లవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చోళేమర్రికి వేళ్లే రహదారికి ఇరువైపులా కాలువలు లేక అపరిశుభ్రంగా మారింది. అదే రోడ్డులో ఇటీవల పంచాయతీ అధికారులు, పాలకులు మురుగు వెళ్లడానికి బండలతో చిన్నపాటి కల్వర్టు నిర్మించారు. దీనిపై నుంచి లారీ వెళ్లడంతో ధ్వంసమైంది. దీంతో రహదారిలో మురుగు నిల్వతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. కల్వర్టును బాగు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై సర్పంచి అశ్వర్థనారాయణ మాట్లాడుతూ పగిలిన కల్వర్టు విషయం తన దృష్టికి రాలేదని, వెంటనే నిర్మాణం చేపట్టి నిల్వ ఉన్న మురుగు తొలగింపునకు చర్యలు తీసుకొంటామని పేర్కొన్నారు.



కల్వర్టు ధ్వంసమవడంతో నిలిచిన మురుగు

హత్య కేసుపై పోలీసుల ముమ్మర దర్యాప్తు

వైజంక్షన్(సోమందేపల్లి),న్యూస్‌టుడే: మండలంలోని రేణుకానగర్ గ్రామ పంట పొలాల్లో చోటుచేసుకొన్న యువ రైతు నరసింహమూర్తి హత్య కేసు దర్యాప్తును సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎస్సై ప్రసాద్, ఏఎస్సై తిరుపాల్‌నాయక్ ముమ్మరంగా చేపడుతున్నారు. సోమవారం తెల్లవారుజామున రేణుకానగర్‌కు చెందిన రైతు నరసింహమూర్తి తన వేరుసెనగ పంట పొలంలోనే దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తన కుమారుడిపై కక్ష్య పెంచుకొని హత్య చేశారని మృతుడి తల్లి సాకమ్మ,కుటుంబ సభ్యులు ఘటనా స్థలంలో విలపిస్తూ చెప్పారు. ఈ నేపథ్యంలో కేసులో మొదట నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి మద్యంతో విందు చేసుకొన్న స్థానికుడితో పాటు గుడ్డంనాగేపల్లికి చెందిన ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించారు. అంతనరం వారిని సొంత పూచీకత్తుపై వదిలినట్లు సమాచారం. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో డాగ్ స్క్వాడ్ బృందాన్ని రప్పించారు. దీంతో ఆ బృందం ఘటనా స్థలంలోను, రేణుకానగర్ గ్రామంలోను కలియతిరిగి చివరకు గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని గుర్తించడంతో అతన్ని అదుపులోకి తీసుకొన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ విషయంపై ఎస్సైను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా హత్య కేసును సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దర్యాప్తు జరుగుతోందని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని చెప్పారు.

పెనుకొండ

నేడు అభివృద్ధి పనులకు భూమి పూజ

రొద్దం, న్యూస్‌టుడే: పెనుకొండ ఎమ్మెల్యే బీకే పార్థసారథి ఆధ్వర్యంలో బుధవారం పలు సీసీ రహదారులకు భూమి పూజ కార్యక్రమం జరుగుతుందని పంచాయతీ తెదేపా కన్వీనర్ వీరాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై రొద్దం గ్రామ పంచాయతీలో మొత్తం రూ.1.25 కోట్లతో చేపట్టే సీసీ రహదారుల పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు.

విద్యార్థినులకు కరాటే శిక్షణ

చోళసముద్రం(లేపాక్షి), న్యూస్‌టుడే: మహిళల ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని చోళసముద్రం ఉన్నత పాఠశాలలో 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థినులకు మంగళవారం ఆర్ఎంఎస్ఏ ఆధ్వర్యంలో మార్షల్‌ఆర్ట్స్‌లో శిక్షణ ఇచ్చారు. మహిళలు తమనుతాము రక్షించుకునేందుకు కరాటే ఉపయోగపడుతుందని తెలిపారు. వారంలో రెండురోజులు శిక్షణను ఇవ్వనున్నట్లు కరాటే మాస్టర్ ఫైరోజ్ తెలిపారు. కార్యక్రమంలో పీడీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. నెరవేరని లక్ష్యం



కురుబవాండ్లపల్లి వద్ద వృథాగా మారిన తొట్టె

పెనుకొండ పట్టణం, న్యూస్‌టుడే: కరవుసీమలో రైతులకు అండగా నిలుస్తున్న పాడి, పశువుల దాహార్తిని తీర్చే లక్ష్యంతో ప్రభుత్వం మండలంలోని అన్ని గ్రామాల్లో రూ.25 వేలు వెచ్చించి ఏడు వేల లీటర్ల నీటినిల్వ సామర్థ్యంతో 18 పశువుల నీటి తొట్లెలను నిర్మించింది. గ్రామపంచాయతీ

అలంకారంగా నీటితొట్టెలు

నుంచి తొట్లెలకు నీటి సౌకర్యం కల్పించాల్సి ఉంది. వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి ఎక్కువ అవటంతో ట్యాంకర్ల సాయంతో తొట్లెలను నీటితో నింపేలా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం పెనుకొండ మండలంలోని అమ్మవారిపల్లి, కొండంపల్లి, కురుబవాండ్లపల్లి, చిన్నపరెడ్డిపల్లి గ్రామాల్లో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. ఏడాదిగా గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆయా గ్రామాల్లో ట్యాంకరుతో తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఆరు నెలలుగా గ్రామాల్లోని పశువులనీటి తొట్లెలకు నీటి సరఫరా నిలిపివేశారు. దీంతో అవి అలంకార ప్రాయంగా మారాయి.

పాడిని అమ్ముకుంటున్న రైతులు

కొండంపల్లి గ్రామంలో 400పైగా ఆవులు, గేదెలున్నాయి. నాలుగు పశువుల నీటి తొట్లెలను నిర్మించారు. పశువులకు తాగునీటి సౌకర్యంలేకనే ప్రజలు పాడి పశువులను అమ్ము



కొండంపల్లిలో నీళ్లులేక నిరుపయోగం

కొంటున్నారు. గతంలో ఈ గ్రామంలోనే మూడు డెయిరీలుండేవి. ప్రస్తుతం పశువులు తగ్గిపోవటంతో ఓ డెయిరీ మూతపడింది. అధికారులు స్పందించి గ్రామాల్లో అలంకారప్రాయంగా ఉన్న తొట్లెలను నీటితో నింపాలని పాడిరైతులు కోరుతున్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇద్దరికి గాయాలు

గోరంట్ల, న్యూస్‌టుడే: మండలంలోని రెడ్డిచెరువుకట్ట సమీపంలో మంగళవారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు పరస్పరం ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులు మల్లెలకు చెందిన రామచంద్ర, తాటిమాకులపల్లికి చెందిన శ్రీనివాసులుగా గుర్తించారు. వీరిని 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చి ప్రథమ చికిత్స అందించారు. ఇద్దరికి తలలకు బలమైన గాయాలు కావడంతో మెరుగైన చికిత్సలకోసం బెంగళూరు వెళ్లాలని వైద్య సిబ్బంది సూచించారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న కురుబ సంఘం నాయకులు

కాలమానిని ఆవిష్కరణ

పెనుకొండ: పెనుకొండ ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఉన్న పెట్రోల్‌బంకు వద్ద మంగళవారం కనకదాసు విద్యా, ఉపాధ్యాయ సేవా సంఘం 2018 సంవత్సర కాలమానిని కురుబసంఘం నాయకులు విడుదల చేశారు. కొత్త సంవత్సరంలో ప్రతిఒక్కరికి శుభాలు కలగాలని తెలిపారు. సోమందేపల్లి జడ్పీటీసీ సభ్యుడు వెంకటరమణ, కురుబ సంఘం నాయకులు సవిత, రామాంజనేయులు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సే లక్ష్యం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతూ పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు యువర్స్ ఫౌండేషన్ కార్యవర్గ సంస్థాపన అధికారి బీవీ సుబ్బారావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తేరు బజారులోని శ్రీ వాసవీ ఆర్యవైశ్య కొత్త సత్రంలో తృతీయ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నూతన కార్యవర్గ అధ్యక్షుడు బీఆర్ రంగనాథం, కార్యదర్శి శీలా నాగేంద్ర, కోశాధికారి వాసుదేవుడు, పీఆర్వో కోటేశ్వరావుచే ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్యులు జాగర్లపూడి శ్యామసుందరశాస్త్రి హాజరయ్యారు. నూతన అధ్యక్షుడు బీఆర్ రంగనాథం మాట్లాడుతూ పాలక వర్గం, సభ్యులతో కలిసి సమాజ అభివృద్ధి కోసం యువర్స్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యస్ చాంద్‌బాషా, వ్యవస్థాపక అధ్యక్షుడు పోలా ప్రభాకర్, రంగం ఆదినారాయణ, శ్రీనివాసులు, అన్నమయ్య సేవా సంఘం, విభిన్న ప్రతిభావంతుల సంఘం, ఆదర్శ సేవా సంఘం, విశ్వదీప సేవా సంఘ సభ్యులు, పలు కళాశాల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ



విజేతలతో ప్రిన్సిపల్

టేకులోడు(క్రాస్)(చిలమత్తూరు), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి పోటీల్లో గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ మాలతి పేర్కొన్నారు. మండల పరిధిలోని టేకులోడుక్రాస్‌లో మంగళవారం ప్రిన్సిపల్, ఉపాధ్యాయబృందం సమావేశం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ డిసెంబర్ 27 నుంచి 29 వరకు జరిగిన రాష్ట్రస్థాయి క్రీడల్లో విద్యార్థినులు ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. సుచిత్ర(6వ తరగతి) 100, 200 మీటర్ల పరుగుపందెం, మానస(10వ తరగతి) 400 మీటర్ల పరుగుపందెం, ఇందు(8వ తరగతి) 800, 1500 మీటర్ల పరుగుపందెం, సంగీత(9వ తరగతి) లాంగ్‌జంప్‌లో, సుచిత్ర ట్రిపుల్‌జంప్‌లో, హైమావతి(10వ తరగతి) జావెలిన్‌త్రోలో విజేతలుగా నిలిచారన్నారు. స్వాతి(10వ తరగతి) చదరంగం పోటీలో ద్వితీయస్థానంలో నిలిచిందన్నారు. పీఈటీ గీతను అభినందించారు. విద్యార్థినులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జయసింహానాయుడు, ఉపాధ్యాయులు రవికుమార్, ప్రసాద్, సత్యనారాయణమూర్తి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యకు చేయూతనందించాలి

ధర్మవరం పట్టణం: పేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూతనందించాలని కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ ఎల్.ఎస్.ఎన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బ్యాంకు సిబ్బంది పేద విద్యార్థులకు విరాళాన్ని అందించేదుకు ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ మల్లికార్జునకు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆర్డీటీ ఆర్డీ మల్లికార్జున మాట్లాడుతూ గోల్డ్‌స్మిత్ నాగరాజు రూ.2,400 అందించారని తెలిపారు. కార్యక్రమంలో ఏటీఎల్ కృష్ణయ్య, నాగసముద్రం కెనరా బ్యాంకు మేనేజర్ శ్రీనాథ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

పెనుకొండ, న్యూస్‌టుడే: పెనుకొండలోని ఆర్టీసీ డిపో ఎదుట రహదారిపై, అమ్మవారిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై మంగళవారం ఎస్ఐ జనార్దన్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. రోడ్డుపై వెళ్లే వాహనాలను, ద్విచక్ర వాహనాలను నిలిపి రికార్డులను, చోదకుల లైసెన్సులను పరిశీలించారు. అవి సక్రమంగా లేని వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు రహదారి నిబంధనలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహన చోదకులు శిరస్త్రాణం, వాహనదారులు సీటుబెల్టును తప్పక ఉపయోగించాలని పేర్కొన్నారు. అనంతరం పలు అంశాలపై వారికి అవగాహన కల్పించారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ జనార్దన్, పోలీసులు

విద్యార్థులకు భగవద్గీత పోటీలు

ధర్మవరం సాంస్కృతికం: స్వామి వివేకానంద జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని వివేకానంద యోగా కేంద్రం పలు రకాల పోటీలు నిర్వహిస్తోందని ధర్మవరం శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహులు, యోగా శిక్షకుడు రాఘవేంద్ర తెలిపారు. రెండో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు భగవద్గీత, వివేకానందుని జీవిత చరిత్ర గురించి వ్యాసరచన, యోగాసన పోటీలు ఉంటాయన్నారు. పాల్గొన్న ప్రతి చిన్నారికి ప్రశంస పత్రం, జ్ఞాపికలు ఇస్తామన్నారు. అనంతపురం అశోక్‌నగర్‌లోని స్వామి వివేకానంద పార్కులో ఈనెల 12న ఉదయం ఎనిమిది గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. వివరాలకు ఫోన్‌నం: 93965 70362, 86863 66111కు సంప్రదించాలన్నారు.

నేటి నుంచి పౌష్టికాహార వంటల ప్రదర్శన

సోమందేపల్లి: జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని మండలంలోని మొత్తం 71 అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు పలు రకాల పౌష్టికాహార వంటలు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో ప్రదర్శనను అన్ని గ్రామ పంచాయతీల్లో బుధవారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ పర్యవేక్షకులు శుభారాణి తెలిపారు. జన్మభూమి కార్యక్రమాలు ముగిసిన గ్రామ పంచాయతీల్లోనూ తప్పనిసరిగా 11వరకు ప్రదర్శనను కార్యకర్తలు నిర్వహించి గర్భిణులు, బాలింతలు, యువతులకు పౌష్టికాహార వంటల గురించి అవగాహన కల్పించాలని చెప్పారు. ఉన్నతాధికారులు, ఐసీడీఎస్ పీడీ, అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తారని చెప్పారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం సోమందేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె కార్యదర్శి అంజనప్ప, జన్మభూమి సభ్యులతో కలసి కార్యకర్తలతో పౌష్టికాహార వంటల ప్రదర్శనను ఏర్పాటు చేయించాక, వాటిని పరిశీలించారు.



కార్యక్రమంలో పాల్గొన్న కార్యదర్శి, జన్మభూమి కమిటీ సభ్యులు, కార్యకర్తలు

నిత్యావసర వస్తువుల కిలో ధరలు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: బియ్యం: హంస-25, సన్నరకం బియ్యం- 40 నుంచి 60 వరకూ, కందిబేడలు-65, శనగబేడలు- 75, పామాయిల్- 70, చింతపండు- 200, పెసరబ్యాళ్లు-80, ఎండు మిరప- 90, కొబ్బరి- 160, గోధుమపిండి- 28, శనగపిండి- 90, చక్కెర- 40, బెల్లం- 50, రాగులు- 34, జొన్నలు- 20, సద్దలు- 20, ఉలవలు- 60, కొర్రలు- 40.

చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ

బుక్కపట్నం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్నారని ఎంపీపీ చింతకాయల రవి, సర్పంచి యశోద తెలిపారు. బుక్కపట్నంలో మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక



ఓడీసీ: మాట్లాడుతున్న ఎంపీపీ ఇస్మాయిల్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను ప్రజల చెంతకే వెళ్లి, పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి మాఊరు కార్యక్రమం చేపట్టిందని, ప్రజాప్రతినిధులు, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ ఛీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని సాయినగర్, పెద్దబజార్‌లో మాజీఛైర్మన్ పీసీగంగన్న, కౌన్సిలర్ ఓబిలేసు అధ్యక్షతన జన్మభూమి సభలు జరిగాయి. పట్టణంలో శాశ్వత తాగు నీటి సమస్య పరిష్కారానికి రూ.42 కోట్లతో తాగునీటి ట్యాంకులు, పైపులైన్ల ఏర్పాటు పనులు ఫిబ్రవరి నుంచి ప్రారంభమవుతాయన్నారు. సాయినగర్ భూగర్భ మురుగునీరు బయటకు వెళ్లేందుకు వెంటనే తగు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. నగర పంచాయతీలోని నిరుపేదలు సంక్రాంతి నుంచి అందరికి ఇళ్లు పథకం కింద 1503 మంది నిర్మించుకోవచ్చునని, 1247 మందికి ఏపీటిట్కో



పుట్టపర్తి: ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న చీఫ్‌విప్ పల్లె

ఆధ్వర్యంలో కర్ణాటక నాగేపల్లి వద్ద నిర్మిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేక అధికారి భరత్‌కుమార్ కోరారు. సాయంత్రం పట్టణంలోని సాయినగర్‌లో ముఖ్యమంత్రి సందేశంతో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ వీరపాండియన్ ప్రతిజ్ఞ చేశారు. ప్రజల నుంచి వివిధ సమస్యలపై 17 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మోహన్, కమిషనర్ విజయభాస్కర్‌రెడ్డి, ఈఈ చంద్రమౌళిరెడ్డి, డిప్యూటి తహసీల్దార్ ప్రకాశరావు, ఛైర్మన్ బెస్తచలపతి, పుడా ఛైర్మన్ కడియాల సుధాకర్‌నాయుడు, జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు చెన్నకేశవులు, పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షుడు చింతా దామోదర్, కౌన్సిలర్లు దిల్‌షాద్‌బేగం, చెన్నకృష్ణమ్మ, తెదేపా నాయకులు కొండసాని సురేష్‌రెడ్డి, బీవీప్రసాద్, ఏఈలు మురళీధర్, భారతి, స్వాతి, వైద్యులు నాగరాజునాయక్, ఏఈ నారాయణస్వామినాయక్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల బిల్లులు రాలేదు

టి.కుంట్లపల్లి (ఓబుళదేవరచెరువు), న్యూస్‌టుడే: ప్రజాసంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎంపీపీ ఇస్మాయిల్, జడ్పీటీసీ పిట్టాఓబుళరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెంకటాపురం, టి.కుంట్లపల్లి గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. చంద్రన్నసంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు పంపిణీచేశారు. టి.కుంట్లపల్లి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్నా తమకు బిల్లులు చెల్లించలేదని, పాతవాటికే బిల్లులు చెల్లించారంటూ గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలప్రత్యేకాధికారి శివప్రసాద్‌రాజు, తహసీల్దార్ ఎల్.రెడ్డి, ఎమ్పీడీఓ నాగరాజు, డిప్యూటీ తహసీల్దార్ మహబూబ్‌పీరా, ఆర్ఐలు వెంకటరెడ్డి, శర్మ, ఏపీఓ మంజుల, ఏపీఎం నాగమణి, వీఆర్వోలు, తెదేపా కన్వీనర్ శంకర్‌నాయుడు, ప్రధానకార్యదర్శి జయచంద్ర, కోఆప్షన్ సభ్యుడు నిజాంవలీ, సర్పంచి నాగిరెడ్డి, నాయకులు వెంకటేష్‌నాయుడు, గెంగినాయుడు, సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

నేటి జన్మభూమి సభల గ్రామాలివే

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు మండలంలో లోచర్ల, పోతులకుంట గ్రామాలలో బుధవారం గ్రామ సభలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. రెండు పంచాయతీ కేంద్రాల్లో అధికారులు వేర్వేరు బృందాలుగా సభల్లో పాల్గొననున్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారు. అన్ని శాఖల అధికారులతో కలిసి సాయంత్రం వరకూ గ్రామ సభలు నిర్వహిస్తామని తెలిపారు.

తుమ్మలలో నేడు జన్మభూమి

అమడగూరు : మండలంలో తుమ్మల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చంద్రా రెడ్డి తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ సమావేశానికి హాజరు కావాలి. ప్రజలు తమ సమస్యలను అధికారులు తెలియజేయాలని సూచించారు.



నల్లమాడ: చికిత్స అందిస్తున్న వైద్య బృందం.

సమస్యల విన్నపం

నల్లమాడ న్యూస్‌టుడే: మండలంలోని చారుపల్లి, యర్రవంకపల్లి పంచాయతీల్లో ఎంపీడీవో రాబర్ట్‌విల్సన్, తహసీల్దారు అబ్దుల్‌హమీద్ బాషా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించారు. పింఛన్లు, రేషన్ కార్డులు, పక్కా ఇళ్లు కావాలని ప్రజలు అర్జీలు అందజేశారు. సంక్షేమ పథకాలు మంజూరైన లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించారు. వైద్యుల బృందం ప్రజలకు చికిత్సలు అందించారు. చారుపల్లిలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్, కార్యకర్తలు గర్భిణులకు సీమంతం నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ ప్రదర్శనలు ఏర్పాటు చేసి ఉపయోగాలను రైతులకు వివరించారు. ఆయా శాఖల అధికారులు, రవాణా శాఖాధికారి నారాయణ, చారుపల్లి సర్పంచి ఎం.ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీ వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

సమష్టిగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

బుక్కపట్నం, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఎంపీపీ చింతకాయల రవి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలంలోని క్రిష్ణాపురం, కొత్తకోట గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణాపురంలో ఎంపీపీతోపాటు సర్పంచి నారాయణస్వామి, మండల ప్రత్యేక అధికారి శోభారాణి హాజరయ్యారు. పంచాయతీలోని గోపాలపురానికి రూ.కోటితో తారురోడ్డు వేయించారన్నారు. వివిధ సమస్యలపై 32మంది వినతులు అందించారు. కొత్తకోటలో ఇన్‌ఛార్జి తహసీల్దార్ ఈశ్వరయ్య, సర్పంచి నాగమణి హాజరయ్యారు. సర్పంచ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయలేదని గ్రామంలో పలువురు అర్హులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ సమస్యలపై 46 మంది వినతులను అందించారు. ఎంపీడీవో విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



కృష్ణాపురంలో జన్మభూమి ప్రతిజ్ఞ



మైలసముద్రంలో గర్భిణులకు సీమంతం

ఇళ్లు, పింఛన్లకు వినతులు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: మైలసముద్రం, కేశాపురం గ్రామ పంచాయతీల్లో సర్పంచులు లలితకుమారి, లీలావతమ్మల అధ్యక్షతన గ్రామ సభలకు ప్రత్యేకాధికారి ఓబులపతి, ఎంపీపి వాణి, జడ్పీటీసి సభ్యురాలు మహాలక్ష్మి, తహసీల్దార్ వసంతకుమార్, ఎంపీడీవో రఘునాథగుప్త హాజరయ్యారు. ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. తరువాత ఆయా శాఖల ప్రగతి నివేదికలు వెల్లడించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. తరువాత ప్రజల నంచి వినతులను తీసుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

వ్యవసాయాధికారిని బదిలీ చేయాలి

పూలకుంటపల్లి(అమడగూరు): సమస్యలు పరిష్కారం కాని సమావేశాలు మాకు వద్దు. రైతు సమస్యలను పరిష్కరించే వరకు ఎటువంటి సమావేశాలు జరపకూడదని పూలకుంటపల్లి గ్రామ రైతులు మంగళవారం పూలకుంటపల్లి జన్మభూమి సభను అడ్డుకున్నారు. గత ఏడాది వేరుసెనగ పంట సాగు చేసిన నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం నేటికి కూడా చాలా మందికి అందలేదు. నాలుగు నెలలుగా వ్యవసాయ కార్యాలయం చుట్టూ తిరుగుతూ జిరాక్సులు ఇవ్వడంతోనే సరిపోతోందన్నారు. వ్యవసాయాధికారి కవితరాణి అలసత్వం వల్లే ఈ జాప్యం, విధులకు హాజరుకాకుండా సిబ్బందితో పనులు చేయించడం వల్ల పరిహారం పంపిణీలో అనేక అవకతవకలు జరిగాయి. పలుకుబడి ఉన్న వారికి ఒకటికి రెండు సార్లు పరిహారం పంపిణీ చేసినట్లు ఆరోపించారు. అర్హులకు పరిహారం ఇచ్చేవరకూ సమావేశాలు జరగడానికి వీలులేదని రైతులు అధికారుల ఎదుట ఆందోళన చేపట్టారు. వ్యవసాయాధికారిని బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. నోడల్‌అధికారి రామసుబ్బారెడ్డి, ఎంపీడీవో, తహసీల్దార్ తదితరులు నచ్చజెప్పినప్పటికీ రైతులు వినలేదు. జేడీ, ఏడీకి తెలియజేశారు. ఈనెల 20న పూలకుంటపల్లిలో ఏడీ, ఏవో, నోడల్‌అధికారి, ఎంపీడీవో, తహసీల్దార్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. మూడు గంటల అనంతరం జన్మభూమి సభ నిర్వహించారు. శిశుసంక్షేమ శాఖ పౌష్టికాహారం ప్రదర్శన, వైద్య, పశువైద్య శాఖ సిబ్బంది వైద్య శిబిరాలను నిర్వహించారు. ప్రజల నుండి మొత్తం 16 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. సర్పంచి కాంతమ్మ, ఎంపీటీసీ శాంతమ్మ, ఎంపీపీ వెంకటరమణమ్మ, నోడల్ అధికారి రామసుబ్బారెడ్డి, తహసీల్దార్ సుబ్బలక్ష్మి, ఎంపీడీవో చంద్రారెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ కృష్ణమూర్తి, మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, ఎస్సై చలపతి, కృష్ణారెడ్డి, రామకృష్ణ, రామచంద్ర, నంజప్ప, రామానాయక్, రఘువీరారెడ్డి, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

27న గిరిజన శంఖారావం



కాలమానిని విడుదల చేస్తున్న నాయకులు

నల్లమాడ న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గిరిజన ఉద్యోగుల సంఘ నూతల సంవత్సర కాలమానిని మంగళవారం కదిరి డివిజన్ అధ్యక్షులు రవీంద్ర నాయక్ విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ, ఉద్యోగులు నూతన సంవత్సరంలో సుభిక్షంగా ఉండాలని, రైతలు పాడిపంటలతో బాగుండాలని కోరారు. ఈ నెల 27న జిల్లా స్థాయిలో గిరిజన శంఖారావ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎస్టీ జాబితాలో బీసీ కులాలను కలిపే ప్రభుత్వ యోచనను వ్యతిరేకిస్తూ చేపట్టే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు గోపాల్ నాయక్, వెంకటాచలపతి, లక్ష్మి, మంజుల, గీత, మంజుబాయి పాల్గొన్నారు.

పుట్టపర్తి

నిరుపేదల సంతోషమే ప్రభుత్వ ధ్యేయం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: నిరుపేద కుటుంబాలు సంతోషంగా సంక్రాంతి పండగ జరుపుకోవాలని ప్రభుత్వం ఉచితంగా సంక్రాంతి కానుకలు అందిస్తోందని ఛైర్మన్, పుడా ఛైర్మన్ బెస్తచలపతి, కడియాల సుధాకర్‌నాయుడు పేర్కొన్నారు. మంగళవారం నగర పంచాయతీలోని కోవెలగుట్టపల్లిలో సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కళావతి, కోఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు, నాయకులు సత్యనారాయణ, వెంకటేష్ పాల్గొన్నారు.

బాధిత రైతుకు ఆర్థిక సాయం

కొత్తచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని ఇరగంపల్లిలో గడ్డివాములకు నిప్పంటుకుని పశుగ్రాసం కాలిపోయిన బాధిత రైతుకు జడ్పీటీసీ దంపతులు మహాలక్ష్మి, దాల్‌మిల్ సూరి ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. రెండు రోజుల క్రితం ప్రమాద సంఘటనలో ఇద్దరు పాడిరైతులు నష్టపోయిన విషయం తెలిసిందే. జడ్పీటీసీ దంపతులు బాధిత రైతు శ్రీనివాసులుకు రూ.10వేలను అందించారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ సాయం అందేలా తగుచర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

కోవెలగుట్టపల్లి,గోకులం(పుట్టపర్తిగ్రామీణం)న్యూస్‌టుడే: పేద కుటుంబాల్లో సంక్రాంతి పర్వదినాన వారి ఇంట వెలుగులు చూడాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సంక్రాంతి కానుకలు అందిస్తోందని పుడా, నగర పంచాయతీ ఛైర్మన్లు కడియాల సుధాకర్‌నాయుడు, బెస్త చలపతి పేర్కొన్నారు. మంగళవారం కోవెలగుట్టపల్లిలో తెల్ల రేషన్ కార్డులకు చంద్రన్న కానుకలను అందజేశారు. గోకులంలో కౌన్సిలర్లు దిల్‌షాద్‌బేగం, లక్ష్మీదేవి, వెంకటరమణమ్మ, మైనారిటీ నాయకుడు మహమ్మద్‌రఫీ పేదలకు సంక్రాంతి కానుకలను అందజేశారు. కౌన్సిలర్లు కళావతి, కోఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు, నాయకులు వెంకటేష్, ఆంజనేయులు, సత్యనారాయణ, డీలరు నాగేంద్ర పాల్గొన్నారు.

లావాదేవీలు నిర్వహించాలి

అమడగూరు: అమడగూరు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా ఏటీఎం కార్డులు పొందిన ఖాతాదారులు అందరూ తమ నూతన ఏటీఎం కార్డు ద్వారా ఆర్థిక లావాదేవీలను కొనసాగించాలని బ్యాంకు మేనేజర్ అమర్‌సింగ్ సూచించారు. కిసాన్ లేదా ఏటీఎం కార్డులు పొందిన వారు తమ ఆర్థిక లావాదేవీలను కొనసాగిస్తేనే ఆ కార్డులు మనుగడలోకి వస్తాయన్నారు. ఏటీఎం కేంద్రాలు లేక బ్యాంకు వ్యాపార ప్రతినిధుల వద్దగాని తమ ఏటీఎం కార్డులను సరిచూసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 2000 మంది ఖాతాదారులకు కార్డులను అందజేశామన్నారు. త్వరలోనే మరో 1000 మందికి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఏటీఎం కార్డులు రానివారు బ్యాంకును సంప్రదించాలన్నారు.

విద్యార్థులకు భక్తుల వితరణ

పుట్టపర్తిగ్రామీణం,న్యూస్‌టుడే: మండలంలోని గంగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బాబా భక్తులు పలు వస్తువులను వితరణగా ఇచ్చారు. మంగళవారం ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికాకు చెందిన బాబా భక్తులు కృష్ణ, రాబెన్, షరీనా, సాయి, లలిత, త్రేసాయి విద్యార్థులకు టూత్ బ్రష్‌లు, చలికి గ్లౌజులు, ఇతరత్రా అందజేశారు. ఈసందర్భంగా వారు పిల్లలతో పలు యోగాసనాలను వేయించి వాటి ప్రాధాన్యం వివరించారు. నవ్వు ఆరోగ్యానికి ఏవిధంగా మేలు చేస్తుందో నవ్వుల ప్రదర్శన ద్వారా చూపెట్టారు. నిరంతరం చిరునవ్వులు చిందిస్తే మానసిక వికాసం సొంతమన్నారు. అనంతరం విద్యార్థులకు విందు భోజనం వడ్డించారు. ఈకార్యక్రమంలో ప్రభాత్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి, శ్రీవాణి, శ్రీనివాస్‌ప్రసాద్, అమృత, పద్మ, ప్రధానోపాధ్యాయురాలు సాయిలీల, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నాగరత్నమ్మ పాల్గొన్నారు.



విద్యార్థులతో దాతలు, బాబా భక్తులు

కూరగాయల ధరలు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు దినసంతలో నిన్నటి ధరలు. టమోటా 10, పచ్చిమిరప 30, వంకాయలు 20, బెండ 40, ఉల్లిపాయలు 50, బంగాళా దుంపలు 20, క్యాప్సికం 60, ముల్లంగి 20, బీరకాయలు 40, కాకర 40, క్యారెట్ 60, బీన్స్ 40, చిక్కుడు కాయలు 40, క్యాబేజీ 20, అల్లం 60, బీట్‌రూట్ 40, కాలీఫ్లవర్ 30, మునగకాయలు 60, వెల్లుల్లి 60.

సామాజిక వికాసమే ప్రభుత్వ ధ్యేయం



గ్రామ రహదారిని ప్రారంభిస్తున్న పల్లెరఘునాథరెడ్డి

పుట్టపర్తిగ్రామీణం,న్యూస్‌టుడే: నియోజకవర్గంలో అమగొండపాళ్యం, రాగేపల్లి గ్రామాలను అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతామని ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాగేపల్లిలో జన్మభూమి మాఊరు కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వీరపాండియన్‌తో కలిసి ప్రారంభించారు. ముందుగా గ్రామ యువత ద్విచక్ర వాహన ప్రదర్శనతో స్వాగతం పలికారు. అనంతరం తారురోడ్డును ప్రారంభించారు. సర్పంచి రంగమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక వికాసమే ధ్యేయంగా ప్రభుత్వం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పేదలకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. గ్రామంలో కాలువను పటిష్ఠంగా నిర్మించాలని, పర్యాటకపరంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, నిరంతర వైద్య కేంద్రం, అతిథిగృహం నిర్మించాలని గ్రామస్థులు అభ్యర్థించారు.

పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి అవకాశాలు : కలెక్టరు

గ్రామంలో పర్యాటక పరంగా అభివృద్ధికి చక్కని అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ వీరపాండియన్ అన్నారు. పర్యాటక శాఖ అతిథి గృహాన్ని తప్పక నిర్మించేలా చూస్తామని తెలిపారు. గ్రామస్థుల అభ్యర్థన మేరకు అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. బుక్కపట్నం చెరువు ముంపు భూములకు పరిహారం, బుక్కపట్నం మండలం నారసింపల్లి గిరిజన రైతులకు అటవీ భూములకు సాగు పట్టాలుగా ఇచ్చే అంశాలను పరిశీలిస్తామన్నారు. వ్యవసాయ, ఉద్యాన, శిశు సంక్షేమ శాఖల ప్రదర్శనలను చీఫ్‌విప్, కలెక్టర్, ఇతర అధికారులు తిలకించారు. రోగులకు వైద్యులు సేవలు అందించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు భరత్‌కుమార్, చంద్రశేఖర్, కృష్ణమీనన్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో సుభాన్, అధికారులు, నాయకులు సాయిలక్ష్మి, రాంప్రసాద్, సర్యనారాయణ, వైద్యురాలు నివేదిత, మండల కన్వీనర్ విజయ్‌కుమార్, కృష్ణకుమార్, బాబు, పుల్లప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

తగ్గిన టమోటా.. దిగిరాని ఉల్లి



వారపు సంత

పుట్టపర్తిగ్రామీణం,న్యూస్‌టుడే: టమోటా ధర తగ్గి సామాన్యులకు చేరువైంది, ఉల్లిమాత్రం ఘాటు తగ్గలేదు. గత నెలలో కిలో రూ.60 పలికిన టమోటా ప్రస్తుతం రూ.8లకు(సంతలో ధర)పడిపోయింది. అదే రైతు వద్ద కిలో రూ.2లకు కొనడంలేదు. టమోటా జిల్లా అంతటా విస్తారంగా సాగు చేయడం, దిగుబడి ఆశాజనకంగా ఉండటంతో ధరలు అమాంతం పడిపోయాయి. గతంలో ధరలను పోల్చుకుని రైతులు విస్తారంగా సాగు చేయడం, ప్రస్తుతం పంట కోతకు రావడంతో ధరలు తగ్గుముఖం పట్టాయని వ్యాపారులు అంటున్నారు. ధరలు పతనం అయినప్పుడు సాగు చేస్తే గిట్టుబాటు అవుతుందని చాలా మంది రైతులు టమోటా సాగు చేపట్టారు. తీరా దిగుబడి వచ్చేసరికి ఆశలు సన్నగిల్లాయి. ముందుగా సాగు చేసిన ఫలితం దక్కలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉల్లిపాయలు మాత్రం గత నెల రోజులుగా అధిక ధర పలుకుతున్నాయి. జిల్లాకు కర్నూలు నుంచి ఉల్లిపాయలు అధికంగా వస్తాయి. అక్కడ కొరత ఏర్పడితే వ్యాపారులు మహారాష్ట్ర నుంచి తెప్పించి విక్రయిస్తారు. ప్రస్తుతం వారపు సంతలో ఉల్లి కిలో రూ.50, దినసంతలో రూ.45, రూ.50 పలుకుతోంది. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో భారీ వర్షాల కారణంగా సాగు చేసిన ఉల్లి, చేతికొచ్చిన పంట పాడవడం ధరలు పెరగడానికి కారణమని వర్తకులు అంటున్నారు. పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు మండల కేంద్రాల్లో వారానికి నాలుగు సంతలు నడుస్తున్నాయి. వీటికి సమీప గ్రామాల రైతులతోపాటు, బెంగళూరు మార్కెట్ నుంచి టమోటా, ఉల్లి తెచ్చి వర్తకులు అమ్ముతారు, రైతు బజార్లు లేకపోవడంతో వారు చెప్పిందే ధర నడుస్తోంది.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

బుక్కపట్నం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించి వారి అభ్యున్నతికి కృషి చేస్తామని చీఫ్‌విప్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలంలోని కొట్లాల, మదిరేబయలు, మదిరేబయలుతండా గ్రామాలలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో తాగునీటి ఎద్దడి, రేషన్‌కార్డులు, పింఛన్లు, సీసీరోడ్లు గురించి అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికి పింఛన్లు రేషన్‌కార్డులు అందించాలని పలువురు మహిళలు ఆయనకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతకాయల రవి, తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పెదరాసు సుబ్రమణ్యం, కన్వీనర్ వెంకట నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, వారాది, సయ్యద్‌బాషా, మాజీ ఎంపీపీ బాబు, శ్రీనివాసులు, ఆదెప్ప పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా రఘువీరారెడ్డి?

అమడగూరు : అమడగూరు ప్రాథమిక ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా రఘువీరారెడ్డి నియమించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. కమిటీ ఛైర్మన్ ఉండే సురేంద్రరెడ్డి ఒక్క సమావేశం కూడా నిర్వహించకుండానే గుండె పోటుతో మరణించారు. గత మూడేళ్ల నుండి కమిటీకి పెద్ద దిక్కు లేకపోవడంతో ఎటువంటి సమావేశాలు జరగడం లేదు. ఆసుపత్రిని అభివృద్ధి చేయడానికి నిధులు ఉన్నప్పటికి రోగులకు తాగడానికి చుక్కనీరు కూడా లేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

పథకానికి ఆరేళ్లు.. ప్రజలకు వెక్కిళ్లు

పుట్టపర్తిగ్రామీణం,న్యూస్‌టుడే: నిరంతరం తాగునీటి సరఫరా ఇవ్వాలన్న ఉద్దేశంతో చేపట్టిన ఉపరితల తాగునీటి ట్యాంకులు నీటి సరఫరాలేక దిష్టిబొమ్మలను తలపిస్తున్నాయి. 2012లో రూ.10 కోట్లతో వీటి పనులు చేపట్టారు. నిర్మాణం పూర్తి చేసుకుని మూడేళ్ల గడిచినా నీటి సరఫరాకు నోచుకోలేదు. ఇప్పటికి ఐదు వేసవి కాలాలు గడిచాయి. అదిగో ఇదిగో అంటే మరో వేసవి రానేవస్తోంది. అయినా పరిస్థితిలో మార్పు లేదు. ఇప్పటికి నలుగురు డివిజన్ స్థాయి అధికారులు మారినా పథకం ప్రగతి అంతంత మాత్రం. ప్రధానంగా సత్యసాయి తాగునీటిని వీటికి నింపి, నిరంతర నీటి సరఫరా ఇవ్వాలన్నది లక్ష్యం. ఆరేళ్లు గడుస్తున్నా ప్రజల వెక్కిళ్లు తీరడంలేదు. మొన్నటి వరకు చేతి పంపులు, ట్యాంకర్లతో నీటి సరఫరా తిప్పలు తప్ప లేదు. పట్టణంలో తొమ్మిది వరకు ట్యాంకులు నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. అందులో బ్రాహ్మణపల్లి ట్యాంక్‌కు నీటి సరఫరా లేదు. సూరగానిపల్లి, దండువారిపల్లి గ్రామాల్లో పథకాలకు నీరు ఇవ్వాల్సి ఉంది. మూడు మండలాలకు 85 ట్యాంకులు మంజూరవగా 56 ట్యాంకులకు నీటి సరఫరా ఇవ్వగా ఇంకా 29 ట్యాంకులకు నీటి సరఫరా లేదు. పుట్టపర్తి మండలంలో 27 ట్యాంకులకు 24 సరఫరా, 3 ట్యాంకులకు లేదు, కొత్తచెరువు మండలంలో 29 ట్యాంకులకు 17 ట్యాంకులకే సరఫరా ఇవ్వగా 12 దిష్టిబొమ్మల్లా ఉన్నాయి. బుక్కపట్నంలో 29 ట్యాంకులకు 15 ట్యాంకులకు సరఫరా ఇచ్చారు పద్నాల్గింటికి సరఫరా లేదు. అధికారులను ఆరాతీస్తే సత్యసాయి తాగునీటి బోర్డు అనుమతులు, సామగ్రి కొరత కారణంగా జాప్యం జరుగుతోందని చెబుతున్నారు. వేసవి కాలం సమీపిస్తోంది ఇప్పటికయినాద నీటి సరఫరా ఇస్తారా...ఇవ్వరా అని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



జానకంపల్లిలో మూడేళ్లుగా నీరివ్వని ట్యాంకు

రాయదుర్గం

బ్రహ్మసముద్రం(కణేకల్లు) : బ్రహ్మసముద్రంలో ఎంపీడీవో రెహానా బేగం ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఎంపీపీ ఫాతిమా, సర్పంచి గురుశాంతమ్మ పాల్గొన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీని ప్రారంభించారు. ఉపకార వేతనాలు, వడ్డీరాయితీ మంజూరు పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు లావణ్య, మాజీ సర్పంచి లోకేష్‌గౌడు తదితరులు పాల్గొన్నారు. 43 వినతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ప్రజలతో ప్రతిజ్ఞ



రైతు రథం పంపిణీ

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే : మండలంలోని మారెంపల్లి, నేత్రపల్లి గ్రామాల్లో మంగళవారం ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దారు అఫ్జల్‌ఖాన్ నేతృత్వంలో ఒక బృందం, ఎంపీడీవో మునెయ్య నేతృత్వంలో మరో బృందం రెండు పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ పూజారి పాలయ్య ప్రజలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలు నుంచి అధికారులు విజ్ఞప్తులు స్వీకరించారు. గర్భిణులకు సూపర్‌వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో సీమంతం నిర్వహించారు. కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా శుభ్రత పనులు చేపట్టారు. యువకులకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి నవీన్‌కుమార్, గుమ్మఘట్ట వసతిగృహం వార్డెన్ సత్యనారాయణ, ఇతర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న మంత్రి కాలవ

అర్హులందరికీ పక్కాగృహం, పింఛను : మంత్రి

ఉంతకల్లు (బొమ్మనహాళ్), న్యూస్‌టుడే : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి కాలవ శ్రీనివాసులు, జడ్పీ ఛైర్మన్ పూలనాగరాజు అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని ఉంతకల్లులో జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో పాల్గొని వారు ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకు 10 లక్షల పక్కా గృహాలు నిర్మిచే బాధ్యత ముఖ్యమంత్రి తనపై ఉంచారని మంత్రి చెప్పారు. నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పక్కాగృహం, పింఛను, విద్య, వైద్య, రవాణా వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. తుంగభద్రా జలాశయానికి అనుకున్నంత నీరు సకాలంలో రాకపోయినప్పటికీ జిల్లాలో హెచ్చెల్సీ రైతులను ఆదుకోవడానికి శాయిశక్తులా కృషి చేస్తున్నట్లు తెలిపారు. హెచ్చెల్సీ రైతులను అన్ని విధాలా ఆదుకోవడానికి కృషి చేస్తామన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో బీటీపీకి కృష్ణా జలాలు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి రూ.450 కోట్లను కేటాయించారన్నారు. ఉంతకల్లులో రూ.50 లక్షలతో తారు రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. అలాగే గ్రామంలో సామాజిక భవనం, రుక్మిణీ పాండురంగస్వామి అతిథి గృహనిర్మాణ సముదాయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సెల్వరాజు, డీఎస్పీ వెంకటరమణ, ఆర్డీవో రామకృష్ణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు వాణి, సర్పంచులు కేశప్ప, హనుమంతరెడ్డి, సులేమాన్, తహసీల్దారు శివయ్య, ఎంపీడీవో గంగన్న, సీడీపీవో పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కొంతానపల్లి (రాయదుర్గం గ్రామీణం) : మండలంలోని కొంతానపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచి హనుమంతు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జన్మభూమి కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. గ్రామంలో రేషన్‌కార్డులు కోరుతూ 14 మంది, పెన్షన్ల కోసం 4, పక్కా గృహాలకు 4, మరుగుదొడ్లకు 1, ఇతరాల కోసం ఒక వనతి వచ్చినట్లు తహసీల్దారు నాగరాజు తెలిపారు.

బెణికల్లు (కణేకల్లు) : మండలంలోని బెణికల్లు గ్రామంలో మంగళవారం సర్పంచి రమేష్‌బాబు అధ్యక్షతన ఐదో విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమం జరిగింది. ప్రత్యేక అధికారి సీవీ ప్రసాద్, తహసీల్దారు వాణిశ్రీ ప్రజలచేత జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు.



రాముతో వాగ్వాదం చేస్తున్న శంకర్

ప్రతి పనికీ ధర

30వ వార్డులోని బాలగంగాధరతిలక్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన జన్మభూమి వార్డు సభలో రాము అనే వ్యక్తి సంక్షేమ పథకాల మంజూరుకు ప్రతి పనికీ ఓ ధర నిర్ణయించి మామూళ్లు వసూలు చేస్తున్నారని ఆరోపణ చేయడంతో వివాదమేర్పడింది. అతనితో స్థానిక కౌన్సిలర్ భర్త తెదేపా నాయకుడు శంకర్ వాగ్వాదానికి దిగారు. ఒకరికొకరు వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారు. నాయకులు, పోలీసులు జోక్యంతో వివాదం సర్దుమనిగింది.



కొంతానపల్లిలో రైతు రుణమాఫీ పత్రమిస్తున్న తహసీల్దారు



కణేకల్లు : రేషన్ కార్డుల పంపిణీ

సమస్యల పరిష్కారానికే..

రాయదుర్గం: పట్టణంలోని 1వ వార్డులో కౌన్సిలర్ రామలక్ష్మి, 2వ వార్డులో కౌన్సిలర్ ఆరూడప్ప, 30వ వార్డులో కౌన్సిలర్ నాగమణి, 31వ వార్డులో కౌన్సిలర్ గంగమ్మల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ జ్యోతి, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, వైస్ ఛైర్మన్ వెంకటేశులు, 9వ వార్డు కౌన్సిలర్ పొరాళు పురుషోత్తంలు మాట్లాడారు. రేషన్ కార్డులు, ఎన్టీఆర్ గృహాలు, పింఛన్లు, రాయితీ రుణాలు తదితరాలకు పలువురు ఛైర్ పర్సన్‌కు విజ్ఞప్తి చేశారు. మాజీ వైస్ ఛైర్మన్ మహబూబ్‌బాషా, కౌన్సిలర్లు సంపత్‌కుమారి, భారతి, ప్రశాంతి, ఎన్.కృష్ణవేణి, గుర్రమ్మ, వై.వెంకటేశులు, తెదేపా నాయకులు చిదానంద, శీన, రామాంజనేయులు, ఆనంద్ పాల్గొన్నారు.



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న కౌన్సిలర్లు



నేమకల్లులో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

నేమకల్లు (బొమ్మనహాళ్) : మండలంలోని నేమకల్లులో మంగళవారం జన్మభూమి మాఊరు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, నూతన సంవత్సరం కేక్ కోశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దారు శివయ్య, సీడీపీవో పార్వతమ్మ, ఈవోఆర్డీ కొండయ్య, సర్పంచి హనుమంతరెడ్డి, ఎంఈవో భీమప్ప, వాటర్‌షెడ్డు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

వడ్రవన్నూరు (రాయదుర్గం గ్రామీణం) : మండలంలోని వడ్రవన్నూరులో సర్పంచి పద్మావతి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జన్మభూమి - మా ఊరు గ్రామ సభలో ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

కళ్యాణదుర్గం: ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉపకారవేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలని కమ్మ సేవా సమితి అధ్యక్షుడు రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు చరవాణి నం:89853 36989కు సంప్రదించాలని కోరారు.

టైరు పగిలి ట్రాక్టర్ ట్రాలీ బోల్తా

శెట్టూరు, న్యూస్‌టుడే : శెట్టూరు మండలంలోని అడవిగొల్లపల్లి అడవిలో కర్ణాటకకు చెందిన ట్రాక్టర్ ప్రమాదవశాత్తు మంగళవారం ట్రాలీ బోల్తా పడింది. అదృష్టవశాత్తు ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. వంటచెరకుతో యాటకల్లు నుంచి కర్ణాటకలోని శిరవాళం వెళుతున్న ట్రాక్టర్ ట్రాలీ వెనుకచక్రం టైరు పగిలి పోవడంతో ట్రాక్టర్ బోల్తా పడినట్లు గొర్రెల కాపరులు తెలిపారు. ఆ సమయంలో ఎదురుగాని, వెనుక భాగంలోగాని ఎలాంటి వాహనాలు రాలేదని, వచ్చి ఉంటే ప్రమాదమే జరిగేదని వారు తెలిపారు. ఎస్సై శ్రీకాంత్‌యాదవ్ ట్రాక్టర్‌ను రోడ్డుపై నుంచి తొలగించి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు



ప్రమాదవవశాత్తు బోల్తాపడ్డ టాక్టర్ ట్రాలీ

దూషించారని కౌన్సిలర్ భర్త ఫిర్యాదు

రాయదుర్గం పట్టణం : బాలగంగాధర తిలక్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన జన్మభూమి మా ఊరు వార్డు సభలో తనపై వ్యక్తి గత దూషణ చేశారని దంపతులు సువర్ణ, రాముపై 30వ వాడర్డు కౌన్సిలర్ భర్త శంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ నాగేంద్రప్రసాద్ మంగళవారం రాత్రి ఇరువర్గాలను పిలిపించి విచారణ చేశారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. వార్డు సభలో చంద్రన్న బీమా కార్డుల పంపిణీ చేయడానికి రూ. 100 అడుగుతున్నారని రాము ఆరోపించి.. 30వ వార్డు కౌన్సిలర్ భర్త శంకర్‌ను దూషించడంతో అతను పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారిద్దరూ ఫిర్యాదులు వెనక్కు తీసుకుని ఇంటికి వెళ్లిపోయినట్లు ఎస్ఐ చెప్పారు.

4న సీపీఐ మహాసభలు

శెట్టూరు, న్యూస్‌టుడే : శెట్టూరులో ఈ నెల 4వ తేదీన నిర్వహించే సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు రుద్రప్ప, నరసింహులు పిలుపునిచ్చారు. మంగళవారం శెట్టూరులో వారు విలేకరులతో మాట్లాడారు. చాలా ఏళ్ల తర్వాత శెట్టూరులో మహాసభ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సభలను జయప్రదం చేయాలని కోరారు.



రెండు తలల గొర్రె పిల్ల

రెండు తలల గొర్రెపిల్ల జననం

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే : మండలంలోని సంతేకొండాపురం గ్రామానికి చెందిన బోయ వన్నూరుస్వామికి చెందిన ఒక గొర్రె మంగళవారం రెండు తలల గొర్రెపిల్ల జన్మిచింది. గొర్రె పిల్లకు రెండుతలలు, నాలుగు కళ్లు, రెండు చెవులు ఉన్నట్లు వన్నూరుస్వామి తెలిపారు. ప్రస్తుతం గొర్రెపిల్ల ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. జన్యుపరమైన లోపలతో ఇలాంటివీ చాలా అరుదుగా పుడుతుంటాయని పశువైద్యాధికారి ప్రసాద్ తెలిపారు.

రాయదుర్గం

నేడు అయ్యప్పస్వామి గ్రామోత్సవం

కణేకల్లు, న్యూస్‌టుడే : ఈ నెల 6వ తేదీన అయ్యప్పస్వామి పడిపూజ పురస్కరించుకొని బుధవారం అయ్యప్పస్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉదయాన్నే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం అయ్యప్ప మాలాధారుల ఆధ్వర్యంలో చిత్రపటాన్ని ప్రత్యేక వాహనంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

బీమా తక్షణ సాయం పంపిణీ

గనిగెర (కణేకల్లు): గనిగెర గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన రాజశేఖర్ (46) బాధిత కుటుంబానికి చంద్రన్న బీమా కింద రూ.2 లక్షలు ఆర్థిక సాయం మంజూరైనట్లు అధికారులు తెలిపారు. బుధవారం తక్షణ సాయం కింద రూ.5 వేలు నగదును సర్పంచి ఎర్రెమ్మ పంపిణీ చేశారు. సీసీ శ్రీనివాసులు, బీమామిత్ర రాజమ్మ, తెదేపా నాయకుడు గోపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.



నగరేశ్వరస్వామి ఆలయంలో శివుడికి అన్నాభిషేకం



శంకరమఠంలో ..



ప్రత్యేక పూజల్లో శ్రీదుగ్గిలమ్మ



బన్ని మహంకాళికి ప్రత్యేక అలంకరణ

శివుడికి అన్నాభిషేకం

అమ్మవారికి ప్రత్యేక పూజలు

రాయదుర్గం, న్యూస్‌టుడే : ధనుర్మాసం ఆరుద్రనక్షత్రం పౌర్ణమి సందర్భంగా మంగళవారం పట్టణంలో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. తెల్లవారు జామున ప్రత్యేక పూజలతో శివాలయాలు మార్మోగాయి. శివుడికి అన్నాభిషేకం, పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, బిల్వార్చన తదితర పూజలు నిర్వహించారు. నగేశ్వరస్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు తిమ్మప్పశెట్టి, కోశాధికారి శ్రీమన్నారాయణల ఆధ్వర్యంలో శంకరమఠంలో వెంకటేశ్వరశాస్త్రి, ప్రసన్నల ఆధ్వర్యంలో అన్నాభిషేకం జరిగాయి. మంగళవారం పౌర్ణమిని పురస్కరించుకుని పట్టణంలో ప్రసిద్ధి చెందిన దుగ్గిలమ్మ, శాంతినగర్‌లోని జమ్మిచెట్టు వద్దగల బన్ని మహంకాళి, గద్వాల జమ్ములమ్మ తదితర ఆలయాల్లో కుంకుమార్చనలు ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పూజల్లో పాల్గొన్నారు.



విద్యార్థులతో కాదలూరు పాఠశాల ఉపాధ్యాయులు

యోగాలో కాదలూరు విద్యార్థుల ప్రతిభ

డి.హీరేహాళ్ (రాయదుర్గం), న్యూస్‌టుడే : డిసెంబర్ 24, 25వ తేదీల్లో బెంగళూరులో జరిగిన దక్షిణ భారతదేశ యోగా ఛాంపియన్‌షిప్ పోటీల్లో డి.హీరేహాళ్ మండలం కాదలూరు ఎంపీ, యూపీ పాఠశాలకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభను కనపరిచారు. విద్యార్థులను, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు హేమంతరాజును కాదలూరు గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించి అభినందించారు. దక్షిణ భారతదేశ ఛాంపియన్‌షిప్ యోగా పోటీల్లో కాదలూరు ఎంపీ, యూపీ పాఠశాల విద్యార్థులు 16 బంగారు పథకాలు, మూడు రజత పథకాలను సాధించారు. భవిష్యత్తులో జరగబోయే పోటీల్లో మరిన్ని పథకాలు సాధించి జిల్లాలోనే కాదలూరును అగ్రస్థానంలో నిలపాలని వారు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

మహిళల రక్షణే ధ్యేయంగా పని చేయాలి

కణేకల్లు: గ్రామీణ ప్రాంత మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందింపజేసి రక్షణ కల్పించే దిశగా మహిళా పోలీసు వలంటీర్లు పని చేయాలని ఎస్సై రామారావు సూచించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో మంగళవారం మహిళా వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా వివరాలు అడిగి తెలుసుకొన్నారు. బాల్య వివాహాలు, ఈవ్‌టీజింగ్‌పై అప్రమత్తంగా ఉండి సమాచారం అందించాలన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని పోలీసుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకొంటామని వివరించారు.

నేడు సావిత్ర బాయి పూలే జయంతి

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే : స్థానిక అంబేడ్కర్ నగర్‌లో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కొల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళాభ్యుదయానికి పూలే ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. స్త్రీ విద్యతోనే మహిళాభివృద్ధి సాధ్యమని అప్పట్లోనే ఆమె స్పష్టం చేశారని పేర్కొన్నారు.

నేడు ఎం.హనుమాపురంలో 104 వైద్య సేవలు

రాయదుర్గం పట్టణం: డి.హీరేహాళ్ మండలంలోని ఎం.హనుమాపురంలో బుధవారం ఉదయం 9 నుంచి 12.30 గంటల వరకు ఉచిత సంచార వైద్యసేవల శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. మధ్యాహ్నం 1.30 నుంచి 4 గంటల వరకు ఇదే మండలంలోని తమ్మేపల్లిలో నిర్వహించనున్నారు. ఇన్‌ఛార్జి వైద్యుడిని విధులకు పంపనున్నట్లు 104 జిల్లా మేనేజర్ వర ప్రసాద్ తెలిపారు.

తెరపై ఈనాడు

మధు : మిడిల్ క్లాస్ అబ్బాయి, **కె.బి. ప్యాలెస్ :** హలో.., **ఎస్వీ సినీ మ్యాక్స్ :** జూనియర్ లవర్స్ ఆఫ్ ఇడియట్

గ్యాస్ సమాచారం

- రాయదుర్గం శ్రీదేవి ఇండేన్ గ్యాస్ - ఈ నెల 1వ తేదీన బుకింగ్ చేసిన వారికి బుధవారం సరఫరా చేస్తారు.
- కణేకల్లు సుధీర్ సాయి ఇండేన్ - గ్యాస్ ఏజెన్సీ 2017 డిసెంబరు 31 తేదీన బుకింగ్ చేసిన వారికి బుధవారం సరఫరా చేస్తారు.
- రాయదుర్గం శ్రీబాలస్వామి హెచ్‌పీ గ్యాస్ - డిసెంబరు 31వ తేదీన బుకింగ్ చేసిన వారికి బుధవారం సరఫరా చేస్తారు.
- గుమ్మఘట్ట కనక భారత్ గ్యాస్ - 2017 డిసెంబరు 31వ తేదీన బుకింగ్ చేసిన వినియోగదారులకు బుధవారం సరఫరా చేస్తారు.
- డి.హీరేహాళ్ ఇండేన్ గ్యాస్ - 2017 డిసెంబరు 31వ తేదీన బుకింగ్ చేసిన వారికి బుధవారం సరఫరా చేస్తారు.

ముస్లింలకు రక్షణ కరవు



మాట్లాడుతున్న దాదా ఖలందర్

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే : తెదేపా అధికారంలోకి వచ్చాక ముస్లింలపై వివక్ష చూపుతోందని, ప్రస్తుతం ముస్లింలకు రక్షణ కరవైందని వైకాపా మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి దాదాఖలందర్ అన్నారు. మంగళవారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల రాష్ట్రంలో ముస్లింలపై దాడులు పెరిగిపోయాయని అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో తెదేపా నాయకులు మసీదులోకి ప్రవేశించి పవిత్ర ఖురాన్‌ను తగులబెట్టి, ముస్లింలను దారణంగా హత్య చేశారని ఆరోపించారు. కడప జిల్లా మైదుకూరులో 200 సంవత్సరాల క్రితం నిర్మించిన దర్గాను ధ్వంసం చేశారని, విజయవాడలో సైతం రాత్రి వేళ విద్యుత్తు సరఫరాను ఆపేసి మసీదులను కూల్చేశారని, ఎదురు తిరిగిన ముస్లింపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. కదిరిలో బొరుగుల రఫీను పోలీసులే కొట్టి చంపినా నేటికీ ఆ కుటుంబానికి న్యాయం జరగలేదన్నారు. తెదేపా ప్రభుత్వం ముస్లింలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శర్మాస్, వైకాపా పట్టణ అధ్యక్షులు నబీష్, వలి, దిల్వార్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎన్టీ సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

కొలిక్కి వస్తున్న మార్కెట్ వ్యవహారం



వ్యాపారులతో మాట్లాడుతున్న ఆర్డీవో

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే : గత వారం రోజుల నుంచి కళ్యాణదుర్గం మార్కెట్ వ్యాపారులు చేస్తున్న ఆందోళన - వివాదం పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. మంగళవారం 'ఈనాడు'లో 'సమస్యకు పరిష్కారం ఏమిటీ..?' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆర్డీవో రామకృష్ణారెడ్డి స్పందించారు. రాత్రి 9 గంటల సమయంలో తహసీల్దారు కార్యాలయంలో మార్కెట్ వ్యాపారులతో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్చలు జరిపారు. మార్కెట్ రామన్న కుటుంబాన్ని ఆదుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. అదే విధంగా వ్యాపారులు చేస్తున్న డిమాండ్లలో చాలా వాటికి సానుకూలంగా అధికారులు స్పందించడంతో మార్కెట్ వ్యాపారులు కమిటీ ప్రతినిధులు ఆందోళన విరమణకు అంగీకారం తెలిపారు. కొన్ని డిమాండ్లలో అధికారుల ప్రతిపాదనను వారు ఏకీభవించలేదు. ప్రస్తుతానికి కొంత సమయం ఇస్తే ఆలోచించుకుని నిర్ణయం తీసుకుంటామని వారు తెలిపారు. కోర్టు ఇచ్చిన స్టే ప్రకారం నడుచుకుంటామని అధికారులు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే రెండు, మూడు రోజుల్లో మార్కెట్‌కు సంబంధించిన వ్యవహారం పూర్తి స్థాయిలో కొలిక్కి వచ్చే అవకాశం కనిపిస్తోంది.

దేవాదాయ శాఖ కార్యాలయంలో చోరీ



దేవాదాయ శాఖ కార్యాలయంలో డ్రాను పగుల కొట్టిన దృశ్యం



తలుపులు ధ్వంసం

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలోని లక్ష్మీబజారులోని దేవాదాయ శాఖ కార్యాలయంలో సోమవారం రాత్రి దొంగలు పడి నగదును ఎత్తుకెళ్లారు. లక్ష్మీబజారులో బియ్యం వ్యాపారి గెల్లి వాసు ఇంటి తలుపులు విరగ్గొట్టి రూ.15 వేలు దాకా ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. వాసు ఇంటిలోనే ఒక భాగం అద్దెకు తీసుకుని దేవాదాయశాఖ కార్యాలయం నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మేడ పైభాగాన నుంచి లోపలికి దిగి తలుపులు పగుల కొట్టి వాసు ఇంట్లో రూ.15 వేలు దాకా నగదు, పైభాగాన ఉన్న దేవాదాయ శాఖ కార్యాలయంలో రూ.16 వేలు దోచుకెళ్లినట్లు సిబ్బంది జితేంద్ర తెలిపారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టారు.



సర్వే చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

సాంఘిక సంక్షేమ పథకాలపై సర్వే

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని వడ్రవన్నూరు, 74 ఉడేగోళం, బీఎన్‌హళ్లి గ్రామాల్లో మంగళవారం రాయదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కళావతి నేతృత్వంలో విద్యార్థులు ఇంటింటి సర్వే చేశారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు 'సాంఘిక సంక్షేమ పథకాలు' గురించి సర్వే చేశారు. కార్యక్రమంలో ఆ కళాశాల వైస్ ప్రిన్సిపల్ తిరుమలేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రామలింగప్ప, లక్ష్మీనారాయణ, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా సాయం పంపిణీ

పి.యాలేరు (ఆత్మకూరు): దేశంలోనే మరెవ్వరూ అందించని సాయాన్ని తెదేపా ప్రభుత్వం చంద్రన్న బీమా పథకం ద్వారా పేదలకు అందిస్తోందని తెదేపా నాయకులు పేర్కొన్నారు. మండలంలోని పి.యాలేరు గ్రామానికి చెందిన ఎర్రిస్వామి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా.. అతడి కుంటుంబానికి తక్షణ సాయంగా రూ.5 వేలు నగదును అందజేశారు. తెదేపా మండల కన్వీనర్ పలమాసి సూర్యనారాయణ, ఎంపీపీ మారెక్క, జడ్పీటీసీ సభ్యులు కుళ్లాయప్ప, రాజారమేష్, సర్పంచి సావిత్రమ్మ, చంద్రన్న బీమా మండల కోఆర్డినేటర్ మయూరి పాల్గొన్నారు.

రాప్తాడు

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

అనంత నేరవార్తలు: ఆసుపత్రుల్లో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక కేంద్ర అధికారి లింగమయ్య తెలిపారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో మంగళవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగినప్పుడు ఆసుపత్రిలో రోగులు లేచి పరుగెత్తి ప్రాణాలను కాపాడుకోలేని స్థితిలో ఉంటారన్నారు. వైద్యులు, నర్సులు, సిబ్బందికి అగ్నిప్రమాదాలపై సంపూర్ణ అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది శ్రీనివాసులు, నరేష్, మధుసూదన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకే సంక్షేమ పథకాలు



పాలచెర్లలో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగభూషణం

భోగినేపల్లి, పాలచెర్ల (రాప్తాడు), న్యూస్‌టుడే: ప్రభుత్వం మంజూరు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సకాలంలో అందించి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నామని ప్రత్యేకాధికారి గురుమూర్తి, తహసీల్దార్ నాగభూషణం, ఎంపీడీవో శ్రీనివాసులు అధికారులకు సూచించారు. మంగళవారం మండలంలోని పాలచెర్ల, భోగినేపల్లి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ పాలచెర్ల, భోగినేపల్లి గ్రామాల్లో దాదాపు రూ.రెండు కోట్లు నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించామన్నారు. చెరువులకు, వాగులకు, వంకలకు నీరు సరఫరా చేయడంతో రైతులు విరివిగా పంటలు సాగుచేస్తున్నారు. నిరుద్యోగులకు విరివిగా రాయితీ రుణాలు మంజూరు చేయడంతో ఎంచుకున్న కార్యక్రమాన్ని అమల్లోకి తీసుకురావడంతో ఉపాధి అవకాశాలు వచ్చాయన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్‌కార్డులు, సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ప్రజలు తెలిపిన సమస్యలు రికార్డుల్లో నమోదు చేశారు. వచ్చే వారంలో సమస్యలు పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. వైద్యాధికారులు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పశువైద్యాధికారులు పాడిపశువులకు మందులు పంపిణీ చేశారు. సర్పంచులు పార్వతమ్మ, సదానందరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు రమాకాంతమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు, రేషన్ షాపుల డీలర్లు, అధికారులు పాల్గొన్నారు.

నేడు గాండ్లపర్తిలో: మండలంలోని గాండ్లపర్తి, కొత్తపల్లి గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజలు, వెలుగు సంఘాల్లోని మహిళలు హాజరుకావాలన్నారు. ప్రజలు తెలిపిన సమస్యలు వెంటనే పరిష్కరిస్తామన్నారు.

గర్భిణులకు సీమంతం

అనంత గ్రామీణం (సోమలదొడ్డి): ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ మండలం సోమలదొడ్డి గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు గర్భిణులకు సంప్రదాయబద్ధంగా సీమంతం చేశారు. చిన్న పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఐదో విడత జన్మభూమి సందర్భంగా వంటల ప్రదర్శన నిర్వహించారు. ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ సభ్యుడు వేణుగోపాల్, ఎంపీడీఓ ఓబుళమ్మ, సర్పంచి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

ఆత్మకూరు: గ్రామాల అభివృద్ధికి తమ వంతు సాయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచి పార్వతమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గ్రామాభివృద్ధి ప్రణాళిక, జన్మభూమి కార్యక్రమంలో సూచించిన అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోకపోవటం వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయని అన్నారు. ఇప్పటికే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని అన్నారు. మండలంలోని ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం 10 అంశాలను రూపొందించిందని, ఈ అంశాలపై రోజూ గ్రామ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్‌బాబు, క్షేత్రస్థాయి అధికారి వెంకటేశులు, పంచాయతి సిబ్బంది, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



భోగినేపల్లిలో గర్భిణులకు సామూహిక సీమంతాలు



కనగానపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

రామగిరి (కనగానపల్లి), న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం చేపట్టినట్లు ఎంపీపీ పద్మగీత తెలిపారు. మంగళవారం కనగానపల్లి మండలం ముక్తాపురం, కె.ఎన్. పాళ్యం గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కొత్తగా మంజూరైన పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు లబ్ధిదారులకు అందజేశారు. ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండలానికి 320 కొత్త పింఛన్లు వచ్చినట్లు తెలిపారు. తెదేపా ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలోకి తీసుకెళుతోందని, ప్రజా సంక్షేమ కోసం ఎన్నో పథకాలను తీసుకొచ్చిందన్నారు. చంద్రన్న బీమా ప్రాధాన్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. సమస్యలు ఏవైనా ఉన్నా, అవినీతి జరుగుతున్నా 1100కు ఫోన్‌చేసి సమాచారం అందించాలన్నారు. ప్రజలు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పిలుపునిచ్చారు. అనంతరం ఆయా గ్రామాల్లో వేసిన రంగు వల్లులను అధికారులతో కలసి పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచులు సూర్యశేఖర్‌రెడ్డి, నరసింహులు, తహసీల్దార్ కుమార్‌స్వామి, ఎంపీడీవో కుళ్లాయిస్వామి, తెదేపా మండల కన్వీనర్ జోగి అంజినప్ప పాల్గొన్నారు.



సిద్దరాంపురం గ్రామంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ఆత్మకూరు: సమస్యలను పరిష్కరించడానికే జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండల ప్రత్యేకాధికారి శ్రీనాథాచారి పేర్కొన్నారు. మండలంలోని పి.సిద్ధరాంపురం, పి.యాలేరు గ్రామాల్లో మంగళవారం ఐదో విడత జన్మభూమి కార్యక్రమాలను అధికారులు నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభ సమయంలో సీఎం సందేశాన్ని ప్రజలకు వినిపించి జన్మభూమి కార్యక్రమం ప్రధాన ఉద్దేశాన్ని అధికారులు ప్రతిజ్ఞ ద్వారా వినిపించారు. అధికారులు రెండు బృందాలుగా విడిపోయి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు వినియోగించుకోవాలని వైద్యాధికారి రాజేష్ కోరారు. ఇంటి వద్ద కంటే ఆసుపత్రిలో ప్రసవం తల్లీబిడ్డకు క్షేమమని అన్నారు. ప్రసవం అనంతరం ప్రభుత్వం అందించే సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా బేబి కిట్లను అందచేస్తుందని వాటి ప్రాముఖ్యతను వివరించారు. పి.యాలేరు గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రతి జన్మభూమి కార్యక్రమంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసేవారని, ఈసారి మీసేవ కేంద్రాల ద్వారా అందజేయనున్నట్లు తహసీల్దార్ నారాయణ తెలిపారు. ఏటా వ్యవసాయ శాఖ నుంచి ఎన్నో సమస్యలు వచ్చేవని, ఈ ఏడాది అతి తక్కువ అర్జీలు వచ్చినట్లు చెప్పారు. ఎంపీడీవో ఆదినారాయణ, ఎంపీపీ మారెక్క, జడ్పీటీసీ సభ్యుడు కుళ్లాయప్ప, సర్పంచి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పి.యాలేరు గ్రామంలో పాల్గొన్న అధికారులు

నేటి నుంచి సాయి సచ్ఛరిత ప్రవచనాలు

సాయినగర్: స్థానిక కొత్తూరు అమ్మవారిశాలలో బుధవారం నుంచి శిరిడిసాయి గీతా జ్ఞాన యజ్ఞప్రవచనాలు నిర్వహించనున్నారు. శిరిడిసాయి సమాధి శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఐదురోజులపాటు నిర్వహించనున్న కార్యక్రమాల్లో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త సాయి విశ్వచైతన్య స్వామి ఆధ్యాత్మిక ప్రసంగాలు ఉంటాయని కొత్తూరు ఆర్య వైశ్య సంఘ సభ్యులు పేర్కొన్నారు.

గ్రిగ్ పోటీలలో విద్యార్థుల సత్తా

ముట్టాల (ఆత్మకూరు) న్యూస్‌టుడే: నార్పలలో జోన్ హాకీ పోటీల్లో మండలంలోని ముట్టాల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున విద్యార్థులను అభినందించారు. 9వ జోన్ గ్రిగ్స్ పోటీలలో పాల్గొని విన్నర్‌గా నిలిచినట్లు చెప్పారు. తమ పాఠశాలలో విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం విద్యార్థులకు లభిస్తుందన్నారు. పరుగు పందెంలో లత, రేణుక. జ్యోతి, షంషాద్ అనే విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. బాలుర విభాగంలో హాకీ క్రీడలో విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. తమ పాఠశాలలో విద్యార్థులు సాధన చేయడానికి క్రీడా మైదానం లేదని, ప్రభుత్వం స్పందించి క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఒప్పంద కార్మికులను సంస్థలో విలీనం చేయాలి

రామగిరి, న్యూస్‌టుడే: విద్యుత్తు ఒప్పంద కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంతో పాటు సంస్థలో విలీనం చేయాలంటూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. దీనిలో భాగంగానే ఈ నెల 3న విధుల్లో లేని కార్మికులు అందరూ డీఈ కార్యాలయం ముందు చేపట్టే నిరసన కార్యక్రమానికి తరలి రావాలని రామగిరి విద్యుత్తు ఒప్పంద కార్మికులు పిలుపునిచ్చారు. జనవరి 27 లోపు తమ సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా 27 నుంచి కార్మికులు అందరూ సమ్మెలోకి వెళుతున్నట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగానే వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ నెల 3న మధ్యాహ్నం ఒంటి గంటకు విధుల్లో లేని కార్మికులు అందరూ కలసి భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు, ప్లకార్డులతో నిరసన తెలుపునున్నట్లు చెప్పారు. కార్యక్రమాన్ని మండలంలో విద్యుత్తు ఒప్పంద కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బాలు, సురేష్, మురళీ, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నల్లబ్యాడ్జీలతో ఒప్పంద విద్యుత్తు కార్మికుల నిరసన

రాప్తాడు

దివ్యాంగులకు చేయూతనిద్దాం

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: బుద్ధిమాంద్యం, మానసిక పిల్లల భవితకు చేయూతను ఇవ్వాల్సిన అవసరం ఉందని పీటీసీ డీఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం 'అమ్మ' సేవా సంస్థ సారథ్యంలో హౌసింగ్‌బోర్డులోని మానసిక వికలాంగుల ఆశ్రమంలో కొత్త సంవత్సర వేడుకలను నిర్వహించారు. తొలుత పిల్లలతోనే కేకు కోయించారు. ఆ తర్వాత వారితో పాటలు పాడించారు. అనంతరం అన్నదానం చేశారు.

పోస్టుల ఎంపిక జాబితా విడుదల

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: సుదీర్ఘంగా పరిష్కారంకాని టీబీ పోస్టుల ఎంపిక జాబితాను ఎట్టకేలకు మంగళవారం విడుదల చేశారు. వివిధ కేడర్లకు సంబంధించి మొత్తం 20 పోస్టులకు అర్హత కల్గిన అభ్యర్థులను ఎంపిక చేశారు. ఎంపిక జాబితాను డీఎంహెచ్‌ఓ కార్యాలయ నోటీసు బోర్డులో ప్రకటించారు. జిల్లా ప్రభుత్వ వెబ్‌సైట్‌లోనూ పొందుపరిచినట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ అనిల్‌కుమార్ చెప్పారు.

పరిశీలించండి..
పరిష్కారం చూపండి

- న్యూస్‌టుడే, రామగిరి

వాట్సాప్ ఉందా.. స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తోంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫోటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

కింది నంబరుకు పంపొచ్చు

రామగిరి: 7675919021



గోతులమయంగా ఎగువపల్లి-పి.ఆర్.కొట్టూరు రహదారి

● **సమస్య:** ఎగువపల్లి ప్రధాన రహదారి నుంచి పి.ఆర్.కొట్టాల గ్రామానికి వెళ్లే రహదారి కంకరతేలి గజానికో గొయ్యి పడటంతో రాకపోకలను సాగించడానికి గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనంతపురం నుంచి పేరూరు, ఎగువపల్లి గ్రామాలకు ఈ రహదారి గుండా ఆర్టీసీ బస్సు సర్వీసులు రాకపోకలను సాగిస్తున్నా రహదారి అధ్వానంగా ఉందని గ్రామస్థులు తెలిపారు. అధికారులు స్పందించి రోడ్డును బాగుచేయాలని కోరుతున్నారు. **- పోతన్న, పి.ఆర్.కొట్టాల**

● **సమాధానం:** ఇప్పటివరకూ నా దృష్టికి రాలేదు. రహదారిని పరిశీలించి ఏ మేరకు దెబ్బతిందో ప్రతిపాదనలు సిద్ధంచేసి నివేదిక పంపుతాం. అనుమతులు వచ్చిన వెంటనే రహదారిని బాగుచేయిస్తాం.

- మల్లికార్జున, మండల పరిషత్తు ఇంజినీరు

● **సమస్య:** మండల పరిధిలోని పెద్దయ్యగారి కొట్టాలలో ఉన్న మంచినీటి ట్యాంకుకు రంధ్రాలు పడి నీరు వృథా అవుతుండటంతో మంచినీటి పథకం వద్ద అపరిశుభ్రత నెలకొని నీరు ప్రధాన రహదారిలో ప్రవహిస్తోంది. అధికారులు స్పందించి మరో ట్యాంకును ఏర్పాటు చేయించాలి. **- ముత్యాలప్ప, కొట్టాల**

● **సమాధానం:** ట్యాంకును పరిశీలించి నీరు వృథా కాకుండా మరమ్మతులు చేయిస్తాం. అవసరమైతే మరో ట్యాంకును ఏర్పాటుచేయడానికి ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తాం.

- మురళీ, పంచాయతీ కార్యదర్శి



పెద్దయ్యగారి కొట్టాలలో ట్యాంకుకు రంధ్రాలు పడి నీరు లీకేజీ



పేరూరులో ఇళ్ల ముందు పేరుకుపోయిన చెత్త

● **సమస్య:** మండల పరిధిలోని మేజరు పంచాయితీ పేరూరులోని ఒక వీధిలో ఇళ్లముందు చెత్తచెదారం పేరుకుపోయి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెత్తను వేయడానికి కుండీని ఏర్పాటుచేయాలని కోరుతున్నారు. **- బాషా, పేరూరు**

● **సమాధానం:** గ్రామంలో చెత్తను తొలగించడానికి, కాలువలు శుభ్రం చేయడానికి కార్మికులను ఏర్పాటు చేశాం. వీధుల్లో కుండీలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటా. **- నాగముని, ఈవోఆర్డీ, రామగిరి**

● **సమస్య:** మండల పరిధిలోని పేరూరు ఎస్సీ కాలనీలో ప్రధాన విద్యుత్తు లైన్ స్తంభాలు నెర్రలు విడిచి ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి వాటిని మార్చి వేరే స్తంభాలు ఏర్పాటు చేయాలి.

- పేరూరు, ఎస్సీ కాలనీవాసి

● **సమాధానం:** సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వేరే స్తంభం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటాం.

- గోపాల్, విద్యుత్తు లైన్‌మన్



పేరూరు ఎస్సీ కాలనీలో దెబ్బతిన్న విద్యుత్తు స్తంభం

వంతెన నిర్మించకపోతే ప్రమాదమే..



పాలచెర్ల సమీపంలో ప్రమాదకరంగా ఉన్న వంతెన

పాలచెర్ల (రాప్తాడు): రాప్తాడు మండలంలోని బండమీదపల్లి, పాలచెర్ల సమీపంలో పీఏబీఆర్ కాల్వ నిర్మించారు. ఇరు గ్రామాల్లోని ప్రజలు ప్రయాణించేందుకు పీఏబీఆర్ కాల్వపై తాత్కాలిక వంతెన నిర్మించారు. ప్రస్తుతం వంతెన పూర్తిగా దెబ్బతింది. వంతెన నిర్మించకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉందని రెండు గ్రామాల్లోని ప్రజలు వాపోతున్నారు. ప్రజలు మాట్లాడుతూ పాలచెర్ల, భోగినేపల్లి, బండమీదపల్లి, వరిమడుగు, గ్రామాల ప్రజలు ప్రయాణించేందుకు, రైతులు వ్యవసాయ పొలాల్లో సాగుచేసిన పంటలు ఇంటికి తెచ్చుకునేందుకు ఈ వంతెనపైనే వెళ్లాలి. నిర్మించిన తాత్కాలిక వంతెన చిన్నదిగా ఉండడంతో ప్రయాణించే సమయంలో ఎక్కడ కాల్వలో పడిపోతామేమని ప్రజలు, రైతులు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెన నిర్మించి సౌకర్యాలు కల్పించాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

పండమేరు వంకలో ముళ్లపొదల తొలగింపు



గాండ్లపర్తి వద్ద పండమేరులో తొలగించిన ముళ్లపొదలు

గాండ్లపర్తి (రాప్తాడు), న్యూస్‌టుడే: రాప్తాడు మండలంలోని గాండ్లపర్తి, వరిమడుగు, కొత్తపల్లి, పుల్లలరేవు, గొందిరెడ్డిపల్లి సమీపంలో ఉన్న పండమేరు వంకలో ఏపుగా పెరిగిన ముళ్లపొదలు నీరు- చెట్టు పథకంలో అధికారులు తొలగించారు. నీటిపారుదల శాఖ జేఈ జనార్దన్ మాట్లాడుతూ గ్రామాల్లోని పండమేరు వంకలో నీరు సజావుగా వచ్చేందుకు ముళ్లపొదలు తొలగించామన్నారు. ముళ్లపొదలు ఏపుగా ఉండటంతో నీరు సరఫరా సమయంలో అంతరాయం వచ్చేది. ప్రస్తుతం ముళ్లపొదలు తొలగించడంతో ఇబ్బందులు రావన్నారు. మరో వారం రోజుల్లో పీఏబీఆర్ నీరు పండమేరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో గ్రామాల్లో దాదాపు రూ.5 లక్షలు నిధులు వెచ్చించి పనులు చేయించామని చెప్పారు.



అంగీకార పత్రం అందజేస్తున్న బ్యాంకు సిబ్బంది

స్పందించారు.. సాయం అందించారు

రామగిరి (కనగానపల్లి): అనాథ పిల్లలకు చేయూతనివ్వడానికి కనగానపల్లి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బంది ముందుకువచ్చి మంగళవారం ఆర్డీటీ సంస్థకు అంగీకార పత్రాలను అందించినట్లు ఆర్డీటీ సంస్థ మామిళ్లపల్లి ఏరియా ఏటీఎల్ కృష్ణ తెలిపారు. అనాథ పిల్లలను చేరదీసి వారికి ఉన్నత చదువులు చదివించడానికి ఆర్డీటీ సంస్థ స్పందించు- సాయమందించు కార్యక్రమాన్ని చేపట్టిందని దీంతో బ్యాంకు సిబ్బందికి కార్యక్రమం గురించి తెలపడంతో వారు చేయూతనివ్వడానికి ముందుకువచ్చారు. వారి వేతనాల్లో ప్రతి నెల కొంత మొత్తం నగదు ఇచ్చేలా అంగీకార పత్రాలను అందించినట్లు తెలిపారు.

ఉద్యోగుల ఔదార్యం వెలకట్టలేం

ఎస్.కె.విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: తోటి ఉద్యోగి కుటుంబం ఆపదలో ఉందని గుర్తించిన చూపిన ఔదార్యాన్ని వెలకట్టలేమని ఉపకులపతి రాజగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం ఎస్కేయూలో ఉద్యోగి కుటుంబానికి బోధనేతర సంఘం ఆధ్వర్యంలో రూ.లక్ష అందజేశారు. ఇటీవల వర్సిటీ ఉద్యోగి బాబు మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో వర్సిటీలోని బోధనేతర ఉద్యోగులు ఒకరోజు వేతనం వితరణ ప్రకటించారు. మంగళవారం బాబు భార్య రాధమ్మకు వీసీ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు, బోధనేతర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హంపాపురం వద్ద కాల్వలో వస్తున్న నీరు

రాప్తాడుకు చేరిన పీఏబీఆర్ నీరు

హంపాపురం (రాప్తాడు): అధికారులు విడుదల చేయించిన పీఏబీఆర్ నీరు రాప్తాడు మండలానికి చేరింది. సాగునీటి శాఖ జేఈ జనార్దన్ మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలోని చెరువులకు నీరు విడుదల చేయడానికి మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు నీరు సరఫరా చేస్తున్నామన్నారు. వచ్చే వారం నుంచి పూర్తిస్థాయిలో నీరు వస్తున్నట్లు తెలిపారు. రైతులు సమన్వయం పాటించి సహకారం అందిస్తే అన్ని గ్రామాల్లోని చెరువులకు నీరు సరఫరా చేయించి న్యాయం చేస్తామన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాల్సిందే



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం నూతన పింఛను విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలోనే పింఛను అందించాలని స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ డివిజనల్ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ కొత్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం, ఉపాధ్యాయులకు బకాయి ఉన్న పది నెలల పీఆర్‌సీ అరియర్స్‌ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు బకాయి పడిన రెండు విడతల డీఏను కూడా విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 1.84 లక్షల మందికి అమలు చేస్తున్న సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. సీపీఎస్ రద్దు చేసేవరకు తాము ఉద్యమిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర ప్రసాద్, సుధాకర్, నాగరాజు, రేణుక, ఆనంద్ నారాయణ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

శింగనమల

ముగ్గురిపై కేసు

కమలాపురం (గార్లదిన్నె): మండలపరిధిలోని కమలాపురంలో అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షణలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. భూమి తగాదా విషయంలో చంద్రనారాయణ భార్య రమాదేవిలపై తమ్ముడు బాలనారాయణ (రాజు), అతనిభార్య భారతి, సూర్యనారాయణ సోమవారం దాడిచేయడంతో గాయపడ్డారు. మంగళవారం బాధితుల ఫిర్యాదు మేరకు ముగ్గురిపై ఎస్సై రాంప్రసాద్ కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

నూతన సర్వేయరు చేరిక

యల్లనూరు, న్యూస్‌టుడే: మండల సర్వేయరుగా గోవిందరాజులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పీఏబీఆర్ భూసేకరణలో పనిచేస్తున్న గోవిందరాజులను యల్లనూరుకు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. జన్మభూమి గ్రామసభలు ఉన్నందున విధుల్లో చేరారు. అనంతరం తహసీల్దారు నాగరాజు, ఉప తహసీల్దారు గంగాశంకర్‌ను కలిసి మండల పరిస్థితులపై చర్చించారు.

స్పందిద్దాం.. సంధిద్దాం

- న్యూస్‌టుడే, గార్లదిన్నె గ్రామీణం

వాట్సాప్ ఉందా.. స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తోంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫోటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

కింది నంబరుకు పంపొచ్చు
గార్లదిన్నె గ్రామీణం
98666 59688



కోటంకలోని పాఠశాల వద్ద చెత్తాచెదారం

సమస్య: కోటంక గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సమీపంలో చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేశారు. దీంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. ఆ చెత్తలోనే పిల్లలు తిరుగుతున్నారు. సంబంధిత అధికారులు, పాలకులు చర్యలు తీసుకుని పారిశుద్ధ్య పనులు చేయించాలి. **- రాము, కోటంక**

సమాధానం: గ్రామంలోని కాలువల్లో పూడికతీత పనులు పూర్తిచేశాం. ప్రజలు వారి ఇళ్లల్లోని చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేశారు. చెత్తాచెదారాన్ని త్వరలోనే తీయిస్తాం. ప్రజలు కూడా పరిశుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. **- రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: పి.కొత్తపల్లిలోని కొన్ని వీధుల్లో మురుగు కాల్వలు లేకపోవడంతో మురుగు నీరు వీధుల్లో ప్రవహిస్తోంది. నడవడానికి సైతం ఇబ్బందిగా ఉంది. దోమలు విజృంభిస్తూ రోగాలకు గురిచేస్తున్నాయి. **- పెద్దన్న, గ్రామస్థుడు**

సమాధానం: మురుగు కాల్వలు లేని ప్రతి ఇంటిముందు ఇంకుడు గుంత తవ్వకోవాలని చెప్పాం. ప్రజలు ఆ విషయం పట్టించుకోలేదు. మురుగు కాల్వల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. **- ఖాదర్‌వలి, పంచాయతీ కార్యదర్శి**



పి.కొత్తపల్లిలో సీసీరోడ్డు మధ్యలో ప్రవహిస్తున్న మురుగు



కొప్పలకొండలో వీధిలో కిందకు వాలిన విద్యుత్తు తీగలు

సమస్య: కొప్పలకొండ గ్రామంలోకి వచ్చే దారిలో విద్యుత్తు తీగలు వదులుగా ఉండటంతో వరిగడ్డి తోపులు తీగలు తగిలి కాలిపోతున్నాయి. పెద్ద ప్రమాదం జరగకనే వదులుగా ఉన్న విద్యుత్తు తీగలను మరమ్మతులు చేయించాలి. **- నాగప్ప, గ్రామస్థుడు**

సమాధానం: వదులుగా ఉన్న విద్యుత్తు తీగలను బిగిస్తున్నాం. ఇంకా ఉంటే సిబ్బందితో గ్రామంలో పర్యటించి సరిచేస్తాము. **- ఖాజామోహిద్దీన్, ట్రాన్స్‌కో ఏఈ**

సమస్య: మండల పరిధిలోని ఎగువపల్లి గ్రామంలో మురుగు కాల్వల్లో, కొళాయి వద్ద మురుగునీరు నిలిచిపోతోంది. దోమల వృద్ధితో పాటు దుర్గంధం వ్యాపిస్తోంది. మురుగును తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి. **- రామకృష్ణ, గ్రామస్థులు**

సమాధానం: గ్రామంలో ఇప్పటికే మురుగు కాల్వలు శుభ్రం చేయించాం. గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య పనులు చేపడతాం. **- శైలజారాణి, పంచాయతీ కార్యదరి**



ఎగువపల్లిలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు

చట్టాలను అందరూ వినియోగించుకోండి

తాడిపత్రి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ చట్టాలను ఉపయోగించుకోవాలని పట్టణ ఎస్సై శివప్ప సూచించారు. మంగళవారం పట్టణంలోని రజక వీధిలో పోలీసు శాఖ ప్రజలకు కల్పిస్తున్న సేవల గురించి అవగాహన కల్పించడానికి కాలనీలో ఎస్సైలు శివప్ప, రాఘవరెడ్డి, శ్రీధర్, సిబ్బంది కలిసి పర్యటించారు. శివప్ప మాట్లాడుతూ, ప్రజలంతా లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్‌ని వినియోగించుకోవాలని అన్నారు. అలాగే కాలనీలో ఏవైనా గొడవలు జరిగితే వెంటనే 100 చరవాణి సంఖ్యను సంప్రదించాలనీ.. మహిళా రక్షక్, రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం కాలనీలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ప్రజలకు కోరారు. అలాగే కాలనీలో అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు.

ఫ్యాక్షన్ గ్రామంలో సోదాలు

తెలికి (పెద్దవడుగూరు): మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన తెలికిలో మంగళవారం పోలీసులు సోదాలు చేపట్టారు. ఎస్సై రమణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో ఎస్పీ ఆదేశాల మేరకు పలువురు నాయకులు, రౌడీషీటర్లు, అనుమానం ఉన్న పలువురి వ్యక్తుల ఇళ్లలో తనిఖీలు చేశారు. ఎస్సై రమణారెడ్డి పలువురి పార్టీ నాయకులను పిలిపించి ఫ్యాక్షన్ జోలికి వెళ్లకుండా ప్రశాంత జీవనాన్ని గడపాలని తెలిపారు. గ్రామంలో చిన్నచిన్న సమస్యలతో ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం



పోటీలు ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండలస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమంగళి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జన్మభూమి-మాఊరు కార్యక్రమం సందర్భంగా 11వ తేదీ వరకూ ప్రతిరోజూ క్రీడాపోటీలు నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా మంగళవారం వాలీబాల్ పోటీలు ప్రారంభించినట్లు తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయుడు ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ప్రావీణ్యం సాధిస్తే ఇటు ఆరోగ్యంగా, పతకాలు సాధిస్తే అటు ఉన్నతవిద్య, ఉద్యోగ అవకాశాల్లో ప్రవేశాలు సులభంగా సాధించే అవకాశం ఉందన్నారు. అనంతరం మండలంలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. కార్యక్రమంలో పీఈటి గోపాల్‌రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శిరస్త్రాణం.. శిరోధార్యం

మద్దలపల్లి (నార్పల గ్రామీణం), న్యూస్‌టుడే: వాహనాలు నడిపే సమయంలో చోదకులు కుటుంబ సభ్యులను గుర్తుకు తెచ్చుకోవాలని ఎస్సై శ్రీనివాసులు పేర్కొన్నారు. మండల పరిధిలోని మద్దలపల్లిలో మంగళవారం ఎస్సై వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసినప్పుడు ఫోన్‌ను కాపాడుకోవడానికి రక్షణగా కవచం (పౌచ్) వాడతాం.. కాని అత్యంత విలువైన ప్రాణాలను కాపాడుకోవడానికి శిరస్త్రాణం ధరించలేకపోవడం బాధాకరమన్నారు. ద్విచక్ర వాహనాలు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. వాహనదారుల చైతన్యంతోనే ప్రమాదాలు నివారించవచ్చున్నారు. అనంతరం శిరస్త్రాణం ధరించడంపై వాహన చోదకులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమేదార్ శ్రీనివాసులు, సిబ్బంది రఫీ పాల్గొన్నారు.



సూచిస్తున్న ఎస్సై శ్రీనివాసులు

మూడు నెలలుగా నీటి ఎద్దడి

రేకులకుంట(బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని రేకులకుంట గ్రామంలో ప్రజలు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ అధికారులు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించడానికి సిమెంటు ట్యాంకులు ఏర్పాటు చేశారు. అయితే గత మూడు నెలలుగా ఈ ట్యాంకులకు నీరు సరఫరా కాలేదు. దీంతో గ్రామశివారు కాలనీల్లో ప్రజలు ప్రభుత్వ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన సత్యసాయి ట్యాంకు వద్దకు నడిచివెళ్లి నీరు తెచ్చుకుని దాహం తీర్చుకుంటున్నారు. అయితే గ్రామ శివారు కాలనీల్లో నివసిస్తున్న వృద్ధులు, దివ్యాంగులు అంతదూరం నడిచి వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి లేదు. దీంతో ఆటోల్లో వచ్చే శుద్ధ జలాన్ని బిందె రూ. 5 వెచ్చించి కొనుగోలు చేసి దాహం తీర్చుకుంటున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు చొరవ తీసుకుని కాలనీల్లో ఏర్పాటు చేసిన సిమెంటు ట్యాంకులకు నీరు వదిలి తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.



నీటి కోసం ఎదురుచూస్తున్న గ్రామస్థులు

వాయుపుత్రునికి ప్రత్యేక పూజలు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కృష్ణాపురం, కమలాపురం, కొప్పలకొండ, కామలాపురం, కల్లూరు అగ్రహారం గ్రామాలలో ఆంజనేయస్వామి ఆలయాల్లో ధనుర్మాసం సందర్భంగా మంగళవారం వాయుపుత్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనంపల్లి నల్లమ్మ, కొట్టాలపల్లి సుంకులమ్మ, ముంటిమడుగు కొత్తూరు చౌడమ్మ ఆలయల్లోనూ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. కనంపల్లి నల్లలమ్మ ఆలయంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు.

ఆకతాయిల ఆగడాలను అరికడదాం

తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే: మహిళా రక్షక్‌తో ఆకతాయిల ఆగడాలను అరికడదామని పట్టణ ఎస్సై శివప్ప పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రజక వీధిలో మహిళా రక్షక్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, పట్టణంలో అన్ని వార్డులలో మహిళా వలంటీర్లను ఏర్పాటు చేశామనీ.. వారు పోలీసులు, ప్రజల మధ్య వారధిగా పనిచేస్తారని చెప్పారు.

శింగనమల

కళలను కాపాడుకోవాలి

సిద్దారాచెర్ల (నార్పల గ్రామీణం): అంతరించిపోతున్న కళలను కాపాడుకోవాలని సంగీత కళాకారుడు పప్పూరు నారాయణస్వామి అన్నారు. సిద్దారాచెర్లలో మంగళవారం శ్రీకామారుపల్లి నారాయణాత్మానందస్వామి ఆరాధాన మహోత్సవ సందర్భంగా కళాకారులను సన్మానించారు. కళాకారులను ప్రోత్సహించడం సంతోషమన్నారు. వక్తలు ఓబిరెడ్డి, శివలక్ష్మమ్మ, నరసింహులు, రామయ్య పాల్గొన్నారు.

నేటినుంచి సాయి సచ్ఛరిత ప్రవచనాలు

సాయినగర్: స్థానిక కొత్తూరు అమ్మవారిశాలలో బుధవారం నుంచి శిరిడి సాయి గీతా జ్ఞాన యజ్ఞప్రవచనాలు నిర్వహించనున్నారు. శిరిడిసాయి సమాధి శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఐదురోజులపాటు నిర్వహించనున్న కార్యక్రమాల్లో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త సాయి విశ్వచైతన్య స్వామి ఆధ్యాత్మిక ప్రసంగాలు ఉంటాయని కొత్తూరు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి



తరిమెల: మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తరిమెల (శింగనమల), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను ప్రజల మధ్య పరిష్కరించేందుకే జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యామినీబాల పేర్కొన్నారు. మండల పరిధిలోని తరిమెల, రాచేపల్లి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమృత, జడ్పీటీసీ శాలిని, సర్పంచి ఆదినారాయణ, ఎంపీడీవో జయరాం, తహసీల్దార్ నాగేంద్ర, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు డేగల కృష్ణమూర్తి, మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, నాయకులు పాల్గొన్నారు

ఎ.కొండాపురం (పుట్లూరు): మండల పరిధిలోని ఎ. కొండాపురంలో ఈఓఆర్డీ మధుసూదన్‌రెడ్డి, తహసీల్దారు పుల్లన్న ఆధ్వర్యంలో కోమటికుంట్ల గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలను నిర్వహించారు. వివిధ రకాల ఫిర్యాదులపై ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందించారు. వైద్యసిబ్బంది ప్రజలకు వైద్యసేవలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. సర్పంచి శిరీష, నోడల్ అధికారి శ్రీరాములు, విద్యాధికారిణి శ్రీదేవి, వైద్యాధికారి శ్రీనివాసరెడ్డి, సీఎస్‌డీటీ నాగేంద్రప్రసాద్, ఏపీఎం నాగరత్న, ఐసీడీఎస్ సూపర్‌వైజరు రామలక్ష్మి, ఆరోగ్య విద్య అధికారి గంగాధర్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ సరఫరాపై నిలదీత..



యల్లనూరు: సమస్యలను తెలుసుకుంటున్న తహసీల్దారు నాగరాజు

యల్లనూరు: నీర్జాంపల్లి, వెంకటాంపల్లి గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలను తహసీల్దారు నాగరాజు, ఎంపీడీఓ విష్ణుప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వెంకటాంపల్లిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో గ్రామంలో కరెంటు సరఫరా అస్తవ్యస్తంగా ఉన్నా.. ట్రాన్స్‌కో అధికారులు పట్టించుకోలేదని గ్రామస్థులు అధికారులను నిలదీశారు. మరుగుదొడ్ల నిర్మించుకుని నెలలు గడుస్తున్నా బిల్లులు మంజూరు చేయలేదని మండిపడ్డారు. గ్రామసభను అధికారులు బహిష్కరించాలని పట్టుబట్టారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని మండల ప్రత్యేకాధికారి రాధాకృష్ణ హామీ ఇచ్చారు. వైద్యులు మంజుల, శ్రీవాణి, వ్యవసాయాధికారి ఆంజనేయులు, ఈఓఆర్డీ శివాజీరెడ్డి, హౌసింగ్ ఏఈ రాజశేఖర్‌రెడ్డి, ఎస్సై గంగాధర, విద్యాధికారి చంద్రశేఖర్, ఏఎస్సై కృష్ణమూర్తి తదితర శాఖల పాల్గొన్నారు.

నీలంపల్లి (బుక్కరాయసముద్రం): మండలంలోని నీలంపల్లి, జంతులూరు గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యామినీబాల, తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసానాయుడితో కలసి ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి సందేశాన్ని వినిపించారు. జంతులూరు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో పాల్గొని గ్రామపంచాయతీకి కేటాయించిన చెత్తను తరలించే నూతన సైకిల్ రిక్షాలు ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు నూతన పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి సరకులు పంపిణీ చేశారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి నిర్ణీత కాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రామలింగారెడ్డి, అశోక్, సర్పంచు రామానాయుడు, ఎంపీడీవో ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జంతులూరు గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన ఇద్దరు వ్యక్తుల కుటుంబాలకు ఎమ్మెల్యే యామినీబాల చంద్రన్నబీమా పథకం కింద బీమా సొమ్మును అందించారు. అనారోగ్యంతో మరణించిన నాగలింగ కుటుంబానికి, భవనంపై నుంచి కిందపడి మరణించిన నాగార్జున కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున వారివారి కుటుంబసభ్యుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఇందుకు సంబంధించిన పత్రాలు ఎమ్మెల్యే వారికి అందించారన్నారు.

ఇల్లూరు (గార్లదిన్నె గ్రామీణం): మండల పరిధిలోని ఇల్లూరులో సర్పంచి సరస్వతి ఆధ్వర్యంలో తహసీల్దార్ గోపాల్‌రెడ్డి జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. పింఛన్లకు దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు ఆన్‌లైన్ ఉంచిన వారి పేర్లను చదివి వినిపించారు. ఉపాధికూలీలకు కొత్తగా వచ్చిన జాబ్‌కార్డు పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారి హీరానాయక్, ఎంఈవో తారచంద్రానాయక్, ఇన్‌ఛార్జి ఈవోఆర్డీ ముత్యాలరెడ్డి, ఎంపీపీ నాగరాజు, మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాసరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

కల్లూరు (గార్లదిన్నె గ్రామీణం): మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో సర్పంచి వడ్ల సుంకమ్మ ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఉపాధి కూలీలకు జాబ్‌కార్డులను పంపిణీ చేశారు. డీఎంహెచ్‌వో అనిల్‌కుమార్ వైద్యశిబిరాన్ని సందర్శించి ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. సాయంత్రం వ్యవసాయశాఖ జేడీఏ శ్రీరామ్మూర్తి, ఉద్యానశాఖ డీడీ సుబ్బరాయుడులు గ్రామసభను సందర్శించి సమస్యలపై ఆరాతీశారు. మొత్తం 160 అర్జీలు వచ్చినట్లు ఎంపీడీవో భాస్కర్‌రెడ్డి వివరించారు. వ్యవసాయ శాఖ ఏవో శ్రీనాథ్‌రెడ్డి, ఆర్ఐ మునీంద్ర, ఏపీఎం ఈశ్వరయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరి వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



కల్లూరు గ్రామసభలో మాట్లాడుతున్న జడ్పీటీసీ విశాలాక్షి



బుక్కరాయసముద్రంలో బీమాపత్రాల అందజేత

గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

వెంకటాంపల్లి, నాయనపల్లి (నార్పల గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామీణాభివృద్ధే తెదేపా ధ్యేయమని ఎంపీపీ అరుణ, జడ్పీటీసీ సభ్యురాలు శిరీషా పేర్కొన్నారు. మండల పరిధిలోని వెంకటాంపల్లి, నాయనపల్లి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ పేదలందరూ సంక్రాంతి పండగను సంతోషంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి చంద్రన్న కానుకల పేరుతో సరకులు పంపిణీ చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డీఎంకే బాషా, తహసీల్దారు శ్రీధర్‌బాబు, వైస్ ఎంపీపీ తిప్పన్న, ఎంపీటీసీ ఆంజనేయులు, ఏవో వెంకట్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనూనాయక్, హౌసింగ్ ఏఈ జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ



సమావేశానికి హాజరైన పంచాయతీ సిబ్బంది

ప్రజల కోసం అధికారుల ఎదురుచూపు

గార్లదిన్నె, న్యూస్‌టుడే: రాష్ట్రప్రభుత్వం ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించేందుకు ప్రతి పంచాయతీలో సమావేశాలు నిర్వహించాలని ఆదేశం. వీటిలో భాగంగా మంగళవారం కమలాపురం పంచాయతీలో సర్పంచి నల్లప్ప అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి పంచాయతీ కార్యదర్శి జానకితోపాటు అంగన్‌వాడీ, సాక్షరభారత్ సమన్వయకర్త లత, జయశ్రీలు పాల్గొన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు వివరించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉన్నా ప్రజలు హాజరుకాకపోవడంతో వారికోసం అధికారులు ఎదురుచూడాల్సి వచ్చింది.

ఉత్తమ పురస్కారానికి ఎంపిక

మిడుతూరు (పెద్దవడుగూరు), న్యూస్‌టుడే: మండలంలోని మిడుతూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తున్న శైలజ సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికయ్యారు. ఇక్కడి పాఠశాలలో ఉన్న వనరులను వినియోగించి విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధనతో సరైన ఫలితాలు వచ్చాయనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆమెను ఎంపిక చేసింది. నేడు విశాఖలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును మంత్రి గంటా నుంచి అందుకోనున్నారు. ప్రధానోపాధ్యాయుడు రామచంద్రారెడ్డి, రాగజ్యోతి, ఓబుళపతి, సత్యనారాయణ తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

బాలికల చదువుతోనే దేశాభివృద్ధి



శుద్ధజల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి

పుట్లూరు, న్యూస్‌టుడే: బాలికల చదువుతోనే దేశాభివృద్ధి సాధ్యమని సర్పంచి లక్ష్మీదేవమ్మ పేర్కొన్నారు. మండలకేంద్రంలో భూమిరెడ్డి ట్రస్టు సభ్యుల ఆధ్వర్యంలో గ్రామప్రజలకు శుద్ధజల కేంద్రాన్ని మంగళవారం ఆమె, సంస్థ సభ్యులు ప్రారంభించారు. సంస్థ సభ్యులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తోడ్పాటుగా మరిన్ని సేవా పనులను చేస్తున్నట్లు తెలిపారు. కేవలం రూ.2లతో ప్రజలకు 20 లీటర్ల తాగు నీటిని అందిస్తున్నట్లు వివరించారు. అనంతరం ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు విద్యాసామగ్రి, టూత్‌పేస్టు, బ్రష్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు పుల్లన్న, ఈఓఆర్డీ మధుసూదన్‌రెడ్డి, భూమిరెడ్డి ట్రస్టు సభ్యులు నాగార్జునరెడ్డి, రాఘవేంద్రరెడ్డి, భరత్‌రెడ్డి, పోచంరెడ్డి, ప్రవాస భారతీయులు, మేక్ ఏ మార్కు సంఘ సభ్యులు మిహిక, త్విష, శరణ్య దొంతుల, తదితరులు పాల్గొన్నారు.

జీవాల మృతితో వేదన

క్రిష్టిపాడు (పెద్దవడుగూరు), న్యూస్‌టుడే: మండలంలోని క్రిష్టిపాడులో సుంకులమ్మ, గోవిందుకు చెందిన గొర్రెలు మంగళవారం విషపు నీరు తాగి మృత్యువాతపడినట్లు బాధితులు తెలిపారు. గ్రామానికి చెందిన ఒక రైతు తన పొలానికి మందును పిచికారీ చేసేందుకు విషపు నీరు ఒక తొట్టిలో కలిపి బిందుసేద్యం ద్వారా అందించేందుకు సిద్ధం చేసుకోగా... అటుగా వచ్చిన గొర్రెలమంద అక్కడ తొట్టిలో ఉన్న ఆ నీటిని తాగాయి. ఈక్రమంలో 12 గొర్రులు అక్కడికక్కడికే మృతిచెందాయి. మిగిలిన గొర్రెలు కొన ఊపిరితో ఉండగా పశువైద్యాధికారులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి కొన్నింటిని రక్షించారు. లేకపోతే అన్ని గొర్రెలు మృత్యువాత పడేవని పశువైద్యాధికారిణి భారతి తెలిపారు. ఈవిషయం తెలుసుకున్న బీమా అధికారులు వచ్చి వాటిని పరిశీలించి.. మిగిలిన వాటికి పంచనామా చేసి సదరు బాధితులకు బీమా వచ్చేలా చేస్తామని అధికారులు తెలిపారు.

తాడిపత్రి

ముగ్గురిపై కేసు

కమలాపురం (గార్లదిన్నె): మండలపరిధిలోని కమలాపురంలో అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షణలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. భూమి తగాదా విషయంలో చంద్రనారాయణ భార్య రమాదేవిలపై తమ్ముడు బాలనారాయణ (రాజు), అతనిభార్య భారతి, సూర్యనారాయణ సోమవారం దాడిచేయడంతో గాయపడ్డారు. మంగళవారం బాధితుల ఫిర్యాదు మేరకు ముగ్గురిపై ఎస్సై రాంప్రసాద్ కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

నూతన సర్వేయరు చేరిక

యల్లనూరు, న్యూస్‌టుడే: మండల సర్వేయరుగా గోవిందరాజులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పీఏబీఆర్ భూసేకరణలో పనిచేస్తున్న గోవిందరాజులను యల్లనూరుకు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. జన్మభూమి గ్రామసభలు ఉన్నందున విధుల్లో చేరారు. అనంతరం తహసీల్దారు నాగరాజు, ఉప తహసీల్దారు గంగాశంకర్‌ను కలిసి మండల పరిస్థితులపై చర్చించారు.

అందరి సంక్షేమమే జన్మభూమి లక్ష్యం



ముఖ్యమంత్రి సందేశాన్ని చదువుతున్న జేఈ

పథకాలపై అవగాహన

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: మండలంలోని ధర్మాపురం, జూటూరులో మంగళవారం జన్మభూమి- మాఊరు సభలు నిర్వహించారు. ఎంపీడీవో అనురాధ ఆధ్వర్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. మరుగుదొడ్ల ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. వైద్యాధికారి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి మందులు అందించారు. ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, సర్పంచి రామతులసి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ మహేష్, తహసీల్దారు రమాదేవి, యునాని వైద్యాధికారి రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే: ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంకటలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 1, 3, 5, 7 వార్డులలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా వార్డుల్లో ఆమె పాల్గొని మాట్లాడుతూ, ఏదైనా సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమాల్లో అర్జీ ఇచ్చిన వెంటనే అధికారుల నుంచి రశీదు తప్పకుండా పొందాలని సూచంఇచారు. నాలుగు వార్డులలో 78 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కౌన్సిలరు డీవీ కుమార్, కమిషనర్ శివరామకృష్ణ, అధికారులు నరసింహారెడ్డి, యల్లారెడ్డి, రసూల్, గోపాల్‌కృష్ణ, రాజశేఖర్, రాంబాబు, జగన్‌మోహన్‌రెడ్డి, రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో వివక్షపై ఆగ్రహం

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: క్రిష్టిపాడులో మంగళవారం సర్పంచి దస్తగిరి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో వైకాపా నాయకులు, పింఛన్లు పొందని పలువురు అధికారులపై విరుచుకుపడ్డారు. భర్తలను కోల్పోయి మూడేళ్లు అవుతున్నా తమకు పింఛను కల్పించటంలో ఎందుకు వివక్ష చూపుతున్నారని పలువురు వితంతువులు అధికారులను ప్రశ్నించారు. వీరికి వైకాపా వారు జత కలిశారు. గ్రామంలో తెదేపా వారేనా ఉండేది? ఎవరూ లేరా అని ఎంపీటీసీ సభ్యురాలు భార్గవి భర్త హరినాథరెడ్డి ప్రశ్నించారు. అర్హత ఉన్నా ఎందుకు పింఛను మంజూరు చేయడంలేదని వారు ఆందోళన చేపట్టారు. సర్పంచి దస్తగిరి వారికి నచ్చజెప్పి సభను సజావుగా జరిగేలా చూశారు. అనంతరం ప్రజల నుంచి సుమారు వంద దాకా దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో వెంకటాచలపతి తెలిపారు. ప్రత్యేకాధికారిణి రమభార్గవి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎంపీపీ దేవమ్మ, ఎంఈవో రాముడు, ఏఈ డాక్యానాయక్, ఏపీవో రామకృష్ణారెడ్డి, ఏపీఎం శివకుమార్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఖాసీం సాహెబ్, ఇంజినీర్లు వరప్రసాద్, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. మిడుతూరు, మేడిమాకుపల్లిలోనూ సజావుగా సాగగా తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు విచ్చేశారు.

సమస్యాత్మక గ్రామాల్లో సజావుగా..

వెంగన్నపల్లి, వేములపాడు (యాడికి): వెంగన్నపల్లిలో సర్పంచి గిరమ్మ అధ్యక్షతన జరిగిన సభలో పథకాలు, లబ్ధిదారుల వివరాలు చదివి విన్పించగా.. ఎంపీపీ రంగయ్య పాల్గొన్నారు. అదనపు జిల్లా ఆరోగ్య వైద్యాధికారి పద్మావతమ్మ సామూహిక సీమంతం పర్యవేక్షించారు. ప్రజల నుంచి వినతులు తక్కువగా అందాయి. తహసీల్దార్ బ్రహ్మయ్య, ఈఓఆర్డీ నాగమ్మ, ఏవో లీనావసుంధర, ఎంఈఓ కాశప్ప, వైద్యులు ప్రవీణ్‌కుమార్, ఐసీడీఎస్ మహాలక్ష్మి, ఎస్‌ఈ రాజారావు తదితరులు పాల్గొన్నారు. వేములపాడులో సర్పంచి చంద్రకళ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ప్రత్యేక అధికారి పవన్‌కుమార్ మరుగుదొడ్ల ప్రాధాన్యం వివరించారు. పథకాల లబ్ధి తీరును ఎంపీడీవో యోగానందరెడ్డి గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ గ్రామసభలో 65 వినతులు అందాయి. ఆర్‌ఐ వాసుదేవరావు, ఏపీఎం హేమలత, ఏఈ యల్లమనాయుడు, ఐసీడీఎస్ పార్వతి, నాయకులు రామచంద్రారెడ్డి, కంబగిరిరాముడు, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు. గ్రామసభ నిర్వహణ తీరును జిల్లా పరిషత్తు సీఈవో శోభా స్వరూపరాణి పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై శ్రీనివాసులు బందోబస్తు నిర్వహించారు.



తేరన్నపల్లిలో మాట్లాడుతున్న ఏపీడీ

47 వినతుల రాక..

ఊరుచింతల (తాడిపత్రి గ్రామీణం): ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు నిర్వహిస్తున్నామని ఏపీడీ లావణ్యకుమారి గ్రామస్థులకు సూచించారు. మండలంలోని ఊరుచింతల, తేరన్నపల్లిలో మంగళవారం జన్మభూమి-మా ఊరు నిర్వహించారు. ఏపీడీ మాట్లాడుతూ, ప్రజల వద్దకు అధికారులే వచ్చి సమస్యలను పరిష్కరించడమే జన్మభూమి-మా ఊరు ఉద్దేశం అన్నారు. ఆయా గ్రామాల్లో 47 వినతులు వచ్చాయని ఎంపీడీవో నెహమ్య తెలిపారు. తర్వాత గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. తహసీల్దారు యల్లమ్మ, సూపరింటెండెంట్ వెంకటాచలపతి, ఈవోఆర్డీ ఖాదర్‌బాషా, ఏడీఏ రవీంద్ర, ఎంఈవో నాగరాజు, అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంకటలక్ష్మి



క్రిష్టిపాడులో మాట్లాడుతున్న అధికారిణి



వెంగన్నపల్లిలో జన్మభూమి ప్రతిజ్ఞ

ఐక్యఉపాధ్యాయ కాలమానిని ఆవిష్కరణ



కాలమానిని ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: స్థానిక ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో ఐక్యఉపాధ్యాయ పెడరేషన్ కాలమాన పట్టికలను మంగళవారం మండల విద్యాధికారి రాముడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు నాగరాజు, రామ్మోహన్, అహోబిళేసు, ప్రసాద్ పాల్గొని నూతన సంవత్సరానికి సంబంధించిన కాలమానిని విడుదల చేయించారు. ఈఏడాదిలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలను పొందేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని రాముడు సూచించారు. సీఆర్పీ గోవిందరెడ్డి, తిరుమల పాల్గొన్నారు.

జీవాల మృతితో వేదన



జీవాలను పరిశీలిస్తున్న పశువైద్యాధికారులు

క్రిష్టిపాడు (పెద్దవడుగూరు), న్యూస్‌టుడే: మండలంలోని క్రిష్టిపాడులో సుంకులమ్మ, గోవిందుకు చెందిన గొర్రెలు మంగళవారం విషపు నీరు తాగి మృత్యువాతపడినట్లు బాధితులు తెలిపారు. గ్రామానికి చెందిన ఒక రైతు తన పొలానికి మందును పిచికారీ చేసేందుకు విషపు నీరు ఒక తొట్టిలో కలిపి బిందుసేద్యం ద్వారా అందించేందుకు సిద్ధం చేసుకోగా... అటుగా వచ్చిన గొర్రెలమంద అక్కడ తొట్టిలో ఉన్న ఆ నీటిని తాగాయి. ఈక్రమంలో 12 గొర్రులు అక్కడికక్కడికే మృతిచెందాయి. మిగిలిన గొర్రెలు కొన ఊపిరితో ఉండగా పశువైద్యాధికారులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి కొన్నింటిని రక్షించారు. లేకపోతే అన్ని గొర్రెలు మృత్యువాత పడేవని పశువైద్యాధికారిణి భారతి తెలిపారు. ఈవిషయం తెలుసుకున్న బీమా అధికారులు వచ్చి వాటిని పరిశీలించి.. మిగిలిన వాటికి పంచనామా చేసి సదరు బాధితులకు బీమా వచ్చేలా చేస్తామని అధికారులు తెలిపారు.



సూచనలు ఇస్తున్న ఎస్సై శివప్ప

ఆకతాయిల ఆగడాలను అరికడదాం

తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే: మహిళా రక్షక్‌తో ఆకతాయిల ఆగడాలను అరికడదామని పట్టణ ఎస్సై శివప్ప పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రజక వీధిలో మహిళా రక్షక్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, పట్టణంలో అన్ని వార్డులలో మహిళా వలంటీర్లను ఏర్పాటు చేశామనీ.. వారు పోలీసులు, ప్రజల మధ్య వారధిగా పనిచేస్తారని చెప్పారు. సమస్యాత్మక ప్రదేశాలలో సంచరిస్తూ మహిళా వలంటీర్లతో నిఘా ఉంచుతామన్నారు. ప్రజలు కూడా వారి సమస్యలను తెలిపి సహకరించాలని కోరారు. అనంతరం పంచసూత్రాలపై వివరించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ జిలాన్‌బాషా, కౌన్సిలరు డివి కుమార్, ఎస్సైలు రాఘవరెడ్డి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి

వాయుపుత్రునికి ప్రత్యేక పూజలు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కృష్ణాపురం, కమలాపురం, కొప్పలకొండ, కామలాపురం, కల్లూరు అగ్రహారం గ్రామాలలో ఆంజనేయస్వామి ఆలయాల్లో ధనుర్మాసం సందర్భంగా మంగళవారం వాయుపుత్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనంపల్లి నల్లలమ్మ, కొట్టాలపల్లి సుంకులమ్మ, ముంటిమడుగు కొత్తూరు చౌడమ్మ ఆలయాల్లోనూ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. కనంపల్లి నల్లలమ్మ ఆలయంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు.



పెద్దపప్పూరులో కానుకల అందజేత

పేదింట వెలుగులకే కానుకలు

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: పేదలకు సంతోషాన్ని అందించడమే లక్ష్యంగా తెదేపా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలు అందించారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషిని వివరించారు. ఎంపీపీ సుభద్రమ్మ, ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, తహసీల్దారు రమాదేవి, ఎంపీడీవో అనురాధ, ఎంపీటీసీ సభ్యుడు సోమరాజు, నాయకులు నాగేశ్వరరెడ్డి, జనార్దన్‌రెడ్డి, రుషింగప్ప పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

తాడిపత్రిలో నిన్న కూరగాయల ధరలు, నిత్యావసరాల ధరలు ఒక కేజీకి రూపాయల్లో ఇలా ఉన్నాయి. టమోటా- 4, పచ్చిమిర్చి- 20, ఉల్లిగడ్డ- 50, బంగాళదుంప- 20, క్యారెట్- 60, బీట్‌రూట్- 40, క్యాబేజీ- 20, గోబీపువ్వు- 30, బీరకాయ- 40, ముల్లంగి- 20, వంకాయలు- 20, గోరుచిక్కుడు- 30, బెండకాయలు- 40, కాకరకాయలు- 40, క్యాప్సికం- 40, మొటిక్కాయలు- 30, బీన్స్- 40.

చట్టాలను అందరూ వినియోగించుకోండి

తాడిపత్రి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ చట్టాలను ఉపయోగించుకోవాలని పట్టణ ఎస్సై శివప్ప సూచించారు. మంగళవారం పట్టణంలోని రజక వీధిలో పోలీసు శాఖ ప్రజలకు కల్పిస్తున్న సేవల గురించి అవగాహన కల్పించడానికి కాలనీలో ఎస్సైలు శివప్ప, రామ



ఇంటిని పరిశీలిస్తున్న ఎస్సై తదితరులు

వరెడ్డి, శ్రీధర్, సిబ్బంది కలిసి పర్యటించారు. శివప్ప మాట్లాడుతూ, ప్రజలంతా లాక్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్‌ని వినియోగించుకోవాలని అన్నారు. అలాగే కాలనీలో ఏదైనా గొడవలు జరిగితే వెంటనే 100 చరవాణి సంఖ్యను సంప్రదించాలని.. మహిళా రక్షక్, రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం కాలనీలో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ప్రజలకు కోరారు. అలాగే కాలనీలో అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు.

ఫ్యాక్షన్ గ్రామంలో సోదాలు

తెలికి (పెద్దవడుగూరు), న్యూస్‌టుడే: మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన తెలికిలో మంగళవారం పోలీసులు సోదాలు చేపట్టారు. ఎస్సై రమణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో ఎస్పీ ఆదేశాల మేరకు పలువురు నాయకులు, రౌడీషీటర్లు, అనుమానం ఉన్న పలువురి వ్యక్తుల ఇళ్లలో తనిఖీలు చేశారు. ఎస్సై రమణారెడ్డి పలువురి పార్టీ నాయకులను పిలిపించి ఫ్యాక్షన్ జోలికి వెళ్ల



కాలనీలో తిరుగుతున్న పోలీస్ సిబ్బంది

కుండా ప్రశాంత జీవనాన్ని గడపాలని తెలిపారు. గ్రామంలో చిన్నచిన్న సమస్యలతో ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. అనంతరం పలువురి ఇళ్లలో సోదాలు చేశారు.



ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

నిత్యావసరాల ధరలు తగ్గించాలి

తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే: తాడిపత్రి పట్టణంలో నిత్యావసర సరకుల ధరలు అధికంగా ఉన్నాయనీ.. వాటిని వెంటనే తగ్గించాలని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వివిధ చికెన్ సెంటర్ల వద్ద సీపీఐ నాయకులు ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన కూరగాయలు, చికెన్, మటన్ ధరలు ఎక్కడా లేని విధంగా ఉన్నాయని వారు అన్నారు. అనంతపురానికి... ఇక్కడికి రూ.20 నుంచి 30 వరకు అధికంగా ఉందని వారు చెప్పారు. ఈ ధరలు సత్వరమే తగ్గించాలని వారు అధికారులను కోరారు. నాయకులు రంగయ్య, చిరంజీవి, నారాయణరెడ్డి, వెంకటరాముడు, ఉమాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయం ధ్వంసం!

అర్ధరాత్రి దుండగుల హల్‌చల్

తాడిపత్రి గ్రామీణం, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని శ్రీకృష్ణదేవరాయ కల్యాణ మండపం వద్ద ఉన్న అన్నా ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన వాహనాలను మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. స్థానికుల వివరాల మేరకు.. అన్నా ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంపై ఒక్కసారిగా దాదాపు 20 మంది దాడి చేశారు. కార్యాలయం బయట ఉన్న నాలుగు లారీలు, లోపల ఉన్న ఇన్నోవా వాహనాల అద్దాలను ధ్వంసం చేశారు. టీవీ, వాటర్ కూలర్, కుర్చీలను ధ్వంసం చేశారు. ఈవిషయం తెలుసుకున్న సీఐ భాస్కర్‌రెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, ఎస్సైలు సంఘటనా స్థలానికి చేరుకుని వాహనాలను, కార్యాలయాన్ని పరిశీలించారు. యజమాని శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దాడికి పాల్పడిన వారిలో ఐదు



చెల్లాచెదురుగా దెబ్బతిన్న సామగ్రి

గురు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. మిగిలిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.



పగిలిన లారీ అద్దాలు..



ధ్వంసమైన ఇన్నోవాను పరిశీలిస్తున్న పోలీసులు



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ

జాతరలతో ఐక్యత పెంపు

నామనాంకపల్లి (పెద్దపప్పూరు), న్యూస్‌టుడే: జాతరలు ప్రజల్లో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నామనాంకపల్లిలో పెద్దమ్మ అమ్మవారి జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జాతరలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంస్కృతీ సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని తెలిపారు. వీధుల్లో పర్యటించి సమస్యలపై ప్రజలతో మాట్లాడారు. నాయకులు రాజశేఖర్‌నాయుడు, నాగేశ్వరరెడ్డి, లోకనాథరెడ్డి, రుషింగప్ప, రంగనాయకులు రామాంజనేయులురెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకటనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు

బియ్యం- 40, గోధుమపిండి- 24, కందిబేడలు- 70, చక్కెర- 42, బెల్లం- 60, పామాయిల్- 60, వేరుసెనగనూనె- 80, ఉప్పారవ్వ- 40, కొబ్బెర- 100, ఒట్టిమిరపకాయలు- 60, తెల్లగడ్డలు- 60, చింతపండు- 200, పెసరపప్పు- 80.

ఉత్తమ పురస్కారానికి ఎంపిక



ఉపాధ్యాయిని శైలజ

మిడుతూరు (పెద్దవడుగూరు), న్యూస్‌టుడే: మండలంలోని మిడుతూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తున్న శైలజ సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికయ్యారు. ఇక్కడి పాఠశాలలో ఉన్న వనరులను వినియోగించి విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధనతో సరైన పలితాలు వచ్చాయనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆమెను ఎంపిక చేసింది. నేడు విశాఖలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును మంత్రి గంటా నుంచి అందుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు రామచంద్రారెడ్డి, రాగజ్యోతి, ఓబుళపతి, సత్యనారాయణ తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

చోరుడు అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై

తాడిపత్రి గ్రామీణం, న్యూస్‌టుడే: దొంగతనం కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లుగా పట్టణ ఎస్సై శివప్ప పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల మేరకు గత ఏడాది అక్టోబరులో సంజీవనగర్ కాలనీలోని ఓ ఇంట్లో వెండి, కంచు వస్తువులు చోరీకి గురవగా అప్పట్లో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి దర్యాప్తు చేపట్టగా కడప జిల్లా పులివెందులకు చెందిన షేక్ అల్లు అనే యువకుడు దొంగలించినట్లుగా దర్యాప్తులో తేలింది. మంగళవారం దొంగలించిన వస్తువులను వేరే వారికి అమ్ముతున్నట్లుగా సమాచారం రావడంతో శివాలయం వద్దకు వెళ్లి దొంగను అదుపులోకి తీసుకున్నారు. దాదాపు రూ.60 వేలు విలువైన వస్తువులను స్వాధీనం చేసుకుని అతడిపై కేసు నమోదు చేశారు.

తెరపై ఈనాడు

విజయలక్ష్మి- 2 కంట్రీస్, వరలక్ష్మి- ఇఈ, జయలక్ష్మి- ఒక్క క్షణం, శ్రీలక్ష్మీనారాయణ- ఎంసీఏ, సాయితేజ- హలో, దాదా- ఆక్సిజన్, బిహెచ్‌మహల్- ప్రాజెక్ట్

గ్యాస్ సమాచారం

గ్యాస్‌ఏజెన్సీ పేరు	నమోదు	సరఫరా
సత్యసాయి ఇండేన్ గ్యాస్	1.1.18	నేడు

తెరపై ఈనాడు

మల్లేశ్వర: ఎంసీఏ, బాలాజీ: ఒక్కక్షణం

ఉరవకొండ

వైభవంగా పెద్దమ్మ జాతర

రామచంద్రాపురం (కూడేరు, న్యూస్‌టుడే): మండల పరిధిలోని రామచంద్రాపురంలో పెద్దమ్మతల్లి జాతరను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం పెద్దమ్మకు సమారాధన చేశారు. గొట్కూరు, అనంతపురం, తలపూరు, కమ్మూరు, కోటంక, బ్రాహ్మణపల్లి తదితర గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు.

భక్తిశ్రద్ధలతో లలితా హోమం

ఉరవకొండ పట్టణం: పట్టణంలోని జగదీశ్వరమ్మ ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని మంగళవారం లలితా హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్టుకు అభిషేకాలు, అర్చనలు, వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య హోమం సాగింది. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ నిర్వాహకులు శ్యామలమ్మ, పండితులు ఫణిరాజాచార్యులు, వెంకటేష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రాపురం: ప్రత్యేక అలంకరణలో పెద్దమ్మ

మురుగునీరే జీవధార!

సద్వినియోగంతో పంటలు పండిస్తున్న రైతు



మురుగునీరు నిల్వకు ఏర్పాటు చేసుకున్న కుంట

వర్షాభావం.. ప్రకృతి వైపరీత్యాల కారణంగా వరుస నష్టాలతో సతమతమవుతున్న రైతుకు.. పొలం పక్కనే మురుగునీటి కాలువే ఒయాసిస్‌గా మారింది. పొలంలో కుంటను తవ్వి నీటిని కుంటలోకి మళ్లించి పంటలకు తడులు అందించి నీరు వృథా కాకుండా తుంపర్ల సేద్య పరికరాలను వినియోగిస్తూ పంటను కాపాడుకోవటంతో రైతు ఆలోచన మరికొందరికి స్ఫూర్తిదాయకం అవుతోంది.

– ఉరవకొండ, న్యూస్‌టుడే

ఉరవకొండ పట్టణంలో వార్డుల్లోని మురుగు నీరు వృథాగా హోతూరు రహదారిలోని వంకలో కలుస్తాయి. దీన్ని గమనించిన రైతు తిమ్మప్ప ఈ నీటిని సద్వినియోగం చేసుకోవాలన్న తలంపుతో కాలువ పక్కన ఉన్న తన పొలంలో కుంటను తవ్వించాడు. మురుగు కాలువ ద్వారా కుంటలోకి వెళ్లటానికి ఏర్పాటు చేశాడు. నీటిని డీజిల్ మోటారు ద్వారా పంటకు రక్షక తడులు అందించాడు. తుంపర్ల ద్వారా తడులు ఇవ్వడంతో పంట ఏపుగా పెరిగింది. మురుగు కాలువ ద్వారా దాదాపు పది ఎకరాల్లో సాగు అయిన పప్పుశనగ పంటకు నీరందించడంతో పంట ఏపుగా పెరిగింది. దిగుబడి ఆశాజనకంగా ఉంది. పంట విత్తిన తర్వాత వర్షం రాకపోవడంతో పక్కనే ఉన్న పప్పుశనగ పంట ఎండిపోయింది. మురుగునీటితో తడులు అందించిన తిమ్మప్ప పొలంలో పంట ఏపుగా పెరిగి ఆశాజనకంగా ఉండటంతో సాటి రైతులు మురుగునీరే పంటకు అమృతధారగా మారిందని అంటున్నారు. మరికొందరు కూడా ఇదే బాటలో నడవటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. పంట ఏపుగా పెరగడంతో రైతు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



రైతు తిమ్మప్ప



తుంపర్ల పరికరాలతో పంటను తడుపుతూ..

తాగునీటి వృథా ఆపలేరా..


ఉరవకొండ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో ఇందిరానగర్, హమాలీ కాలనీలకు వెళ్లే తాగునీటి పైపులైన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న ఎయిర్ వాల్వ్ వద్ద ఇరవై రోజులుగా భారీగా తాగునీరు వృథా అవుతోంది. ఆ కాలనీలకు తాగునీరు సరఫరా చేసినప్పుడల్లా అక్కడ ఓ చిన్న కాలువ రూపంలో తాగునీరు రహదారిలో పారుతోంది. ప్రధాన రహదారికి ఆనుకుని నిత్యం జనం రద్దీగా ఉండే ప్రాంతంలోనే ఇలా తాగునీరు వృథా అవుతున్నా దానిని నియంత్రించడంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నీరు వృథా కావడమే కాకుండా సరఫరా ఆగిన వెంటనే నీరు కలుషితమవుతోంది. ఆ నీరు తిరిగి పైపులైన్‌లో చేరి కలుషిత నీరు సరఫరా అవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



దారిపై వృథాగా పారుతున్న తాగునీరు

కదులుతున్న వేరుసెనగ నిల్వలు

ఉరవకొండ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులోని వేరుసెనగ కొనుగోలు కేంద్రంలో పదిహేను రోజులుగా పేరుకు పోయిన వేరుసెనగ నిల్వలను ఆయిల్‌ఫెడ్ అధికారులు తరలిస్తున్నారు. గత నెల 5న ప్రారంభమైన వేరుసెనగ కొనుగోలు దాదాపు పదిహేను రోజుల్లోనే 28 వేల బస్తాల కాయలను కొనుగోలు చేశారు. అయితే వాటిని అధికారులు ఇక్కడి నుంచి సకాలంలో తరలించకపోవడంతో మరింత సరకును కొనుగోలు చేయడానికి ఆస్కారం లేక పదిహేను రోజులుగా కొనుగోళ్లను నిలిపేశారు. దీంతో రైతులు ఆందోళనను వ్యక్తం చేయడంతో మేల్కొన్న ఆయిల్‌ఫెడ్ అధికారులు ఎట్టకేలకు వాటిని తరలిస్తున్నారు. 8 వేల బస్తాలను ముందు తరలించగా, మిగిలిన 20వేల బస్తాల్లో ఇప్పటికి మరో 8 వేల బస్తాలను తరలించారు. ఈ నెల 5 తరువాత కొనుగోళ్లను కొనసాగిస్తామని ఆ కేంద్రం ఇన్‌ఛార్జి ఈశ్వరయ్య తెలిపారు.



కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న బస్తాలు



జెండాను ఊరేగిస్తున్న యువకులు

భక్తిశ్రద్ధలతో జెండా ఊరేగింపు

ఉరవకొండ పట్టణం: పట్టణంలోని శాంతినగర్‌లో మహబూబ్ సుబహాని కట్ట వద్ద మంగళవారం రాత్రి గ్యార్‌మీని పురస్కరించుకుని ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జెండా భక్తి శ్రద్ధలతో ఊరేగింపును పురవీధుల్లో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతినిధులు రషీద్, నయిమ్, షాకీర్, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ట్రాలీ బోల్తా

పి.కొండాపురంరైల్వేగేట్ (పామిడి), న్యూస్‌టుడే: సొప్ప లోడుతో వెళ్తున్న ట్రాక్టరు ట్రాలీ బోల్తా పడింది. ఈ సంఘటన స్థానిక పి.కొండాపురం రైల్వేగేట్ సమీపాన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు ఇచ్చిన వివరాలు.. దేవరపల్లి వైపు నుంచి గుత్తి వైపుకు పశువుల మేత కోసం సొప్పను కొనుగోలు చేసుకొని తరలిస్తున్న ట్రాక్టర్ ట్రాలీ గేటు దాటిన తరువాత బోల్తా పడింది. గేట్ వద్ద బీటీ రోడ్డు వేస్తున్నందున వాహనాల రద్దీ అధికంగా ఉండడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రమాదంలో ఎవరూ గాయపడలేదని చెప్పారు.

డిజిటల్ విద్యా బోధనకు కృషి




నాయకులతో మాట్లాడుతున్న పయ్యావుల కేశవ్

ఉరవకొండ పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నూతన సాంకేతిక విద్యా బోధనలు అందుకోవాలన్న లక్ష్యంతో నియోజకవర్గంలోని పాఠశాలల్లో డిజిటల్ విద్యా బోధనను కల్పించడానికి కృషి చేస్తున్నట్లు ప్రభుత్వం చీఫ్ విప్ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులతో ఆయన ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఆ సంఘం తరపున కాలమానిని, దైనందినిని ఆవిష్కరించారు. ఈ ఐదు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యా బోధనను తీసుకురావడానికి ప్రవాసాంధ్రులతో చర్చిస్తున్నామన్నారు. ఇప్పటికే పలువురు వాటిని ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. దీనికి ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సుంకురత్నమ్మ, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి హనుమప్ప, రాష్ట్ర సమితి సభ్యుడు భాస్కర్, ప్రతినిధులు వైబీ చౌదరి, శ్రీనివాసులు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్..

పది ఫలితాల్లో నియోజకవర్గ స్థానాన్ని జిల్లాలో అగ్రభాగంలో నిలపడానికి ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పయ్యావుల కేశవ్ అన్నారు. యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. పదిలో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా ఆ సంఘం ప్రత్యేకంగా రూపొందించిన క్వశ్చన్ బ్యాంకును ఆవిష్కరించారు. యూటీఎఫ్ రూపొందించిన ఆ పుస్తకాన్ని విద్యార్థులకు ఉచితంగా అందించడానికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, జిల్లా కార్యదర్శి రామప్ప చౌదరి, ప్రతినిధులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

నూతన ఒరవడితో పనిచేయాలి

వజ్రకరూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు నూతన సంవత్సరంలో కొత్త ఒరవడితో పని చేస్తూ విద్యపరంగా మండలాన్ని ముందంజలో నిలపాలని ఎంఈవో ఎర్రిస్వామి ఆకాంక్షించారు. మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం సాయంత్రం ఏపీటీఎఫ్ సంఘం ఆధ్వర్యంలో కాలమానినితో పాటు దైనందినిలను ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తూనే గ్రామాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజేష్, కార్యదర్శి ఇమామ్, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నాగేంద్రప్ప, రాష్ట్ర కౌన్సిలర్ ధనుంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉరవకొండ

పంది దాడిలో చిన్నారికి గాయాలు

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి పురపాలికలోని చెర్లోపల్లిలో మంగళవారం పంది దాడిలో ఓ చిన్నారి తీవ్రంగా గాయపడ్డాడు. అంబేడ్కర్ నగర్‌లోని రైల్వే ఉద్యోగి దానమయ్య మనవడు బహిర్భూమికి వెళ్లగా.. ఇంటి ముందే పంది దాడిచేసింది. ఈ దాడిలో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు.

రైస్ మిల్లులపై దాడి

ఉరవకొండ: ఉరవకొండ ప్రాంతంలో ఉన్న రైస్ మిల్లులను మార్కెట్‌యార్డు ఏడీ హిమశైల ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లు యజమానులు నిబంధనలకు విరుద్ధంగా మిల్లులను నిర్వహిస్తున్నట్లు తనిఖీలో వెల్లడైంది. మిల్లుకు వస్తున్న ధాన్యం రైతుల నుంచి వస్తున్నవా.. లేక వ్యాపారుల నుంచి వస్తున్నాయా అని రికార్డులు లేకుండా మిల్లును నడుతుపుతున్నారని, మిల్లు యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఉరవకొండ మార్కెట్‌యార్డు కార్యదర్శిని ఆదేశించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పెద్దకొట్టాలపల్లిలో మాట్లాడుతున్న పయ్యావుల కేశవ్

పెద్దకొట్టాలపల్లి (విడపనకల్లు), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని శాసనమండలి చీఫ్ విప్ పయ్యావుల కేశవ్ అన్నారు. మంగళవారం పెద్దకొట్టాలపల్లి, చీకలగురికి గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. పెద్దకొట్టాలపల్లిలోని 15వేల ఎకరాలకు హంద్రీనీవా నీటిని లిఫ్ట్‌ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించాలని ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని చెప్పారు. బీసీ కాలనీలో తాగునీటి సమస్య ఉందని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను తీర్చాలని ఎమ్మెల్సీ జేఈని ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, సర్పంచు నాగేష్, ఎంపీపీ ప్రతాప్‌నాయుడు, ఎంపీడీవో షకీలాబేగం, తహసీల్దారు శంకరయ్య, తెదేపా నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బూదగవి (ఉరవకొండ), న్యూస్‌టుడే: మండలంలోని బూదగవి, వెలిగొండ గ్రామాల్లో తహసీల్దారు అనిల్‌కుమార్, ఎంపీడీవో శివకుమార్‌ల ఆధ్వర్యంలో రెండు బృందాలుగా జన్మభూమి గ్రామసభలను నిర్వహించారు. బూదగవి సర్పంచు చిరంజీవి, వెలిగొండ సర్పంచి రామలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. ఎంపీపీ సుంకరత్నమ్మ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి మల్లోలా, మండల ప్రత్యేక అధికారి హిమశైల, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శంకరప్ప పాల్గొన్నారు. వెలిగొండలో తాగునీటి సమస్య అధికంగా ఉందని, అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఫిర్యాదు చేయగా.. సాంకేతిక సమస్యల వల్ల సమస్య ఉందని పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు నాగరాజు, ఆర్ఐ లింగేష్, మండల తెదేపా కన్వీనరు విజయభాస్కర్, జన్మభూమి కమిటీ సభ్యుడు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఎస్సై నగేష్‌బాబు సమావేశంలో రహదారి భద్రతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

జీడిపల్లి (బెళుగుప్ప): జీడిపల్లిలో సర్పంచి వెంకటనాయుడు అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే జన్మభూమి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు వెంకటాచలపతి, వ్యవసాయాధికారి పృథ్వీ, వైద్య శాఖ సిబ్బంది, తెదేపా నాయకుడు ఉమామహేశ్వర నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

అంకంపల్లి (బెళుగుప్ప): రామసాగరం గ్రామంలో గ్రామ సర్పంచి దేవి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. మహిళలకు వడ్డీలేని రుణాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షురాలు సుభాషిణమ్మ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధామణి, మండల అధ్యక్షురాలు తిరుపతమ్మ, ఉపాధ్యక్షులు తిమ్మప్ప, మండల కన్వీనర్ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు ఎర్రెగౌడ, తదితరులు పాల్గొన్నారు.

గొట్కూరు (కూడేరు, న్యూస్‌టుడే): మండల పరిధిలోని కమ్మూరు, గొట్కూరు గ్రామాల్లో ఆర్డీవో మల్లోల గ్రామసభలు నిర్వహించారు. మొదట గొట్కూరులో ఆర్డీవో రోడ్ల విషయంపై అధికారులతో చర్చించారు. నాలుగో జన్మభూమి కమిటీ సమావేశంలో రోడ్ల విషయంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని తహసీల్దార్‌పై మండిపడ్డారు. అలాగే శ్మశానం, దేవాలయాలపై ఆరా తీశారు. అనంతరం సంక్రాంతి కానుకలను అందజేశారు. కార్యక్రమంలో ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోల్ అధికారి జలంధర్, తహసీల్దారు



రుణ ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షురాలు



ధర్మపురిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజలు



బూదగవిలో..

వసంతలత, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏవో నాగేంద్ర, హౌసింగ్ రామ్మూర్తి, విద్యుత్తు ఏఈ సుకుమార్, వైద్యాధికారి తిప్పయ్య, తదితర శాఖల అధికారులు, ఎస్సై శివ, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మపురి (వజ్రకరూరు): ధర్మపురి, గూళ్లపాళ్యం గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి, సర్పంచులు పుల్లయ్య, రామయ్య అధ్యక్షతన జన్మభూమి గ్రామ సభలు జరిగాయి. ధర్మపురిలో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద గృహాలు మంజూరైనా పట్టాలను రెవెన్యూ అధికారులు ఇవ్వలేదని మహిళలు అధికారులతో వాదనకు దిగారు. పరిశీలించి ఇస్తామని ఉప తహసీల్దారు లక్ష్మీనారాయణరెడ్డి సమాధానం ఇచ్చారు. రెండు గ్రామాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహార ప్రదర్శన చేశారు. అధికారులు, ప్రజలు జన్మభూమిపై ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో అజయ్‌భాస్కర్, ఏపీఓ ప్రసాదు, తహసీల్దారు ఆదిలింగయ్య, మండల ఉపాధ్యక్షుడు నారాయణప్ప, ఎంఈవో ఎర్రిస్వామి, సీఎస్డీటీ ఈరమ్మ అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిగా శ్రీనివాసులు



ఉరవకొండ పట్టణం, న్యూస్‌టుడే: ఉరవకొండ మేజర్ పంచాయతీ కార్యదర్శిగా శ్రీనివాసులును ఉన్నత అధికారులు నియమించారు. ఆయన గుత్తి మండలం పెద్దొడ్డి గ్రామ పంచాయతీ ద్వితీయ శ్రేణి కార్యదర్శిగా ఉండగా, ప్రథమ శ్రేణి కార్యదర్శిగా పదోన్నతి కల్పిస్తూ ఉరవకొండకు కేటాయించారు. మంగళవారం ఎంపీపీ సుంకరత్నమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేజర్ పంచాయతీకి దాదాపు రెండేళ్ల నుంచి ఇన్‌ఛార్జి కార్యదర్శులు కొనసాగుతున్న నేపథ్యంలో ఎట్టకేలకు శాశ్వత ప్రాతిపదికన కార్యదర్శిని నియమించారు.

జన్మభూమిలో వైద్యశిబిరాలపై ప్రత్యేక దృష్టి

గూళ్లపాళ్యం (వజ్రకరూరు), న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో వైద్యశాఖ ప్రత్యేకత ప్రజలందరికీ తెలిసేలా వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారి అనిల్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు. మండల పరిధిలోని గూళ్లపాళ్యం గ్రామంలో జరిగిన జన్మభూమి గ్రామసభకు మంగళవారం ఆయన హాజరై వైద్యశిబిరాన్ని పరిశీలించారు. వైద్యుడు శ్రీకాంత్, సిబ్బంది శ్రీరాములు, వెంకటేశులు, చంద్రశేఖర్‌రెడ్డితో మాట్లాడారు. ఎక్కడైనా శిబిరాలు తూతూమంత్రంగా నిర్వహించినట్లు తెలిస్తే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామసభ జరిగే గ్రామాల్లో ముందుగానే దండోరా వేయించి వైద్యశిబిరం గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. పూర్తి స్థాయిలో మందులు ఆయా మండలాలకు పంపామని రోగులను పరీక్షించి మందులను అందించాలని సూచించారు. వైద్యశిబిరాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని చెప్పారు.



సిబ్బందికి సూచనలిస్తున్న డీఎంహెచ్ఓ

ప్రమాదంలో ఇరువురికి గాయాలు

తగ్గుపర్తి (బెళుగుప్ప), న్యూస్‌టుడే: మండలంలోని తగ్గుపర్తి గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై నాగస్వామి తెలిపారు. ఎస్సై వివరాల మేరకు.. తగ్గుపర్తి గ్రామానికి చెందిన గోపాల్, నరసింహులు వ్యక్తిగత పనుల మీద బెళుగుప్పకు వెళ్తున్నారు. బెళుగుప్ప నుంచి రామసాగరం గ్రామానికి వెళ్తున్న ఆటో ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో గోపాల్‌కు నరసింహులకు తీవ్రగాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం అనంతపురానికి తరలించారు. ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పేదలకు సంక్రాంతి కానుక

బెళుగుప్ప, న్యూస్‌టుడే: పేద ప్రజలకు తెదేపా ప్రభుత్వం అండగా ఉంటుందని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు గోవిందరాజులు, ఆర్ఐ భాగ్యమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కంచిరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గడేహోతూరు (వజ్రకరూరు): పేదలందరూ సంతోషంగా సంక్రాంతి పండగ జరుపుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సరకులు ఇస్తున్నారని తెదేపా నాయకులు అన్నారు. మండల పరిధిలోని గడేహోతూరులో మంగళవారం కార్డుదారులకు సంక్రాంతి చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. నాగరాజు, రామాంజనేయులు, చిన్నహోతూరులో తెదేపా సీనియర్ నాయకుడు మునిస్వామి, సర్పంచి వెంకటలక్ష్మి, తదితరులు కానుకలు అందించారు.



గడేహోతూరు: కానుకలు ఇస్తున్న నాయకులు

దైవదర్శనం పేదలకు వరం

వజ్రకరూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం నాలుగు రోజుల పాటు హిందూ దేవాలయాల దివ్యదర్శనం కల్పించడం పేదలకు వరమని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ వాణీ అన్నారు. మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఆలయంలో మంగళవారం సీఐ చిన్నగౌస్, ఎస్సై జనార్దననాయుడు ఆలయ ఈఓ కిష్టయ్య దివ్యదర్శనం యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 20 మండలాలు పూర్తి కాగా ఇప్పుడు వజ్రకరూరులో యాత్ర ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు నాగన్న, తెదేపా నాయకులు రాధా, జయన్నచౌదరి, సమరసత సంస్థ ప్రతినిధి పరమేష్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి నివేదికలు

దేవాలయాలకు భూములుండి ఆదాయం వస్తున్నా అభివృద్ధికి నోచుకొని దేవాలయాల అభివృద్ధికి నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నామని దేవాదాయ శాఖ సహాయ కమిషనరు వాణీ తెలిపారు. దివ్యదర్శనం బస్సుల యాత్ర ప్రారంభం తర్వాత ఆమె రామేశ్వరాలయం, షిర్డీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేయించారు.



జెండా ఊపి ప్రారంభిస్తున్న అధికారులు